ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

రాజమహేంద్రవరం fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

1-10-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 244 పేజీలు: 12 వెల: 6.50

ఒక దేశం, ఒకే ఎన్నికకు కేంద్రం కసరత్తు 5వ

కర్ణాటక ముఖ్యమంత్రిపై ఇడి కేసు నమోదు



'పద్మభూషణ్' మిథున్‌కు

## 'ఫాల్కే'

భారతీయ చలనచిత్రరంగంలో అత్యంత ప్రతిష్టాత్మక పురస్కారానికి ఎంపిక

కెరీర్ ప్రారంభం 1976లోనే 'మృగయా'తో జాతీయ ఉత్తమ నటుడు పురస్కారం

బాలీవుడ్‌లో 'బెంగాల్ టైగర్'గా గుర్తింపు

ఏడుపదుల వయసులోనూ నటుడిగా అలరిస్తున్న మిథున్

**ముంబయి, సెప్టెంబరు 30:** సినీరంగంలో ఎంతో ప్రతిష్టాత్మకమైన దాదాసాహెబ్ ఫాల్కే అవార్డు. ఈ యేడాది ప్రముఖ నటుడు మిథున్ చక్రవర్తిని వరించింది. దాదా సాహెబ్ ఫాల్కే అవార్డుకు మిథున్ చక్రవర్తి ఎంపికైనట్లు కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వశాఖ సోమవారం ప్రకటించింది. వచ్చే నెల అంటే అక్టోబర్ 8న జరిగే 70వ జాతీయ చలనచిత్ర అవార్డుల వేడుకలో ఆయన ఈ పురస్కారాన్ని అందుకొంటారు. మిథున్ చక్రవర్తి 1976లో సినీప్రస్థానం ప్రారంభించారు. నటుడిగా, >>2

# కల్తీ నెయ్యికి ఆధారాలున్నాయా?



తిరుమల లడ్డూ వివాదంపై ఘాటుగా ప్రశ్నించిన సుప్రీంకోర్టు

సిట్‌ను నియమించిన తర్వాత మళ్లీ మీడియా ముందు నప్రకటనలా?

నెయ్యి కల్తీ అయిందని ఎలా తెలిసింది?

దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచండి: సుప్రీం కోర్టు

**విజయవాడ సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వాడకం వివాదంపై సుప్రీంకోర్టు ఘాటుగా స్పందించింది. దేవుడిని రాజకీయాలకు దూరంగా ఉంచాలని హితవుపలికింది. లడ్డూలో కల్తీ నెయ్యి వినియోగించారనడానికి ఆధారాలు ఏమైనా ఉన్నాయా అని ప్రభుత్వం తరపున న్యాయవాది ముకుల్ రోహత్గీని జస్టిస్ బి ఆర్ గవాయ్, జస్టిస్ కేవీ వి బాలకృష్ణన్ ధర్మాసనం ప్రశ్నించింది. కల్తీనెయ్యియని లడ్డూలో వాడారో లేదో పూర్తిగా తెలియకుండా ముఖ్యమంత్రి ఎలా ప్రకటన చేస్తారని సుప్రీంకోర్టు నిలదీసింది. ఈ అంశంపై విచారణకు ప్రత్యేక దర్యాప్తు బృందాన్ని నియమించిన అనంతరం కల్తీ నెయ్యిపై మీడియా ముందు ప్రకటన చేయడంపై ధర్మాసనం తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. ఇటువంటి ప్రస్తుత పరిస్థితుల్లో కొత్తగా నియమించిన సిట్ సరిగ్గా విచారణ జరపగలదా? అన్న సందేహాలు ఉన్నాయని న్యాయస్థానం పేర్కొంది. స్వామి వారిలడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యిని వినియోగించినట్లు ఎలా తెలిసిందంటూ సుప్రీంకోర్ట్ సందేహం వ్యక్తం చేసింది. అలాగే స్వామి వారి ప్రసాదం లడ్డూని పరీక్షల కోసం ల్యాబ్‌కి ఎప్పుడు పంపారని ముకుల్ రోహత్గిని ధర్మాసనం ప్రశ్నించింది.

ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వం విచారణ జరిపితే బావుంటుందని ధర్మా సనం అభిప్రాయపడింది. అనంతరం ఈ కేసు విచారణను జస్టిస్ బీ ఆర్ గవాయ్, జస్టిస్ కేవీ బాలకృష్ణన్ ధర్మాసనం గురువారానికి వాయిదా వేసింది.



వేగంగా సాగుతున్న 'సిట్' దర్యాప్తు

క్షుణ్ణంగా నెయ్యి టాంకర్ల పరిశీలన

పలువురు వైష్ణవ బ్రాహ్మణుల విచారణ

**తిరుమల,సెప్టెంబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదం కల్తీనెయ్యితో తయారుచేశారనే వివాదంపై ఏర్పాటైన సిట్ బృందం దర్యాప్తును వేగవంతం చేసింది. విచారణలో భాగంగా మూడవరోజు సోమవారం మధ్యాహ్నం 12గంటల నుండి సాయంత్రం 3 గంటల వరకు సిట్ బృందంలోని ఐజి సర్వశ్రేష్టత్రిపాఠి, ఎస్పీ హర్షవర్ధన్‌రాజు, మరికొందరు డిఎస్పీలు, సిఐలు తిరుమలకు చేరుకున్నారు. తిరుమలలోని మార్కెటింగ్ గిడ్డంగా ప్రాంగణంలోని పిండిమర పక్కన ఉన్న పరిశోధనశాల (ల్యాబొరేటరీ)వద్ద నెయ్యి ట్యాంకర్లను పరిశీలించింది. ఆ సమయంలో సరఫరా అయిన గోడౌన్‌కు వచ్చిన రెండు నెయ్యిట్యాంకర్ల నుండి నమూనాలు సేకరించారు. ల్యాబ్‌లో నాణ్యతా పరీక్షచేసే యంత్రాలు, పనితీరును అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గోడౌన్లలో ముడిసరుకుల నాణ్యతను సిట్ అధికారులు పరిశీలించారు. ఆ నెయ్యి ట్యాంకర్లు ఎక్కడ నుండి వచ్చాయి, వాటిని ఎంతటి భద్రత నడుమ తీసుకువచ్చారు అనే కోణంలో >>2

# 'సుప్రీం'వ్యాఖ్యలతో కింకర్తవ్యం?

**తిరుమల,సెప్టెంబరు 30ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి లడ్డూప్రసాదంలో కల్తీనెయ్యి వాడారని,నాణ్యతలేని లడ్డూలు విక్రయించారనే దుమారంలో సుప్రీంకోర్టు ధర్మాసనం వ్యాఖ్యలు అందరిలోనూ ఆసక్తికరంగా మారింది. లడ్డూలకు కల్తీనెయ్యి వాడారనే,నాణ్యతలేని లడ్డూలు తయారుచేశారని ఆరోపణల వివాదంలో ఆధారాలు ఏవైనా ఉన్నాయా?అంటూ సుప్రీంకోర్టు వ్యాఖ్యలతో టిటిడి అధికారులు కూడా ఒకింత ఆశ్చర్యానికి లోనయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. టిటిడి తరపున న్యాయవాది కూడా గతంలో తిరుమలకు వచ్చిన నెయ్యిట్యాంకర్ల నుండి నమూనాలు (శాంపిల్స్)ను తీసి ల్యాబ్‌లో పరీక్షలకు పంపలేదన్నారు. లడ్డూల కల్తీ నెయ్యి లేదనేది ఆయన పరోక్షంగా అంగీకరించారనేది న్యాయ నిపుణుల అభిప్రాయం. అసలు లడ్డూలకు వాడిన నెయ్యి కల్తీపై ఆధారాలు ఉన్నాయా అంటూ సుప్రీం ధర్మాసనం ప్రశ్నలకు టిటిడి వద్ద సమాధానం లేకపోయింది. ఇదిలా ఉండగా ఈ వ్యవహారంలో ప్రభుత్వం ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్)ను నియమించి మూడు విభాగాలుగా విడిపోయి మొదలుపెట్టిన దర్యాప్తు పై కూడా వ్యాఖ్యలు చేయడంతో ఇప్పుడు కింకర్తవ్యమేమిటని టిటిడి వర్గాల్లో శ్రీవారి భక్తుల్లో ఆసక్తికర చర్చకు దారితీస్తోంది. అయితే ఇప్పటికే తిరుమల దేవుని లడ్డూల తయారీలోగత వైసిపి ప్రభుత్వంలోని టిటిడి ధర్మకర్తలమండలి పెద్దలు, అధికారులు నాణ్యతలేని నెయ్యి సరఫరా చేయించుకున్నారని, జంతువుల కొవ్వునూనె, చేపనూనె, ఇతరత్రా పదార్థాల నూనెలతో కలసిన నెయ్యి సరఫరా చేశారనేది టిటిడి వాదన. ఇదే అంశంపై రెండువారాలు క్రిందట ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేసిన వ్యాఖ్యలు సంచలనం కలిగించాయి. పెద్ద ఎత్తున దేశవ్యాప్తంగా భక్తుల మనోభావాలు దెబ్బతీసేలా మారాయి. ఈ నేపథ్యంలో టిటిడి అధికారులు కూడా నెయ్యికల్తీ జరిగిందనే ఆధారాలతో ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. దీనిపై సమగ్ర దర్యాప్తుకు రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఇందుకు ఐజి సర్వశ్రేష్టత్రిపాఠి, డిఐజి గోపీనాథజెట్టీ, ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు >>2

కల్తీనెయ్యి వివాదం విచారణలో 'సిట్'కు ప్రత్యామ్నాయం వస్తుందా?

నకిలీ నెయ్యితో లడ్డూల తయారీ ఆధారాలపై ట్విస్ట్!



# 'స్టార్టప్ హబ్'గా రాష్ట్రం

ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు ఆదేశం

ఐటి, ఎలక్ట్రానిక్స్‌లో అగ్రగామి కావాలి

డ్రోన్ టెక్నాలజీ పార్కు స్థలాన్ని గుర్తించండి: సిఎం చంద్రబాబు



**విజయవాడ సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్టార్టప్ హబ్‌గా తీర్చిదిద్దాల్సి ఉందని, ఆదిశగా సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. రాష్ట్రాన్ని ఐటి అండ్ ఎలక్ట్రానిక్స్ రంగంలో దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. నేడు వివిధ ఐటి కంపెనీలు ద్వితీయశ్రేణి నగరాలకు విస్తరించేందుకు ఆసక్తి కనపరుస్తున్న నేపథ్యంలో ఐటీ కంపెనీలను రాష్ట్రానికి తీసుకువచ్చేలా ప్రయత్నాలు చేయాలన్నారు. ఐటీ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ ఆర్టీజీఎస్ విభాగాలపై స సీఎం చంద్రబాబు పలు కార్యక్రమాల్లో భాగంగా ఐటీ ఎలక్ట్రానిక్స్ కమ్యూనికేషన్స్ సమీక్షను నిర్వహించారు. ఈ సం దర్భంగా సీఎం మాట్లాడుతూ విశాఖపట్నం ఐఐఎం, తిరుపతి ఐఐటీ ఇతర ఎడ్యుకేషన్ సం స్థల సహకారంతో దేశవ్యాప్తంగా ఉత్తమ విధా నాలను అనుసరిస్తున్న స్టార్టప్‌లను గుర్తించి వాటని రాష్ట్రానికి తీసుకొచ్చే ప్రయత్నం చేయాలన్నారు. రాష్ట్రంలో డ్రోన్ టెక్నాలజీ టెస్టింగ్ పార్కు ఏర్పాటుకు అనువైన ప్రాంతాన్ని గుర్తించాలని ఆదేశించారు. పౌరులకు అవసరమైన వివిద రకాల సేవలను అందించేందుకు యాప్ అందుబాటులోకి తెచ్చేలా రూపకల్పన చేయాలన్నారు. ఇప్పటికే టాటా సంస్థ ఈ విషయంలో ప్రత్యేక యాప్ రూపొందించి కొంత వరకూ మెరుగైన సేవలను అందిస్తోందని చెప్పారు. పౌరులకు సంబంధించి పలు రకాల సేవలందించడంలో లాజికల్ కన్క్లూజన్ కు రావాలన్నదే తన ఆలోచన అని, ఆ దిశగా వెంటనే కసరత్తు చేయాలని అధికారులకు స్పష్టం చేశారు ఎస్ఆర్ఎం ఆర్టిఫిషియల్ ఇంటిలెజెన్స్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసేందుకు రిలయెన్సు సంస్థ ఆర్టిఫిషియల్ డేటా సెంటర్ విశ్వవిద్యాలయం ఏర్పాటు చేసే యోచనలో ఉన్నాయని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పారు. రాష్ట్రంలో సైబర్ సెక్యూరిటీ సంబంధించి ప్రత్యేక శాఖను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు.ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న అన్ని సీసీ కెమెరాలను పూర్తిస్థాయిలో పనిచేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కడ ఏ ఘటన జరిగినా గుర్తించి కాలంలో చర్యలు తీసుకునేలా పూర్తిగా అందుబాటులోకి తేవాలని ఆదేశించారు. రాష్ట్ర మానవ వనరులు, ఐటీ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యునికేషన్స్ అండ్‌ఆర్టీజిఎస్ శాఖ మాత్యులు నారా లోకేశ్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఐటీ రంగాన్ని అన్ని విధాలా ప్రోత్సహించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్ విధానంలో ప్రజల సమస్యలను స్ట్రీమ్ లైన్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు చెప్పారు. ఐటీ ఎలక్ట్రానిక్స్ రంగంలో మెరుగైన అభివృద్ధి తీసుకోవాల్సిన అంశాలపై ఒక సమగ్ర ప్రణాళికను సిద్ధం చేయనున్నట్టు పేర్కొన్నారు. ఈ సమావేశంలో సీఎం అదనపు కార్యదర్శి కార్తికేయ మిశ్రా ఏపీ ఫైబర్ నెట్ ఎండి దినేశ్ కుమార్ తదితర అధికారులు పాల్గొన్నారు.

## దర్యాప్తు, విచారణ సంస్థలతో చంద్రబాబు భేటీ

**విజయవాడ సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లోని దర్యాప్తు విచారణ సంస్థలతో సచివాలయంలో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న పలు కేసులు విచారణ, వాటి దర్యాప్తునకు సంబంధించిన అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఫైబర్, నెట్ మదనపల్లెలో ఫైళ్ల దగ్ధం ఇసుక దోపిడీకి సంబంధించిన కేసులపై ఆరా తీశారు. మదనపల్లె ఫైల్స్ దగ్దం కేసుపై సీఐడీ విచారణ జరుపుతోంది. దీనికి సంబంధించి రాష్ట్రంలో చేపట్టిన చర్యలతో పాటు కేసు పురోగతిపై చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా గతంలో జరిగిన ఇసుక దోపిడీ పైనా విచారణ జరుగుతోంది. దీనిపైనా సీఎం వాకబు చేశారు. మద్యం కుంభకోణంపైనా సంబంధిత అధికారులను చంద్రబాబు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ భేటీలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ డీజీపీ ద్వారకా తిరుమలరావు, హోంశాఖ ముఖ్య కార్యదర్శి కుమార్ విశ్వజీత్, విజిలెన్స్ డీజీ. సీఐడీ చీఫ్ హాజరయ్యారు. ఇక మద్యం, గనులు, ఫైబర్ నెట్, భూ కబ్జాలు మదనపల్లె ఫైల్స్ వంటి వాటిల్లో దర్యాప్తు పురోగతిపై చర్చించారు సీఎం చంద్రబాబు, ఇప్పటికే ఏపీఎండీసీ మాజీ ఎండీ వెంకట్రామిరెడ్డిని అరెస్ట్ చేశామని సీఐడీ అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. మరోవైపు మద్యం ఫైబర్ నెట్ భూ కబ్జాల కేసుల్లో దర్యాప్తు ఎంత వరకు వచ్చిందని ఆరా తీశారుసీఎం చంద్రబాబు . ఏపీ బెవరేజెస్ మాజీ ఎండీ వాసుదేవ రెడ్డి అవినీతి వ్యవహారంపై విచారణపై సమీక్షలో ప్రస్తావించారు.

మదనపల్లెలో తగులబడిన ఫైళ్లు ఘటన దర్యాప్తు ఎంత వరకు వచ్చిందని ప్రశ్నించారు. దర్యాప్తు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు సీఎం చంద్రబాబు మరోవైపు దర్యాప్తు సంస్థల అదినేతలతో సీఎం చంద్రబాబు సమావేశం నిర్వహించారు.

జెత్వానీ ఐ ఫోన్లు తెరిపించేందుకు

## మరో తప్పుడు కేసు!



**విజయవాడ క్రైమ్ సెప్టెంబరు 30 ప్రభాతవార్త :** బాలీవుడ్ నటి కాదంబరీ జెత్వాని కేసులో తాజాగా మరో ట్విస్ట్ వెలుగులోకి వచ్చింది. నాటి ప్రభుత్వ పెద్దల మొప్పు కోసం కాదంబరిపై పోలీసుల మరో తప్పుడు కేసును నమోదు చేసిపటేకల కొత్తగా బయటకు వచ్చింది. ఈ ఏడాది ఫిబ్రవరి పదో తేదీ నుంచి 14 వరకు కోర్టు కాదంబరీ జెత్వానీ ఆమె తల్లిదండ్రులను పోలీసు కస్టడీకి అనుమతించింది. ఈ సందర్భంగా జెత్వానీ ఉపయోగించే ఐ ఫోన్లను తెరిచేందుకు విశ్వప్రయత్నం చేశారు. అప్పటికే వాటని నాటి నిఘా విభాగాధిపతి పీఎస్ఆర్ ఆంజనేయులు తెరిపించేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. ఈ నేపథ్యంలో పోలీసు కస్టడీలో ఆమెతో ఐ ఫోన్లను తెరిపించేందుకు పీఎస్ఆర్ ఆదేశాల మేరకు కాంతిరాణా, విశాల్ గున్నీ తీవ్రంగా ప్రయత్నించారు. ఫోన్లను తెరిచేందుకు ఆమె అంగీకరించలేదు.ఢిల్లీలో ఉన్న కాదంబరి సన్నిహితుడు అమిత్‌కుమార్ సింగ్‌ను విజయవాడ తీసుకొస్తే ఆమె కంగారులో ఫోన్లలాక్ ఓపెన్ చేస్తుందని కాంతిరాణా, విశాల్ గున్నీలకు విద్యాసాగర్ సలహా ఇచ్చారు. వైకాపా నేత విద్యాసాగర్ సలహా మేరకు కాంతిరాణా, ఓ ప్రణాళికను అమల్లో పెట్టారుఇందులో భాగంగా ఫిబ్రవరి 10న పటమట పోలీసుస్టేషన్ పరిధిలోని ఓ స్పా సెంటర్‌పై పోలీసులతో దాడిచేయించారు. ఇందులో దొరికిన ఈశాన్య రాష్ట్రానికి చెందిన ఓ మహిళను అరెస్టు చేశారు. ఆమెను ఈ కేసులో ఏ1 గా చేర్చి కేసు నమోదుచేశారు. ఏ2గా కాదంబరీ జెత్వానికీ సన్నిహితుడైన అమిత్ కుమార్ సింగ్‌ను చేర్చారు. అతను ఢిల్లీ నుంచి ఇక్కడకు మహిళలను సరఫరా చేస్తున్నారని అభి యోగాలు నమోదుచేశారు. ఈతప్పుడు కేసును అడ్డుపెట్టుకుని అమిత్‌ను అరెస్టు చేసేందుకు ఆఘమేఘాలపై నలుగురు సభ్యులతో కూడిన బృందాన్ని ఏర్పాటుచేశారు. వారి విమానంలో ఢిల్లీకి వెళ్లేందుకు సీపీ కార్యాలయంల నుంచే టికెట్లను బుక్ చేశారు. ఢిల్లీ వెళ్లిన విజయవాడ పోలీసులకు అక్కడ అమిత్‌సింగ్ జాడ దొరకలేదు. చివరకు ఖాళీచేతులతో తిరిగి వచ్చారు. ఈలోగా కాదంబరీ జెత్వానీ, ఆమె తల్లిదండ్రులు పోలీసు కస్టడీ ముగిసింది.దీంతో ఆమెఫోన్లను తెరింపించేందుకు చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయి.



## దసరాకు 6వేల ప్రత్యేక రైళ్లు

తెలుగు రాష్ట్రాల నుంచి 664

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** ప్రస్తుత పండుగల సీజన్‌లో ప్రజల సౌకర్యార్థం రైల్వేశాఖ దేశ వ్యాప్తంగా ఆరు వేల పండుగ ప్రత్యేక రైలు సర్వీసులను నడుపుతున్నట్లు రైల్వేవర్గాలు తెలిపాయి అక్టోబర్, నవంబర్ మాసాల్లో దేశంలోని ఆయా రాష్ట్రాలలో ప్రజల భక్తి శ్రద్ధలతో జరుపుకునే దసరా, దీపావళి, చాట్ పండుగల నేపథ్యం ప్రయాణికుల రద్దీని, అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక రైళ్ల ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా తెలుగు రాష్ట్రాల నుంచి వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకై దక్షిణమధ్య రైల్వే 650 విశాఖపట్నం డివిజన్ నుంచి మరో 14వెరసి మొత్తం 664 పండుగ ప్రత్యేక రైళ్లను నడుపుతుండగా, తూర్పు తీర రైల్వేజోన్ మొత్తం 62 పండుగ >>2

# వైద్య, ఆరోగ్యం మరింత పటిష్టం

మంత్రి సత్యకుమార్ యాదవ్

**కడప, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** వైద్య ఆరోగ్య రంగాన్ని, వైద్య విద్యను మరింత పటిష్టం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖామంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. సోమవారం వైఎస్ఆర్ జిల్లా కేంద్రంలోని రిమ్స్ జిజిహెచ్ ప్రాంగణంలోని ప్రభుత్వ దంత వైద్య కళాశాలలో రూ.14 లక్షలతో అభివృద్ధి చేసిన మిని ఆడిటోరియం, ఎమర్జెన్సీ డెంటల్ క్లినిక్, సెంట్రల్ ల్యాబ్‌లో రూ.2లక్షలతో ఏర్పాటు చేసిన అధునాతన పరికరాలను, అలాగే రిమ్స్ సూపర్ స్పెషాలిటీ బాకులో రూ.6 కోట్లకు పైగా వెచ్చించి నూతనంగా ఏర్పాటు చేసిన క్యాథ్ లాబ్ సెంటర్‌ను ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపల్‌రెడ్డి, కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి, జెసి అదితిసింగ్‌లతో కలిసి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ప్రారంభించారు. అనంతరం దంత వైద్యకళాశల మిని ఆడిటోరింయంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ఏ ఒక్క నిరుపేద ప్రాణానికి వైద్యం కొరత రాకూడదన్న సహృద్భావంతో రాష్ట్ర సిఎం చంద్రబాబు, వైద్య ఆరోగ్య రంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. ఇప్పటికే డాక్టర్ ఎన్టీఆర్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా నిరుపేదలకు కార్పొరేట్ వైద్యం పూర్తి ఉచితంగా అందిస్తున్నామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య ఆరోగ్య రంగాన్ని, వైద్య విద్యను మరింత పటిష్టం చేస్తున్నాయన్నారు. గ్రామస్థాయిలో కూడా నాణ్యమైన ప్రభుత్వ వైద్యాన్ని అందిం చాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నాయ న్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నుండి జిల్లా స్థాయి ఆసుపత్రులకు అన్ని ప్రభుత్వ వైద్య శాలల్లో అన్ని రకాల మౌలిక సదుపాయాలను కల్పించడం జరుగుతోందన్నారు. దశలవారిగా రాష్ట్రంలో ఇప్పటికే మంజూరైన వైద్య కళాశాలలను పూర్తి చేసి ప్రారంభించడం జరుగు తోందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సమన్వ యంతో జిల్లాస్థాయి ఆరోగ్య కేంద్రాలలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం జరుగు తోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న మౌలిక సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని మంత్రి కోరారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా అన్ని ప్రభుత్వ వైద్యశాలల్లో నాణ్యమైన మెరుగైన వైద్య సేవలు అందుతున్నాయని ప్రజలు సంతృప్తి వ్యక్తం చేసేలా మార్పును తీసుకురావాలని అన్ని విభాగాల వైద్యాధికారులకు మంత్రి సూచించారు. కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ,వైద్య >>2



సోమవారం ప్రభుత్వ దంత వైద్యకళాశాల, జిజిహెచ్ సూపర్‌స్పెషాలిటీ బ్లాకుల్లో పలు అభివృద్ధికార్యక్రమాలను ప్రారంభిస్తున్న మంత్రి సత్యకుమార్ యాదవ్



## 15 నుండి పూర్తి స్థాయిలో ఇసుక: మంత్రి కొల్లు రవీంద్ర

**విజయవాడ సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** గత వైఎస్ఆర్ పాలనలో జరిగిన ఆరాచకాల్లో దెబ్బతిన్న వ్యవస్థలన్నింటినీ చక్కదిద్దుతున్నా మని, వాటిని పునరుద్ధరించేందుకు కొంత సమయం పడుతోందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర అన్నారు. జగన్ రెడ్డి ఇసుకను ఆదాయ వనరుగా భావిస్తే మేము ప్రజలకు ఇసుక ఉచితంగా అందించాలని ఇప్పటికే నిర్ణయించాం. వరదలు, వర్షాకాలంలో ఇసుక రీచులు తవ్వకూడదనే ఎన్జీటీ ఆదేశాల మేరకు రీచుల్ని నిలిపేశాం. అప్పటి వరకు స్టాక్ పాయింట్స్, డీ సిల్టేషన్ ద్వారా ఇసుక అందించాం. అక్టోబర్ 15 నుండి ఇసుక రీచుల్ని ప్రారంభించబోతున్నాం. అదే సమయంలో బోట్మెన్ సొసైటీలు,పట్టా భూముల్లో ఇసుక తవ్వకాలను కూడా చేప డుతాం. దూర ప్రాంతాలకు రవాణా చార్జీలు అధికం అవుతున్నాయనే సమస్యను అధిగమిస్తాం. అ వాంతరాలన్నింటినీ అధిగమించిఅక్టోబర్ 15 నుండి ఉచిత ఇసుకను అందిస్తామన్నారు.

## పట్టభద్రుల ఓటర్ల నమోదుకు ఇసి నోటిఫికేషన్

**విజయవాడ సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ఉమ్మడి కృష్ణా గుంటూరు జిల్లా పట్టభద్రుల నియోజకవర్గ పరిధిలో ఓటర్ల నమోదుకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసింది. అక్టోబరు 1 నుంచి నవంబరు 6 వరకు ఈ జిల్లాలపరిధిలో పట్టభద్రులైన ఓటర్ల నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఫాం-18 ద్వారా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని ఈసీ సూచించింది. నవంబర్ 23న ఓటర్ల జాబితా ముసాయిదాను ప్రకటించనున్నారు. డిసెంబర్ 9 వరకు అభ్యంతరాలను స్వీకరించి అదే నెల 30న తుది జాబితాను వెల్లడించనున్నారు. ఇప్ప టికే ఉమ్మడి తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గాల్లో ఓటర్ల నమోదుకు ఈసీ నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే.

## హిందుత్వంపై పవన్ కల్యాణ్ ట్వీట్

**విజయవాడ సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్లో సంచలనం సృష్టించిన తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం వివాదంలో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఇప్పటికే ప్రాయశ్చిత్త దీక్ష చేస్తున్నారు. ఇక, ఈ తరుణంలో ఆయన తిరుమలలో జరుగుతోన్న వ్యవహారాలపై అంతా నోరువిప్పాలని పిలుపు నిచ్చారు. మరోవైపు తాజాగా ఆధ్యాత్మికత హిందుత్వంపై సోషల మీడియా వేదికగా ట్విట్టర్ లో ఓ పోస్టు పెట్టారు. దేవాలయాలు, సైన్స్ మధ్య ఉన్నబంధాన్ని భారత దేశ చరిత్ర దేశ సంస్కృతుల్లో కనపడుతూనే ఉంటాయన్న ఆయన ఆలయాలకు ఖగోళ శాస్త్రం గణిత శాస్త్రాల మధ్య సంబంధం స్ఫూర్తిదాయకంగా ఉంటాయన్నారు. ఆయన ఆలయాలకు ఖగోళ శాస్త్రం గణిత శాస్త్రాల మధ్య సంబంధం స్ఫూర్తి దాయకంగా పేర్కొన్నారు. వివిధ ప్రదేశాల్లో ఆధ్యాత్మిక ప్రాముఖ్యత మన చుట్టూ ఉన్న ప్రపంచంతో మనల్ని అనుసంధానం చేస్తుం దన్నారు. దేవాలయాలు, వాటి గోడలలో కూడా తరతరాలుగా జ్ఞానం నిక్షిప్తమై ఉందన్నారు. సంస్కృతి విజ్ఞానికి కేంద్రాలుగా దేవాలయాలు భాసిల్లేవనే గుర్తుచేశారు. దేవాలయాలు సైన్స్ ఆధ్యాత్మిక రంగాలను ఏకీకృతం చేసేవి అంత రాలను తగ్గించేవి అంటూ తన ట్విట్టర్ హ్యాండి ల్లో జనసేన అధినేత ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్.ఓ వీడియోను షేర్ చేశారు.



తిరుమలలోని పరిశోధనాశాల వద్ద సిట్ బృందం తనిఖీలు

## వేగంగా సాగుతున్న 'సిట్' దర్యాప్తు

>> కూడా డ్రైవర్లను విచారణ చేశారు.ఇప్పుడు నందిని డైరీ ట్యాంకర్లను తనిఖీ చేశారు. నెయ్యి నాణ్యత బావుందని తేల్చారు. కాగా గతంలో నాణ్యతలేని నెయ్యి సరఫరా జరిగినపుడు ఎలా కనుగొనలేకపోయారు, నెయ్యి నాణ్యత ఎలా గుర్తిస్తారు అనే ప్రశ్నలు వేసి సమాధానాలు రాబ ట్టారు. కాగా ఇదే నెయ్యినాణ్యత లేదని తమిళనాడు దిండిగల్కు చెందని ఏఆర్ డైరీ పై విచారణకు వెళ్లడంతో ముందస్తుగా ఆ డైరీ ఎండి రాజశేఖరన్ ఆంధ్రప్రదేశ్ హైకోర్టును ఆశ్రయించి ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. టిటిడి ఫిర్యాదుతో తిరుపతిలో ఏఆర్ డైరీపై కేసు నమోదైందని, ఎఫ్ఎస్ఎస్ఏఐయ నిబంధనలు అనుసరించలేదని పిటిషన్లో పేర్కొన్నాడు. వివరాలు తీసుకోకుండానే కేసు పెట్టారని తన ఆవేదన తెలిపారు. మరీ దీనిపై హైకోర్టులో ఎలాంటి నిర్ణయం వెలువడనుం దనేది కూడా ఆసక్తికర అంశంగా మారింది.

## 'సుప్రీం'వ్యాఖ్యలతో కింకర్తవ్యం?

>> నేతృత్వంలో ముగ్గురు డిఎస్పీలు, ము గ్గురు సిఐలతో ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది. ఈ సిట్ బృందం గత మూడురోజు లుగా తిరుమల,తిరుపతిలో పర్యటించి కల్తీ నెయ్యి సరఫరా జరిగిందా?ఎలా గుర్తించారు? ఇందుకు సూత్రధారులు, పాత్ర ధారులు ఎవరు, ట్యాం కర్లలో నెయ్యికల్తీ డైరీల నుండే జరిగిందా!అనే అన్ని కోణాల్లో విచారణ చేపట్టారు. టిటిడి మార్కె టింగ్ విభాగం కొను గోళ్ళ జిఎం మురళీకృష్ణ ఏకంగా తమిళనాడు లోని దిండిగల్ ఏఆర్ డైరీనుండి నాలుగుట్యాం కర్ల కల్తీనెయ్యి వచ్చిందని, నాణ్యత లేకపోవడం తో వెనక్కుపంపామని వెల్లడించి, నిబంధనలు పాటించకుండా సరఫరా చేసిన నెయ్యికి ఏఆర్ డైరీయాజమాన్యం తప్పిదమని తిరుపతిలో పోలీ సులకు ఫిర్యాదుచేశారు.ఈ ఫిర్యాదుపై ఎఫ్ఐఆర్ కూడా సిట్ బృందం స్వాధీనం చేసుకుంది.

**'సిట్' బృందం నిశిత సోదాలు,పరిశీలనలు:** తిరుమలేశుని లడ్డూ కల్తీ వ్యవహారంపై రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుచేసిన ఐజి త్రిపాఠి నేతృత్వంలోని సిట్ సోమవారం మూడోరోజు తిరుమలకు చేరుకుంది. ఉదయం 11గంటల నుండి మధ్యాహ్నం 3గంటల వరకు సిట్ అధికారులు తిరుమలలోని మార్కెటింగ్ గిడ్డంగా ప్రాంగణంలోని పిండిమర పక్కన ఉన్న పరిశోధనశాల(ల్యాబరేటరీ)వద్ద నెయ్యిట్యాం కర్లను పరిశీలించింది. ఆ సమయంలో సరఫరా అయిన గోడౌన్కు వచ్చిన రెండు నెయ్యిట్యాం కర్లనుండి నమూనాలు సేక రించారు. ల్యాబ్లో నాణ్యతా పరీక్షచేసే యం త్రాలు, పనితీరును అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గోడౌన్లలో ముడిసరుకుల నాణ్యతను సిట్ అధికారులు పరిశీలించారు. ఆ నెయ్యి ట్యాంకర్లు ఎక్కడ నుండి వచ్చాయి, వాటిని ఎంతటి భద్రత నడుమ తీసుకువచ్చారు అనే కోణంలో కూడా డ్రైవర్లను విచారణ చేశారు. ల్యాబ్లోని టిటిడి ఉద్యోగుల నుండి సమాచారం సేకరించారు.

**స్వతంత్ర్యప్రతిపత్త సంస్థ ఏర్పాటుకు మొగ్గుచూపుతారా!?:** తిరుమల దేవుని లడ్డూ కల్తీ,నాణ్యతలేని వివాదంపై సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలపై కల్తీకి సంబంధించి ఆధారాలు ఉంటే సమర్పించాలని, అసలు ఆధారాలు లేకుండా వ్యాఖ్యలు చేశారనేది ఇప్పుడు మరింతగా చర్చనీయాంశంగా మారింది. ఇప్పుడు సిట్ అధికారులు ఎలా కల్తీనెయ్యి బాగో తం విచారణ చేస్తారు?ఏ అంశాలపై దర్యాప్తు కొనసాగుతుందనేది మరీ అందరిలోనూ ఉత్కంఠగా మారింది.

## తహసీల్దార్ చెప్తే హైకోర్టు, చార్మినార్ కూల్చేస్తారా?

### హైడ్రా చర్యలపై తెలంగాణ హైకోర్టు సీరియస్

### నిబంధనలు పాటించకుంటే జీవో 99పై స్టే ఇస్తాం

### వర్చువల్గా రంగనాథ్, నేరుగా అమీన్పూర్ తహసీల్దార్ కోర్టులో హాజరు

### పొలిటికల్బాస్ల సంతృప్తికోసం పని చేయకండి

### శని, ఆదివారాల్లోనే ఎందుకు కూల్చివేస్తున్నారు?

### విచారణ 15కి వాయిదా, కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశం

**హైదరాబాద్, సెప్టెంబరు 30,ప్రభాతవార్త:** హైడ్రాపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. హైడ్రా చర్యలు ఇదేవిధంగా ఉంటే స్టే ఇవ్వాల్సి వస్తుందని ఘాటుగా హెచ్చరించింది. సెలువు రోజుల్లో కూల్చివేతలు ఏంటంటూ నిలదీసింది. పొలిటికల్ బాస్ల మెప్పు కోసం యత్నిస్తూ.. అధికారులు చట్ట వ్యతిరేకంగా పనిచేస్తే ఇంటికి వెళ్తారు జాగ్రత్త అంటూ మందలించింది. కోర్టుల స్టేలను కూడా పట్టించుకోకుండా కూల్చివేతలు చేపడితే, ధిక్కరణ కింద సుమోటోగా తీసుకోవాల్సి వస్తుందని ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈమేరకు సోమవారం సంగారెడ్డి జిల్లా అమీన్పూర్లో కూల్చివేతలపై దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా హైడ్రాపై కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. వర్చులల్గా హాజరైన కమిషనర్ రంగనాథ్ను, నేరుగా హాజరైన అమీన్పూర్ తహసీల్దార్ను ఉద్దేశించి పలుఅంశాలను ప్రస్తావించింది. శని, ఆదివారాల్లో కూల్చివేతలు హైకోర్టు తీర్పుకు వ్యతిరేకమని తెలియదా అని రంగనాథ్ను ఉద్దేశించి ప్రశ్నించగా ఎమ్మార్వో విజ్ఞప్తి మేరకే చర్యలు తీసుకున్నామని చెప్పడంతో హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఎమ్మార్వో చెబితే చార్మినార్, హైకోర్టును కూల్చేస్తారా అని ప్రశ్నించింది. అలాగే గతంలో మీరు కూల్చివేసిన కేసుపై స్టే విధించిన విషయం తెలియదా ? అనిప్రశ్నించింది. చట్టప్ర కారం నడుచుకోకపోతే ఇబ్బందులు పడాల్సి వస్తుందని తహసీల్దారును హెచ్చరించింది. "రాజకీయ నేతలు, ఉన్నతాధికారులు చెప్పినంత మాత్రాన అక్రమంగా ముందుకు వెళ్లొద్దు. ఇళ్లు కూల్చే ముందు యజమానికి చివరి అవకాశం ఏమైనా ఇచ్చారా ? ప్రభుత్వ ఆస్తుల రక్షణ పేరుతో అమాయకులను ఇబ్బందులకు గురిచేస్తారా ?" అని అడిగింది. కోర్టు అడిగిన ప్రశ్నలకే సమాధానం ఇవ్వాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్కు సూచించింది.

**ఒక్కరోజులో హైద్రాబాద్ను మార్చాలనుకోవడం సరికాదు..** "మూసిపై కూడా 20లంచ్ మోషన్ పిటిషన్లు దాఖలయ్యాయి. ఇది అరుదైన కేసుగా భావించే అధికారులను విచారణకు పిలిచాం. జీవో ప్రకారం హైడ్రాకు ఎన్నో విధులు ఉన్నాయి. మిగతా వాటిని పట్టించుకోకుండా కూల్చివేతలపైనే దృష్టిపెట్టారు. ట్రాఫిక్ సమస్యపైనా హైడ్రాకు బాధ్యత ఉంది. కానీ దాని గురించి పట్టించుకోవట్లేదు. మాదాపూర్లో ప్రయాణ సమయం ఎంత పడుతుందో తెలుసు కదా ? నిబంధనలు పాటించకుంటే హైడ్రా ఏర్పాటు జీవో 99పై స్టే ఇవ్వాల్సి వస్తుంది. సబ్ రిజిస్ట్రార్ రిజిస్ట్రేషన్ చేస్తేనే సామాన్యులు ఇళ్లు నిర్మిస్తున్నారు. స్థానిక సంస్థల అనుమతి ఇస్తేనే నిర్మాణాలు చేపడుతున్నారు. ప్రభుత్వశాఖల సమన్వయ లోపంతో సామాన్యులు నష్టపోవాల్సి వస్తుంది. ఆదివారం కూల్చివేతలు వద్దని త్రిసభ్య ధర్మాసన తీర్పు ఉంది. అక్రమ నిర్మాణాలు అనిపిస్తే సీజ్ చేయొచ్చు. హైడ్రా ఏర్పాటు అభినందనీయం.. కానీ పనితీరే అభ్యంతరకరం. అమీన్పూర్ తహసీల్దార్, హైడ్రా కమిషనర్ తీరు అసంతృప్తి కరం. ఒక్కరోజులో హైదరాబాద్ను మార్చాలను కోవడం సరికాదు. ఎఫ్టీఎల్ నిర్ధారించకుండా అక్రమాలు అని ఎలా తేలుస్తారు.? అని హైకోర్టు ప్రశ్నించింది. అనంతరం విచారణ అక్టోబరు 15కు వాయిదా వేసి అప్పటివరకు యథాతథ స్థితిని కొనసాగించాలని హైడ్రాకమిషనర్, అమీన్పూర్ తహసీల్దార్ను ఆదేశించి కౌంటర్లు దాఖలు చేయాలని చెప్పింది.

## వైద్య, ఆరోగ్యం మరింత పటిష్టం

>>సేవలను సక్రమంగా అమలు చేయడంలో జిల్లా యంత్రాంగం, జిల్లా ప్రజాప్రతినిధుల సహకారం సత్ఫలితాలను అంది స్తోందన్నారు. గతం కంటే ప్రస్తుతం, ప్రభుత్వ వైద్యశాలల్లో వైద్యసదుపాయాలు, వైద్యసేవలు మెరుగ్గా అందుతున్నాయని, గ్రామీణ వైద్యశాలల రూపురేఖలు మారిపోతున్నాయని, వైద్య రంగం పటిష్టతకు రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. ఇప్పటికే గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 104 అంబులెన్స్ ద్వారా రాష్ట్ర ప్రజలకు వైద్య సేవలు విస్తృతంగా, సంతృప్తి స్థాయిలో అందుతున్నాయన్నారు. అన్ని ప్రాంతాల్లో అందరి ఆరోగ్య సమస్యలను పరిష్కరించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వైద్య ఆరోగ్యశాఖను మరింత పటిష్టం చేయడం జరుగుతోందన్నారు. ఆయా ప్రాంతాలలో ప్రజల అవసరాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి అక్కడి వైద్యశాలల్లో వైద్య సదుపాయాలను సమకూర్చడం జరుగుతోం దన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతాయ వైద్యసం చాలకులు డాక్టర్ శ్రీనివాసులు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి నాగరాజు, రిమ్స్ సూపరిం టెండెంట్ డాక్టర్ రమాదేవి, సూపర్ స్పెషాలిటీ సూపరింటెండెంట్ డాక్టర్ సురేశ్వర్రెడ్డి, రిమ్స్ ప్రిన్సిపల్ డాక్టర్ సురేఖ, డిసిహెచ్ఎస్ డాక్టర్ హిమదేవి, సూపర్ స్పెషాలిటీ బ్లాక్ సూపరిం టెండెంట్ డాక్టర్ సురేశ్వర్రెడ్డి, కార్డియాలజి విభాగాధిపతి డాక్టర్ రాజశేఖర్, వైద్యులు, మెడికల్ విద్యార్థులు, నర్సింగ్ సిబ్బంది తది తరులు హాజరయ్యారు.

## హైకోర్టును ఆశ్రయించిన ఏఆర్ డెయిరీ

**విజయవాడ,సెప్టెబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూ తయారీ కల్తీ నెయ్యి సరఫరా తిరుమల తిరుపతి దేవస్థానం ఫిర్యాదుతో ఏఆర్ డెయిరీపై పోలీసులు కేసు నమోదు చేసారు.ఈ నేపథ్యంలో ఆ సంస్థ ఎండీ రాజశేఖరన్ హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ దాఖలుచేసారు. వివరణ తీసుకోకుండా కేసు పెట్టడం సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని పిటిషన్లో పేర్కొన్నారు. అరెస్ట్ సహా ఎలాంటి తొందపాటు చర్యలు తీసుకోవద్దని కోరారు.

బెయిల్ మంజూరులో ఎలాంటి షరతులు విధించినా కట్టుబడి ఉంటానని, కేసు దర్యాప్తునకు సహకరిస్తానని పిటిషన్లో తెలిపారు.ఈ పిటిషన్ విచారణ మంగళవారం జరిగే అవకాశం ఉంది.

## దసరాకు 6వేల ప్రత్యేక రైళ్లు

>> ప్రత్యేక రైళ్లను నడుపుతున్నట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. కాగా గత ఏడాది ఇదే పండుగల సీజన్లో 4,429 పండుగ ప్రత్యేక రైళ్లను నడిపిన రైల్వే శాఖ ఈ ఏడాది ప్రయాణికుల డిమాండ్ మేరకు ఆరు వేల పండుగ ప్రత్యేక రైళ్లను నడపనుంది.

## 'పద్మభూషణ్' మిథున్కు 'ఫాల్కే'

>> నిర్మాతగా సేవలందించారు. డిస్కో డాన్సర్ చిత్రం ద్వారా విశేష ప్రేక్షకాదరణ పొందారు. ఇప్పటికే పలు అవార్డులను కూడా సొంతం చేసుకున్నారు. ఇక సినీ రంగంలో ఆయన సేవలను గుర్తించిన కేంద్రం ఈ ఏడాది జనవరిలో ఆయనకు పద్మభూషణ్ అవార్డును కూడా అందచేసింది. ఇప్పుడు దాదా సాహెబ్తో సత్కరించనుంది. సోదరుడి మరణంతో తన ఆలోచనలు మార్చుకుని డిస్కో డాన్సర్గా అవ తారమెత్తిన ఆయన బాలీవుడ్లో బెంగాల్ టైగర్ అనే కీర్తి గడించాడు. ఏడుపదుల వయసులో నటుడిగా అలరిస్తున్నారు. సినీరంగానికి ఆయన అందించిన సేవలను గుర్తించిన కేంద్రం తాజాగా ప్రతిష్టాత్మక దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు ప్రకటించింది. బసంతకుమార్ చక్రవర్తి, శాంతి రాణి దంపతులకు 1950 జూన్ 16న మిథున్ చక్రవర్తి జన్మించారు. ఆయన అసలుపేరు గౌరంగా చక్రవర్తి. బిఎస్సీ కెమిస్ట్రీలో డిగ్రీ పూర్తి చేశారు. సమాజంలో పెత్తందారి వ్యవస్థతో ప్రజలు పడుతున్న ఇబ్బందులు చూసి ఆయన రగిలిపోయారు. స్వేచ్ఛ అందించేందుకు ఉద్య మబాట పట్టారు. ఉద్యమకారుడిగా ఒక వెలు గువెలిగారు. అదే సమయంలో సోదరుడు మర ణించడంతో ఆయన మనసు చలించిపోయింది. ఏం చేయాలో పాలుపోక ఉద్యమ బాట వీడి, ముంబయి వెళ్లి కొత్త జీవితాన్ని ఆరంభించారు. ఉద్యోగం కోసం ప్రయత్నాలు చేసి, చివరకు ఒక క్లబ్లో డ్యాన్సర్గా చేరారు. అక్కడిని వచ్చే సినీ ప్రముఖులు ఆయన డ్యాన్స్ చూసి మెచ్చు కున్నారు. అలాంటి సమయంలో 1976లో బెంగాలీ దర్శకుడు మృణాల్సేన్ మృగయాలో నటుడిగా తొలి అవకాశం ఇచ్చారు. ఈ క్రమంలోనే యాక్టింగ్లో శిక్షణ తీసుకున్నారు. మృగయాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన మిథున్ తొలి ప్రయత్నంలోనే ఉత్తమ నటుడిగా జాతీయ అవార్డు అందుకున్నాడు. ముంబయి రోజులను గుర్తు చేసుకుంటూ ఆయన గతంలో ఓ ఇంటర్వ్యూలో 'ఫుట్పాత్ నుంచి ఈ స్థాయికి వచ్చా. ముంబయి వచ్చినప్పుడు ఎన్నో ఇబ్బం దులు ఎదుర్కొన్నా. పబ్లిక్ పార్కులు, హాస్టల్స్ ఆవరణల్లో పడుకునేవాడిని. కష్టాలు తట్టుకోలేక చనిపోవాలనిపించింది. కాకపోతే ధైర్యంగా నిల బడ్డా. అన్నింటినీ ఎదుర్కొన్నా అని మిథున్ తెలి పారు. 1982లో విడుదలైన షౌకిన్, అశాంతి వంటి చిత్రాలు ఆయనకు స్టార్ స్టేటస్ అందించాయి. అదే ఏడాదిలో విడుదలైన డిస్కో డ్యాన్సర్ ఆయనకు ప్రపంచదేశాల్లో గుర్తింపు తెచ్చిపెట్టింది. ఐయామ్ ఎ డిస్కో డాన్సర్ అంటూ ఆయన స్టెప్పులకు సినీ ప్రియులు ఉర్రూతలూగారు. ఆ తర్వాత ఆయన వెనక్కి తిరిగిచూసుకోలేదు. హీరోగా వరుస సినిమాల్లో యాక్ట్ చేశారు. హీరో అనే మాటకు ఆయన అర్థం మార్చేశారు. బలిష్టమైన శరీరం, బ్రేక్ డ్యాన్సులు ఆశ్చర్యపరిచే ఫైట్లతో ప్రేక్షకులతో ఔరా అనిపించుకున్నారు. అప్పట్లోనే ఆయనకు సిక్స్ప్యాక్బాడీ ఉండేది. 1989లో ఒకే ఏడాదిలోఅత్యధిక సినిమాలు విడుదలైన హీరోగా లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్స్లో చోటు సొంతం చేసుకున్నారు. బాలీవుడ్లో బెంగాల్ టైగర్ అని కీర్తి పొందారు. తర్వాత ఆయన హీరోగానే కాకుండా విలన్, సహాయ నటుడు పాత్రలు పోషించారు. అగ్నిపథ్లో సహాయ నటుడిగా నటించిన ఆయనకు ఫిలింఫేర్ అవార్డు దక్కింది. హిందీలోనే కాక, బెంగాలీ, ఒరియా, భోజ్పురి చిత్రాల్లో నటించిన మిథున్ మూడుజాతీయ అవార్డులు, నాలుగు ఫిలింఫేర్ అవార్డులు అం దుకున్నారు. దాదాపు 370 చిత్రాల్లో నటించిన ఆయన రోజులు నాలుగు షిఫ్టుల్లో పనిచేసిన సందర్భాలు ఉన్నాయన్నారు. ఫ్యాన్స్ నా నుంచి డాన్స్లు ఫైట్స్ కోరుకునేవారు. నన్ను ఈ స్థాయిలో నిలబెట్టిన అభిమానులకు నా ధన్య వాదాలు అని చెప్పారు. అవకాశాలు రావడం పూర్తిగా ఆగిపోకముందే ఆయనే సినిమాలకు దూరంగా వెళ్లారు.

ఊటిలో ప్రకృతి ఒడిలో ప్రశాంత జీవనం గడిపుతూనే మోనార్క్ గ్రూప్ పేరుతో హోటల్ బిజినెస్లోకి అడుగుపెట్టారు. నటుడు, వ్యాపారవేత్త, నిర్మాతగా బిజీగా ఉన్నప్పటికీ ప్రజల కోసం పాటుపడాలని మిథున్ భావించారు. రాజకీయాలు అందుకు ఉపయోగ పడతాయని నమ్మారు. తృణమూల్ కాంగ్రెస్లో చేరిన ఆయన 2014లో రాజ్యసభ సభ్యుడిగా పనిచేశారు. 2016లో ఆ పదవికి రాజీనామా చేసి, 2021లో బిజెపిలో చేరారు.

### వారం - వర్జ్యం

తేది : 01-10-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపద మాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
చతుర్దశి, రా.9.40
పుబ్బ ఉ.9.15
వర్జ్యం సా.5.23-7.12
దు.ఉ.8.30-9.18
2) రా.10.53-11.41
రాహుకాలం - మ.3.00-4.30

### వార్తాఫలం

**మేషం :** ఆకస్మిక ప్రయాణాలలో నూతన మిత్రుల పరిచయాలు. విందు, వినోదాలు, శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృషభం :** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. సంతానం నూతన విద్యావకాశాలు పొందుతారు.

**మిథునం:** ఉద్యోగాలలో పదోన్నతులు పొందుతారు. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. ధన,వస్తు లాభాలు.

**కర్కాటకం:** భాగస్వామ్య వ్యాపారాలలో లాభాలు పొందుతారు. పట్టుదలతో ముందుకుసాగుతారు. వాహనసౌఖ్యం.

**సింహం :** పెట్టుబడులకు తగిన లాభాలు పొందుతారు. నూతన మిత్రులు పరిచయమై సహాయ సహకారాలు అందిస్తారు.

**కన్య :** ఆరోగ్యం, వాహనాల విషయాలలో నిర్లక్ష్యం తగదు. రాజకీయ, పారిశ్రామిక కళారంగాలలోని వారికి కొంత అనుకూలం.

**తుల :** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో ప్రోత్సాహకరంగా వుంటుంది. ప్రముఖులతో పరిచయాలు పెరుగుతాయి.

**వృశ్చికం:** శ్రమ తప్ప ఫలితం అంతగా ఉండదు. కొత్త కార్యక్రమాలు చేపట్టినా ముందుకు సాగవు. స్వల్పధనలాభం.

**ధనుస్సు:** గృహనిర్మాణ ఆలోచనలలో తొందరపాటు వద్దు. ఆర్థికపరిస్థితి అంతంత మాత్రంగా ఉంటుంది.

**మకరం:** కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకొంటారు. ఇంటర్వ్యూలు, పోటీపరీక్షలకు హాజరుతారు.

**కుంభం :** పెట్టుబడులలో తొందరపాటు వద్దు. ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుంది.

**మీనం :** గృహనిర్మాణ ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. నూతన ప్రయత్నాలు అనుకూలిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## THE GOVERNMENT OF BODOLAND

Results of 30/09/2024
M.R.P. ₹.2/-

**FUTURE SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 090012
2nd Prize Rs.7000/- 52382
3rd Prize Rs.3500/-
06533 11831 13105 17683 17741
23475 37480 38278 55635 71314
4th Prize Rs.200/-
1647 1779 1850 3078 3436
5568 6389 8325 8919 9514
5th Prize Rs.100/-
3307 3596 3819 4080 4343
5009 6573 7042 8258 9484
6th Prize Rs.50/-
0072 2398 4065 5376 7078 8818
0163 2713 4133 5430 7156 8828
0576 2728 4199 5445 7219 8947
1020 2899 4342 5466 7373 9080
1135 2996 4407 5553 7610 9182
1182 3050 4450 5690 7693 9263
1251 3116 4480 5786 7767 9386
1264 3125 4591 6160 7829 9391
1274 3207 4620 6377 7886 9396
1325 3342 4659 6414 7954 9423
1513 3456 4769 6550 8001 9512
1518 3506 4979 6599 8027 9578
1555 3692 5012 6637 8199 9620
1851 3715 5072 6735 8481 9857
1911 3761 5095 6769 8512 9890
2141 3797 5176 6869 8608
2187 4017 5374 7060 8732

**SINGAM SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 050851
2nd Prize Rs.7000/- 29618
3rd Prize Rs.3500/-
20498 26591 34717 46214 53177
72196 72393 73934 76570 79698
4th Prize Rs.200/-
1242 1354 1543 4136 4647
5153 5268 6996 8880 9488
5th Prize Rs.100/-
2780 3303 3818 5182 5393
6286 6477 6665 8672 9422
6th Prize Rs.50/-
0037 1650 4160 6021 7468 9120
0069 1731 4503 6024 7531 9125
0472 1809 4728 6062 7550 9130
0493 1900 5025 6146 7581 9151
0571 1921 5082 6378 7697 9175
0719 2186 5254 6653 7735 9283
1033 2319 5298 6672 7849 9417
1048 2438 5332 6845 7901 9424
1076 2466 5340 6855 7916 9485
1255 2689 5364 6858 7961 9521
1394 3248 5444 7010 8213 9574
1464 3382 5521 7049 8329 9778
1477 3456 5604 7060 8391 9837
1495 3742 5619 7084 8610 9881
1507 3836 5841 7107 8844 9997
1515 3979 5925 7252 8906
1588 4128 5945 7253 9106

**DEAR SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 511669
2nd Prize Rs.7000/- 46888
3rd Prize Rs.3500/-
18159 23971 31690 36060 42811
44366 52393 81441 94752 99847
4th Prize Rs.200/-
0017 2144 2474 2844 4163
5398 8140 8425 8621 8965
5th Prize Rs.100/-
1151 2425 2512 3034 5932
6414 6930 8629 9050 9428
6th Prize Rs.50/-
0003 2445 3903 5947 7374 8785
0072 2476 4141 6053 7468 9025
0167 2502 4199 6081 7668 9084
0221 2610 4231 6148 7805 9178
0357 2708 4312 6174 7945 9219
0467 2839 4837 6294 7950 9265
0482 2851 4859 6362 8072 9296
0633 2864 4984 6396 8135 9731
0786 2902 5187 6409 8196 9734
1158 2930 5214 6546 8235 9846
1274 2937 5361 6612 8289 9867
1345 2971 5559 6668 8334 9890
1696 3060 5613 6851 8380 9902
2142 3145 5787 6943 8442 9950
2153 3172 5845 7001 8488 9968
2307 3573 5873 7210 8557
2318 3873 5916 7266 8708

**THANGAM SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 897516
2nd Prize Rs.7000/- 36999
3rd Prize Rs.3500/-
21928 24759 26326 37316 38920
53040 54265 55916 58120 91378
4th Prize Rs.200/-
1740 2172 2313 2861 3401
3662 5689 7968 8126 9993
5th Prize Rs.100/-
1065 2442 5803 5972 6278
6396 6519 7805 9395 9432
6th Prize Rs.50/-
0218 1631 3106 4889 7051 8862
0226 1978 3110 4946 7078 8925
0269 2000 3172 5068 7117 8990
0324 2106 3239 5085 7130 9021
0337 2239 3304 5138 7146 9066
0342 2247 3484 5483 7159 9268
0378 2262 3715 5617 7238 9369
0525 2270 3768 5697 7613 9371
0606 2324 3796 5946 7789 9424
0897 2484 3929 6085 7916 9433
0908 2512 3943 6202 7943 9541
1159 2701 4282 6363 8215 9788
1311 2749 4557 6402 8234 9828
1390 2823 4684 6563 8269 9848
1434 2847 4780 6767 8387 9980
1439 2895 4836 7001 8580
1565 3034 4871 7047 8644

**KUIL SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 553138
2nd Prize Rs.7000/- 41128
3rd Prize Rs.3500/-
40815 45977 52260 57020 58149
59210 69410 74840 79666 88663
4th Prize Rs.200/-
1436 2394 2647 3017 4307
8163 9033 9142 9156 9999
5th Prize Rs.100/-
1771 2748 3424 4657 6239
6984 7382 9037 9247 9931
6th Prize Rs.50/-
0048 1673 3085 4734 5965 7891
0244 1679 3155 4941 6074 7910
0255 1713 3381 4979 6149 7937
0274 1817 3440 4997 6178 7964
0361 1922 3552 5071 6206 7974
0394 1933 3569 5125 6308 8010
0408 1966 3608 5208 6414 8087
0541 2144 3648 5317 6610 8098
0599 2208 3860 5488 6688 8310
0939 2250 4117 5524 6695 8401
0944 2255 4293 5553 7283 8671
1098 2361 4298 5641 7506 8799
1432 2533 4374 5654 7612 9112
1575 2841 4462 5809 7655 9700
1581 2877 4564 5841 7671 9827
1589 2948 4624 5855 7836
1627 3006 4645 5857 7882

**ROSA SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 923797
2nd Prize Rs.7000/- 76380
3rd Prize Rs.3500/-
04049 08967 22410 35935 50697
55239 56904 64754 67205 96536
4th Prize Rs.200/-
0396 1626 1860 2243 2663
4705 4826 6710 8991 9285
5th Prize Rs.100/-
1050 1707 2688 3770 4198
4810 6756 8971 9081 9766
6th Prize Rs.50/-
0025 1357 3063 5034 6954 8445
0270 1496 3202 5093 7000 8531
0282 1662 3208 5241 7129 8602
0341 1710 3281 5248 7239 8684
0440 1722 3329 5295 7291 8743
0483 1731 3410 5445 7335 8784
0496 1772 3419 5456 7380 8925
0695 1998 3527 5599 7462 9113
0847 2071 3805 5877 7509 9343
0877 2315 3988 5965 7585 9387
1011 2469 4275 6025 7835 9503
1082 2480 4297 6192 7869 9531
1174 2623 4359 6388 7899 9533
1247 2870 4429 6490 7999 9904
1257 2895 4575 6525 8010 9942
1321 2961 4681 6537 8149
1340 2998 4936 6760 8381

**ABBLE SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 739130
2nd Prize Rs.7000/- 03729
3rd Prize Rs.3500/-
06349 15647 24417 25494 39617
49496 52240 61149 75505 91591
4th Prize Rs.200/-
1479 2096 3208 4134 6579
8576 9150 9247 9327 9778
5th Prize Rs.100/-
0483 0868 1908 3017 3600
3712 4965 5126 8946 9139
6th Prize Rs.50/-
0103 1896 3583 4287 5731 7842
0124 1948 3630 4307 6076 7891
0209 1956 3641 4360 6248 7905
0224 1960 3646 4429 6257 8368
0242 2004 3689 4563 6289 8389
0288 2102 3735 4654 6495 8725
0651 2158 3741 4783 6609 8789
0703 2202 3795 4883 6669 9149
0877 2416 3865 4993 6677 9184
0899 2649 3971 5005 6803 9531
1166 2792 3974 5076 6806 9678
1375 2866 3990 5159 6855 9732
1398 2912 4100 5220 6958 9773
1491 3077 4146 5299 7109 9889
1554 3119 4150 5330 7418 9915
1604 3306 4152 5513 7422
1765 3473 4270 5593 7551

**NALLANERAM SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 462157
2nd Prize Rs.7000/- 35646
3rd Prize Rs.3500/-
02482 21001 23523 31477 32091
44200 46231 51707 76619 78179
4th Prize Rs.200/-
2113 2251 2346 3288 4133
4388 5271 7197 9207 9843
5th Prize Rs.100/-
0663 1685 4845 5574 5755
6730 7884 8974 9024 9954
6th Prize Rs.50/-
0052 1654 3424 5822 6637 8112
0063 1686 3461 5846 6718 8202
0393 1802 3568 5882 6762 8301
0401 1973 3579 5933 6765 8673
0410 1990 3661 5944 6790 8844
0461 2174 3715 5975 6828 8943
0727 2231 3875 6001 6855 9026
0737 2313 3984 6005 7020 9029
0915 2332 4109 6009 7178 9070
0935 2420 4151 6054 7348 9177
1041 2435 4160 6059 7360 9462
1068 2461 4307 6137 7430 9525
1109 2499 4698 6176 7684 9723
1218 2544 5132 6369 7697 9933
1233 2632 5380 6581 7945 9984
1289 2929 5630 6593 8000
1474 3198 5769 6607 8090

**KUMARAN SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 378512
2nd Prize Rs.7000/- 04256
3rd Prize Rs.3500/-
06281 07620 12209 45105 55741
65812 70915 73300 74222 89821
4th Prize Rs.200/-
0019 0102 1543 2943 3130
5078 5153 5552 8802 9796
5th Prize Rs.100/-
0788 1162 2022 3274 3409
4372 7546 7583 9207 9368
6th Prize Rs.50/-
0046 1420 2845 4195 6006 8089
0117 1422 3118 4246 6131 8235
0236 1424 3203 4379 6274 8347
0406 1438 3239 4492 6368 8401
0415 1533 3414 4544 6388 8459
0479 1610 3450 4796 6766 8471
0537 1636 3479 5042 6778 8550
0663 1954 3667 5268 6890 8771
0785 1972 3728 5305 6963 8871
0828 2016 3770 5309 7045 8914
0862 2137 3828 5587 7209 8994
1000 2321 3882 5648 7233 9197
1193 2439 3937 5700 7513 9277
1210 2504 3944 5759 7644 9733
1271 2551 3998 5818 7675 9938
1322 2564 4020 5843 8027
1354 2732 4029 5957 8066

**VISHNU SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 748505
2nd Prize Rs.7000/- 19696
3rd Prize Rs.3500/-
22282 23041 30724 32078 73385
80110 86886 88391 90445 95245
4th Prize Rs.200/-
0397 1389 2799 3955 4046
4571 4969 7247 7525 9080
5th Prize Rs.100/-
2354 2903 3845 4379 4778
5316 5462 5630 6176 9470
6th Prize Rs.50/-
0074 1606 3200 5359 6987 7999
0185 1698 3214 5360 7006 8158
0340 2054 3319 5379 7043 8285
0352 2194 3378 5610 7292 8407
0479 2232 3571 5641 7293 8456
0639 2255 3740 5705 7370 8527
0668 2334 4259 5730 7557 8629
0722 2337 4488 5817 7586 8704
0729 2371 4495 5973 7675 8937
0842 2479 4551 6297 7678 9228
0949 2516 4741 6364 7700 9241
0994 2692 4756 6413 7798 9271
1336 2699 4894 6661 7802 9555
1379 2741 4967 6671 7822 9591
1472 2800 5102 6754 7888 9760
1507 2957 5176 6832 7956
1573 3040 5226 6841 7981

**SWARNALAXMI SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 262842
2nd Prize Rs.7000/- 84741
3rd Prize Rs.3500/-
16136 27486 38106 38809 49946
51615 62294 73863 84191 95757
4th Prize Rs.200/-
0170 0782 0853 1466 2861
4408 5462 6606 7663 8607
5th Prize Rs.100/-
1504 2726 2848 3234 3576
5918 6182 6451 8876 8879
6th Prize Rs.50/-
0018 2130 3704 4688 6691 8706
0050 2245 3717 4709 6874 8730
0245 2334 3771 4873 7087 8830
0331 2505 3822 4897 7135 8864
0521 2599 3855 4959 7309 8870
0600 2898 3876 5142 7340 8969
0644 2906 3885 5205 7404 9104
0847 2969 3969 5425 7472 9109
1170 3004 4014 5490 7581 9197
1209 3035 4048 5522 7768 9245
1344 3232 4188 5614 7834 9488
1519 3364 4287 6112 7882 9574
1588 3428 4345 6346 8013 9662
1774 3483 4353 6421 8205 9788
1852 3488 4365 6432 8358 9924
1961 3489 4381 6653 8401
2107 3661 4413 6688 8463

**LION SERIES Dr No:14**
1st Prize Rs.100000/- 859668
2nd Prize Rs.7000/- 15286
3rd Prize Rs.3500/-
15679 26155 26535 37545 48652
61475 72643 83194 83787 94612
4th Prize Rs.200/-
0318 3053 4143 4165 5291
6901 7058 7388 7714 8658
5th Prize Rs.100/-
4898 5545 6009 6560 6729
6906 7154 7642 9839 9938
6th Prize Rs.50/-
0309 2505 3769 5111 6876 8283
0356 2602 3992 5122 6937 8423
0371 2702 4108 5434 6981 8506
0374 2744 4134 5677 7011 8829
0573 2745 4182 5793 7152 8833
0585 2872 4274 5829 7173 8900
0811 2947 4401 6133 7349 8931
0973 2960 4472 6243 7423 9120
0992 2962 4478 6255 7453 9437
1046 3164 4572 6333 7495 9544
1053 3209 4816 6357 7751 9643
1166 3352 4894 6433 7787 9758
1497 3383 4912 6465 8101 9761
1573 3507 4950 6578 8174 9944
1618 3598 5024 6619 8224 9950
1722 3616 5057 6714 8234
1747 3690 5099 6806 8260

# ప్రపంచ సవాళ్లకు తత్వ చింతన దోహదం

## - మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు - ప్రముఖ తత్వవేత్త ఆచార్య కొత్త సచ్చిదానందమూర్తి శత జయంతి వేడుకల్లో ప్రసంగం



**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త:** నేటి ప్రపంచం ఎదుర్కొంటున్న అనేక సవాళ్లను భారతీయ తత్వ చింతన పరిష్కరమని భారత పూర్వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు చెప్పారు. ప్రముఖ భారతీయ తత్వవేత్త ఆచార్య కొత్త సచ్చిదానంద మూర్తి శతజయంతి సందర్భంగా సోమవారం నాగార్జున విశ్వవిద్యాలయంలో ప్రొ.ఎ.స్. సచ్చిదానందమూర్తి సెంటర్ ఫర్ స్టడీస్ ఇన్ ఆఫ్రో-ఏషియన్ ఫి.లా.స.ఫి నిర్వహించిన ప్రత్యేక సదస్సుకు వెంకయ్య నాయుడు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కొత్త సచ్చిదానంమూర్తి విగ్రహాన్ని ఆవిష్కరించి పుష్పాంజలి ఘటించారు. ఇప్పటివరకు ముద్రితం కాని ఆచార్య సచ్చిదానందమూర్తి రచనలను "ఇన్ ఎడ్యుకేషన్ అండ్ ది ఫిలాసఫీ ఆఫ్ ఎడ్యుకేషన్" పేరుతో ప్రొఫెసర్ అశోక్ వోహ్రా,కె.రమేష్ సంపాదక త్వంలో తీసుకొచ్చిన పుస్తకాన్ని,ఆయన స్మృతి చిహ్నంగా తీసుకొచ్చిన పోస్టల్ కవర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ ఆధునిక విద్యా బ్యాసంలో తత్వశాస్త్రం ఒక ప్రత్యేక విభాగంగా రూపుదిద్దుకోవడం మనిషి వికాసానికి,సమాజ వికాసానికి ఎంతో మేలుచేసే విషయం.అయితే ఒక ప్రత్యేక విభాగానికే పరిమితం కాకుండా బాల్యదశ నుంచే పాఠ్యప్రణాళికలో మన తత్వవిజ్ఞానాని న్ క్రమ బద్ధమైన భాగంగా చేయడంవల్ల దీర్ఘ కాలికంగా మన దేశా నికి ఎంతో ప్రయో జనకరంఅన్నారు.



సిఎం చంద్రబాబుకు ఆహ్వాన పత్రికను అందజేస్తున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

## దేవీనవరాత్రి ఉత్సవాలకు సిఎంచంద్రబాబుకు ఆహ్వానం

**విజయవాడ,సెప్టెంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:3** నేడు విజయవాడలో నారా వారికి అమ్మవారి ఆశీర్వాదాలు అందించిన వేద పండితులు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లను విజయవాడ కనకదుర్గమ్మ శ్రీశైలం భ్రమరాంబికా దేవి దసరా నవరాత్రి మహోత్సవాలకు ఆహ్వానించిన మంత్రి ఆనం. అమరావతి సచివాలయంలో రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీరామ్ సత్యనారాయణ శ్రీశైలం మరియు విజయవాడ దేవస్థాన ఇఓలు, మరియు వేద పండితులతో కలిసి దసరా ఉత్సవాలకు గౌరవప్రదంగా ఆహ్వానించిన రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి. వేద ఆశీర్వచనాలతో ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు మంత్రివర్యులు నారా లోకేష్ లను వేదపండితులు ఆశీర్వదించగా ఘనంగా సత్కరించి శరన్నవరాత్రి ఉత్సవాలకు విచ్చేయాలనిక ఆహ్వాన పత్రికలు మంత్రి ఆనం అందజేసారు.

# తిరుమల సమాచారం

## తిరుమలేశుని బ్రహ్మోత్సవాలకు విస్తృత ఏర్పాట్లు

### - అక్టోబర్ 3న అంకురార్పణ - 4న ధ్వజారోహణం

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** వైకుంఠం నుంచి శ్రీనివాసుడు వేంకటాద్రిపై వెలసిన తొలిరోజుల్లోనే బ్రహ్మదేవుడు లోకకల్యాణం కోసం జరిపించిన ఉత్సవాలకు బ్రహ్మోత్సవాలు అని పేరు వచ్చాయి. ఏడుకొండలదేవుడికి తొమ్మిదిరోజులు భక్తిశ్రద్ధలతో, వైఖానస ఆగమోక్తంగా నిర్వహించే ఈ బ్రహ్మోత్సవాలకు తొలిఘట్టంగా అక్టోబర్ 3వతేదీ గురువారం రాత్రి అంకురార్పణతో శ్రీకారం చుట్టనున్నారు. అక్టోబర్ 4వతేదీ శుక్రవారం సాయంత్రం ధ్వజారోహణంతో ఉత్సవాలు మొదలవుతాయి. తొలిరోజురాత్రి తొలివాహనంగా పెద్దశేషవాహన సేవతో మొదలై విరామ అక్టోబర్ 12వతేదీ ఉదయం చక్రస్నానంతో ఉత్సవాలు ముగుస్తాయి. ఆలయ మాఢవీధుల్లో వాహనసేవలు నిర్వహిస్తుండటంతో దసరా సెలవులు ప్రారంభంతో భారీగా భక్తులు తిరుమలకు చేరుకోనున్నారు. భక్తుల రద్దీకి తగ్గట్లు టిటిడి అధికారులు ఇ.ఒ. శ్యామలరావు, అదనపు ఇ.ఒ. చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, సివిఎస్ఒ శ్రీధర్ ఆలయ అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పించారు. ఆలయ మాఢవీధుల్లో ఉండే భక్తులకు గ్యాలరీలు, తాగునీరు, అన్నప్రసాదాలు, మజ్జిగ,వైద్యసేవలు అన్నీ అందుబాటులో ఉంచేలా ఏర్పాట్లుచేశారు. గురువారం సాయంత్రం శ్రీవారి సేనాధిపతి శ్రీవిశ్వక్సేనులు ఆలయానికి నైరుతుమూలలో వున్న వసంతమండపానికి ఛత్రఛామర మంగళవాయిద్యాలతో వెళతారు. అక్కడ పుణ్యాహవచనం, భూమిపూజ తదితరాలు నిర్వహించి పుట్టమన్నును సేకరించి మృత్సంగ్రహణంచేస్తారు. ప్రదక్షిణగా ఆలయంలోనికి చేరుకుంటారు.

## మరోమారు ప్రభుత్వానికి లేఖ రాయాలని అప్సా నిర్ణయం

**విజయవాడ సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** సచివాలయ ఉద్యోగుల సంఘం గుర్తింపు రద్దు వ్యవహారంపై మరోమారు ప్రభుత్వానికి లేఖ రాయాలని అప్సా నిర్ణయించింది. అప్సా జనరల్ బాడీ సమావేశం తర్వాత రద్దు నిర్ణయాన్ని పునఃపరిశీలించాల్సిందిగా కోరాలని నిర్ణయించారు. సచివాలయ ఉద్యోగుల సంఘం గుర్తింపు రద్దుపై ఇటీవల సాధారణ పరిపాలన శాఖ షోకాజ్ నోటీసు జారీ చేసింది. సీఎస్ నుంచి సీఎం వద్దకు చేరిన సచివాలయ ఉద్యోగుల సంఘం గుర్తింపు రద్దు ఫైల్, అప్సా రద్దు అంశంపై రెండు మూడు రోజుల్లో ప్రభుత్వం నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. సచివాలయ ఉద్యోగుల సంఘం గుర్తింపు రద్దు కాకుండా చూసేందుకు అప్సా ప్రతినిధిఉలు నానా అవస్థలు పడుతున్నారు.

## శ్రీవారి సేవలో బాలల హక్కుల కమిషన్

తిరుమల,సెప్టెంబర్ 30(ప్రభాతవార్త)ప్రతినిధి: బాలలు బడి ఈడు పిల్లలు చదువుకోవాలని, ఎక్కడైనా బాలకార్మికులు ఉంటే వారిని పాఠశాలల్లో చేర్చాలని బాలల హక్కుల కమిషన్ ఛైర్పర్సన్ కేసలి అప్పారావు తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నిట్ నెం.1 టు 2/డి.బి/2024-25 తేది: 26.09.2024
పి.ఆర్.ఐ.డివిజను, రాజమహేంద్రవరము పరిధిలో 2 పనులు చేయుటకు అంచనా విలువ : రూ.40.00 లక్షలు టెండర్లు ఆహ్వానించడమైనది. డాక్యుమెంట్లు తేది : 05.10.2024, సా.4.30గం. నుండి ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ http://tender.apeprocurement.gov.in నందు చూడవచ్చును. ఫోన్ నెం. 0883-2442331.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, పంచాయతీరాజ్ డివిజను, రాజమహేంద్రవరము.
DIPR.NO. 14181/CL/ADVT/1/1/2022-23 తేదీ: 30.09.2024

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ విశాఖపట్నం వారి సమక్షంలో
క్రింది & 1వ అంతస్తు, శ్రీ నారాయణ భవన్, సాయిబాబా వీధి, డాబా గార్డెన్స్, విశాఖపట్నం-530020, ఆంధ్రప్రదేశ్.
Case No. OA. 1292/2023
చట్టం యొక్క సెక్షన్ 19 లోని సబ్-సెక్షన్ (4) క్రింద సమన్లు, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ (విధానం) రూల్స్, 1993 లోని రూల్ 5 యొక్క సబ్-రూల్(2ఎ) తో చదవండి.
దిగువ వారి మధ్యన:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, విశాఖపట్నం ప్రాతినిధ్యం వహిస్తున్న చీఫ్ మేనేజరు ...ధరఖాస్తుదారు
మరియు :
1. ముళ్లపూడి ప్రసాద్
2. శ్రీమతి ముళ్లపూడి సీతారత్నం
3. శ్రీమతి అచంట సుబ్బలక్ష్మి ...ప్రతివాదులు
టు:
1. ముళ్లపూడి ప్రసాద్, డి.నెం 7-145, కళ్యాణమండపం దగ్గర, బ్రాహ్మిణ్స్ వీధి, దేవరాపల్లి గ్రామం మరియు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534313.
2. శ్రీమతి ముళ్లపూడి సీతారత్నం, భర్త: ప్రసాద్, డి.నెం 7-145, కళ్యాణమండపం దగ్గర, బ్రాహ్మిణ్స్ వీధి, దేవరాపల్లి గ్రామం మరియు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534313.
ప్రతివాదులు నెం. 1 మరియు 2 వారికి పత్రికా ప్రచురణ ద్వారా సమన్లు
OA-1292/2023, గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారి/రిజిస్ట్రార్ ముందు తేది. 08.10.2024న లిస్ట్ చేయబడినది. గౌరవనీయ ట్రిబ్యునల్ సెక్షన్ 19(4) క్రింద పేర్కొన్న దరఖాస్తుపై సమన్లు/నోటీసులు జారీచేయబడ్డాయి. OA-1292/2023 క్రింద రూ.33,80,492.40 పైII ఋణాల రికవరీ కొరకు దావా మీకు వ్యతిరేకంగా దాఖలు చేయబడ్డాయి. (పత్రాల కాపీలతో పాటు దరఖాస్తు మొదలైనవి జతచేయబడ్డాయి).
చట్టంలోని సెక్షన్ 19, సబ్ సెక్షన్ (4) ప్రకారం మీరు ప్రతివాదులు ఈ క్రింది విధంగా నిర్దేశించబడ్డారు:
(i) సమన్లు పంపిణీ చేసిన ముప్పై రోజులలోగా ప్రతిపాదించిన చర్య ఎందుకు మంజూరు చేయకూడదో చూపించడానికి;
(ii) అసలు దరఖాస్తు యొక్క క్రమ సంఖ్య 3ఎ క్రింద దరఖాస్తుదారు పేర్కొన్న ఆస్తులు మరియు ఇతర యాజమాన్యాలు కాకుండా ఇతర ఆస్తుల వివరాలను బహిర్గతం చేయడం;
(iii) అసలైన దరఖాస్తు యొక్క క్రమ సంఖ్య 3ఎ క్రింద బహిర్గతం చేయబడిన సెక్యూర్డ్ ఆస్తులు లేదా అటువంటి ఇతర ఆస్తులను అమ్మకం చేయడం లేదా ఇతర క్రయ వ్యవహారాల నుండి మీరు నిరోధించబడ్డారు. ఆస్తుల జోడింపు కోసం దరఖాస్తు యొక్క విచారణ పెండింగ్‌లో ఉంది.
(iv) మీరు ఈ లోపు ఆ ఆస్తులను క్రయం ద్వారా బదిలీ చేయకూడదు. విక్రయం లేదా ఇతరత్రా తమ వ్యాపారం యొక్క సాధారణ పద్ధతి తప్ప, భద్రతా ఆసక్తిని సృష్టించిన మరియు / లేదా ఇతర ఆస్తులు మరియు ఆస్తులపై ట్రిబ్యునల్ ముందస్తు అనుమతి లేకుండా అసలు దరఖాస్తు యొక్క క్రమ సంఖ్య 3ఎ క్రింద పేర్కొన్న లేదా బహిర్గతం చేయబడిన ఆస్తులును విక్రయించరాదు, లీజు లేదా ఇతరాత్ర ద్వారా బదలాయించకూడదు.
(v) సురక్షితమైన ఆస్తులు లేదా ఇతర ఆస్తులు మరియు ఆస్తులను విక్రయించడం ద్వారా వచ్చిన అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయానికి మీరు బాధ్యత వహించాలి మరియు అటువంటి విక్రయ ఆదాయాన్ని బ్యాంకు లేదా ఆర్థిక సంస్థల వద్ద సెక్యూరిటీ వడ్డీని కలిగి ఉన్న ఖాతాలో జమ చేయాలి.
మీకు దరఖాస్తుదారు అందించిన దావా యొక్క కాపీతో వ్రాతపూర్వక స్టేట్‌మెంట్‌ను ఫైల్ చేయాలని మరియు తేది. 08.10.2024న ఉదయం 10:30 ని॥లకు ప్రిసైడింగ్ ఆఫీసర్ / రిజిస్ట్రార్ ముందు హాజరు కావాలని కూడా మీరు నిర్దేశించబడ్డారు. మీరు దరఖాస్తు చేయుటలో విఫలమైతే మీ గైర్హాజరు సమయంలో నిర్ణయం తీసుకోబడుతుంది.
నా స్వహస్తములతో మరియు ఈ ట్రిబ్యునల్ యొక్క ముద్రతో తేది 11.09.2024న జారీచేయబడినది.
సమన్లు జారీ చేసిన
అధీకృత అధికారి వారి సంతకం

## కీరవాణి ఓం నమో నారాయణాయ ఆడియో.. థాంక్స్ చెప్పిన పవన్

**విజయవాడ సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** ఓం నమో నారాయణాయ మంత్రాన్ని సాధారణ ప్రజలు సైతం సులువగా పఠించేందుకు వీలుగా ఆడియో రికార్డు రూపొందించిన ప్రముఖ సంగీత దర్శకుడు ఎం.ఎం.కీరవాణికి ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు. తిరుమల మహా ప్రసాదం లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వినియోగం భక్తి భావం కలిగిన ప్రతి ఒక్కరికీ తీవ్ర ఆవేదన కలిగించిందన్నారు. ఈ ఆవేదన నుంచే ప్రాయశ్చిత్త దీక్ష ప్రారంభించినట్లు తెలిపారు. దీక్షకు సంఘీభావంగా జనసేన నాయకులు, వీర మహిళలు, జన సైనికులతోపాటు ధార్మిక విశ్వాసాలు కలిగిన వారందరూ ఆలయాల్లో పూజలు, హోమాలు, భజనలు చేస్తున్నారని వివరించారు.దీక్షలు, పూజలు చేసే వారంతా ఓం నమో నారాయణాయ మంత్రం పఠిస్తు న్నారని వారికి ఉపయోగపడేలా కీరవాణి ఆడియో రికార్డు చేశారని కితాబిచ్చారు.

## రాష్ట్రంలో చలన చిత్రాభివృద్ధికి ముందుకొచ్చిన తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్



కందుల దుర్గేష్

**విజయవాడ ,సెప్టెంబరు30, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో తెలుగు చలనచిత్రాభివృద్ధికి తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలుగు నిర్మాతల మండలి ముందుకొచ్చిందని రాష్ట్ర సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ " ఎక్స్ " వేదికగాద తెలిపారు. తెలుగు సినీ పరిశ్రమ నుంచి ఒక బృందం త్వరలో అమరావతిని సందర్శించనుంది. చిత్ర పరిశ్రమ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి కావలసిన సహకారం, ప్రోత్సాహకాలు, అనుమతులు తదితర అంశాలపై ఆ బృందం చర్చించనుంది. ప్రకృతి రమణీయతకు, సుందరమైన ప్రదేశాలకు నెలవైన ఏపీలో తెలుగు చలన చిత్ర పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, రాష్ట్రానికి రావాలని ఇటీవల తాము లేఖపై తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సానుకూలంగా స్పందించిందని పర్యాటక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వివరించారు.. ఏపీలో తెలుగు సినీ పరిశ్రమ అభివృద్ధికి సంసిద్ధతను వ్యక్తం చేస్తూ మంత్రికి సహకరిస్తామని చలనచిత్ర వాణిజ్యమండలి తెలిపిందన్నారు. తెలుగు చిత్ర పరిశ్రమ నుంచి ఎపెక్స్ కమిటీ అమరావతికి రానుందన్నారు. ఏపీలో పరిశ్రమ అభివృద్ధికి చర్చించి, ప్రత్యేక కార్యాచరణతో ముందుకెళదాం. చిత్ర నిర్మాణాలకు ఏకగవాక్ష విధానంలో వివిధ అనుమతులు తదితర అంశాలపై చర్చిద్దాం అని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ తమకు గతంలో లేఖ రాసిందన్నారు..ఏపీలో సినిమా రంగ అభివృద్ధికి అన్ని చర్యలు తీసుకుంటామన్నారు.ఏపీలో పూర్తిగా నిర్మాణం జరుపుకునే చిత్రాలకు సహకారం అందిస్తామన్నారు.

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ విశాఖపట్నం వారి సమక్షంలో
క్రింది & 1వ అంతస్తు, శ్రీ నారాయణ భవన్, సాయిబాబా వీధి, డాబా గార్డెన్స్, విశాఖపట్నం-530020, ఆంధ్రప్రదేశ్.
Case No. OA. 1304/2023
చట్టం యొక్క సెక్షన్ 19 లోని సబ్-సెక్షన్ (4) క్రింద సమన్లు, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ (విధానం) రూల్స్, 1993 లోని రూల్ 5 యొక్క సబ్-రూల్(2ఎ) తో చదవండి.
దిగువ వారి మధ్యన:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, విశాఖపట్నం ప్రాతినిధ్యం వహిస్తున్న చీఫ్ మేనేజరు ...ధరఖాస్తుదారు
మరియు :
1. శ్రీ అచంట బ్రహ్మానందం
2. శ్రీమతి అచంట సుబ్బలక్ష్మి
3. శ్రీ ముళ్లపూడి ప్రసాద్
4. శ్రీమతి ముళ్లపూడి సీతారత్నం ...ప్రతివాదులు
టు:
3. శ్రీ. ముళ్లపూడి ప్రసాద్, డి.నెం 7-145, కళ్యాణమండపం దగ్గర, బ్రాహ్మిణ్స్ వీధి, దేవరాపల్లి గ్రామం మరియు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534313.
4. శ్రీమతి ముళ్లపూడి సీతారత్నం, భర్త: ప్రసాద్, డి.నెం 7-145, కళ్యాణమండపం దగ్గర, బ్రాహ్మిణ్స్ వీధి, దేవరాపల్లి గ్రామం మరియు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534313.
ప్రతివాదులు నెం. 3 మరియు 4 వారికి పత్రికా ప్రచురణ ద్వారా సమన్లు
OA-1304/2023, గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారి/రిజిస్ట్రార్ ముందు తేది. 08.10.2024న లిస్ట్ చేయబడినది. గౌరవనీయ ట్రిబ్యునల్ సెక్షన్ 19(4) క్రింద పేర్కొన్న దరఖాస్తుపై సమన్లు/నోటీసులు జారీచేయబడ్డాయి. OA-1304/2023 క్రింద రూ.22,35,925/- ఋణాల రికవరీ కొరకు దావా మీకు వ్యతిరేకంగా దాఖలు చేయబడ్డాయి. (పత్రాల కాపీలతో పాటు దరఖాస్తు మొదలైనవి జతచేయబడ్డాయి).
చట్టంలోని సెక్షన్ 19, సబ్ సెక్షన్ (4) ప్రకారం మీరు ప్రతివాదులు ఈ క్రింది విధంగా నిర్దేశించబడ్డారు:
(i) సమన్లు పంపిణీ చేసిన ముప్పై రోజులలోగా ప్రతిపాదించిన చర్య ఎందుకు మంజూరు చేయకూడదో చూపించడానికి;
(ii) అసలు దరఖాస్తు యొక్క క్రమ సంఖ్య 3ఎ క్రింద దరఖాస్తుదారు పేర్కొన్న ఆస్తులు మరియు ఇతర యాజమాన్యాలు కాకుండా ఇతర ఆస్తుల వివరాలను బహిర్గతం చేయడం;
(iii) అసలైన దరఖాస్తు యొక్క క్రమ సంఖ్య 3ఎ క్రింద బహిర్గతం చేయబడిన సెక్యూర్డ్ ఆస్తులు లేదా అటువంటి ఇతర ఆస్తులను అమ్మకం చేయడం లేదా ఇతర క్రయ వ్యవహారాల నుండి మీరు నిరోధించబడ్డారు. ఆస్తుల జోడింపు కోసం దరఖాస్తు యొక్క విచారణ పెండింగ్‌లో ఉంది.
(iv) మీరు ఈ లోపు ఆ ఆస్తులను క్రయం ద్వారా బదిలీ చేయకూడదు. విక్రయం లేదా ఇతరత్రా తమ వ్యాపారం యొక్క సాధారణ పద్ధతి తప్ప, భద్రతా ఆసక్తిని సృష్టించిన మరియు / లేదా ఇతర ఆస్తులు మరియు ఆస్తులపై ట్రిబ్యునల్ ముందస్తు అనుమతి లేకుండా అసలు దరఖాస్తు యొక్క క్రమ సంఖ్య 3ఎ క్రింద పేర్కొన్న లేదా బహిర్గతం చేయబడిన ఆస్తులును విక్రయించరాదు, లీజు లేదా ఇతరాత్ర ద్వారా బదలాయించకూడదు.
(v) సురక్షితమైన ఆస్తులు లేదా ఇతర ఆస్తులు మరియు ఆస్తులను విక్రయించడం ద్వారా వచ్చిన అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయానికి మీరు బాధ్యత వహించాలి మరియు అటువంటి విక్రయ ఆదాయాన్ని బ్యాంకు లేదా ఆర్థిక సంస్థల వద్ద సెక్యూరిటీ వడ్డీని కలిగి ఉన్న ఖాతాలో జమ చేయాలి.
మీకు దరఖాస్తుదారు అందించిన దావా యొక్క కాపీతో వ్రాతపూర్వక స్టేట్‌మెంట్‌ను ఫైల్ చేయాలని మరియు తేది. 08.10.2024న ఉదయం 10:30 ని॥లకు ప్రిసైడింగ్ ఆఫీసర్ / రిజిస్ట్రార్ ముందు హాజరు కావాలని కూడా మీరు నిర్దేశించబడ్డారు. మీరు దరఖాస్తు చేయుటలో విఫలమైతే మీ గైర్హాజరు సమయంలో నిర్ణయం తీసుకోబడుతుంది.
నా స్వహస్తములతో మరియు ఈ ట్రిబ్యునల్ యొక్క ముద్రతో తేది 11.09.2024న జారీచేయబడినది.
సమన్లు జారీ చేసిన
అధీకృత అధికారి వారి సంతకం

## పుస్తకంపై వచ్చిన రూ.50 లక్షల ఆదాయం పేద విద్యార్థులకు: మాజీ మంత్రి గల్లా అరుణకుమారి

**విజయవాడ సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** చిన్నతనంలోనే తల్లి మరణించగా తండ్రి పెంపకంలో సమాజాన్ని చదివారు ఆమె. మాజీ మంత్రిగా, అమరరాజ సంస్థల సహ వ్యవస్థాపకురాలిగా పేరుప్రఖ్యాతులున్నా ఆమె నిత్య సమాజ సేవకురాలు, రాజగోపాల నాయుడు కుమార్తెగా, రామచంద్ర నాయుడు భార్యగా జయదేవ్ రమాదేవిల తల్లిగా మాత్రమే కాక ఓ రచయితగా అవతారమెత్తి తన జీవితాన్ని తానే రాసుకున్నారు. ఆమే చిత్తూరు జిల్లాకు చెందిన గల్లా అరుణకుమారి, ఇటీవల ఆవిష్కరించిన ఆమె స్వీయచరిత్ర పుస్తకం మొదటి ప్రతులు 5000లకు పైగా అమ్ముడయ్యాయి. వచ్చిన నగదును పేద విద్యార్థుల చదువులకు ఉపయోగపడేలా ట్రస్ట్‌కు విరాళంగా అందించనున్నారు. ఈ సందర్భంగా ఆమె ఈనాడుతో మాట్లాడారు. నిజానికి ఈ పుస్తకాన్ని ఉచితంగానే ఇవ్వాలన్న ఆలోచన ఉండేది. కానీ నా స్వీయచరిత్ర రాయడంలో సహకరించిన రచయితల నామిని సుబ్రహ్మణ్యం నాయుడు, సాకం నాగరాజాలు ఉచితంగా ఇవ్వడం వల్ల ఎదురయ్యే పరిస్థితులను వివరించారు. వెయ్యి పేజీలు ఉన్న ఈ పుస్తక ప్రతులను అమ్మిన సొమ్మును సేవా కార్యక్రమాలకు వాడాలని అప్పటికప్పుడే, అనుకున్నా. పుస్తకం వెల రూ.1000 గా నిర్ణయించింది. ఆ సందర్భంలోనే తొలి ముద్రణలో 5000 పైగా పుస్తకాలు అమ్ముడుపోయాయి. వచ్చిన డబ్బు రూ.50 లక్షలనే అక్టోబరు 2న శ్రీకృష్ణదేవరాయ ఎడ్యు కేషనల్ ట్రస్ట్‌కు విరాళంగా ఇస్తున్నా. నేను చదువుకునే రోజుల్లో మా ఊళ్లో బాగా చదివే ఓ విద్యార్థి ఉండేవారు. పేదరికంవల్ల చదువుకు ఇబ్బంది ఏర్పడటంతో మా నాన్న అతనికి పాకెట్ మనీగా కొంత సొమ్మిచ్చేవారు. అది గమనించిన నేను నా మిత్రుల సహకారంతో నెలకు కొంత సొమ్ము జమచేసి, ఆ అబ్బాయి పుస్తకాల ఖర్చులకు ఇచ్చేవాళ్లం, పెళ్లి తరువాత మా ఆయనకు ఈ విషయం తెలియడంతో అలాంటి వాళ్లకోసం ఏదైనా చేయాలని ఆలోచించి స్వచ్ఛంద సంస్థను స్థాపించారు. అప్పటినుంచి చదువుకునే పేద విద్యార్థులకు ఉపకారవేతనాలు అందిస్తున్నాం. నా ఈ విరాళం కూడా వాళ్లకు ఈ విధంగానే ఉపయోగపడ నుంది. ఇటీవల ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి అచ్చెన్నాయుడు పుస్తకం అందజేశా వాళ్లిద్దరి దగ్గరా డబ్బులు తీసుకున్నాం. రూ.వెయ్యి ఇచ్చిన తరువాత ఈ పుస్తకం చదువుతాను. ఒకవేళ కంటెంట్ లేకుంటే నా రూ.వెయ్యి నాకు తిరిగివ్వాలి అని సీఎం సరదాగా అన్నారు. వెంటనే కంటెంట్ నచ్చకపోతే రూ.వెయ్యి కాదు నేనే మీకు రూ.రెండు వేలు ఇస్తా అని నవ్వుతూ నేనూ సవాల్ విసిరాను. నిజానికి ఒకప్పటిలా పుస్తకాలు చదివేవాళ్లు లేరు. చిన్నపిల్లలకు కథలు చెప్పి గోరుముద్దలు తినిపించే రోజుల నుంచి సెల్‌ఫోన్‌లో వీడియోలు చూపించి అన్నం పెట్టే రోజుల్లోకి వచ్చాం. చేతిరాతలు తగ్గిపోయాయి.

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ విశాఖపట్నం వారి సమక్షంలో
క్రింది & 1వ అంతస్తు, శ్రీ నారాయణ భవన్, సాయిబాబా వీధి, డాబా గార్డెన్స్, విశాఖపట్నం-530020, ఆంధ్రప్రదేశ్.
Case No. OA. 1325/2023
చట్టం యొక్క సెక్షన్ 19 లోని సబ్-సెక్షన్ (4) క్రింద సమన్లు, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ (విధానం) రూల్స్, 1993 లోని రూల్ 5 యొక్క సబ్-రూల్(2ఎ) తో చదవండి.
దిగువ వారి మధ్యన:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, విశాఖపట్నం ప్రాతినిధ్యం వహిస్తున్న చీఫ్ మేనేజరు ...ధరఖాస్తుదారు
మరియు
1. శ్రీమతి ముళ్లపూడి సీతారత్నం
2. శ్రీ ముళ్లపూడి ప్రసాద్
3. శ్రీ అచంట బ్రహ్మానందం
4. శ్రీమతి అచంట సుబ్బ లక్ష్మి ...ప్రతివాదులు
టు:
D1. శ్రీమతి ముళ్లపూడి సీతారత్నం, భర్త: ప్రసాద్, డి.నెం 7-145, కళ్యాణమండపం దగ్గర, బ్రాహ్మిణ్స్ వీధి, దేవరాపల్లి గ్రామం మరియు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534313.
D3. శ్రీ అచంట బ్రహ్మానందం, తండ్రి: వెంకటరావు, డి.నెం. 4-115/A, పల్లంట్ల వాటర్ ట్యాంకు ఎదురుగా, దేవరాపల్లి గ్రామం మరియు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534313.
ప్రతివాదులు నెం. 1 మరియు 3 వారికి పత్రికా ప్రచురణ ద్వారా సమన్లు
OA-1325/2023, గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారి/రిజిస్ట్రార్ ముందు తేది. 08.10.2024న లిస్ట్ చేయబడినది. గౌరవనీయ ట్రిబ్యునల్ సెక్షన్ 19(4) క్రింద పేర్కొన్న దరఖాస్తుపై సమన్లు/నోటీసులు జారీచేయబడ్డాయి. OA-1325/2023 క్రింద రూ. 22,42,975.58 పై ఋణాల రికవరీ కొరకు దావా మీకు వ్యతిరేకంగా దాఖలు చేయబడ్డాయి. (పత్రాల కాపీలతో పాటు దరఖాస్తు మొదలైనవి జతచేయబడ్డాయి).
చట్టంలోని సెక్షన్ 19, సబ్ సెక్షన్ (4) ప్రకారం మీరు ప్రతివాదులు ఈ క్రింది విధంగా నిర్దేశించబడ్డారు:
(i) సమన్లు పంపిణీ చేసిన ముప్పై రోజులలోగా ప్రతిపాదించిన చర్య ఎందుకు మంజూరు చేయకూడదో చూపించడానికి;
(ii) అసలు దరఖాస్తు యొక్క క్రమ సంఖ్య 3ఎ క్రింద దరఖాస్తుదారు పేర్కొన్న ఆస్తులు మరియు ఇతర యాజమాన్యాలు కాకుండా ఇతర ఆస్తుల వివరాలను బహిర్గతం చేయడం;
(iii) అసలైన దరఖాస్తు యొక్క క్రమ సంఖ్య 3ఎ క్రింద బహిర్గతం చేయబడిన సెక్యూర్డ్ ఆస్తులు లేదా అటువంటి ఇతర ఆస్తులను అమ్మకం చేయడం లేదా ఇతర క్రయ వ్యవహారాల నుండి మీరు నిరోధించబడ్డారు. ఆస్తుల జోడింపు కోసం దరఖాస్తు యొక్క విచారణ పెండింగ్‌లో ఉంది.
(iv) మీరు ఈ లోపు ఆ ఆస్తులను క్రయం ద్వారా బదిలీ చేయకూడదు. విక్రయం లేదా ఇతరత్రా తమ వ్యాపారం యొక్క సాధారణ పద్ధతి తప్ప, భద్రతా ఆసక్తిని సృష్టించిన మరియు / లేదా ఇతర ఆస్తులు మరియు ఆస్తులపై ట్రిబ్యునల్ ముందస్తు అనుమతి లేకుండా అసలు దరఖాస్తు యొక్క క్రమ సంఖ్య 3ఎ క్రింద పేర్కొన్న లేదా బహిర్గతం చేయబడిన ఆస్తులును విక్రయించరాదు, లీజు లేదా ఇతరాత్ర ద్వారా బదలాయించకూడదు.
(v) సురక్షితమైన ఆస్తులు లేదా ఇతర ఆస్తులు మరియు ఆస్తులను విక్రయించడం ద్వారా వచ్చిన అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయానికి మీరు బాధ్యత వహించాలి మరియు అటువంటి విక్రయ ఆదాయాన్ని బ్యాంకు లేదా ఆర్థిక సంస్థల వద్ద సెక్యూరిటీ వడ్డీని కలిగి ఉన్న ఖాతాలో జమ చేయాలి.
మీకు దరఖాస్తుదారు అందించిన దావా యొక్క కాపీతో వ్రాతపూర్వక స్టేట్‌మెంట్‌ను ఫైల్ చేయాలని మరియు తేది. 08.10.2024న ఉదయం 10:30 ని॥లకు ప్రిసైడింగ్ ఆఫీసర్ / రిజిస్ట్రార్ ముందు హాజరు కావాలని కూడా మీరు నిర్దేశించబడ్డారు. మీరు దరఖాస్తు చేయుటలో విఫలమైతే మీ గైర్హాజరు సమయంలో నిర్ణయం తీసుకోబడుతుంది.
నా స్వహస్తములతో మరియు ఈ ట్రిబ్యునల్ యొక్క ముద్రతో తేది 11.09.2024న జారీచేయబడినది.
సమన్లు జారీ చేసిన
అధీకృత అధికారి వారి సంతకం

డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ విశాఖపట్నం వారి సమక్షంలో
క్రింది & 1వ అంతస్తు, శ్రీ నారాయణ భవన్, సాయిబాబా వీధి, డాబా గార్డెన్స్, విశాఖపట్నం-530020, ఆంధ్రప్రదేశ్.
Case No. OA. 1305/2023
చట్టం యొక్క సెక్షన్ 19 లోని సబ్-సెక్షన్ (4) క్రింద సమన్లు, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ (విధానం) రూల్స్, 1993 లోని రూల్ 5 యొక్క సబ్-రూల్(2ఎ) తో చదవండి.
దిగువ వారి మధ్యన:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచ్, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, విశాఖపట్నం ప్రాతినిధ్యం వహిస్తున్న చీఫ్ మేనేజరు ...ధరఖాస్తుదారు
మరియు
1. శ్రీ/శ్రీమతి అచంట సుబ్బలక్ష్మి
2. శ్రీ అచంట బ్రహ్మానందం
3. శ్రీ ముళ్లపూడి ప్రసాద్ ...ప్రతివాదులు
టు:
3. శ్రీ ముళ్లపూడి ప్రసాద్, డి.నెం 7-145, కళ్యాణమండపం దగ్గర, బ్రాహ్మిణ్స్ వీధి, దేవరాపల్లి గ్రామం మరియు మండలం, పశ్చిమ గోదావరి జిల్లా-534313.
ప్రతివాది నెం. 3 వారికి పత్రికా ప్రచురణ ద్వారా సమన్లు
OA-1305/2023, గౌరవనీయ ప్రిసైడింగ్ అధికారి/రిజిస్ట్రార్ ముందు తేది. 08.10.2024న లిస్ట్ చేయబడినది. గౌరవనీయ ట్రిబ్యునల్ సెక్షన్ 19(4) క్రింద పేర్కొన్న దరఖాస్తుపై సమన్లు/నోటీసులు జారీచేయబడ్డాయి. OA-1305/2023 క్రింద రూ. 32,73,084.19 పై ఋణాల రికవరీ కొరకు దావా మీకు వ్యతిరేకంగా దాఖలు చేయబడ్డాయి. (పత్రాల కాపీలతో పాటు దరఖాస్తు మొదలైనవి జతచేయబడ్డాయి).
చట్టంలోని సెక్షన్ 19, సబ్ సెక్షన్ (4) ప్రకారం మీరు ప్రతివాదులు ఈ క్రింది విధంగా నిర్దేశించబడ్డారు:
(i) సమన్లు పంపిణీ చేసిన ముప్పై రోజులలోగా ప్రతిపాదించిన చర్య ఎందుకు మంజూరు చేయకూడదో చూపించడానికి;
(ii) అసలు దరఖాస్తు యొక్క క్రమ సంఖ్య 3ఎ క్రింద దరఖాస్తుదారు పేర్కొన్న ఆస్తులు మరియు ఇతర యాజమాన్యాలు కాకుండా ఇతర ఆస్తుల వివరాలను బహిర్గతం చేయడం;
(iii) అసలైన దరఖాస్తు యొక్క క్రమ సంఖ్య 3ఎ క్రింద బహిర్గతం చేయబడిన సెక్యూర్డ్ ఆస్తులు లేదా అటువంటి ఇతర ఆస్తులను అమ్మకం చేయడం లేదా ఇతర క్రయ వ్యవహారాల నుండి మీరు నిరోధించబడ్డారు. ఆస్తుల జోడింపు కోసం దరఖాస్తు యొక్క విచారణ పెండింగ్‌లో ఉంది.
(iv) మీరు ఈ లోపు ఆ ఆస్తులను క్రయం ద్వారా బదిలీ చేయకూడదు. విక్రయం లేదా ఇతరత్రా తమ వ్యాపారం యొక్క సాధారణ పద్ధతి తప్ప, భద్రతా ఆసక్తిని సృష్టించిన మరియు / లేదా ఇతర ఆస్తులు మరియు ఆస్తులపై ట్రిబ్యునల్ ముందస్తు అనుమతి లేకుండా అసలు దరఖాస్తు యొక్క క్రమ సంఖ్య 3ఎ క్రింద పేర్కొన్న లేదా బహిర్గతం చేయబడిన ఆస్తులును విక్రయించరాదు, లీజు లేదా ఇతరాత్ర ద్వారా బదలాయించకూడదు.
(v) సురక్షితమైన ఆస్తులు లేదా ఇతర ఆస్తులు మరియు ఆస్తులను విక్రయించడం ద్వారా వచ్చిన అమ్మకం ద్వారా వచ్చిన ఆదాయానికి మీరు బాధ్యత వహించాలి మరియు అటువంటి విక్రయ ఆదాయాన్ని బ్యాంకు లేదా ఆర్థిక సంస్థల వద్ద సెక్యూరిటీ వడ్డీని కలిగి ఉన్న ఖాతాలో జమ చేయాలి.
మీకు దరఖాస్తుదారు అందించిన దావా యొక్క కాపీతో వ్రాతపూర్వక స్టేట్‌మెంట్‌ను ఫైల్ చేయాలని మరియు తేది. 08.10.2024న ఉదయం 10:30 ని॥లకు ప్రిసైడింగ్ ఆఫీసర్ / రిజిస్ట్రార్ ముందు హాజరు కావాలని కూడా మీరు నిర్దేశించబడ్డారు. మీరు దరఖాస్తు చేయుటలో విఫలమైతే మీ గైర్హాజరు సమయంలో నిర్ణయం తీసుకోబడుతుంది.
నా స్వహస్తములతో మరియు ఈ ట్రిబ్యునల్ యొక్క ముద్రతో తేది 11.09.2024న జారీచేయబడినది.
సమన్లు జారీ చేసిన
అధీకృత అధికారి వారి సంతకం

## ప్రజా సమస్యలపై డిఆర్ఎంను కలిసిన సిపిఐ నేతలు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** రైలు ప్రయాణికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ప్రతినిధి బృందం డిఆర్ఎం విజయ్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. దీర్ఘకాలంగా రైల్వేకు సంబంధించిన అనేక సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయని వాటిని పరిశీలించి పరిష్కరించాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేవరగుడి జగదీష్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం సోమవారం డిఆర్ఎం విజయ్‌కుమార్‌ను కలిసి చర్చించింది. ధర్మవరం నుంచి మచిలీపట్నం వెళ్లే నెంబర్ 17216 ధర్మవరంలో సాయంత్రం 5:30 గంటలకు బయల్దేరి మచిలీపట్నంకు మరుసటి రోజు ఉదయం 9:15 గంటలకు చేరుతుంది. గుంటూరు నుంచి విజయవాడ 32 కి.మీ మాత్రమే ఉండగా ఈ రైలు గుంటూరుకు ఉదయం 4:15 గంటల వచ్చి, విజయవాడకు 6:20 గంటలకు చేరుతుందని, ఈ మధ్య ప్రయాణం 2 గంటలు తీసుకుంటుందని వివరించారు. కొండాపురంకు రాత్రి 7:44 గంటలకు వచ్చి 8:55 గంటలకు ఎర్రగుంట్లకు చేరుతుంది. ఈ మధ్య 41 కిలోమీటర్లు ఉండగా ఒక గంటా 10 నిమిషాలు సమయాన్ని తసీఉకుంటుందని తద్వారా 17216 రైలును వృథా సమయాన్ని తగ్గించ వలసిందిగా కోరుతున్నామన్నారు. అలాగే రైలు నెంబర్ 17216 నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్, ప్రస్తుతం ధర్మవరం నుంచి తిరుపతి మీదుగా నర్సాపూర్‌కు ఉన్నది. ఈ రైలు ధర్మవరం నుంచి తిరుపతి వరకు ఖాళీగా వెళ్తున్నందున 17248 నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్ రైలును అనంతపురం నుంచి బయల్దేరే విధంగా చేయడం వల్ల అనంతపురం నుంచి తిరుపతి వరకు ఈ రైలు పూర్తిగా ప్రయాణికులతో నిండిపోతుంది.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం
అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన
SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.
టు,
ఋణగ్రహీత'ల చిరునామా: శ్రీ బందారు రాము, తండ్రి : శ్రీ బందారు సాంబయ్య, డి.నెం. 2-300/1, బ్రాహ్మిణ్స్ వీధి, బుర్రిలంక గ్రామం, కడియం మండలం, తూర్పు గోదావరి జిల్లా - 533126. హామీదారు : శ్రీ గంగుమళ్ళ సత్యనారాయణ, తండ్రి : శ్రీ లేటు వెంకట రావు, డి.నెం. 11-268/1, కడియపులంక, తూర్పు గోదావరి జిల్లా - 533126.
సర్ / మేడమ్
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.03-04-2023న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది.02-04-2023 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.1,18,40,553/- (అక్షరాల ఒక కోటి పద్దెనిమిది లక్షల నలభై వేల ఐదు వందల యాభై మూడు రూపాయలు మాత్రమే) + తేది.03.04.2023 నుండి కాంట్రాక్చ్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.
మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.05.06.2023న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.11-06-2023న (ఈనాడు : తూర్పుగోదావరి జిల్లా ఎడిషన్ (తెలుగు) మరియు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ : తాడేపల్లిగూడెం ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.
తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.03-04-2023న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.
స్థిరాస్తి వివరములు
రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.765/2019, తేది.25.02.2019 ప్రకారం శ్రీ బందారు రాము, తండ్రి : శ్రీ బందారు సాంబయ్య గారి పేరున గల ఆస్తి : తూర్పు గోదావరి జిల్లా, కడియం సబ్ రిజిస్ట్రీ, కడియం మండలం, వేమగిరి గ్రామ పంచాయితీ, వేమగిరి గ్రామం, ఆర్.ఎస్.నెం.42కు సంబంధించి సబ్ -డివిజన్ ప్రకారం ప్రస్తుత ఆర్.ఎస్.నెం.42/5 లోని మొత్తం విస్తీర్ణం ఎ.0.28.16 సెంట్లు, దీనిలో తూర్పు వైపు ఎ.0.18.84 సెంట్లు మరియు ఆర్.ఎస్.నెం.42/6 లోని మొత్తం విస్తీర్ణం ఎ.0.28.20 సెంట్లు, మొత్తం కలిపి ఎ.0.47.04 సెంట్లు లేదా 2,274.8 చ॥గ॥ల (రోడ్డు విస్తరణ తరువాత - 1815.73 చ॥గ॥లు) విస్తీర్ణం గల జిరాయితీ మెట్ట భూమి అన్నీ ఈజిమెంటరీ హక్కులు, నీటి సదుపాయాలు మొ॥వాటితో సహా కలదు. హద్దులు : డాక్యుమెంట్ ప్రకారం: ఉత్తరం : వి. వెంకటాచలం గారికి చెందిన వ్యవసాయ భూమి, దక్షిణం : రత్న ప్లాస్టిక్ మరియు ఇతరులకు చెందిన వ్యవసాయ భూమి, తూర్పు : వి. వెంకటాచలం గారికి చెందిన వ్యవసాయ భూమి, పడమర : ప్రగాడరెడ్డి రాంబాబు గారికి చెందిన వ్యవసాయ భూమి. వాస్తవంగా హద్దులు: ఉత్తరం : రాము & ఇతరులు వదిలిన 33' వెడల్పు రోడ్డు, దక్షిణం : రత్న ప్లాస్టిక్ మరియు ఇతరులకు చెందిన వ్యవసాయ భూమి, తూర్పు: వి. వెంకటాచలం గారికి చెందిన వ్యవసాయ భూమి, పడమర : ప్రగాడరెడ్డి రాంబాబు గారికి చెందిన వ్యవసాయ భూమి.
పైన తెలిపిన హద్దులలో విస్తీర్ణం ఎ.0.47.04 సెంట్లు లేదా 2,274.8 చ॥గ॥లు (రోడ్డు విస్తరణ తరువాత - 1815.73 చ॥గ॥లు), అన్నీ ఈజిమెంటరీ హక్కులతో కలదు.
తేది: 30-09-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం
అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన
SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) ప్రకారం జారీ చేయడమైనది.
టు,
ఋణగ్రహీత'ల చిరునామా: శ్రీ రత్నం వీర్రాజు, తండ్రి : శ్రీ కృష్ణమూర్తి, డి.నెం.4-137, రత్నం వారి వీధి, కడియపులంక, కడియం మండలం, తూర్పు గోదావరి జిల్లా - 533126.
హామీదారులు : 1) శ్రీమతి రత్నం రత్న కుమారి, భర్త : శ్రీ రత్నం వీర్రాజు, డి.నెం.4-137, రత్నం వారి వీధి, కడియపులంక, కడియం మండలం, తూర్పు గోదావరి జిల్లా - 533126.
2) శ్రీ గంగుమళ్ళ సత్యనారాయణ, తండ్రి : శ్రీ లేటు వెంకట రావు, డి.నెం.11-268/1, కడియపులంక, తూర్పు గోదావరి జిల్లా - 533126.
సర్ / మేడమ్
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది.03-04-2023న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది. 02-04-2023 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ.1,38,99,879/- (అక్షరాల ఒక కోటి ముప్పై ఎనిమిది లక్షల తొంభై తొమ్మిది వేల ఎనిమిది వందల డెభ్బై తొమ్మిది రూపాయలు మాత్రమే) + తేది.03.04.2023 నుండి కాంట్రాక్చ్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.
మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది.05.06.2023న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.11-06-2023న (ఈనాడు : తూర్పుగోదావరి జిల్లా ఎడిషన్ (తెలుగు) మరియు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ : తాడేపల్లిగూడెం ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.
తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులపై గల తేది.03-04-2023న డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల సదరు ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.
స్థిరాస్తి వివరములు
రిజిష్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.760/2019, తేది.25.02.2019 ప్రకారం శ్రీమతి రత్నం రత్న కుమారి, భర్త : శ్రీ రత్నం వీర్రాజు గారి పేరున గల ఆస్తి : తూర్పు గోదావరి జిల్లా, కడియం సబ్ రిజిస్ట్రీ, కడియం మండలం, వేమగిరి గ్రామ పంచాయితీ, వేమగిరి గ్రామం, ఆర్.ఎస్.నెం.43/1బి లోని మొత్తం విస్తీర్ణం ఎ.0.13 సెంట్లకు సంబంధించి సబ్ -డివిజన్ ప్రకారం ప్రస్తుత ఆర్.ఎస్.నెం.43/1బి2 లోని మొత్తం విస్తీర్ణం ఎ.0.11 సెంట్లు, ఆర్.ఎస్.నెం.43/2 లోని మొత్తం విస్తీర్ణం ఎ.0.1.02 సెంట్లకు సంబంధించి సబ్-డివిజన్ ప్రకారం ప్రస్తుత ఆర్.ఎస్.నెం.43/2ఎ లోని మొత్తం విస్తీర్ణం ఎ.0.17 సెంట్లు, ఆర్.ఎస్.నెం.43/2బి లోని మొత్తం విస్తీర్ణం ఎ.0.17 సెంట్లు, ఆర్.ఎస్.నెం.43/2సి లోని మొత్తం విస్తీర్ణం ఎ.0.17 సెంట్లు, దీనిలో పడమర వైపు ఎ.0.03 సెంట్లు కలిపి మొత్తం ఎ.0.48 సెంట్లు లేదా 2,323.2 చ॥గ॥ల (రోడ్డు విస్తరణ తరువాత - 1888.93 చ॥గ॥లు) విస్తీర్ణం గల జిరాయితీ మాగాణి భూమి అన్నీ ఈజిమెంటరీ హక్కులు, నీటి సదుపాయాలు మొ॥వాటితో సహా కలదు. హద్దులు: డాక్యుమెంట్ ప్రకారం: ఉత్తరం : వి. వెంకటాచలం గారికి చెందిన వ్యవసాయ భూమి, దక్షిణం: రత్న ప్లాస్టిక్ మరియు ఇతరులకు చెందిన వ్యవసాయ భూమి, తూర్పు : కె. వీర వెంకట సత్యనారాయణ గారికి అమ్మిన వ్యవసాయ భూమి, పడమర : ఎన్‌హెచ్-16 రోడ్డు. వాస్తవంగా హద్దులు : ఉత్తరం : వెలుగుబంటి వెంకటాచలం గారికి చెందిన వ్యవసాయ భూమి, దక్షిణం: 33' వెడల్పు రోడ్డు కొరకు వదిలిన స్థలం, తూర్పు : కొత్తపల్లి వీర వెంకట సత్యనారాయణ గారికి చెందిన వ్యవసాయ భూమి, పడమర : ఎన్‌హెచ్-16 రోడ్డు.
పైన తెలిపిన హద్దులలో విస్తీర్ణం ఎ.0.48 సెంట్లు లేదా 2,323.2 చ॥గ॥లు (రోడ్డు విస్తరణ తరువాత - 1888.93 చ॥గ॥లు), అన్నీ ఈజిమెంటరీ హక్కులతో కలదు.
తేది: 30-09-2024 సం/- అధీకృత అధికారి,
ప్రదేశం: విశాఖపట్నం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

వార్త

కోపంగా ఉన్నప్పుడు నీవు ఏ పని చేయొద్దు, అప్పుడు అన్నీ పొరపాట్లే చేస్తావు.

-బల్తజాన్


# జ్వరాల వలయంలో ప్రజారోగ్యం

జనారోగ్యమే జాతి మహాభాగ్యమనే ఆశయం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని, దేశ ప్రజలందరికి వైద్యసేవలు అందుబాటులోకి తెస్తామని పాలకులు ఎంతగా చెప్తున్నా ఆశించిన ఫలితాలు చేకూరడం లేదు. ఇప్పటికే గత ఎనిమిది దశాబ్దాలుగా ఎన్నో లక్షల కోట్లు ప్రజారోగ్యంపై వెచ్చించినా,వెచ్చిస్తున్నా లక్ష్యానికి కనుచూపుమేరలోకి కూడా చేరుకోవడం లేదు. అధికార లెక్కల ప్రకారమే దేశవ్యాప్తంగా దాదాపు నలభై ఏడు కోట్ల మందికిపైగా మందులు అందుబాటులో లేవు. దేశంలో దిగువ మధ్యతరగతి పెట్టే ఖర్చులో దాదాపు డెబ్భైశాతంపైగా మందుల కొనుగోళ్లకే ఖర్చు చేస్తున్నారు. అది యేడాదియేడాదికి పెరిగి కుటుంబాలపై మోయలేని భారం పడుతున్నది. ఈ మందుల్లో కూడా నాసిరకం, నకిలీవి పెరిగి జనారోగ్యాన్ని పతనం అంచుకు తీసుకుపోతున్నాయి. దేశవ్యాప్తంగా దాదాపు ఇరవైఐదువేలకుపైగా రకాల మందులు నమోదై ఉంటే రెట్టింపు స్థాయిలో అనధికారికంగా నకిలీ, నాసిరకం మందులు చెలామణి అవుతున్నాయి. ప్రజారోగ్యాన్ని గుల్ల చేస్తున్న ఈ నకిలీ మందులను ఒక వ్యూహం ప్రకారం ప్రవేశపెడుతున్నారు. మందుల్లో ప్రమాణికత దెబ్బతినడం వల్ల చోటుచేసుకుంటున్న అనర్థాలు అన్నీఇన్నీకావు. ఈ నాసిరకం మందులు కొత్తగా ఇప్పటికిప్పుడు పుట్టుకురాకపోయినా, ఎప్పటి నుంచో ఉన్నా ఇటీవల కాలంలో విపరీతంగా పెరిగిపోయాయి. గతంలో ముంబయిలో నాసిరకం మందులతో డజన్ మందికిపైగా మరణించడంతో ఆనాటి ప్రభుత్వం జస్టిస్ లెంటిన్ కమిషన్‌ను నియమించింది. మంత్రిత్వ స్థాయి మొదలు దిగువస్థాయి వరకు ఆరోగ్య ఔషధి విభాగాల్లోని లొసుగులను, వైఫల్యాలను అవినీతిని ఎత్తిచూపుతూ లెంటిన్ ఆనాడే తన నివేదికలో స్పష్టంగా పేర్కొన్నారు. కానీ ఆ నివేదికలో చేసిన ప్రతిపాదనలను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదనే చెప్పొచ్చు. ఈ నాసిరకం మందుల వల్ల కలిగే దుష్ప్రభావాలను అటుంచి వైద్యుడి వైఫల్యమా?ఉపయోగించిన మందులు కారణమా? అర్థం కాక మళ్లీమళ్లీ పరీక్షలు చేయిస్తూ ఇతర మందులతో రోగులపై ప్రయోగాలు చేస్తున్నారు. దానివల్ల ఆరోగ్యంతో పాటు ఆర్థికంగా కూడా కుప్పకూలిపోతున్నారు. ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కోకొల్లలు. అసలు వైద్య,ఆరోగ్య విషయంలో నిర్దిష్టమైన ప్రణాళిక, ముందుచూపు లేకపోవడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. గత నెల రోజులుగా తెలుగు రాష్ట్రాలతోసహా దేశవ్యాప్తంగా విస్తరిస్తున్న విషజ్వరాలు ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలను అతలాకుతలం చేస్తున్నాయి. హైదరాబాద్‌తోసహా ఎన్నో నగరాలు జ్వరాల బారినపడిన రోగులతో కిటకిటలాడిపోతున్నాయి. కొన్ని ప్రైవేట్ ఆస్పత్రులు రోగుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇష్టానుసారంగా డబ్బులు వసూలు చేసుకుంటున్నారు. అన్నింటికంటే ముఖ్యంగా ఇటీవల డెంగ్యూవ్యాధి ప్రబలిపోతున్నది. భారతదేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా కూడా ఈ వ్యాధి మానవాళిపై పంజా విసురుతున్నది. యేటా దాదాపు నలభై కోట్ల మంది ఈ వ్యాధిబారిన పడుతున్నారని, అందులో నలభైవేల మందికిపైగా అసువులు బాస్తున్నట్లు అంచనా. ఆసియా ఖండంలోనే ఇది అధికంగా విస్తరిస్తున్నది. భారత్‌లో అధికార లెక్కలప్రకారమే ఈ యేడాది దాదాపు రెండులక్షలకుపైగా కేసులు నమోదైనట్లు సమాచారం. రాష్ట్రాలవారీగా చూస్తే కేరళలో అధికకేసులు నమోదుకాగా ఆ తర్వాత ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో కూడా భారీసంఖ్యలోనే ఈ వ్యాధిబారిన పడుతున్నారు. ముందుగా గుర్తించిన వారు సకాలంలో చికిత్స చేయించుకోగలిగితే బయటపడగలుగుతున్నారు. వ్యాధిముదిరిన తర్వాత ప్లేట్‌లెట్స్ పడిపోయి బలహీనత ఆవరించి ప్రాణాలు పోతున్న సంఘటనలు కూడా తరుచుగా జరుగుతున్నాయి. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లోనూ ఈ వ్యాధి విస్తరిస్తున్నట్లు వార్తలు అందుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో పరిస్థితి ఆందోళనకరంగాఉంది. సకాలంలో వ్యాధిని గుర్తించలేకపోతున్నారు. తెలుసుకునే సరికి ప్రాణాలకు ముప్పువస్తున్నది. వైద్యం విషయంలో కూడా స్పష్టత లేదనిచెప్పొచ్చు. అన్నింటికంటే ముఖ్యంగా డెంగ్యూ వ్యాధికి ఇప్పటివరకు కచ్చితమైన టీకా, ఔషధం లేకవడంతో విస్తరణను అడ్డుకోలేకపోతున్నారు. ఇక ఈ వ్యాధితో పాటు స్వైన్‌ఫ్లూ, చికెన్‌గున్యా లాంటి వ్యాధులు ప్రబలిపోతున్నాయి. అందుకు తగినట్లుగా ఆస్పత్రులు కానీ, సిబ్బంది కానీ లేరనేది నిర్వివాదాంశం. దారిద్ర్యరేఖ దిగువనున్న బడుగువర్గాల కుటుంబాలకు కనీసవైద్యం అందుబాటులో లేదు. దీంతో గ్రామాల్లో వచ్చీరాని వైద్యంతో డాక్టర్లుగా చెలామణి అవుతూ మందులు ఇచ్చేవారు రోజురోజుకు పెరిగిపోతున్నారు. కనీసం మందుల పేర్లు రాయలేనివారు కూడా డాక్టర్ల జాబితాలో చేరిపోతున్నారు. అలాంటివారు చిన్నచిన్న ఆపరేషన్లకు కూడా వెనుకాడడం లేదు. అర్హతలేని వైద్యులు చేసే ఇలాంటి చికిత్సల్లో కొన్ని సందర్భాల్లో ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ఈ పరిస్థితులు అంతకంతకు పెరుగుతుండడం ఆందోళన కలిగించే అంశం. ప్రపంచ ఆరోగ్య సంస్థ విడుదల చేసిన నివేదిక ప్రకారం అల్లోపతి వైద్యం చేసేవారిలో యాభై ఏడు శాతానికిపైగా ఎటువంటి విద్యార్హతలులేవనే విషయం వెలుగు చూసింది. అలా వైద్యులుగా చెలామణి అవుతున్నవారిలో పంతొమ్మిది శాతం మందికి మాత్రమే అర్హత ఉన్నట్లు బయటపడింది. అల్లోపతితోపాటు హోమియోపతి, ఆయుర్వేదం, యునాని, సిద్ధ, యోగ విధానాల్లో వైద్యులతో కలిపి భారత్‌లో లక్ష జనాభాకు కేవలం ఎనభైమంది మాత్రమే ఉన్నారు. వారిలో సంబంధిత పట్టా కలిగిన వారు ముప్పైఆరు మంది మాత్రమే. ప్రమాణాల ప్రకారం వైద్యుల రోగుల నిష్పత్తి ప్రతి వెయ్యి మందికి ఒకరు ఉండాలి. రాబోయే రోజుల్లో ప్రజారోగ్యం అత్యంత క్లిష్ట పరిస్థితులు ఎదుర్కోబోతున్నట్లు వైద్య నిపుణులే అభిప్రాయపడుతున్నారు. పాలకులు గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రజారోగ్యం ఎదుర్కోబోతున్న సవాళ్లకు సమాయత్తం కావాలి.



కోరకుండానే పరులను కష్టాల్లో ఆదుకోవడం ఉత్తముల స్వభావం.

సిసి కోల్టన్



చెడును విస్మరించి మంచిని సంస్కరించి సంరక్షించుకోవడం యోగ్యత లక్షణం.

వివేకానంద


# మేలైన తెలంగాణకు 'గ్యారంటీ'ల దారి!

**ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి పదవిలోకి వచ్చినప్పుడు మంచి వాతావరణాన్ని, తన ప్రవర్తనతోబాటు చొచ్చుకొనిపోయే గుణంతో ఏర్పరుచుకున్నారు! ఇంటాబయటా రాజకీయ శత్రువులేగాదు,మిత్రుల ముసుగులో వున్న శత్రువులు గూడా అదను చూసి దెబ్బతీసే ప్రయత్నం చేస్తారు.! కాంగ్రెసులో ఆ సంస్కృతి ఈ నాటిదికాదు. మహామహులే తలవంచుకోక తప్పలేదు. అందుకనే పోరాటంతోబాటు రాజకీయం తెలిసిన నాయకుడిగా రేవంత్‌రెడ్డి ప్రతి విషయంలోనూ ముందుచూపుతో ఆచితూచి అడుగేయాలి! అవసరమనుకున్న చోట గూడా మాట మీరగూడదు. ఓపికగా వుండటం నాయకుడికి చిరాకు కలిగిస్తుందేమో కాని, ఎదిరించే వారికి యిబ్బందిగా మారుతుంది. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ఈ విధంగా వుండగలరు అని ఎవరూ ఊహించలేదు! మూణ్ణాల ముచ్చటకాదు. కొన్నేళ్ల ముచ్చటయిన నాయకత్వాన్ని తెలంగాణ ప్రజలు ఆశిస్తున్నారు.**



రావులపాటి సీతారాంరావు

ఈ సంవత్సరం డిసెంబర్ నెల వచ్చేసరికి తెలంగాణలో కాంగ్రెసు ప్రభుత్వం - రేవంత్‌రెడ్డి నేతృత్వంలో ఏర్పడి ఏడాది కాలం నిండుతుంది. ఈ సంవత్సరంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం జయాపజయాలు సమీక్షించుకోవాల్సిన అవసరం ప్రజలకూ, పార్టీలకూ ముఖ్యంగా ప్రభుత్వంలోని వారికి, ప్రతిపక్షాలకు ఏర్పడటంలో విస్మయం చెందాల్సిన అవసరం లేదు! కాంగ్రెసు పార్టీ అసెంబ్లీ ఎన్నికలలో నెగ్గి, భారతీయ రాష్ట్రసమితి (బిఆర్ఎస్)ని తొలగించి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది! తొమ్మిది సంవత్సరాలకు మించిన పదవీకాలం బిఆర్ఎస్ పార్టీకి ముగిసినట్లయింది. తెలంగాణ ఏర్పాటు తమ పార్టీ వలనే జరిగిందని కెసిఆర్ చెప్పుకోవటంలో ఎవరూ తప్పుబట్టలేని రోజులవి! నిర్విరామకృషితో ఎత్తుకుపైయెత్తులు వేస్తూ ఎవరూ ఊహించని రీతిలో కెసిఆర్ తెలంగాణ రాష్ట్ర సమితి జెండాని ఏ పార్టీ అందుకోలేని రీతిలో పైపైన ఎగరేయటం వల్లనే తెలంగాణ రాష్ట్ర పుట్టుక ఏర్పడిందని సామాన్యుడు గూడా నమ్మాడు! తిరుగులేని నాయకుడిగా తెలంగాణ జాతిపితగా కెసిఆర్‌ను కీర్తించే రోజులొచ్చినవని చాలామంది అనుకున్నారు గూడా! కాని రాజకీయాలూ,రోజులూ అనుకున్న రీతిలో నడవకపోవటం, సర్వసాధారణంగా ఏర్పడే అనుభవాలు రాజకీయ నాయకులు గుర్తించకపోవటంవల్లనే వారు ఊహించని విధంగా మార్పులు సంభవిస్తాయి! అలాంటిమార్పే రేవంత్‌రెడ్డి ప్రభుత్వ ఏర్పాటు. కనుమరుగైన మాట తెలంగాణా ఇచ్చింది సోనియా గాంధీ అన్నది తెరముందుకు కాంగ్రెసు పార్టీ దిగ్విజయంగా తీసుకొని వచ్చి, ఎన్నికలలో తమ జెండాను విజయవంతంగా రెపరెపలాడించటంతో కాంగ్రెసు మరొక్కసారి ప్రభుత్వంలోకి దూసుకొనిరావటం చాలామంది ఊహించని విషయమే! అసెంబ్లీ ఎన్నికలప్పుడు కాంగ్రెసు పార్టీ గ్యారంటీ అన్నపదాన్ని అద్భుతంగా వినియోగించుకొని తాముయిచ్చే ఎలక్షన్ వాగ్దానాలను'గ్యారంటీ'ల రూపంలో కూర్చి ప్రజలలోకి వదలటంతో ఆ బాణం పనిచేసి విజయాన్ని కాంగ్రెసుకు వరంగా మార్చింది. బిఆర్ఎస్ పార్టీ సామాన్యజనానికి క్రమేపీ పాలనలో అందుబాటులో లేకపోవటం శాపంగామారింది. అభివృద్ధి పథకాలుకొన్ని మొదటి అయిదు సంవత్సరాల పాలనలో కనపడటంతో, మరోమారు ప్రజలు బిఆర్ఎస్‌కు పట్టం కట్టారు. కాని వారి ఆశలు అడియాసలవుతున్నాయన్న భావన క్రమేపీ పెరగటంతో అధికారం ఆ పార్టీ నుంచి దూరమయింది. ప్రజాపాలన అందిస్తామన్న కాంగ్రెసు వాగ్దానాన్ని తెలంగాణ ప్రజలు నమ్మారు. ప్రగతిభవన్ పేరు జ్యోతీరావుపూలే ప్రజాభవన్‌గా మార్చటం, అంతకుమునుపు అందని సౌధంగా భావించిన ఆ భవనం ప్రజలకు తమ కష్టాలు ప్రభుత్వపరంగా చెప్పుకొనేందుకు అందుబాటులోకి రావటం, రేవంత్‌ప్రభుత్వం ఏర్పడిన మొదటి కొన్ని రోజులలోనే సంభవించటంతో ప్రజలకు ప్రభుత్వంపై విశ్వాసం ఇనుమడించింది. ఎన్నికలవాగ్దానాలు ఫలిస్తాయి అని,ప్రజల ఇక్కట్లు, కోరికలు ఈప్రభుత్వం తీరుస్తుందన్న నమ్మకం ఈమార్పుతో ప్రజలకు బలంగా ఏర్పడింది. అందుకనే ఈ ప్రభుత్వాన్ని అందరూ తెగ పొగిడారు. మొదట్లో కల్పించిన విశ్వాసం అలాంటిది! హైద్రాబాద్‌లో ఆగస్టు 9నాడు (ఈ సంవత్సరం) సిటిజన్స్ గ్రూప్స్ జరిపిన సమావేశంలో తెలంగాణ ప్రజలఫిర్యాదులను ఏ విధంగా ప్రభుత్వం పరిష్కరిస్తున్నది, ఎలాంటి లోపాలున్నాయి అన్న విషయాలను చర్చించినట్లు మీడియాలో కథనాలు,వ్యాసాలు వచ్చాయి!ప్రజాపాలన వేదిక అనుకున్న విజయాన్ని సాధించ



లేకపోవటం గురించి తెలంగాణ ముఖ్యమంత్రిని తర్వాత కలిసి ఆయన దృష్టికి తీసుకొనిరావటంతో ఈ విషయంలో చూపించిన శ్రద్ధ, ఏవిధంగా తన ఆఫీసులోని ప్రత్యేక టీమ్ విషయంలో పద్ధతిప్రకారం ఫిర్యాదులను మానిటర్‌చేయటంతో పాటు 'టైమ్‌బౌండ్' యాక్షన్ ప్లాన్‌రిపోర్టులతోముందుకు సాగుతుందని, సమస్యల పరిష్కారానికి తోడ్పడగలదని ఆయన చెప్పటంతో సంతృప్తి చెందినట్లు వార్తలు వచ్చాయి! వార్తా ప్రసారాలు బాగా అభివృద్ధిచెందిన ఈ ఆధునిక యుగంలో ప్రజలకు అన్నివిషయాలు -అంటే కొన్ని నిజాలూ, కొన్ని అసత్యాలూ, కొన్ని కావాలని కల్పించిన వార్తలు త్వరితగతిన తెలుస్తున్నాయి! అందుకనే ప్రజాభిప్రాయాలు మన్నించే ప్రభుత్వాలూ, పాలకులూ, ప్రజలు ఏసమస్యలతో బాధపడుతున్నారు,ఎందుకు ప్రభుత్వాలుపరిష్కరించలేకుండా వున్నాయి అన్నఅంశాలలో సాధ్యమైనంత తొందరగా సమాచారాన్ని అందుబాటులో వున్న అనేకమాధ్యమాల ద్వారా ప్రజలకు అందించినప్పుడు నిజానిజాలు తెలుసుకోగలుగుతారు. సందేహాలను నివృత్తి చేసుకుంటారు. రుణమాఫీలాంటి గ్యారంటీలలో పొందుపర్చి ఎన్నికలలో లబ్ధిపొందిన ప్రభుత్వం, లబ్దిదారులకు,ఆశిస్తున్న వారికి కచ్చితమైన సమాచారాన్ని జిల్లాలవారీగా అవసరమైతే గ్రామాలవారీగా తెలియపరిస్తే, ప్రభుత్వ సాధకబాధకాలు గూడా అర్థంచేసుకోగలరు! మంచి జరుగుతున్నప్పుడు అనవసర అపోహలను సాధ్యమైనంత దూరంగానే వుంచుతారు. రాజకీయాలను తేలిగ్గా అర్థంచేసుకొనే శక్తిని మనదేశంలో ప్రజాస్వామ్యం సామాన్యులకు గూడా ప్రసాదించింది! ఇంతకుమునుపు తెలుగు రాష్ట్రాలలోనే కాదు ఇతర రాష్ట్రాలలో గూడా పాలకులు ప్రజలను, వారి బాగోగులను, దూరం చేసుకోవటం చేత ఎన్నికలలో మూల్యంచెల్లించారు.తెలంగాణలో హైడ్రా కార్యక్రమాలు గాలి దుమారాన్ని రేపుతున్నాయి. ఇప్పటికే రాజకీయాలు హైడ్రాను చుట్టుముట్టుతున్నాయి. నిజానికి హైడ్రా పేరులోనే (హైద్రాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్,ఎసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) ఆ సంస్థ నిర్వహించే విధులను పొందుపర్చారు.అక్రమ కట్టడాల తొలగింపులు, జలపరీవాహక ప్రాంతాలను ఆక్రమించుకొని బఫర్ జోన్‌లలోగూడా పుట్టగొడుగుల్లా వెలిసిన అక్రమ కట్టడాలు జనాలకు అందాల్సిన జలాల కోసం,పర్యావరణకు సంబంధించిన అడ్డాలను తొలగించటాన్ని ఎవరూ కాదనరు! కానీ ఈ కార్యక్రమాలు చేపట్టి,అలాంటి వాటిని ఆమోదించి, అనుమతులు ఇచ్చిన ప్రభుత్వాధికారులపై చర్యలుతీసుకుంటున్న దాఖలాలు స్పష్టంగా ప్రజలకు తెలియాలి! బీదలు ఏర్పరుచుకున్న చిన్నచిన్న కట్టడాలను తొలిగించే అవసరం ఏర్పడినప్పుడు వారికి ప్రభుత్వం గృహవసతులు కల్పించక తప్పదు. ఏ విధానమైనా లిటిగేషనుతో కోర్టు పరిధిలోకి వచ్చినప్పుడు ఆలస్యం అనివార్యమవుతుంది.చివరకు మధ్యలోనే చర్యలు ఆపేయాల్సిన పరిస్థితులు గూడా ఎదురు కావచ్చు! ప్రణాళికాబద్ధంగా, ముందుచూపుతో ప్రభుత్వాలు చేసే మంచి పనులు,రాజకీయంగా అడ్డగించినా, ప్రజలకు లాభాలు చేకూరినప్పుడు అలాంటి ప్రయత్నాలు కొన్నాళ్లే సాగుతాయి! ప్రజలు ప్రభావితం కాకుండా చూసే బాధ్యత గూడా ప్రభుత్వానిదే! ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డిపదవిలోకి వచ్చినప్పుడు మంచి వాతావరణాన్ని, తన ప్రవర్తనతోబాటు చొచ్చుకొనిపోయే గుణంతో ఏర్పరుచుకున్నారు! ఇంటాబయటా రాజకీయ శత్రువులేగాదు,మిత్రుల ముసుగులో వున్న శత్రువులు గూడా అదనుచూసి దెబ్బతీసే ప్రయత్నంచేస్తారు. కాంగ్రెసులో ఆ సంస్కృతి ఈ నాటిదికాదు. మహామహులే తలవంచుకోక తప్పలేదు.అందుకనే పోరాటంతోబాటు రాజకీయం తెలిసిన నాయకుడిగా రేవంత్‌రెడ్డి ప్రతి విషయంలోనూ ముందుచూపుతో ఆచితూచి అడుగేయాలి! అవసరమనుకున్న చోట గూడా మాట మీరగూడదు. ఓపికగా వుండటం నాయకుడికి చిరాకు కలిగిస్తుందేమో కాని, ఎదిరించే వారికి యిబ్బందిగా మారుతుంది. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ఈ విధంగా వుండగలరని ఎవరూ ఊహించలేదు! మూణ్ణాల ముచ్చటకాదు. కొన్నేళ్ల ముచ్చటయిన నాయకత్వాన్ని తెలంగాణ ప్రజలు ఆశిస్తున్నారు.అది సాధ్యపడే లక్ష్యంగా ముఖ్యమంత్రి నిరూపించుకోగలిగితే తెలంగాణకు ఉజ్వలభవిష్యత్తు ఇచ్చిన నాయకుడిగా ప్రజల జ్ఞాపకాల్లో వుండిపోతారు! ●

# వృద్ధులను జాతి సంపదగా గుర్తించాలి

రామ కిష్టయ్య సంగన భట్ల

బాల్య, కౌమార్య, యవ్వన, వృద్ధాప్యాలు జీవితంలో ఏ ప్రాణికయినా తప్పనిసరిగా సంభవించే జీవనరేఖలు.'ఎండుటాకును చూసి పచ్చుటాకు నవ్వింది' అని తెలుగులో ఒక సామెత ఉంది. పండిపోయి చెట్టునుంచి రాలే ఎండుటాకును చూసి చెట్టు రెమ్మలకు వేలాడేపచ్చుటాకు నవ్విందట. అది గమనించిన ఎండుటాకు పిచ్చిమొహమా రేపు నీకు కూడా నా గతే కదా! అని పకపకమంటూ ఆ ఎండుటాకు రాలిపోయిందట. మనిషి జీవిత చక్రంలో వచ్చే మార్పులు బాల్యం, యవ్వనం, వృద్ధాప్యం. అయితే మనిషిగా పుట్టిన ప్రతి వ్యక్తీ తుదిశ్వాస ఉన్నంతవరకు, ప్రతి దశలోనూఎంతో ఆనందంగా జీవించాలని కోరుకుంటాడు. వృద్ధాప్యం లేదా ముసలితనం మానవ జన్మలో చివరిదశ. దీనిని నిర్వచించడానికి వయోపరిమితి లేనప్పటికి,మనిషి శరీరం రోగనిరోధక శక్తిని క్రమక్రమంగా కోల్పోయి చివరకు మరణించే స్థితికి చేరే దశను వృద్ధాప్యంగా చెప్పవచ్చు. యవ్వన దశలోవారు సమాజానికి అవసరమైన సమస్త ఉత్పత్తి కార్యకలాపాలలో పాల్గొని రేపటితరాల ఉజ్వల భవిష్యత్తుకు తమవంతు కృషి చేసి ఉంటారు. పనులు మాని, లక్ష్యాలు పూర్తిచేసుకుని ఉత్పత్తికి దూరమై విశ్రాంతితీసుకుంటూ జీవన చరమదశను ముగిద్దామని దీర్ఘసెలవులో ఉన్న జాతి నిర్మాతలే వృద్ధులు. అందుకే వారికి ఓ రోజును కేటాయించి సమాజానికి వారు అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ ప్రపంచవ్యాప్తంగా యేటా అక్టోబరు 1న అంతర్జాతీయ వృద్ధాప్య దినాన్ని జరుపుకుంటున్నారు.1990లో ఐక్యరాజ్య సమితి సాధారణ సభ ప్రతియేటా అక్టోబరు 1ని అంతర్జాతీయ వృద్ధాప్య దినంగా జరుపుకోవాలని నిర్ణయించింది. దీనినే అంతర్జాతీయ వయోవృద్ధుల దినంగా కూడా పిలుస్తున్నారు. ఐక్యరాజ్యసమితి అంచనా ప్రకారం ప్రపంచంలో ప్రతి పది మందిలో ఒకరు ఇప్పుడు 60యేళ్ల వయసును కలిగి ఉన్నారు.2050నాటికి ప్రపంచంలోని ప్రతి అయిదుమందిలో ఒకరు 60యేళ్లు ఆపైబడి వయసు కలిగి ఉంటారట. 2150వ సంవత్సరానికి ప్రపంచంలో ప్రతి ముగ్గురు వ్యక్తుల్లో ఒకరు ముదుసలిగా ఉంటారట. సీనియర్ సిటిజన్లుగా పేరుపడిన ఈ వయోవృద్ధుల అవసరాలు తీర్చే కృషిలో వ్యక్తులూ, సమాజమూ పునరంకితం అయ్యేందుకుగాను ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలూ అంతర్జాతీయ వృద్ధాప్య దినాన్ని జరుపుతున్నాయి. తన కుమారులను, కుమార్తెలను, మనుమళ్లకు,ముని మనుమలకు సలహాలు ఇచ్చే వయస్సు కూడా ఇదే. దీనికి అనుగుణంగా కేంద్రప్రభుత్వం కూడా వృద్ధుల సంక్షేమానికి కొన్ని జాతీయ ప్రణాళికలను,కొన్ని మార్గదర్శకాలనుప్రకటించింది. అలాగే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా గత 2007లో వృద్ధుల కోసంపోషణ,సంక్షేమం కోసం ప్రత్యేక చట్టాన్ని తీసుకొచ్చింది. అయితే ఈ చట్టాలు పూర్తిగా అమలుకు నోచుకోవడం లేదన్నది తెలిసిన సత్యమే. వృద్ధుల సమస్యల పరిష్కారానికి సమాజంలో ప్రతి ఒక్కరూ శ్రద్ధ చూపాలి. వేధింపులు, ఆరోగ్య సమస్యల నుంచి వృద్ధులను దూరంగా ఉంచేలా కుటుంబ సభ్యులంతా చొరవ చూపాలి. జీవితంలో వృద్ధాప్యం అనేది చివరి దశకావడంతో వారిలో శారీరక మార్పులను ఆపడం ఎవరితరం కాదు. వృద్ధాప్యం అన్నది శరీరానికే కానీ మనసుకు కాదని ప్రతి వారూ తెలుసుకోవాలి. ప్రస్తుతం అరవయ్యేళ్ల వయసు దాటిన వారు దేశంలో 15 కోట్లమేర ఉంటారని అంచనా.వీరిలో సుమారుకోటిన్నర మందికిపైగా ఒంటరి జీవితం సాగిస్తున్నారు. ఆధునిక వైద్య సదుపాయాలు, ఔషధాలు అందుబాటులోకి రావడంతో ఆయుర్దాయం పెరుగుతోంది. దీంతో వృద్ధుల సంఖ్య అదే స్థాయిలో అధికమవుతోంది. ప్రపంచంలో ఎక్కువ మంది వృద్ధులున్న దేశంగా చైనా మొదటిస్థానంలో ఉంది. ఇక్కడ 60 యేళ్లకుపైబడినవారు 16.7కోట్ల మంది, 80 యేళ్లకు పైబడిన వారు పదిలక్షల మందిఉన్నారు.80 యేళ్లకుపైబడిన వారి 'సూపర్ సీనియర్ సిటిజన్స్' అంటారు. జపాన్‌లో నూటికి 30శాతంమంది 60యేళ్లు పైబడినవారు ఉన్నారు. 2050 నాటికి 64దేశాలు 30 శాతం వృద్ధులతో నిండిపోతాయట. అంటే వృద్ధుల జనాభా 120 కోట్లకు చేరుతుంది. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో 80 శాతం వృద్ధులుంటారని ఐక్యరాజ్యసమితి చెబుతోంది. 2050 నాటికి మనదేశంలో వృద్ధుల జనాభా 30కోట్లపైనే ఉండే అవకాశముంది. మన దేశంలో ప్రతి ఐదుగురు వృద్ధుల్లో ఒకరు ఒంటరిగా జీవిస్తున్నారు. ముగ్గురిలో ఒకరు వేధింపులకు గురి అవుతున్నారు. 'హెల్పేజ్ ఇండియా' అధ్యయనం నిగ్గుతేల్చిన విషయమిది. వృద్ధుల సంరక్షణ వారి పిల్లల కనీస బాధ్యత.వృద్ధాప్యంలో ఆరోగ్య సమస్యలేకాదు, ఆర్థిక,సామాజిక సమస్యలు వారిని చుట్టుముడుతాయి. 60యేళ్లు పైబడిన అనుభవజ్ఞుల శక్తిని, అనుభవసారాన్ని ఉపయోగం చేసుకుంటే తప్పకుండా ఏ దేశమైనా పురోగమిస్తుంది అనడంలో అతిశయోక్తి లేదు. ●

# మానవతా వాదమే జాషువా తత్వం



డాక్టర్ కత్తి పద్మారావు

మహాకవి గుర్రం జాషువా1895లో జన్మించారు. ఇది 129వ జయంతి. ఆయన పుట్టి ఇప్పటికి129 ఏళ్ళు అవుతున్నా, ప్రజలు ఆయన్ని వేనోళ్ళ కొనియాడుతున్నారు. కారణం ఆయన మహాకవి. నిజానికి 1960-70 దశకాల్లో కవితాపరంగా మహాకవి గుర్రం జాషువాకుమంచి ప్రశస్తివుండేది. జాషువా పద్యాలకు ప్రజల్లోకి చొచ్చుకుపోయే గుణముండేది. జాషువా కిముందు చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రులు తమ అవధానాల ద్వారా ప్రజల్లోకి పద్యాన్ని తీసుకువెళ్లారు. పద్యాన్ని ఆశువుగా చెప్పటం అలవాటు చేశారు. పద్యం వీధుల్లోకి వచ్చింది.మహాకవి జాషువా తండ్రివీరయ్య యాదవుడు. ఆయన ఆ రోజుల్లో క్రైస్తవమతంతీసుకొన్నాడు. క్రైస్తవ మిషన్‌స్కూల్లోనే చదివాడు. ఆ సందర్భంలో మాదిగ కులానికి చెందిన లింగమాంబను వివాహం చేసుకొన్నాడు. ఈ కులాంతర వివాహాన్ని యాద వులు అంగీకరించలేదు. ఆయన బైబిల్ ట్రైనింగ్ పూర్తిచేసి వినుకొండలో పాస్టర్‌గా చేరాడు. మహాకవి జాషువాకి క్రైస్తవనామం పెట్టడమే గాక, జాషువా తమ్ముడికి కూడా ఇశ్రాయేలు అనే పేరు పెట్టారు. తండ్రి 'వీరయ్య' వేదవు నిగా గొల్లసుద్దులను అభ్యసించిన గాన గంధర్వుడు. డా. బి.ఆర్.అంబేద్కర్ 1891లో పుట్టగా జాషువా 1895లో పుట్టాడు. వర్ణాంతుడైన మహాకవి జాషువాకు కుల జాడ్యం లేదు. ఆయన కుల నిర్మూలనావాది. ఈయనకు మత ఛాందసత్వం కూడాలేదు. ఆయన మానవతావాది. ఇకపోతే, భారతదేశమంతటా వ్యాపించి వున్న కొద్ది కులాల్లో యాదవకులం ఒకటి. వేర్వేరు రాష్ట్రాల్లో ఈ కులానికివేర్వేరు పేర్లున్నాయి. ప్రాచీనకాలంలో భారతదేశమంతటా వీరి ముఖ్యవృత్తి గో పాలన. ఈ వృత్తినిబట్టి వారికి "గోలా" అనే పేరు వచ్చింది. ఉత్తర భారతదేశంలో ఇప్పటికీ వీరినిగోలా అనే పేరుతోనే పిలుస్తున్నారు. ఈగోలా పదమే తెలుగులో "గొల్ల" అయింది. ఆంధ్రదేశంలోని అన్ని నగ రాల్లోనూ, పట్టణాల్లోనూ గ్రామాల్లోనూ కొద్దో గొప్పో యాదవులున్నారు. వీరు లేని ఊరు లేదంటే అతిశయోక్తి కాదేమో. ఆంధ్రదేశంలో యాదవులను "గొల్లలు" అని పిలుస్తున్నారు. ఈ పదం "గో పాల" శబ్దం నుంచి వచ్చింది. గోపాల, గోల,గొల్ల అయింది. కళింగాంధ్రలో వీరిని"కోనారి" అని గూడా పిలుస్తున్నారు. ఆంధ్రదేశంలోని యాదవులకు ప్రత్యేకమయిన చరిత్ర, సంస్కరణలున్నాయి. వీరిలో అనేక శాఖలు వాటికి ప్రత్యేకమైన చరిత్ర, సంస్కృతులున్నాయి. ప్రత్యేకమైన ఇంటి పేర్లు, గోత్రాలు, వృత్తులు కులదేవతలు, ఆ కులదేవతలకు ప్రత్యేకమైన ఆరాధ్య పద్ధతులు,జాతరలు, ఉత్సవాలు, కొలువులు మొదలైనవి ఉన్నాయి. ప్రత్యేకంగా యాదవులకున్నంత కుల విజ్ఞానం మరే కులానికీ లేదు. యాదవులది భారతదేశంలోనే గొప్పజాతి. జానపద కళలను పోషించడంలో ఆరితేరినవారు. గంగిరెద్దు ఆటను నడపడంలో వారు దిట్టలు. యాదవుల సంస్కృతి, మాదిగల జీవన సంస్కృతి రెండూ జాషువాలో ప్రతిఫలించినాయి. తండ్రి వీరయ్య ప్రభావం, తల్లి లింగమాంబ ప్రభావంతో రూపుదిద్దుకున్న 'గొప్ప శిల్పమే' గుర్రం జాషువా. నిజానికి యాదవుల వేషభాషలు తెలుగు సంస్కృతికి పెట్టని కోటలు. ఒకసారి వేషభాషణలు చూద్దాం. యాదవులు ధరించేదుస్తుల్లో, అలంకరించుకునే తీరులో విశిష్టత ఉంటుంది. అడవుల్లో గొర్రెలు, మేకలు, పశువులను మేపుకుంటూ చెట్లల్లో పుట్టలల్లో తిరిగే యాదవులు సంచారజీవులు. ఒంటినిండా బట్ట కట్టుకొని జీవాలను మేపడం సాధ్యపడదని అనుభవ సారం చేతిలో దుడ్డుకర్ర, గొడ్డలి,బొడ్లో చెకుముకిరాయి, నడుముకు కీలుకత్తి, తిత్తిలో నీళ్లు,భుజాన గొంగడి గొల్లలకు రాత్రింబవళ్లూ వెన్నంటి ఉండేనేస్తాలు.రోజువారీ జీవనానికి ఇవి యాదవులకు స్వయంసమృద్ధినిచ్చే వాస్తవాలు. చేతులకు దండకడియాలు, పొంచి, ముంజేతికడియం, కొనుకపోగు, నెత్తికి రుమాలు, వెండి టాకులు, బుర్రమీసాలు, కాళ్లకు కిర్రుచెప్పులు ఇది యాదవ పురుషుల వేషం. స్త్రీలు కొన్ని ప్రాంతాల్లో కుడిపైట వేయడం, గోచిపెట్టుకోవడం రివాజు. కాళ్లకు పట్టా గొలుసులు, కడియాలు,చెవులకు, నడుముకు బంగారునగలతో అలంకరించుకుంటారు.యాదవుల్లోని ఒక శాఖసదనపు గొల్ల స్త్రీలు రవికలు ధరించరు. కొంగు కప్పుకుంటారు. ఇది ఆదివాసీ గిరిజన సంస్కృతికి నిదర్శనం.నిజానికి భారతదేశ వ్యాప్తంగా ఎక్కువ పరిపాలన చేస్తున్నారంటే వారు శ్రమ జీవులు. దళితులు శ్రమజీవులే. ఆ శ్రమజీవులచైతన్యధారల నుండి ఉద్భవించిన వాడే మహాకవి జాషువా. మహాకవి జాషువా పుట్టింది వినుకొండ దగ్గరలోని చాట్రగడ్డపాడు. చాట్రగడ్డపాడు అడవి, కొండ,నది వున్న ప్రాకృతిక ప్రదేశం, అక్కడ ప్రకృతి సౌందర్యాలు వెల్లివిరుస్తుంటాయి. ప్రకృతి కవికి జీవన సౌందర్యాన్ని అందిస్తుంది. మహాకవి జాషువాలో ప్రకృతి సౌందర్యాలు, ప్రకృతి విన్యాసం, ప్రకృతి అంతరంగం, ప్రభాసిస్తుంటాయి.జాషువా కవిత్వం మొత్తం కూడా నదీ, కొండ, అడవితో విలసిల్లుతూ వుంటుంది. ఆయన ప్రకృతిలో పుట్టి,ప్రకృతిని కృతిగా మరల్చిన గొప్పమహాశిల్పి. ఆయన గొప్ప చిత్రకారుడు,ఆయన ధీరోదాత్తుడు,ధీరశాంతుడు కూడా. ఆయన ధీరలలితుడు కూడా. అందుకనే ఆయన కవిత్వంలో ఒక మహోజ్వల జీవన సౌందర్యం వెల్లివిరుస్తుంటుంది. జాషువా కవిత్వంలో మూలాలు గట్టిగాఉన్నాయి. ఎందుకంటే తల్లిదండ్రులు, కథ,ఊరు నేపథ్యం, సామాజిక స్థితులు చారిత్రాత్మకమైనవి. అందులో నుంచే కవి వచ్చాడు కాబట్టి, కవి విశ్వజనీనమైన కవిత్వం రాయగలిగాడు. కవి వర్ణాంతరుడు. అందువల్లే కులనిర్మూలన చెప్పగలిగాడు. కవి మతాంతరుడు. అందుకే మతాధిపత్యాన్ని నిరసించాడు. కవిసత్యవాక్య పరిపాలకుడు. అందుకే తన కవిత్వంలో సత్యం తొణికిసలాడింది. అందుకనే జాషువా కవి జన్మించిన 128 సంవత్సరాలు దాటుతున్నా ఆయన మన ముందు నవయుగ చక్రవర్తిగా నిలబడి ఉన్నారు. ●

# ప్రజావాక్కు



## క్లీన్ సిటీగా నగరం

నగరాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలి అనే భావనతో ఇటీవల తెలంగాణాప్రభుత్వం గోడలమీద రాతలను వాల్ పోస్టర్స్‌ను నిషేధించింది. దీన్ని ఉల్లంఘిస్తే ఫైన్ వేస్తామని తెలిపింది. ఇది ముమ్మాటికీ హర్షణీయం. అలాగే బ్యానర్ ఫ్లెక్సీలపై కూడా చర్యలుతీసుకోవాలి. గత ప్రభుత్వం బ్యానర్ ఫ్లెక్సీలపై నిషేధం విధించింది. కానీ నగరంలో విచ్చలవిడిగా బ్యానర్లు ఫ్లెక్సీలు వెలుస్తున్నాయి. పండుగల నేపథ్యంలో ఈ బ్యానర్లు ఫ్లెక్సీలు వెలుస్తాయి. వీటివల్ల కాలుష్యం పెరుగుతుంది. నగరంలో బహిరంగ మూత్రవిసర్జనను గుట్కా పాన్ సిగరెట్ల నిషేధాలపై కూడా గట్టి చర్యలు తీసుకోవాలి. అవసరమైతే జరిమానాలు విధించాలి. ఇందుకు ప్రజలు సహకరించాలి. రోడ్లపై చెత్తను వేయకూడదు. వీలైతే మొక్కలను నాటాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

## సాంకేతిక లోపాలు సరిచేయాలి

ఉపాధ్యాయ సిబ్బంది సమయపాలన పాటిస్తున్నారో లేదో తెలుసుకోవడానికి రెండేళ్లక్రితం ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ ఫేషియల్ యాప్‌ను ప్రవేశపెట్టింది. వాస్తవానికి బయోమెట్రిక్ విధానంతో పోల్చుకుంటే ఈ విధానమే సౌకర్యంగా ఉంది. అయితే దీనిలో తరుచుగా సాంకేతిక లోపాలు తలెత్తుతున్నాయి. రెండు,మూడు రోజులకొకసారి ఈయాప్‌ను అప్డేట్ చేయాల్సి వస్తోంది. అప్డేట్ చేసినప్పుడల్లా ఏదో ఒక కొత్త అంశాన్ని దీనిలో ప్రవేశపెడుతున్నారు. అప్డేట్ అయిన సమయంలో కొన్ని ఫోన్లలో హాజరు పడటంలేదు. అదే విధంగా ఉదయం సెలవు పెట్టి, మధ్యాహ్నం బడికి వచ్చే వారి వివరాలు కూడా హాజరు కాని జాబితాలో చూపిస్తున్నారు.

-యం.రాంప్రదీప్, తిరువూరు

## సౌకర్యాలు కల్పించాలి

పొట్టకూటికోసం వలసకార్మికులు పడే కష్టాలు వర్ణనాతీతం. రెక్కాడితేకానీ డొక్కాడని ఈ భవన కార్మికులకు ఉపాధి కరువయిందంటేఅతిశయోక్తికాదు. ఏపూటకాపూట శ్రమించి, ఉదరం నింపుకునే వీళ్లకు సౌకర్యాలు చాలా దూరం. అంతేకాకుండా చేసే పనుల్లో దుమ్ము, ధూళి కారణంగా శ్వాసకోశ సమస్యలతో అనారోగ్యపాలవుతుంటారు. ఎక్కువ పనిదినాలు, సొంతిళ్లతోపాటు రేషన్ హెల్త్, లేబర్ కార్డులు, షూ, చేతిగ్లౌస్‌లు, మాస్కులు అందించి ఆదుకొని వీరి జీవితాల్లో వెలుగు నింపాలి.

-ఆర్.వెంకటేష్ చరన్, బెంగళూరు

## దేవాలయాల్లో రాజకీయాలు వద్దు

తిరుమల లడ్డు అంశంపై సవాళ్లు, ప్రతిసవాళ్లు, ప్రమాణాలు కాదు కావలసింది ప్రజలకు నిజం తెలియాలి. అంతేకాని పవిత్రమైన దేవాలయాల్లో వికృత చేష్టలు చేయడం వల్ల అన్యాయం న్యాయమైపోదు. మనపై వచ్చిన నిందలను న్యాయబద్ధంగా,నిజాయితీనినిరూపించుకోవాలి.ఎదురుదాడికి దిగుతూ ఎవరికి ఇష్టమొచ్చినట్లు వారుమాట్లాడటం సమస్యను పక్కదోవ పట్టించడమే అవుతుంది. మానవ తప్పిదాల కోసం పుణ్యక్షేత్రాలను వేదికగా చేసుకొని రాజకీయం చేయడం తగదు. మనలో తప్పు లేనప్పుడు రాజకీయం చేయడం ఎందుకు? వాటిని న్యాయస్థానాలు చూసుకుంటాయి. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి తప్పు చేసినవారిని వదిలిపెట్టడని మనకు చాలాసార్లు రుజువైందని గుర్తుంచుకోవాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

## ఉపాధ్యాయ పోస్టులను పెంచాలి

ఉభయ రాష్ట్రాల్లో విశ్వవిద్యాలయాలతోపాటు ప్రైవేటు పిజి కళాశాలల్లో నాన్ ఇంజినీరింగ్ పిజి నిరుద్యోగుల సంఖ్య పెరుగుతూనే ఉంది. వీరిలో బిఇడి అర్హతతో ఉపాధ్యాయులుగా ఉద్యోగంరాని వారికి లెక్చరర్ ఉపాధి ఒక్కటే అవకాశం. సదరు ప్రభుత్వ కళాశాలల్లో జూనియర్, సీనియర్ అధ్యాపకుల నియామకాల్లో పోస్టుల సంఖ్య పెంచితే, వారి అర్హత పరీక్ష ద్వారా కొంత ఉపాధి దొరుకుతుంది. స్కాలర్‌గా అవకాశం తక్కువగా ఉంది. ప్రైవేట్ కళాశాలల్లో చాలా తక్కువ వేతనానికి వీరు పనిచేయడం తప్పడం లేదు.

-బొల్లోజు మేఘనాథమ్, విశాఖపట్నం

## ఏమో గుర్రం ఎగరావచ్చు!

హైడ్రా హైదరాబాద్‌లో సంచలనం సృష్టించినా పేదోడికి అన్యాయం జరుగుతుందని పెద్దఎత్తున ఉద్యమాల తుఫాన్ వచ్చేలా ఉంది. ఇదే అదను చూసుకొని ప్రతిపక్షాలు పేదోళ్లతో ఆలయి బలయి చేసుకొని సందర్భాన్ని వజ్రాయుధంగా మలచుకొని కాంగ్రెస్‌ప్రభుత్వాన్ని ఉక్కిరిబిక్కిరిచేసే అవకాశాలులేకపోలేదు. బఫర్ జోన్‌లో ఎఫ్‌టిఎల్ బడా బాబులకు అనుమతి ఇచ్చిన ఉన్నతాధికారులపై ఉక్కుపాదం మోపి కఠినచర్యలు తీసుకోవాలి. ప్రభుత్వ భూములు కబ్జాలు చేసి అమ్మిన వారి నుండి భవనాలు కట్టిన వారినుండి ముక్కుపిండి వసూలు చేసి నిరాశ్రయులైనవారికినష్టపరిహారం ఇప్పించాలి.నిలువడానికి నీడకల్పించాలి.ఆక్రమించుకున్నపెద్దదొరల భవనాలుముందు కూల్చాలి.

-పూసాల సత్యనారాయణ, హైదరాబాద్

**ఎడిట్ పేజీకి..**

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com



# మహారాష్ట్ర 'రాజ్యమాత'గా గోమాత

**ముంబయి,సెప్టెంబరు 30:** మహారాష్ట్ర ప్రభుత్వం ఆవును తమ రాష్ట్ర సంపదగా గుర్తించింది. "రాజ్యమాత గోమాత"గా ప్రకటిస్తూ నోటిఫికేషన్ జారీచేసింది. వేదాలు, పురాణాల్లో కూడా గోమాత ప్రాశస్త్యాన్ని గుర్తించారని, అందుకే గోమాతను రాజ్యమాతగా పరిగణిస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్ జారీచేసింది. ఆయుర్వేదం, పంచగవ్య చికిత్సల్లో కూడా ఆవు పాలను వినియోగిస్తారని సేంద్రియ వ్యవసాయంలో గోమూత్రం, ఆవుపేడను సస్యరక్షణ వినియోగిస్తారని, బహుళప్రయోజనకారి అయిన గోమాతను విస్మరించడం భావ్యం కాదని మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకు సంబంధించి ప్రభుత్వం చేసిన తీర్మానాన్ని రాష్ట్ర వ్యవసాయం, పాడి పశుసంవర్ధకశాఖ, మత్స్యశాఖ సర్క్యులర్‌ను జారీచేసింది. రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు త్వరలో రాబోతున్న తరుణంలో గోమాతను దైవమాతగా భావిస్తూ ఆధ్యాత్మిక భావనలు, శాస్త్రీయ, చరిత్రాత్మక ప్రాధాన్యతను అందరికీ తెలియజేయాలని నిర్ణయించినట్లు పశుసంవర్ధకశాఖ వెల్లడించింది. శతాబ్దాలుగా గోమాత భారత సంస్కృతి సాంప్రదాయాల్లో భాగం అయిందని అందువల్లనే గోమాతను రాజ్యమాతగా పరిగణించినట్లు తెలిపింది. సేంద్రియ వ్యవసాయంలో గోమూత్రం, గోవు పేడను వినియోగించడం ద్వారా పౌష్టికాహార ఉత్పత్తులను సాధించవచ్చని అవకాశం పుష్కలంగా ఉన్నందునే ఆవును రాజమాతగా గుర్తించినట్లు మహారాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

# సుప్రీం జోక్యంతో దళిత యువకుడికి ఐఐటి సీటు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** ప్రతిష్ఠాత్మకమైన ఐఐటి ధన్‌బాద్‌లో ఫీజు చెల్లించలేని పరిస్థితుల్లో న్యాయం కోరిన విద్యార్థికి సుప్రీంకోర్టు భరోసా ఇచ్చింది. ఒక ప్రతిభ ఉన్న దళిత బాలుడు ఇలా ఆతడు తన చదువు కలలను వృథా కానీయడం ఉపేక్షించదగినది కాదని, వెంటనే ఆతడికి అడ్మిషన్ ఇవ్వాలని సుప్రీం చీఫ్‌జస్టిస్ డివైచంద్ర చూడ్ ఐఐటి ధన్‌బాద్‌కు ఆదేశాలు జారీచేసారు. ఆతడు చెల్లించాల్సిన ఫీజు కోసం విద్యార్థి తండ్రి ఎస్సీ ఎస్టీ కమిషన్, జార్ఖండ్, మద్రాస్ న్యాయసేవా అథారిటీ, చివరకు హైకోర్టులను ఆశ్రయించినా ఫలితం దక్కలేదు. చివరకు సర్వోన్నత న్యాయస్థానానికి వచ్చానంటే చదువుపట్ల ఆతనికి ఉన్న ఆపేక్ష, శ్రద్ధ, అకుంఠిత పట్టుదల అర్థం అవుతోందని సుప్రీం చీఫ్‌జస్టిస్ వ్యాఖ్యలుచేసారు. ఇలాంటి ప్రతిభ కలిగిన విద్యార్థులను ప్రోత్సహించాలని ఆయన సూచించారు. ఫీజు చెల్లించేందుకు నాలుగు రోజులే గడువు ఉంది. ఆతని తండ్రి ఉత్తరప్రదేశ్‌కు చెందిన వాడు కావడం సాధ్యమైన అన్ని చోట్లా ఫీజు సొమ్ములకోసం తిరగడం కనిపించింది. మూడునెలల తర్వాత ఫీజు గడువు ముగిసిపోయింది. దీనితో ఎస్సీఎస్టీ కమిషన్‌ను ఆశ్రయించాడు. ఆ తర్వాత జార్ఖండ్, మద్రాస్ హైకోర్టులను ఆశ్రయించినా న్యాయం జరగలేదు. చివరకు సుప్రీంకోర్టు తలుపులు తట్టాడు. ఇలాంటి యువ ప్రతిభావంతుడు వృథాగా పోనీయమని న్యాయపరంగా అన్ని సంస్థలను ఆశ్రయించాడు. పిల్లర్‌నుంచి పైవరకు అన్ని చోట్లా తిరిగాడని, ఇది ఎంతమాత్రం ఆమోదయోగ్యం కాదని, వెంటనే ఆతడికి సీటు ఇవ్వాలని ఐఐటి ధన్‌భాద్‌కు సుప్రీం చీఫ్‌జస్టిస్ ఆదేశాలు జారీ చేసారు.

# భారతీయులకు అందుబాటులో మరో 2.5లక్షల వీసా అపాయింట్‌మెంట్లు




**వాషింగ్టన్, సెప్టెంబరు 30:** అమెరికా వెళ్లాలని అనుకునే భారతీయుకు అగ్రరాజ్యం మరో అవకాశం కల్పించింది. అదనంగా 2.5 లక్షల వీసా అపాయింట్‌మెంట్లను అందుబాటులో ఉంచుతున్నట్లు ప్రకటించింది. పర్యాటకులు, నైపుణ్యం కలిగిన కార్మికులతోపాటు విద్యార్థులకు ఇవి దోహదం చేస్తాయని తెలిపింది. ఈ మేరకు భారత్‌లోని అమెరికా రాయబార కార్యాలయం సోషల్ మీడియా వేదికగా ప్రకటన విడుదల చేసింది. తాజాగా విడుదల చేసిన స్లాట్‌ల వల్ల వేలాది మంది భారతీయ దరఖాస్తుదారులు సకాలంలో ఇంటర్వ్యూలు పొందడానికి దోహదం చేస్తాయని అమెరికా రాయబార కార్యాలయం పేర్కొంది. అంతేకాకుండా అమెరికా-భారత్ సంబంధాలను మరింత బలోపేతం చేయడంలో కీలకమైన ప్రయాణాన్ని సులభతరం చేస్తుందని అభిప్రాయపడింది. వరుసగా రెండో యేడాది కూడా పది లక్షలకుపైగా నాన్ ఇమ్మిగ్రెంట్ వీసా అపాయింట్‌మెంట్లను చేపట్టినట్లు యుఎస్ ఎంబసీ పేర్కొంది. ప్రస్తుతం కుటుంబీలు, బిజెనెట్, పర్యాటకులపై దృష్టి సారించింది. మరోవైపు గతేడాది మాదిరిగానే ఈసారి కూడా భారీ సంఖ్యలో విద్యార్థి వీసాలు జారీ చేసినట్లు అమెరికా రాయబార కార్యాలయం వెల్లడించింది. విద్యార్థి వీసాలు భారీగా జారీ చేయడం వరుసగా నాలుగోసారి కావడం గమనార్హం. అయితే, ఇప్పటివరకు ఎన్ని జారీ చేసిందనే విషయమై స్పష్టత ఇవ్వలేదు. 2023లో మాత్రం 1.4 లక్షల మంది భారతీయ విద్యార్థులకు అమెరికా వీసాలు ఇచ్చింది.


# ఇక ఇజ్రాయెల్‌పై సుదీర్ఘయుద్ధమే!

## హెజ్బుల్లా డిప్యూటీ చీఫ్ కమాండెంట్



**బీరూట్, సెప్టెంబరు 30:** ఇజ్రాయెల్ హెజ్బుల్లా మధ్యవైరం మరింత తీవ్రతరం అవుతోంది. భీకర దాడులతో హెజ్‌బొల్లాకు చెందిన కీలక నేతలను ఇజ్రాయిల్ హతమార్చడంతో ఉద్రిక్తతలు మరింతగాపెరిగాయి. నస్రల్లా మరణం తర్వాత హెజ్‌బొల్లా డిప్యూటి సెక్రటరీ జనరల్ తాత్కాలిక నాయకుడిగా నైమ్ కసేమ్ ఎంపికయ్యారు. ఈ నేపథ్యంలోనే ఆయన తొలిసారి ప్రసంగించారు. ఇజ్రాయెల్‌పై పోరాటం కొనసాగుతుందని ప్రతిజ్ఞ చేసారు. భూతలదాడులుప్రారంభించాను కుంటే మేం కూడా సిద్ధమేనని, హెజ్బుఒల్లాలోని కీలక మిలిటరీక మాండర్లను లక్ష్యంగాచేసుకుని దాడులు చేసారు కానీ ఆ దాడులు మా సైనిక సామర్థ్యాలను ప్రభావితంచేయలేకపోయాయని, వారిస్థానంలో కొత్తవారిని భర్తీచేసామని, మాప్రాంతాలను రక్షించుకునేందుకు ఇజ్రాయిల్‌పై పోరాటంకొనసాగిస్తామని సంస్థ సుదీర్ఘయుద్ధానికి సిద్ధం అయిందని నైమ్ కసేమ్ చెప్పారు. హెజ్‌బొల్లా లక్ష్యంగా ఇజ్రాయెల్ భీకర దాడులతో విరుచుకుపడుతోంది. అధిపతి హసన్ నస్రల్లాప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. తర్వాత మరో కీలకనేతను కూడా ఐడిఎఫ్ దళాలు హతమార్చాయి. దీనితో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు మరోసారి భగ్గుమన్నాయి. దాడులుప్రారంభం అయిన తర్వాత నస్రల్లాతోనే సహా ఆరుగురు కీలక కమాండర్లు మరణించారు. లెబనాన్‌లో వేయికిపైగా మృతిచెందినట్లు తెలుస్తోంది. కాగా మరణించిన నస్రల్లా మృతదేహం స్వాధీనంచేసుకున్నట్లు ప్రకటించింది. ఆయన ఒంటిపై ఎలాంటి గాయాలు కనిపించలేదు. బాంబుల వర్షం కురిసిన సమయంలో షాక్‌కి గురై ఆయన ప్రాణాలు కోల్పోయి ఉండవచ్చనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. అయితే హెజ్‌బొల్లానుంచి స్పష్టత రాలేదు. ఇజ్రాయెల్ దాడులకారణంగా పదిలక్షలమంది తమ నివాసాలను వీడివెళ్లిపోయారని లెబనాన్ ప్రకటించింది.

# ఇజ్రాయెల్ కాల్పుల్లో సిరియా అధ్యక్షుడి సోదరుడు మృతి



**డమాస్కస్, సెప్టెంబరు 30:** సిరియా అధ్యక్షుడు బషర్ అల్ అసద్ సోదరుడు మహేర్ అల్ అసద్ ఇజ్రాయిలీ దళాలు కాల్చిచంపినట్లు ప్రక టిం చింది. ఇజ్రాయిలీ సైనిక అధికారులు ప్రకటించినా సిరియావైపునుంచి మాత్రం మహేర్ అల్ అసద్ హత్యను ధృవీకరిస్తూ అధికారిక ప్రక టనలు రాలేదు. ఇప్పటికే సిరియా అధ్యక్షుడు బషర్ అల్ అసద్ బావమరిది డమాస్కస్‌లో జరిగిన బాంబు పేలుడులో మరణించారు. జనరల్ అస్సెఫ్ షాకత్ అసద్ అక్క బుష్రాను వివాహమాడారు. కేబినెట్‌లో డిప్యూటి రక్షణ మంత్రిగా కొనసాగుతున్నారు అసద్ అంతర్గత సర్కిల్‌లో ఆస్సెఫ్‌కు అత్యంత ప్రాధాన్యం ఉం టుంది. అలాగే రక్షణమంత్రి దావుద్ రజీహా ను కూడా ఇజ్రాయిల్ దాడుల్లోనే చనిపోయారు. అం తర్గత వ్యవహారాల మంత్రి మహ్మద్ షార్‌కు తీవ్ర గాయాలయ్యాయి.

# 'ఒకదేశం ఒకే ఎన్నిక'కు కేంద్రం కసరత్తు



> మొత్తం 18 సవరణలకు కోవింద్ కమిటీ సిఫారసులు
>
> పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టాలని నిర్ణయం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** ఒకదేశం ఒకే ఎన్నిక అమలుచేసేందుకుగాను కేంద్రం వచ్చే శీతాకాల సమావేశాల్లో మూడు బిల్లులను ప్రవేశ పెడుతోంది. వీటిలో రెండు బిల్లులు రాజ్యాంగ సవరణకు ఉద్దేశించినవి. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలు, స్థానిక సంస్థలకు దశలవారీగా ఎన్నికల నిర్వహణస్థానంలో ఏకకాలంలో అసెంబ్లీ, పార్లమెంటు ఎన్నికలు తర్వాత స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించేందుకు నిర్ణయించారు. ఈమేరకు మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ తన నివేదికను అందచేసిన సంగతి తెలిసిందే. కోవింద్ కమిటీ ఇప్పటికే ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించేందుకు సూచించింది. లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు మొదటి విడత ఆ తర్వాత 100 రోజుల్లోపు స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని తీర్మానించింది. ఇందుకోసం రాజ్యాంగానికి 15 సవరణలు చేయాల్సి ఉంటుందని ప్రతిపాదించింది. ఈ 15 సవరణలను రెండు రాజ్యాంగసవరణ బిల్లులు ఆమోదింపచేయాల్సి ఉంటుందని కూడా వెల్లడించింది. దీనితో ప్రభుత్వం కోవింద్‌కమిటీ సిఫారసులను 2029 నుంచి అమలుకు తీసుకురావాలని నిర్ణ యించింది. దేశంలోని 17 రాష్ట్రాలు అసెంబ్లీల కాల పరిమితి మూడు ఏళ్లకంటే తక్కువ కాలమే ఉంది. మొత్తం మూడు అధికరణాలకు సవరణలు చేయడంతోపాటు మొత్తం 12 కొత్త ఉప క్లాజ్‌లను చేర్చాల్సి ఉంటుందని కూడా కోవింద్ కమిటీ సూచించింది. ఈ మూడు చట్టాలు కూడా అసెంబ్లీలు ఉన్న కేంద్రపాలితప్రాంతాలకు సంబంధించినవి. దీనితో కొత్తగా చేర్చాల్సిన ఉప క్లాజ్‌లు సవరణలతోపాటు 18కి పెరిగాయి. అయితే వీటిని చట్టసభల్లో ఆమోదించేందుకు మూడింట రెండొంతుల మెజార్టీ అవసరం అవుతుంది. ఇందుకు ప్రభుత్వానికి 362 మంది సభ్యుల మద్దతు అవసరం అవుతున్నది. ఎన్డీయేకు 292 మంది సభ్యులు మాత్రమే ఉన్నారు. ఎక్కువ విపక్ష పార్టీలు, తటస్థంగా ఉన్న పార్టీలు కూడా ఈ ఏకకాలం ఎన్నికలను వ్యతిరేకిస్తున్నాయి. మిత్రపక్షంగా ఉంటూ వచ్చిన బిజెడి కూడా ఈ బిల్లును తీవ్రంగా వ్యతిరేకించింది. ఇపుడు రాజ్యాంగంలోని 82ఎ అధికరణానికి ఉపక్లాజ్(1) చేర్చడం అంటే నియమిత తేదీని చేర్చాల్సి ఉంటుంది. అలాగే ఉప క్లాస్(2)ను 32ఎ అధికరణానికి చేర్చి లోక్‌సభ, రాష్ట్ర అసెంబ్లీలకు నియమనిబంధనలను తెలియజేస్తుంది. 83వ అధికరణం(2)కు కొత్తగా రెండు ఉపక్లాజ్‌లు (3)(4)లను చేర్చాలి. లోక్‌సభ కాల పరిమితి, రద్దుకు సంబంధించి వీటిని చేర్చాల్సి ఉంటుంది. ఏకకాలం ఎన్నికలు అన్న పదం చేర్చేందుకుగాను 327వ అధికరణాన్ని సవరించాల్సి ఉంటుంది. అలాగే ఉభయ సభల్లో ఆమోదం పొందిన తర్వాత దేశంలో కనీసం 50శాతం రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదించి కేంద్రానికి తిప్పిపంపాల్సి ఉంటుంది. అలాగే స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి కూడా 50 శాతం రాష్ట్రాల అసెంబ్లీల ఆమోదం పొందాల్సి ఉంటుంది.

ఇక రెండో రాజ్యాంగ సవరణ బిల్లులో ఓటర్ల జాబితాల తయారీ ఎన్నికల సంఘంతో సంప్రదింపులు, రాష్ట్రాల ఎన్నికల కమిషన్లతో సంప్రదింపులకు సంబంధించి చేయాల్సి ఉంటుంది. మున్సిపాలిటీలు, పంచా యతీలకు సంబంధించి ఏకకాలంలో ఎన్నికలు నిర్వహణకు సంబంధించిన సవరణలో 324(ఎ) అధికరణానికి సవరణలుచేపట్టాల్సి ఉంది. ఇక మూడో బిల్లుఉ మూడు చట్టాల్లోని ఉన్న నిబం దనలను సవరించడానికి సంబంధించింది. అసెంబ్లీలతో కూడిన కేంద్రపాలిత ప్రాంతాల్లో వీటిని అమలుచేయాలి. పుదుచ్చేరి, జమ్ము కాశ్మీర్, ఢిల్లీ రాష్ట్రాల అసెంబ్లీల నియమని బంధనలు మార్చాల్సి ఉంటుంది. ఇందుకోసం జాతీయ రాజధాని ప్రాదేశికప్రాంతం ఢిల్లీచట్టం 1991ని కూడా సవరించాలి. అలాగే కేంద్రపా లిత ప్రాంతాల చట్టం 1963ఎ, జమ్ముకాశ్మీర్ పునర్ వ్యవస్థీకరణ చట్టం 2019ని కూడా సవరించాల్సి ఉంటుంది.

# టెహ్రాన్‌లో పర్యటించనున్న రష్యా ప్రధాని



**మాస్కో, సెప్టెంబరు 30:** హెజ్‌బొల్లా గ్రూప్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులతో పశ్చిమాసియా దద్దరిల్లుతోంది. ఇరాన్ మద్దతున్న ఆ గ్రూప్ చీఫ్ హసన్ నస్రల్లాను మట్టుబెట్టిన సంగతి విదితమే. ఈ దాడులు కొనసాగుతున్న వేళ.. రష్యా కీలక ప్రకటన చేసింది. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో తమ ప్రధాని మిఖాయిల్ మిషుస్తిన్ పర్యటించనున్నారని తెలిపింది. ఆ దేశ అధ్యక్షుడితో సమావేశం కానున్నారని వెల్లడించింది. ప్రస్తుత ఉద్రిక్తతల వేళ.. ఇప్పటికే ఇరాన్, లెబనాన్ విదేశాంగ మంత్రులతో రష్యా విదేశాంగ మంత్రి చర్చలు జరిపారు. నస్రల్లా మరణాన్ని మరో రాజకీయ హత్యగా అభివర్ణించింది. లెబనాన్‌పై దాడులు ఆపాలని సూచించింది. ఇటు ఉక్రెయిన్‌తో రష్యా యుద్ధం చేస్తుంటే అటు ఇజ్రాయెల్, ఇరాన్‌ల మధ్య తీవ్ర ఉద్రికత్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ తరుణంలో రష్యా, ఇరాన్ తమ మైత్రిని పెంపొందించుకుంటున్నాయి. 'ఏ సంక్షోభానికైనా యుద్ధం సమాధానం కాదని మేము విశ్వసిస్తాం. యుద్ధంలో అన్నీ కోల్పోవాల్సి వస్తుంది. అంతర్జాతీయ చట్టాలను ఉల్లంఘించి అగ్రరాజ్యం మాపై ఆంక్షలు విధించి వాణిజ్యపరమైన అవకాశాలు మూసేసింది. కష్టకాలంలో సాయం చేసేవారిని టెహ్రాన్ ఎప్పటికీ మరచిపోదు. మేము వ్యాపార సంబంధాలు పెంపొందిం చుకుంటున్నాం. అందులో భాగంగానే రష్యాతో వ్యాపార సంబంధాలు కొనసాగిస్తాం. ఇరాన్‌లో అన్ని వ్యాపారాలను ఎందుకు మూసివేశారో యూరోపియన్లు సమాధానం చెప్పాలి. ఇరాన్ ఏమైనా ఒప్పందాలను ఉల్లంఘించిందా?' అని ఇరాన్ ఉపాధ్యక్షుడు మహమ్మద్ జావేద్ జరీఫ్ ప్రశ్నించారు. ఇదిలా ఉంటే.. హెజ్‌బొల్లా అం తమే లక్ష్యంగా ముందుకు సాగుతోన్న ఇజ్రా యెల్.. తాజాగా లెబనాన్ రాజధాని బీరుట్ నగరంలో ఓ నివాస భవనంపై వైమానిక దాడులతో విరుచుకు పడింది. ఈ నగరంలోని నివాస సముదాయాలపై ఇజ్రాయెల్ డిఫెన్స్ ఫోర్సు దాడులు చేయడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. హెజబొల్లా ఉగ్రవాదులు నివాస సముదాయాలోలన తమ ఆయుధాలు, క్షిపణులను దాచి పెట్టారని, వాటిని నిర్వీర్యం ఇప్పటికే ఐడిఎఫ్ ప్రకటించింది. పౌరులు ఆ ఇళ్లను ఖాళీ చేసి వెళ్లిపోవాలని హెచ్చరించిన సంగతి విదితమే.

# రెజ్లర్లను కలవడానికి ప్రధానికి 5 నిమిషాలు దొరకలేదా?

## మోడీపై ప్రియాంక విమర్శలు



**చండీగఢ్, సెప్టెంబర్ 30:** అసెంబ్లీ ఎన్నికలకు మరికొన్ని రోజులే మిగిలి ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆయా పార్టీలు ప్రచారాన్ని ముమ్మరం చేశాయి. అధికార పీఠాన్ని సొంతం చేసుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే అంబాలలో కాంగ్రెస్ ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ వాద్రా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మోడీ సర్కార్‌పై తీవ్ర విమర్శలు గుప్పించారు. మనదేశ స్టార్ రెజ్లర్లు అసలు ఏం చేశారు? న్యాయం కోసం రోడ్డుపై నిరసనలు తెలిపారు. అయినా, రెజ్లర్లను కలవడానికి ప్రధాని నరేంద్ర మోడీకి 5 నిమిషాల సమయం కూడా దొరకలేదు. ఇంతవరకు ఆయన ఒక్కసారి కూడా వారితో సమావేశం కాలేదు. రెజ్లర్లను బిజెపి ప్రభుత్వం రోడ్డున పడేసింది. ఒలింపిక్స్‌లో ఏం జరిగిందో ప్రజలంతా చూశారు. ఆత్మగౌరవం కోసం మీరంతా పోరాడుతున్నారు. ద్రవ్యోల్బణానికి వ్యతిరేకంగా పోరాడుతూనే ఉన్నారు. ఇంతవరకు మీ కోసం మోడీ సర్కార్ ఏమీ చేయలేదు. హర్యానా ప్రజలు ఆత్మగౌరవంతో జీవించాలంటే బిజెపి ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన అవసరం ఉంది అంటూ ప్రియాంకగాంధీ విరుచుకుపడ్డారు. భారత రాజ్యాంగ మార్పు గురించి కొందరు నాయకులు మాట్లాడుతున్నారని, అలాంటి ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని హర్యానా ప్రజలకు ఆమె పిలుపునిచ్చారు. కాగా హర్యానాలో అక్టోబర్ 5న అసెంబ్లీ ఎన్నికలుజరగనుండగా ఫలితాలు 8న విడుదల కానున్నాయి. ఈ ఎన్నికల్లో అధికారాన్ని చేజిక్కించుకునేందుకు కాంగ్రెస్, బిజెపి తో సహా ఇతర పార్టీలు తీవ్రంగా యత్నిస్తున్నాయి. ఈ క్రమంలోనే రెజ్లర్ల సమస్యను ప్రియాంక ప్రస్తావిస్తూ ప్రధాని మోడీపై విమర్శలు కురిపించారు. ఈ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న రాహుల్‌గాంధీ ఎన్డీయే ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల తరువాత హర్యానా లో మార్పు వస్తుంది. కానీ కేంద్రంలో మా ప్రభు త్వం ఏర్పాటయ్యాక పేదల జేబుల్లోకి ఎంత డబ్బు వెళుతోంది. వారి జేబుల నుంచి ఎంత బయటకు వస్తుందన్నది తెలుసుకుంటా. ఈ విషయాన్ని మాత్రం అంత సులభంగా వదిలిపెట్టను. ప్రస్తుతం హర్యానాలో పోటీకి దిగిన చిన్న పార్టీలు బిజెపి చెందినవే. వారి రిమోట్ కంట్రోల్ కాషాయ పార్టీ చేతిలో ఉంది. ప్రధానంగా కాంగ్రెస్, బిజెపి మధ్యే పోరు కొనసాగుతోంది అంటూ విమర్శలు చేశారు.

# కర్ణాటక ముఖ్యమంత్రిపై ఇడి కేసు నమోదు

## మనీలాండరింగ్ అభియోగాలతో ఇసిఐఆర్ దాఖలు



**బెంగళూరు, సెప్టెంబరు 30:** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్యపై ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు మనీలాండరింగ్ అభియోగాలతో కేసులు నమోదు చేసారు. ముడా భూకుంభకోణంలో పెద్దఎత్తున సొమ్ము చేతులు మారిందని చెపుతూ ఈడీ అధికారులు లోకాయుక్త నమోదుచేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా కేసులునమోదుచేసారు. ఈడీ అధికారులు లోకాయుక్త నివేదిక ఆధారంగానే ఎన్‌ఫోర్స్‌మెంట్ కేస్ ఇన్‌ఫర్మేషన్ రిపోర్టు నమోదుచేసారు. సిద్ధరామయ్య, ఆయన భార్య బిఎం పార్వతి, బావమరిది మల్లిఖార్జున స్వామి, భూమిని విక్రయించిన దేవరాజులపై కేసులు నమోదయిన సంగతి తెలిసిందే. ఇపుడు ఈడీ అధికారులు కూడా వీరందరిని విచారించనున్నారు. దేవరాజునుంచి భూమిని కొనుగోలుచేసి సిద్దరామయ్య భార్యకు బహుమతిగా ఇచ్చినట్లు రికార్డుల్లో చూపించడాన్ని లోకాయుక్త, ఇతర దర్యాప్తు సంస్థలు తప్పుపట్టాయి. బెంగళూరులోని ఒక ప్రత్యేక కోర్టు గతవారమే లోకాయుక్త పోలీసులు కేసులునమోదుచేయాలని ఆదేశించడంతో ముడా కుంభకోణానికి ప్రాధాన్యం పెరిగింది. గవర్నర్ తావర్‌చంద్ గెహ్లోత్ సీఎం సిద్దరామయ్యను ప్రాసిక్యూషన్‌చేసేందుకు అనుమతి మంజూరుచేయడం ఆపై హైకోర్టు సమర్థించిన నేపథ్యంలో ఈ ముడా భూకుంభకోణం మరింతగా తెరపైకి వచ్చింది. 14 భూమి ప్లాట్లను అక్రమంగా, చట్టవ్యతిరేకంగా కేటాయింపులు జరిపారని తేల్చారు. తాజాగా ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఆయనపై మనీలాండరింగ్ అభియోగాలు నమోదుచేసారు. ఎఫ్ఐఆర్‌నమోదయిందంటే ఈడీ అధికారులకు నిందితుడుగా చేర్చినవారిని ప్రశ్నించడం ఆపై వారి ఆస్తులు జప్తుచేసే అధికారాలు కూడాఉన్నాయి. అంతేకాకుండా విచారణలో నిందితులుగా భావిస్తున్నవారిని అరెస్టుచేసే అధికారాలు కూడా ఉన్నాయి. 76 ఏళ్ల సిద్ధరామయ్య ముడా వ్యవహారంతో తనపై కక్షతీర్చుకునే కుట్రలు జరుగుతున్నాయని తానేమి భయపడనని రాజకీయంగా నమోదయిన కేసు అని కొట్టిపారేసారు. కోర్టు తనపై దర్యాప్తుచేయాలని ఆదేశించినా తాను మాత్రం రాజీనామా చేయబోనని వెల్లడించారు.

# స్పీడు తగ్గించమన్నాడని కానిస్టేబుల్‌ను ఈడ్చుకెళ్లిన కారు!



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** దేశరాజధాని ఢిల్లీ రహదారులపై మరో దారుణం జరిగింది. ఒక కారు అతివేగంగాపోలీస్ కానిస్టేబుల్‌ను ఢీకొట్టి ఆపై ఈడ్చుకుంటూ వెళ్లింది. తలకు తీవ్ర గాయాలయిన ఆతడు ఆసు పత్రికి తీసుకెళ్లేలోపే మరణించాడు. వేగం తగ్గించమని ఆకారు డ్రైవర్‌కు చెప్పడమే ఆ పోలీస్ తప్పిదం అయింది. ఒళ్లు గగు ర్పొ డిచే ఈ ఘోరం సీసిటివి కెమేరాలో రికార్డు అయింది. సందీప్‌అనే 30 ఏళ్ల కానిస్టే బుల్ మఫ్టీలో నాంగ్లోయి ప్రాంతంలో మోటా రుసైకిల్‌పై గస్తీ నిర్వహిస్తుండగా వెనకనుంచి వ్యాగన్ ఆర్ కారు అతివేగంగా వస్తుండడాన్ని గమనించాడు. నెమ్మదిగా వెళ్లమని సైగచేసి ముందుకు కదిలాడు. కానీ ఆ కారుడ్రైవర్ మరింత వేగంగా పోనిచ్చి మోటారుసైకిల్‌పై ఉన్న సందీప్‌ను ఢీకొట్టి ఈడ్చుకెళ్లాడు. దానితో ఆతడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు ఆసుపత్రికి తీసుకెళ్లేలోపలే ఆతడు ప్రాణాలు కోల్పోయాడు. ఆకారులోని ఇద్దరు వ్యక్తులు కారును వదిలేసి పరారయ్యారు. హత్యకేసు నమోదుచేసిన పోలీసులు నిందితులకోసం గాలిస్తున్నారు. నిందితులిద్దరిలో ఒకరు అక్రమ మద్యం వ్యాపారం చేస్తుంటాడని సమాచారం. కాగా ఢిల్లీలో రోడ్డుప్రమాదాలపై వాగ్వాదాలు హింసాత్మక ఘటనలకు దారితీస్తున్నాయి. గతనెల ఫరీదాబాద్‌లో తమ కారును తగిలాడనే కోపంతో ఆటోడ్రైవర్‌ను కొందరు వ్యక్తులు కొట్టి చంపారు. జులైలో ఇలాగే రోడ్డుపై గొడవతో ఒక వ్యక్తి మోటారుసైకిల్‌పై ఇద్దరుపిల్లలతోకలిసి వెళుతున్న దంపతులపై కాల్పులుజరిపాడు. బుల్లెట్ తగిలి 30 ఏళ్ల మహిళ చనిపోయింది.



# 29 యేళ్లుగా పరారీలో ఉన్న 65 యేళ్ల మహిళ అరెస్టు

**ముజఫరానగర్(యుపి), సెప్టెంబరు 30:** వరకట్న వేధింపుల కేసుకు సంబంధించి 29 ఏళ్లుగా పరారీలో ఉన్న 65 ఏళ్ల మహిళను యూపి పోలీసులు అరెస్టుచేసారు. ఆదివారం ఆమె నివసిస్తున్న బరౌత్ పట్టణంలోని ఆమె నివాసంనుంచే ఆమెను అదుపులోకి తీసుకున్నారు. ఆమె పేరు వారిసా అని పోలీసులు తెలిపారు. గడచిన 29 ఏళ్లుగా పొరుగుననే ఉన్న భాగ్‌పట్ జిల్లాలో పోలీసులకు దొరక్కుండా తిరుగుతున్నట్లు తేలింది. రహీసు భార్య వారిసా 1995లో దాఖలయిన కేసుకు సంబంధించి నిందితురాలిగా ఉన్నారు. 498(ఎ) వరకత్న వేధింపులు, 323(ఉద్దేశ్యపూర్వకంగా అవమానించడం), సెక్షన్ 504 (అశాంతిని రెచ్చగొట్టేందుకు ఉద్దేశ్యపూర్వకంగానే అవమానించడం వంటి ఐపిసి సెక్షన్లకింద కేసునమోదుచేసారు. వరకట్న నిషేధ చట్టం సెక్షన్ మూడు, నాలుగు కింద కూడా ఆమెపై కేసులునమోదుచేసారు. ఆమె భర్తపై చేసిన ఫిర్యాదు ఆధారంగా అభియోగాలునమోదయ్యాయి. ఆతని సోదరుడు, ఇతర అత్తింటివారు తమ కోడలిపై వరకట్న వేధింపులు జరుగుతున్నాయని ఫిర్యాదులుచేసారు. వారిసా తప్పించుకుని తిరుగుతుండటంతో ఆమెకు సంబంధించిన సమాచారం తెలియజేసినవారికి పదివేల రూపాయలు నగదు బహుమతి కూడా అందచేస్తామని ఎస్పీ ప్రజాపత్ తెలిపారు. గాలింపులో భాగంగా ఆమె బరౌత్‌లో నివసిస్తున్నట్లు గుర్తించి ఆమెను వెంటనే అదుపులోకి తీసుకున్నారు.

# త్రిపురలో తల్లిని సజీవదహనం చేసిన దుర్మార్గులు

**అగర్తలా, సెప్టెంబరు 30:** కనిపెంచి పెద్దచేసిన మాతృమూర్తిని సజీవదహనంచేసిన ప్రబుద్ధుల వైనం వెలుగులోకి వచ్చింది. ఒక తల్లి ఇద్దరు కుమారులు ఆమెను చెట్టుకు కట్టేసి నిప్పంటించి సజీవదహనంచేసారు. సమాచారం అందుకున్న పోలీసులు ఆ ఇద్దరు వ్యక్తులను అరెస్టుచేసారు. త్రిపురలోని చంపక్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిదిలో ఈసంఘటన జరిగింది. ఖమర్‌బారిలోనివసించే ఇద్దరు వ్యక్తులు శనివారం రాత్రి 62 ఏళ్ల వృద్ధురాలైన తల్లిని చెట్టుకు కట్టేసారు. ఆమెకు నిప్పంటించడంతో సజీవంగా కాలి మరణించింది.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరి సజీవదహనం అయిన తల్లి మృతదేహాన్ని పోస్టుమార్టంకోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ దారుణానికి పాల్పడిన ఆమె ఇద్దరు కుమారులను అరెస్టు చేసారు. మరోవైపు ఏడాదిన్నర కిందటభర్తను కోల్పోయిన ఆ మహిళ తన ఇద్దరుకుమారులతో కలిసి జీవిస్తున్నదని పోలీసులు తెలిపారు. ఆమె మరో కుమారుడు అగర్తలాలో ఉంటున్నట్లు చెప్పారు. వృద్ధురాలి దారుణహత్యకు కుటుంబ కలహాలు కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ సంఘటనపై కేసు దర్యాప్తు చేస్తున్నారు.



# 'యా..యా.. ఏమిటి? ఇదేమీ కాఫీ షాప్ కాదు

**న్యాయవాదిపై చీఫ్‌జస్టిస్ ఆగ్రహం**

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 30:** సుప్రీంకోర్టులో ఒక న్యాయవాది వాదనలతీరుపై చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్ ఆగ్రహం వ్యక్తంచేసారు. ఒక కేసు విచారణలో సిజెఐ న్యాయవాదికి చురకలు వేసారు. సదరు న్యాయవాది వాదనలు వినిపించేక్రమంలో పదేపదే యా యా అని పలకడంపై సిజెఐ విస్మయం వ్యక్తం చేసారు. యా యా అనే పదం గౌరవప్రదమైన పదం కాదంటూ సీరియస్ అయ్యారు. మీరు కాఫీషాప్‌లో లేరు. కోర్టు రూమ్‌లో ఉన్నారు. పదాలను జాగ్రత్తగా వాడండి 'యా' అనే పదం అంటే నాకు, మా న్యాయమూర్తుల బెంచ్‌కు అలర్జీ. అలాంటి పదాలు వాడేందుకు మిమ్మల్ని మేం అనుమతించం' అంటూ సిజెఐ చంద్రచూడ్ లాయర్‌కు చీవాట్లుపెట్టారు. ఈ న్యాయవాది 2018లో సుప్రీంకోర్టులో దాఖలైని ఒక రివ్యూ పిటిషన్‌పై వాదనలు వినిపించడం ప్రారంభించారు. ఆ పిటిషన్ రాజ్యాంగంలోని 32వ అధికరణంతో ముడిపడి ఉంది. భారత పౌరుల ప్రాథమిక హక్కులకు విఘాతం కలిగినపుడు వారికి రాజ్యాంగపరిహారపు హక్కును కల్పించడమే ఆర్టికల్ 32 ప్రత్యేకత. ఈ పిటిషన్‌లోప్రతివాదిగా సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రంజన్ గగోయ్‌పేరును కూడా పిటిషనర్ చేర్చారు. దీనిపై చీఫ్‌జస్టిస్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసారు. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తిస్థాయి వ్యక్తిపేరును పిటిషన్‌లో ఎలా చేరుస్తారని ప్రశ్నించారు. ఆపేరును తొలగించాలని కోర్టు రిజిస్ట్రీని చీఫ్‌జస్టిస్ ఆదేశించారు. ఈక్రమంలో మరోసారి లాయర్ స్పందిస్తూ గతంలో ఇదే పిటిషన్‌ను నాటిస ఇజెఐ జస్టిస్ రంజన గగోయ్ డిస్మిస్ చేసారని, తదుపరి సిజెఐ ఠాకూర్ ధర్మాసనం ఎదుట రివ్యూ పిటిషన్ వేసామని, దాన్ని కూడా డిస్మిస్‌చేసారని ఇపుడు వేసిన పిటిషన్‌లో అందుకే గొగోయ్‌ను ప్రతివాదిగా చేర్చామని చెప్పారు. దాంతో చీఫ్ జస్టిస్ ఈపిటిషన్‌తో రంజన్‌గగోయ్‌కు సంబంధంలేదని ఆయన పేరు తొలగించాలని ఆదేశించారు.

# డిటొనేటర్లతో జరిగిన దాడిలో - వీఆర్ఏ నరసింహులు మృతి

## - భార్యకు తీవ్రగాయాలు - రిమ్స్‌కు తరలింపు



**పులివెందుల, సెప్టెంబరు 30, ప్రభాతవార్త :** పులివెందుల నియోజకవర్గంలోని వేముల మండలంలోని వి.కొత్తపల్లె గ్రామంలో గ్రామ రెవెన్యూ సహాయకుడు (వీఆర్ఏ)గా పనిచేస్తున్న ఎలంకూరి నరసింహులు కుటుంబంపై ఆదివారం రాత్రి 10.30గంటలకు గుర్తు తెలియని వ్యక్తులు డిటొనేటర్‌తో దాడి చేసిన సంఘటనలో వీఆర్ఏ ఎలంకూరి నరసింహులు (45) మృతిచెందగా అతని భార్య సుబ్బులక్షుమ్మకు తీవ్రగాయాలయ్యాయి. వివరాల్లోకి వెళ్తే.. ఆదివారం రాత్రి నరసింహులు తన నివాసంలో భార్య సుబ్బులక్షుమ్మ, ఇద్దరు కుమారులతో కలిసి నిద్రిస్తుండగా నరసింహులు మంచం కింద గుర్తు తెలియని వ్యక్తులు డిటొనేటర్‌ను పెట్టి పేల్చడంతో నరసింహులుకు, అతని భార్య సుబ్బులక్షుమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. గాయపడిన వారిని చుట్టుపక్కల వారు, కుటుంబ సభ్యులు వెంటనే 108 వాహనం ద్వారా కడప రిమ్స్‌కు తరలించారు. నందిపల్లె గ్రామం వద్దకు వెళ్లే సరికి నరసింహులు మృతిచెందగా తీవ్రగాయాలైన సుబ్బులక్షుమ్మను కడప రిమ్స్‌కు తరలించారు. వీరికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. విషయం తెలుసుకున్న డీఎస్పీ మురళినాయక్, సీఐ నాగరాజు, ఎస్సై ప్రవీణ్‌కుమార్‌లు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. సంఘటనా స్థలంలోని పలు వస్తువులను స్వాధీనం చేసుకుని అనుమానితులను అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు. విషయం తెలుసుకున్న వేముల మండల తహసీల్దారు ఇందిరారాణి, రెవెన్యూ ఇన్‌స్పెక్టరు రేఖ, సిబ్బందితో కలిసి సోమవారం ఉదయాన్నే సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. అయితే ఈ హత్యకు వీఆర్ఏ నరసింహులు భార్య సుబ్బులక్షుమ్మ అక్రమ సంబంధమే ప్రధాన కారణమంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు సీఐ తెలిపారు. గ్రామంలో ఎటువంటి సంఘటనలు జరగకుండా పోలీసులు గస్తీని ఏర్పాటు చేశారు.

# మంత్రి సవిత మాట ఇచ్చిన 24 గంటల్లోనే సాయం

## - పిడుగుపాటుతో మృతి చెందిన కుటుంబానికి రూ.8.75 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేత



బాధిత కుటుంబానికి ఎక్స్‌గ్రేషియా చెక్కును అందచేస్తున్న మంత్రి

**గోరంట్ల, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త :** గోరంట్ల మండలం దిగువగంగంపల్లితాండాలో ఆదివారం తెల్లవారుజామున పిడుగుపాటుకు గురై మృతి చెందిన దశరథినాయక్ కుటుంబాన్ని మంత్రి సవితమ్మ పరామర్శించి వారి చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. దిగువగంగంపల్లి తాండాలో జరిగిన అన్యాయాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి మంత్రి సవితమ్మ తీసుకెళ్లి మంజూరు చేపించి హామీ ఇచ్చిన 24 గంటల్లోనే తక్షణ సాయం కింద ఎక్స్‌గ్రేషియా చెక్కును మంత్రి సవితమ్మ బాధిత కుటుంబానికి అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి సవితమ్మ అధికారులతో కలిసి దిగువగంగంపల్లి తాండాకు సోమవారం చేరుకుని మృతి చెందిన వారికి ఒక్కొక్కరికి 4 లక్షలు, పాడి ఆవుకు 37,500 చొప్పున మరణించిన ఇద్దరికి 8 లక్షలు, మరణించిన పాడి ఆవులకు 75 వేల రూపాయల చెక్కును దశరథినాయక్ కుమారుడు జగదీష్‌నాయక్‌కు మంత్రి సవితమ్మ చేతుల మీదుగా అందచేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు ప్రమాదం ఏ రూపంలో వచ్చినా కూటమి ప్రభుత్వం ఆదుకునేందుకు ఎల్లవేళలా సిద్ధంగా వుంటుందన్నారు. మృతి చెందిన దశరశినాయక్ కుటుంబానికి ప్రభుత్వం రాబోవు రోజుల్లో సైతం అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందచేస్తామన్నారు. ఈ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక సిఐ గట్టి బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డీఒ భాగ్యరేఖ, మండల టిడిపి నాయకులు అశ్వర్థరెడ్డి, సుబ్బారెడ్డి, చింతా భాస్కర్‌రెడ్డి, ఉత్తమరెడ్డి, బాలకృష్ణ, నరేష్,

జయరాం, పసుపులేటి శ్రీనివాసులు, ఉమర్‌ఖాన్, నరేంద్రరాయల్, రాగిమేకలపల్లి గంగాధర్‌రెడ్డి, కమ్మవారిపల్లి శేఖర్, బెల్లాలచెరువు చంద్ర, హరినాథ్‌రెడ్డి, మాజీ సర్పంచు సుధాకర్‌రెడ్డి, జనసేన మండల అధ్యక్షులు సంతోష్, జిల్లా కార్యదర్శి సురేష్, మల్లాపల్లి మహమ్మద్, స్థానిక నాయకులు రుద్రప్రకాష్, రామస్వామి, నరసింహులు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిర్మాణాత్మకంగా అమలు

### సిఎం చంద్రబాబుతో సిపిఐ నేతలు

**విజయవాడ,సెప్టెంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నిర్మాణాత్మకంగా అమలు చేయాలని సీపీఎం రాష్ట్ర సమితి సీఎం చంద్రబాబునాయుడుకు విజ్ఞప్తి చేసింది.సోమవార రాష్ట్రసమితి ప్రతినిధి వర్గ సీఎం చంద్రబాబును ఆయన ఛాంబరులో కలుసుకుంది. బుడమేరు, కొల్లేరు అక్రమణల తొలిగింపు, పోలవరం నిర్వాశితులకు న్యాయం చేయడం గాంధీ జయంతి రోజున ఖైదీల విడుదల వంటి అంశాలపై సీపీఐ రాష్ట్రసమితి కార్యదర్శి చంద్రబాబుకు విజ్ఞప్తి చేసారు.సీపీఐ సీనియర్ నాయకులు,మాజీ ఎంఎల్‌సీ జల్లి విల్సన్, సీపీఐ జిల్లా సమితి కార్యదర్శి అక్కినేని వనజ తదితరులు సీఎం చంద్రబాబును కలిసిన వారిలో ఉన్నారు.

# తోబుట్టువులా ఆదరించిన రాజమండ్రి ప్రజలను ఎన్నటికీ మరువలేను!

## - ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్ ప్రారంభించిన నారా భువనేశ్వరి



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** ప్రజలకు ఉపయోపపడే విధంగా మెమోరియల్ ట్రస్ట్ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతాయని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి స్పష్టం చేశారు. 1997లో ప్రారంభించిన ట్రస్ట్ విద్య, వైద్యం, మంచినీటి సౌకర్యం వంటి కార్యక్రమాలను కొనసాగిస్తోందని ఆమె తెలిపారు. ప్రజాసేవే లక్ష్యంగా ఎన్టీఆర్ ట్రస్ట్ సహాయం చెయ్యడానికి ఎప్పుడూ ముందుంటుందన్నారు. స్థానిక ప్రకాశ్‌నగర్‌లో గోరంట్ల శాంతారావు (జిఎస్సార్) మెమోరియల్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో 'ఎన్టీ ఆర్ మెమోరియల్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్'ను సోమవారం ఉదయం ఆమె ప్రారంభించారు. ఎన్టీఆర్ మమోరియల్ ట్రస్ట్ సీఈఓ రాజేంద్రకుమార్, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, జిఎస్సార్ మెమోరియల్ ఫౌండేషన్ ట్రస్టీ వెంకటలక్ష్మి, ఎండి డాక్టర్ గోరంట్ల రవిరామ్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భువనేశ్వరి మాట్లాడారు. చంద్రబాబు 53 రోజులు జైల్లో ఉన్నప్పుడు రాజమండ్రి ప్రజలు నన్ను తోబుట్టువులా ఆదరించారన్నారు. మా కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చారన్నారు. అప్పట్లో ఎంత బాధలో ఉన్నా, ప్రజలు చూపిస్తున్న ఆదరణ, ఇస్తున్న భరోసాతో ధైర్యం తెచ్చుకున్నానన్నారు. మాకు ఆశ్రయం ఇచ్చి అండగా నిల్చి, నన్ను ముందుకు నడిపించిన రాజమండ్రి ప్రజలు నా కుటుంబ సభ్యులు అని తెలిపారు. వారిని ఎన్నటికి మరువలేనని ఆమె పేర్కొన్నారు. రాజమండ్రి ప్రజలు, దాతలు గురించి ఎంత చెప్పినా తక్కువేనన్నారు. వారందరికీ పాదాభివందనాలు అని ఆమె పేర్కొన్నారు. బ్లడ్ బ్యాంక్ ఎక్కడ పెట్టాలనే ప్రశ్న వచ్చినప్పుడు రాజమండ్రిలో తప్పకుండా పెట్టాలన్నారు.

## సీమలో తిరిగే తిరుపతి - కదిరిదేవరపల్లి పాసింజర్ మరో నెల రోజులపాటు పాక్షిక రద్దు

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** ఉమ్మడి రాయలసీమ జిల్లాల మీదుగా తిరుపతి-కదిరిదేవరపల్లి-తిరుపతి మధ్య తిరిగే ప్రత్యేక పాసింజర్ రైలు సర్వీసులను అక్టోబర్ ఆఖరు వరకు గుంతకల్లు- కదిరిదేవరపల్లి- గుంతకల్లు మధ్య పాక్షికంగా రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. నైరుతి రైల్వే, హుబ్లీ డివిజన్ పరిధిలోని బళ్లారి-కదిరిదేవరపల్లి మధ్య రైల్వే స్టేషన్‌లో యార్డు విస్తరణ ఆధునీ కరణ పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగు తున్నం దున కదిరిదేవరపల్లి- తిరుపతి- కదిరిదేవరపల్లి మధ్య తిరిగే ప్రత్యేక ప్యాసింజర్ రైలు సర్వీసులను గుంతకల్లు-కదిరిదేవరపల్లి-గుంతకల్లు మధ్య పాక్షికంగా రద్దు చేసారు.

# రాష్ట్రంలో త్వరలో ఎన్ సి సి డైరెక్టరేట్లు

**తిరుపతి విద్య,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త:** ఏపీ,తెలంగాణా స్టేట్లకు త్వరలో ప్రత్యేక ఎన్ సీ సీ డైరెక్టరేట్లను ఏర్పాటు చేస్తామని ఎన్ సీ సీ డైరెక్టర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ గుర్బీర్పాల్ సింగ్ పేర్కొన్నారు.సోమవారం తిరుపతి ఎన్ సీ సీ హెడ్ క్వార్టర్ ను సందర్శించిన ఆయన మీడియాతో మాట్లాడారు.తెలుగు రాష్ట్రాలలో ఎన్ సీ సీ పనితీరు అద్భుతంగా ఉందని,క్యాడెట్లు దేశవ్యాప్తంగా జరిగే అన్ని ఈ వెంట్లలో ప్రతిభ చూపుతున్నారని కొనియాడారు.ఏపీలో అమరావతి కేంద్రంగా ప్రత్యేక ఎన్ సీ సీ డైరెక్టరేట్ ఏర్పాటుకు ప్రభుత్వం 5 ఎకరాల స్థలం కేటాయించడం జరిగిందన్నారు.కేంద్రం ఈ విషయం పై ప్రత్యేక దృష్టి సారించిందని త్వరలో ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.దీంతో పాటు ఎన్ సీ సీ అకాడమీ ఏర్పాటు పై సైతం చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు.రాష్ట్రంలో ఎన్సీసీ శిక్షణ,మౌళికవసతులు సంతృప్తికరంగా ఉన్నాయని తెలియజేశారు.ఎన్సీసీ క్యాడెట్ల సంఖ్య పెంచేందుకు మరిన్ని చర్యలు తీసుకుంటామన్నారు.

పట్టణ ప్రాంతాలతో పాటు రూరల్ ఏరియాలలో సైతం ఎన్ సీ సీ నీ విస్తరించేందుకు చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.అనంతరం ఎన్సీసీ క్యాడెట్ల గార్డ్ ఆఫ్ ఆనర్ ప్రదర్శనను ఆయన అభినందించారు.

ఈ సమావేశంలో ఏపీ,తెలంగాణ గ్రూప్ కమాండర్ సతీందర్ దాహియా,ఎన్ సీ సీ అధికారులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ ఆలయంలో వైభవోపేతంగా దసరా ఉత్సవాలు

## దేవదాయ శాఖమంత్రి ఆనం రామనారాయణరెడ్డి నేతృత్వంలో ఆహ్వానం

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 30, ప్రభాత'వార్త' :** దుర్గమ్మ ఆలయంలో అక్టోబర్ 3 నుండి వైభవోపేతంగా జరగబోతున్న దసరా ఉత్సవాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఆహ్వానం పలికారు. సోమవారం రాష్ట్ర దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, కమీషనర్ సత్యనారాయణ, ఈఓ కెఎస్ రామారావులు సిఎం చంద్రబాబు నాయుడు నివాసానికి వెళ్లి ఆహ్వాన పత్రికను అందించారు. అలాగే రాష్ట్రమంత్రి నారా లోకేష్‌కు కూడా దసరా ఉత్సవ ఆహ్వాన పత్రికను అందించి ఉత్సవాలలో దుర్గమ్మను దర్శించుకోవాలని ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా సిఎం చంద్రబాబు నాయుడుకు, మంత్రి నారా లోకేష్‌కు వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. దుర్గమ్మవారి ప్రసాదం, చిత్రపటాన్ని అందించారు.

**- హుండీ లెక్కింపుల్లో 2కోట్లు:** దుర్గమ్మకు భక్తులు సమర్పించిన కానుకలను సోమవారం లెక్కించగా రు.2,05,75,873లు వచ్చినట్లు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివారల దేవస్థానం ఇఓ కెఎస్ రామారావు తెలిపారు. అలాగే బంగారం 266 గ్రాములు, వెండి 5కెజిల 562 గ్రాములు, విదేశీ కరెన్సీ అయిన యుఎస్ డాలర్స్ 568, యుఎఇ దిర్హామ్స్ 185, ఒమన్ 31 రియల్స్, నైజీరియా 2500నైరాలు, మలేషియా 35 రింగెట్లు, ఇంగ్లాండ్ 20పౌండ్లు, కెనడా 40 డాలర్లు, కువైట్ 1 దినార్, సౌదీ 5 రియాల్స్, కెనడా 5 డాలర్లు, స్కాట్లాండ్ 10 పౌండ్లు, ఇంగ్లాండ్ 30 డాలర్లు, ఆస్ట్రేలియా 50 డాలర్లు, సింగపూర్ 110 డాలర్లు, మాల్దీవ్స్ 10 రుఫియాలు, కతార్ 118 రియాల్స్ లను భక్తులు కానుకలుగా సమర్పించారన్నారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో ఆలయ డిప్యూటి ఇఒ రత్నరాజు, ఏఇఒలు, ఎస్‌పిఎఫ్, ఆలయ సిబ్బంది, దేవదాయ శాఖ అధికారులు, సిబ్బంది, పోలీస్ సిబ్బంది, శ్రీ అమ్మవారి సేవాదారులు పాల్గొన్నారు.

**- దుర్గమ్మ సేవలో సినీనటుడు కార్తి:** దుర్గమ్మను సోమవారం సినీనటుడు కార్తి, సత్యం సుందరం చిత్రబృందం దర్శించుకున్నారు. వారికి దుర్గమ్మవారి దర్శన ఏర్పాట్లు చేసిన అధికారులు, తదుపరి దుర్గమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనం పలికారు.



మంత్రి నారా లోకేష్‌కు ఆహ్వానం పలుకుతున్న దృశ్యం

**- కూచిపూడి నృత్యంతో దుర్గమ్మకు నీరాజనం:** దుర్గమ్మకు కూచిపూడి నృత్యంతో కళాకారులు నీరాజనాలర్పించారు. సోమవారం జడ్చర్లలోని శ్రీ సాయి కృప కూచిపూడి కళాక్షేత్రంకు చెందిన నాట్యాచార్యులు పడాల బిందు మాధవి మరియు ఆమె శిష్యబృందం ప్రణవాకారం సిద్ధి వినాయకం, అష్టలక్ష్మి స్తోత్రం, ఓం జయతాంగి దేవి చాముండి, చక్కటితల్లికి చాంగుభళా, గరుడగమనతవ, ముద్దుగారే యశోద, ఒకపరి ఒకపరి, పుష్పాంజలి లకు అనుగుణంగా నృత్యరీతులను ప్రదర్శించారు.

**- వేదోక్తంగా సూర్యోపాసన:** దుర్గమ్మ ఆలయంలో వేదోక్తంగా ఆదివారం సూర్యోపాసన సేవను నిర్వహించారు.

# 3నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు - ముస్తాబైన అమ్మవారి ఆలయాలు

**తొట్టంబేడు, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** 'అమ్మలగన్నయమ్మ..ముగురమ్మల మూలపుటమ్మ చాల పెద్దమ్మ సురారులమ్మ, కడుపారడి బుచ్చిన యమ్మదన్నులో నమ్మిన వేల్పుటమ్మల మనమ్ముల నుండెడియమ్మ దుర్గా..మాయమ్మ కృపాబ్ధి యిచ్చుట మహత్వ కవిత్వ పటుత్వ సంపదల్.." హిందూ సంప్రదాయంలో శక్తిస్వరూపిణి అయిన పార్వతీ అవతారాలలో నవదుర్గలు ముఖ్యమైనవిగా భావిస్తారు. ఆ తల్లి బ్రహ్మ, విష్ణు, పరమేశ్వరుని అంశాలతో మహాసరస్వతీ, మహాలక్ష్మి, మహాకాళిగా అవతరించిందని, ప్రతి అవతారం నుంచి మరొక రెండు రూపాలు వెలువడినాయని పురాణాలు చెబుతున్నాయి. నవదుర్గలు అనగా తొమ్మిది మంది దుర్గాదేవిలు. దసరా ఉత్సవాల్లో ఈ తొమ్మిదిరోజుల్లో దుర్గాదేవి వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చి చివరిరోజు దుర్గాదేవిగా అవతరించి అందరినీ కటాక్షిస్తుందని నమ్మకం. ఈనవరాత్రుల్లో అమ్మవారిని భక్తిశ్రద్ధలతో పూజిస్తే సకలశుభాలు కలుగుతాయని, కోరిన కోర్కెలు నెరవేరుతాయని భక్తుల నమ్మకం. ఈ తొమ్మిదిరోజుల పాటు భక్తులు ఎర్రని వస్త్రాలో మాలధారణ ధరించి నియమనిష్టలతో ఉండి, చివరిరోజు అమ్మవారిని దర్శించుకుంటారు. నవదుర్గల గురించి మనం తెలుసుకుందాం..

1. శైలపుత్రీ 2.బ్రహ్మచారిణిః3.చంద్రఘంట, 4.కూష్మాండః- చిరునవ్వుతో బ్రహ్మాండమును సృజించునది కాబట్టి ఈదేవిని కూష్మాండ అను పేరుతో పిలుస్తారు. 5.స్కంధమాత 6.కాత్యాయని 7.కాళరాత్రి 8.మహాగౌరిః- అష్టవర్షా భవేద్గౌరీ-మహాగౌరి అష్టవర్షప్రాయము గలది. ఈమె గౌరవర్ణశోభలు మల్లెపూవులను, శంఖమును, చంద్రుని తలపింపచేయును. ఈమె ధరించు వస్త్రములును, ఆభరణములు దవళకాంతులను వెదజల్లుచుండును, ఈమె చతుర్భుజ, వృషభవాహనం కలగి. తన కుడిచేతులో ఒకదానిలో అబయముద్రను, మరొకచేతిలో త్రిశూలం ధరించి ఉంటుంది. అట్లే ఎడమచేతిలో డమరుకం, వరముద్ర కలిగి ఉంటుంది. ఈమెను పూజిస్తే సంసారము నిస్సారమని తెలుసుకోవచ్చును.
9.సిద్ధదాత్రిః- సర్వవిధ సిద్ధులను ప్రసాదించు తల్లికనుక సిద్ధిదాత్రి. పరమేశ్వరుడు సర్వసిద్దులను దేవి కృపవలనే పొందెనని దేవి పురాణమున పేర్కొనబడింది. ఈమె పరమశివునిపై దయదలచి, ఆయన శరీరమున అర్ధభాగమై నిలిచెను. సిద్ధిదాత్రీదేవి చతుర్భుజ, సింహవాహన. ఈమె కమలముపై ఆశీనురాలై ఉంటుంది. ఈమె కుడిచేతిలో చక్రము, మరొకచేతిలోగద ధరించి ఉంటుంది. ఎడమచేతిలో గదను, శంఖమును, మరొక హస్తములో కమలమును ధరించి ఉంటుంది. ఈమెను నిష్ఠతో కొలిస్తే సకల సిద్దులు కలుగుతాయి. ఇలా నవరాత్రుల్లో అమ్మవారు ఒక్క రోజు ఒక్కో అలంకారంలో దర్శనమిస్తారు. నవరాత్రుల్లో అమ్మవారి దేవాలయాలు భక్తులతో కిటకిటలాడుతాయి. శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన అమ్మవారు రోజుకొక్కఅలంకరణ లోదర్శనమివ్వడంతో పాటు, పట్టణంలో వెలసి ఉన్న అమ్మవారి ఆలయాలు భక్తులతో కిటకిటలాడుతాయి. ఇక కైలాసగిరిపర్వతపంక్తులో వెలసిన దక్షిణకాళికాదేవి రోజుకొక అలంకరణ చేయడంతో ఆధ్యాత్మికత వెల్లివిరుస్తుంది.

## మంగళగిరి నియోజకవర్గంనుంచి స్కిల్ సెన్సస్‌కు శ్రీకారం

### - పైలట్ ప్రాజెక్టుగా అమలుకు యంత్రాంగం సర్వసన్నద్ధం

**మంగళగిరి,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త :** దేశంలోనే తొలి సారిగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టనున్న స్కిల్ సెన్సస్ ప్రాజెక్టుకుమంగళగిరి నుంచి శ్రీకారం చుట్టారు.పైలట్ ప్రాజెక్టుగా మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గంతోపాటు తుళ్ళూరు మండలంలో స్కిల్ సెన్సస్ చేపట్ట నున్నారు. స్కిల్ సెన్సస్ కోసం 100గ్రామ సచివాలయాల పరిధిలో సెన్సెక్స్ సేకరణకు సంబంధించిన లాగిన్ ఇచ్చారు.మంగళగిరి నియోజకవర్గంలో 1,35,914గృహాలు,తుళ్ళురు మండలంలో 25,507గృహాలు కలపి మొత్తం 1,61,421కుటుంబాల నుంచి 675మంది ఎన్యూమరేటర్లు స్కిల్ సెన్సస్ చేపట్టా మన్నారు.ఎన్యూమరేటర్లు శిక్షణ కూడా పూర్తయింది.ఫీల్డ్ టీమ్స్ కు సహాయం చేసేందుకు టెక్నికల్ టీమ్‌లను కూడా ఏర్పాటుచేశారు.ఇప్పటికే ఏన్యూమరేటర్లు, కుటుంబాలకు సంబధించిన మ్యాపింగ్ పూర్తయింది. కార్యక్రమాన్ని స్కిల్‌డెవలప్‌మెంట్ శాఖ,సిడాప్,న్యాక్ విభాగాల సిబ్బంది స్కిల్ సెన్సస్ కా ర్యక్రమంలో పాలుపంచుకుంటారు. కార్యక్రమాన్ని స్కిల్ డెవలప్‌మెంట్ హెడ్ క్వార్టర్‌నుంచి నిరంతరం పర్యవేక్షిస్తారు.పైలట్ ప్రాజెక్టులో ఏమైనా లోపాలు గమనిస్తే సరిదిద్ది రాష్ట్రవ్యాప్తంగా స్కిల్ సెన్సస్ ప్రక్రియను ప్రారంభిస్తారు.

యువతలో నైపుణ్యాలను గుర్తించి అవసరమైన నైపుణ్యాభివృద్ధి అందించడం ద్వారా మెరుగైన ఉద్యోగావకాశాలు కల్పించడం

## పరిశ్రమలకు అవసరమైన స్కిల్స్ అందించేలా సీడ్ యాప్ ద్వారా శిక్షణ :చైర్మన్ దీపక్ రెడ్డి గుణపాటి

**విజయవాడ సెప్టెంబరు 30 ప్రభాతవార్త ప్రతినిధి:** పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యం కలిగిన యువతను అందించేలా సీడ్ యాప్ ద్వారా కృషి చేస్తామని ఆంధ్రప్రదేశ్ ఉపాధి కల్పన మరియు వ్యవస్థాపన అభివృద్ధి సంస్థ నూతన చైర్మన్‌గా ప్రమాణ స్వీకరాం చేసిన దీపక్ రెడ్డి గుణపాటి తెలిపారు. డాక్టర్ నందమూరి తారక రామారావు పరిపాలనా భవనం రెండో బ్లాక్ లో ఉన్న ఆంధ్రప్రదేశ్ ఉపాధి కల్పన మరియు వ్యవస్థాపన అభివృద్ధి సంస్థ కార్యాలయంలో చైర్మన్‌గా సోమవారం పదవీ బాద్యతలు స్వీకరించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ కొత్తగా ఎంపిక చేసిన 20 మంది చైర్మన్లతో ముఖ్యమంత్రి మాట్లాడి లక్ష్యాలను నిర్ధేశించారన్నారు. ఆ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయాలన్నారని, అందుకు అనుగుణంగా పనిచేస్తామన్నారు. అదేవిధంగా రాబోయే ఐదు సంవత్సరా కాలంలో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా పనిచేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారన్నారు. సీడ్ యాప్ సంస్థ ద్వారా పరిశ్రమలకు కావాల్సి న శిక్షణను యువతకు ఇచ్చి ఉపాధి కల్పిస్తామన్నారు. ఉపాధి కల్పనలో కేంద్ర ప్రభుత్వం తో లింక్ అప్ అయిన పథకాలు అనేకం ఉన్నాయని వాటిని సద్వినియోగం చేసుకుంటామన్నారు. ఏపీ సీడ్ యాప్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అనేక సెంటర్లు ద్వారా యువతకు శిక్షణ అందిస్తున్నామన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామన్నారు. అభివృద్ధి దిశగా ఆలోచించాల్సి న అవసరం ఉందన్నారు. పరిశ్రమలకు అవసరమైన మాన్ పవర్ ను అందిస్తామని, సెక్టర్ల వారీగా పరిశ్రమల వారితో చర్చిస్తామన్నారు. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చేపడుతున్న పథకాలకు ఎటువంటి నిధుల కొరత లేకుండా



బాధ్యతలను స్వీకరిస్తున్న దీపక్‌రెడ్డి

తప్పక కృషి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాకు అప్పగించిన బాధ్య తలను శక్తి వంచన లేకుండా కృషి చేసి అభివృద్ధి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాకు అప్పగించిన బాధ్యతలను శక్తి వంచన లేకుండా కృషి చేస్తా మన్నారు. అనంతరం ఆయన వేద పండితుల మంత్రోచ్ఛ రణల మద్య చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారు.

# ఇక హుండీల లెక్కింపు మందుకొట్టు మండపంలో

## ఏర్పాట్లకు ఇఒ ఇంజనీరింగ్ విభాగానికి ఆదేశాలు

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో తిరుపతి ఆర్‌జెసి శ్రీకాళహస్తీశ్వరాలయ ఫుల్ అడిషనల్ చార్జి ఇఒ ఎస్ ఎస్ చంద్రశేఖర్ ఆజాద్ పలు సంస్కరణలను అమలు చేస్తున్నారు. తాజాగా హుండీల లెక్కింపు కేంద్రాన్ని ఇక మీదట మందుకొట్టు మండపంలో నిర్వహించుటకు నిర్ణయించారు.ఇందుకు సంబంధించి ఇంజనీరింగ్ విభాగానికి ఏర్పాట్లను చేపట్టాలని ఆదేశించారు. ప్రస్తుతం హుండీల లెక్కింపును గురుదక్షిణామూర్తి ఆలయం వద్ద నిర్వహిస్తున్నారు. ఇక్కడ 2300 చదరపు అడుగుల స్థలం ఉంది. ఇందులో 200 మంది సిబ్బంది కూర్చొటానికి పర్యవేక్షణకు ఇబ్బందిగా ఉందనిమొదటి సారి హుండీల లెక్కింపుల్లో పాల్గొన్న ఇఒ చంద్రశేఖర్ ఆజాద్ గుర్తించారు.ఇక్కడ హుండీల లెక్కింపు సందర్భంగా స్వామి అమ్మవార్ల నివేదనలకు సైతం అడ్డంగా ఉన్నట్లు ఇఒ గుర్తించారు. ఇక పవిత్రమైన దేవాలయ ఆవరణలోహుండీల లెక్కింపు సిబ్బంది టీ,కాఫీలు,స్నాక్స్ తినుట వలన ఆలయానికి వచ్చే భక్తులు కౌటింగ్ సిబ్బంది గురౌతున్నారని ఇఒ భావిస్తున్నారు.ఈ అంశానికి సంబంధించి ఆలయ సీనియర్ అధికారులు,అర్చకులతో చర్చించిన మీదట కౌంటింగ్ ప్రదేశాన్ని మార్చుటకు నిర్ణయించారు. గతంలో పరిపాలనా భవనం,ఇఒ కార్యాలయం ఉండు 5వేల చదరపు అడుగుల స్థలం ఉండటం వల్ల అక్కడ ఏర్పాటుకు నిర్ణయిస్తూ ఇక్కడ పలు సదుపాయాలు కల్పించాలని ఇంజనీరింగ్ ఆధికారులను ఆదేశించారు. ప్రతి వరస హుండీ కౌటింగ్ వారు కనీసం కనబడువిధంగా కనీసం 100 సిసి కెమెరాలు ఏర్పాటు చేసి రూ.500ల రాహుకేతుదోష నివారణ పూజల మండపం వద్ద మానిటరింగ్ ఏర్పాటు చేయాలన్నారు.మానిటర్‌ను పర్యవేక్షించుటకు ఒక ఎస్.పి.ఎఫ్ సిబ్బందిని నియమించాలని ఆదేశించారు. నాలుగు స్లిప్ ఎయిర్ కండిషనర్లను ఏర్పాటు చేయాలని కాయిన్స్ నాగపడగల వేరు చేయుటకు షేకింగ్ మిషన్‌ను వెంటనే అనేక విధాలుగా ట్రయల్స్ నిర్వహించుటకు సిద్దంగా ఉంచాలని ఇంజనీరింగ్ విభాగానికి ఆదేశించారు.మంచినీరు,ఆడవారిని చెక్ చేయుటకు ఒక తాత్కాలిక క్లోజ్డ్ ప్లేస్



కొత్తగా హుండీల కౌంటింగ్‌కు సూచించిన మండపం

ఏర్పాటు చేయాలన్నారు.సరైన లైటింగ్ ముందదస్తుగా ఏర్పాటు చేయాలని,మైక్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని బ్యాంక్ సిబ్బంది,దేవస్థానం సిబ్బంది నోట్లను చేయుటకు వీలుగా టేబుళ్ళను,స్టూల్స్ చిన్నబల్లలు ఏర్పాటు చేయాలని సూచించారు.అలాగే సిబ్బంది సంప్రదాయబద్దంగా నుదుట నామం పెట్టుకొని లోపలకు వచ్చేందుకు వీలుగా వాకిట్లో అద్దం, విభూది,గంధం ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ శాఖను ఆదేశించారు.పారిశుద్ధ్య విభాగం ముందు రోజు రాత్రే హాల్‌మొత్తం శుభ్రంగా తుడిచి,కడిగాలని ఆదేశించారు.

# జగన్‌రెడ్డి మతం క్రూరత్వం - మీడియాతో మంత్రి అనగాని

**సచివాలయం,సెప్టెంబర్ 30,ప్రభాతవార్త :** జగన్‌రెడ్డి మతం మానవత్వం కాదు క్రూరత్వమని రాష్ట్ర రెవెన్యూ,రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖమంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.గత ఐదేళ్ళలో తన క్రూరత్వంలో ప్రజలను ఇబ్బందులు పెట్టడమే కాక,పేదవారికి శ్రీవారి దర్శనం దక్కకుండా చేశారని విమర్శించారు.దేవుడి ఆస్తులను కూడా కొల్లగొట్టారని చెప్పారు. సోమవారం తనను కలిసిన మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందనేది వాస్తవ మన్నారు. అయితే జగన్‌రెడ్డి కానీ,వైసీపీ నేతలు కానీ హిందూ మతం, దేశం గురించి చేసిన వ్యాఖ్యలు బాధాకరమన్నారు. తిరుపతి లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందని వైసీపీ నేతలకు కూడా తెలుసునని,అయితే తప్పును ఒప్పుకోలేక,క్షమాపణలు కోరలేక, దేవుడ్ని నమ్మక వెకిలి వేశాలు వేస్తున్నారని,ప్రపంచ వ్యాప్తంగా ఉన్న హిందువులు మనోభావాలు దెబ్బతీస్తున్నారన్నారు. ఈ దేవాలయానికి వెళ్ళినా అక్కడి సాంప్రదాయాలు పాటించడం అనేది ప్రపంచవ్యాప్తంగా ఉన్న పరిస్థితి అని కానీ జగన్‌రెడ్డి...శ్రీవారిపైన విశ్వాసం లేక,డిక్లరేషన్ ఇవ్వడం ఇష్టంలేక తిరుమల పర్యటనను రద్దుచేసుకొని తిరిగి కూటమి ప్రభుత్వంపై అభాండాలు వేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల మానిఫెస్టోలో ఇచ్చిన హామీలు నెరవేర్చేలాగా వందరోజుల పరిపాలన సాగిందన్నారు.ప్రజల నోటి దగ్గరి ఆహారాన్ని లాగేసే అన్నా క్యాంటీన్లను తీసేస్తే కూటమి ప్రభుత్వం అధికారంలోనికి రాగానే మొదటి దశలో 100అన్నా క్యాంటీన్లను,మలిదశలో 75క్యాంటీన్లను ప్రారంభించినట్లు చెప్పారు.ఎప్పుడూ లేనివిధంగా 1వ తేదిన లబ్ధిదారులకు పించన్ అందజేస్తున్నట్లు చెప్పారు.విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నియోజకవర్గంలో నైపుణ్యాల గణన ప్రారంభించినట్లు చెప్పారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఒకేరోజున 13వేల పైచిలుకు గ్రామాల్లో గ్రామసభలు నిర్వహించి భవిష్యత్ కర్తవ్యా లను సూచించినట్లు చెప్పారు.ఈ వందరోజుల్లో సంక్షేమాన్ని,ప్రగతిని రెండు కళ్ళుగా చూసుకుంటూ ముందుకు తీసుకెళుతున్నట్లు తెలిపారు.వరదల వల్ల రెవెన్యూ సదస్సులు కొంత ఆలస్యమైయ్యాయని,అయితే కొద్ది రోజుల్లో రెవెన్యూ సదసులతోపాటు రీసర్వే పూర్తయిన గ్రామాల్లో తప్పులను సరిదిద్దే ప్రక్రియ

# రావులపాలెం పరిసరాల్లో చిరుతపులి జాడ లేదు : డిఎఫ్ఓ ప్రసాదరావు



**రావులపాలెం, సెప్టెంబరు 30 (ప్రభాతవార్త) :** రావులపాలెం పరిసరాల్లో చిరుతపులి జాడలు కనిపించలేదని అంబేద్కర్ కోనసీమ జిల్లా అటవీ శాఖ అధికారి ( డిఎఫ్ఓ) ఎం.వి. ప్రసాదరావు తెలిపారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం గౌతమి గోదావరి లంకల్లో చిరుతపులిని చూసామని మత్స్యకారులు చెప్పడంతో సోమవారం ఆరు బృందాలుగా అటవీ శాఖ అధికారులు సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు. డ్రోన్ల ద్వారా లంక భూములను పరిశీలించారు. అలాగే చిరుతపులిని చూసామని చెప్పిన మత్స్యకారులు గంగరాజు, వెంకటేశ్వరరావులతో కలిసి పడవలపై లంకల్లోకి వెళ్ళి చిరుతపులి పాద ముద్రల కోసం అన్వేషించారు. అయితే ఎలాంటి ఆధారాలు లభించలేదు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎఫ్ఓ ప్రసాదరావు మాట్లాడుతూ రావులపాలెం పరిసరాల్లో చిరుతపులికి సంబంధించి ఎలాంటి ఆనవాళ్లు లభించలేదన్నారు. దీంతో తాత్కాలికంగా గాలింపు చర్యలు నిలిపివేసామన్నారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అయితే గోదావరి లంకల్లోకి వెళ్ళే రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చిరుతపులికి సంబంధించి సోషల్ మీడియాలో ఫేక్ వీడియోలు పోస్ట్ చేస్తున్నారని, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## శ్రీ బాలా త్రిపుర సుందరి శరన్నవరాత్రి ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎమ్మెల్యే కొండబాబు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 30(ప్రభాతవార్త):**
శ్రీ బాలా త్రిపుర సుందరి దేవి సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాల ఏర్పాట్లను సోమవారం సిటీ ఎమ్మెల్యే కొండబాబు, ఆర్ జె సి కె సుబ్బారావు పర్యవేక్షించారు. ఆలయ మర్యాదలతో ఇఓ వీర్రాజు ఎమ్మెల్యే కొండబాబు కు ఘన స్వాగతం పలికారు. ఆలయంలోని కళ్యాణమండపంలో ఏర్పాటుచేసిన విలేకరులతో సమావేశం లో ఉత్సవ కమిటీ చైర్మన్ గ్రంధి బాబ్జి మాట్లాడుతూ ఈనెల మూడవ తేదీ నుండి 12వ తేదీ వరకు అత్యంత భక్తిశ్రద్ధలతో అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అమ్మవారికి 9 అలంకారాలు వైభవంగా అలంకరించి భక్తులకు దర్శనం ఇస్తారని బాబ్జి అన్నారు. ఆలయంలో జరిగే అన్నదానానికి ఒక అజ్ఞాత భక్తురాలు ఒక లక్ష 116 రూపాయలు బహుకరించిందని అలాగే రెండున్నర కిలోల వెండి కిరీటంను కూడా మరొక భక్తుడు అందించారని చెప్పారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి ఉండవల్లి వీర్రాజు చౌదరి మీడియాతో మాట్లాడుతూ భక్తులకు ఇబ్బంది కలుగుకుండా ప్రత్యేక వసతి చర్యలు, క్యూలైన్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ తొమ్మిది రోజులపాటు భక్తులకు ప్రసాదం, అల్పాహార భోజన సదుపాయాలు కల్పిస్తామన్నారు. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు) మాట్లాడుతూ అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చేయాలని అధికారులను ఆదేశించారు. అలాగే ట్రాఫిక్ ఆటంకాలు లేకుండానూ కోనేరులో ఉన్న నీరు కలుషితంగా ఉందని దాన్ని మార్పు చేయాలని సూచించారు. భక్తులు అందించే నగదు, కానుకలతో తిరిగి ఆలయ అభివృద్ధికి, భక్తులకు వినియోగించాలని వనమాడి సూచించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఆర్జెసి కె సుబ్బారావు, ఈవో ఉండవల్లి వీర్రాజు, నగర టిడిపి అధ్యక్షుడు మల్లిపూడి వీరు, జనసేన నాయకుడు సంగిశెట్టి అశోక్ పురోహితులు, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# తోబుట్టువులా ఆదరించిన రాజమండ్రి ప్రజలను ఎన్నటికీ మరువలేను

## ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్ ప్రారంభిస్తూ నారా భువనేశ్వరి



**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**
ప్రజలకు ఉపయోగపడే విధంగా ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతాయని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి, ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి స్పష్టం చేసారు. 1997లో ప్రారంభించిన ట్రస్ట్ విద్య, వైద్యం, మంచినీటి సౌకర్యం, వంటి కార్యక్రమాలను కొనసాగిస్తోందని ఆమె తెలిపారు. ప్రజా సేవే లక్ష్యంగా ఎన్టీఆర్ ట్రస్ట్ సహాయం చెయ్యడానికి ఎప్పుడూ ముందుటుందన్నారు. స్థానిక ప్రకాశంనగర్ లో గోరంట్ల శాంతారావు (జిస్సార్) మెమోరియల్ ఫౌండేషన్ భాగస్వామ్యంతో "ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్" ను సోమవారం ఉదయం ఆమె ప్రారంభించారు. ఎన్టీఆర్ మోమోరియల్ ట్రస్ట్ సీఈవో రాజేంద్రకుమార్, రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, జిఎస్సార్ మెమోరియల్ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ వెంకట లక్ష్మి, ఎండి డాక్టర్ గోరంట్ల రవిరామ్ కిరణ్, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో భువనేశ్వరి మాట్లాడుతూ చంద్ర బాబు 53 రోజులు జైల్లో ఉన్నప్పుడు రాజమండ్రి ప్రజలు నన్ను తోబుట్టువులా ఆదరించారు. మా కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చారు. అప్పట్లో ఎంత బాధలో ఉన్నా, ప్రజలు చూపిస్తున్న ఆదరణ, ఇస్తున్న భరోసాతో ధైర్యం తెచ్చుకున్నాను. మాకు ఆశ్రయం ఇచ్చి అండగా నిల్చి, నన్ను ముందుకు నడిపించిన రాజమండ్రి ప్రజలు నా కుటుంబ సభ్యులు. వారిని ఎన్నటికీ మరువలేను" అని ఆమె పేర్కొ న్నారు. రాజమండ్రి ప్రజలు, దాతలు గురించి ఎంత చెప్పినా తక్కువేనని, వారందరికీ పాదాభివందనాలు అని ఆమె పేర్కొన్నారు. బ్లడ్ బ్యాంక్ ఎక్కడ పెట్టాలనే ప్రశ్న వచ్చినప్పుడు రాజమండ్రిలో తప్పకుండా పెట్టాలని వెంటనే ప్రారంభించి రుణం తీర్చుకోవాలని అనుకున్నాను. డాక్టర్ గోరంట్ల రవి రామ్ కిరణ్ ముందుకొచ్చి సహకరించారు. ఆయన తల్లి వెంకటలక్ష్మి, ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి సహకారం వల్లనే ఇది సాధ్యపడింది' అని ఆమె స్పష్టం చేసారు. హైదరాబాద్, విశాఖపట్నం, తిరుపతిలో బ్లడ్ బ్యాంకులు ఉన్నాయని భువనేశ్వరి చెబుతూ 4 వ ది రాజమండ్రిలో ప్రారంభించామన్నారు. 4 లక్షల 8 వేల దాతల యూనిట్లు రక్తం సేకరించి, అవసరమైన వారికి ఉచితంగా రక్తం సరఫరా చేస్తున్నామన్నారు. గర్ల్స్ ఎడ్యుకేషన్ కోసం గండిపేటలో జూనియర్ కళాశాల ప్రారంభించామని, 2 కోట్ల రూపాయలు స్కాలర్ షిప్ అందించామని ఆమె తెలిపారు. ట్రస్ట్ ప్రారంభించిన ఈ 27ఏళ్ళ ప్రస్థానంలో సహకరించిన దాతలకు, వాలంటీర్లకు, సిబ్బందికి ఆమె కృతజ్ఞతలు తెలిపారు. ట్రస్ట్ పక్షాన ఆరోగ్య సంరక్షణకు సంజీవిని, మొబైల్స్ క్లినిక్ ప్రారంభించామన్నారు. కుప్పం, సాలూరు, వంటి చోట్ల క్లినిక్ లు ఉన్నాయని, ఆమె తెలిపారు. ఎన్.టి .ఆర్ ట్రస్ట్ 13542 హెల్త్ క్యాంపులు నిర్వహించి 20 లక్షల మందికి వైద్య సేవ అందించామన్నారు. 21కోట్ల 60లక్షల రూపాయల మందులు ఉచితంగా అందించినట్లు భువనేశ్వరి తెలిపారు. ఎన్టీఆర్ సుజల ద్వారా క్లస్టర్ ప్లాంట్ నిర్మించామ న్నారు. గోదావరి వరదల్లో చిక్కుకున్న వారిని ఆదుకున్నామని,ఇవన్నీ తమ వాలంటీర్ల వల్లనే సాధ్య పడిందని ఆమె తెలిపారు. భవిష్యత్తులో ఎన్టీఆర్ ట్రస్ట్ మరెన్ని కార్యక్రమాలు ప్రజల కోసం చేస్తుందని భువనేశ్వరి తెలిపారు.

రూరల్ ఎమ్మెల్యే బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ ఎన్టీఆర్ కుమార్తె భువనేశ్వరి మేనేజింగ్ ట్రస్టీగా ఉన్న ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ అందిస్తున్న కార్యక్రమాలు అద్వితీయమన్నారు. ఎన్నో పార్టీలు, వేల కోట్ల రూపాయల నిధులు ఉన్నప్పటికీ ఏ పార్టీ చేయని విధంగా తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా కార్యక్రమాలు అందిస్తోందని అన్నారు. బసవతారకం కేన్సర్ హాస్పిటల్ ద్వారా లక్షలాది మందికి వైద్యం అందిస్తుండగా, ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా విద్య, వైద్యం, మంచినీటి సౌకర్యం వంటి కార్యక్రమాలు చేస్తున్నారని ఆయన ఆనందం వ్యక్తంచేసారు. తమబోటి వాళ్ళం ఏవో చిన్న చిన్న కార్యక్రమాలు మాత్రమే చేయగలమని, ఎన్టీఆర్ ట్రస్ట్ సేవలు నలుమూలలా వ్యాపించాయని అయన అన్నారు. డాక్టర్ రవిరామ్ కిరణ్ మాట్లాడుతూ, రక్తం లేక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. అందుకే ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఇక్కడ బ్లడ్ బ్యాంకు నెలకొల్పాలని భావించి, అడిగిందే తడవుగా ఇక్కడ ఏర్పాటుచేసినందుకు భువనేశ్వరికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. అందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈసందర్భంగా తలసీమియా వ్యాధిగ్రస్తులైన ఇద్దరు చిన్నారులకు భువనేశ్వరి చేతులమీదుగా పౌస్తికాహారం అందించారు. తలసీమియా వ్యాధిగ్రస్తులకు ఉచితంగా రక్తం అందిస్తామని డా రాజేంద్రకుమార్ చెబుతూ దాతలు కూడా సహకరించాలని కోరారు. ఎన్టీఆర్ ట్రస్ట్ కార్యక్రమాలను ఆయన వివరించారు. అనంతరం ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ బ్లడ్ బ్యాంక్ అంబులెన్స్ ను నారా భువనేశ్వరి జండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, నగర ప్రముఖ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## మాలమహానాడు మండల శాఖ అధ్యక్షుడిగా నాగరాజు..



**అంబాజీపేట,సెప్టెంబర్ 30, ప్రభాతవార్త..**
మాల మహానాడు మండల శాఖ అధ్యక్షుడిగా నాగవరపు నాగరాజు ఎన్నికయ్యారు. అంబాజీపేట మండలంలోని 16 గ్రామాల దళిత నాయకులు,యువకులతో స్థానిక జయంతినగర్ ఎదురుగా వ్యవసాయ క్షేత్రం లో మాలమహానాడు మండల సమావేశం ఆదివారం రాత్రి జరిగింది.ఉపాధ్యక్షులుగా నెల్లి వెంకటరమణ,కార్యదర్శిగా నాగాబత్తుల సుధాకర్, సంయుక్త కార్యదర్శిగా బీర సురేష్, కోశాధికారిగా కోట హనుమంతురావు, సభ్యుడిగా గోసంగి కుమారస్వామిలను ఎన్నుకున్నారు.ఈ సమావేశం లో మండల దళిత నాయకులు,యువకులు పాల్గొన్నారు.

## శ్రీ ప్రతిభ విద్యాలయంలో దసరా ఉత్సవాలు




**ప్రత్తిపాడు సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:**
ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయ ప్రాంగణంలో రాబోవు విజయదశమిని పురస్కరించుకుని ప్రీ ప్రైమరీ చిన్నారులు నవదుర్గ రూపాల వేషధారణలో దర్శనమిచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు హాజరై మాట్లాడుతూ ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి ఆశ్వయుజ శుద్ధ నవమి వరకు తొమ్మిది రోజులు దేవీ నవరాత్రులు,పదవ రోజు విజయదశమి కలసి దసరా అంటారని,ఈ సమయంలో పూజలో విద్యార్థులు తమ పుస్తకాలను ఉంచి పూజ చేసిన యెడల విద్యాభ్యాసంలో విజయం లభిస్తుందని తెల్పి అందరికీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ,ప్రీ ప్రైమరీ ఇన్చార్జి సుజాత, ఉపాధ్యాయులు దుర్గాభవాని, పార్వతిలు మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సభ్యత నమోదు పై అవగాహన



**ప్రత్తిపాడు సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:**
తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా పార్టీ శ్రేణులు కష్టించి పనిచేయాలని ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ కోరారు.స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం పార్టీ సభ్యత నమోదు పై పార్లమెంట్ కోఆర్డినేటర్ శివ శంకర్ శిక్షణ ఇచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ శ్రేణులంతా సమిష్టిగా పార్టీ సభ్యత్వ నమోదును భారీ స్థాయిలో చేపట్టలాన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బద్ది రామారావు, కొమ్ముల కన్నబాబు, పైల సాంబశివరావు, మూది నారాయణస్వామి, రొంగల నాగేశ్వరరావు ,పల్లా గోపి, లొండ లోవరాజు, బుద్దాల శ్రీనివాసరావు, వైభోగుల సుబ్బారావు, తదితర టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యే సత్య ప్రభను మండల రేషన్ డీలర్లు మర్యాదపూర్వకంగా కలిశారు.

# తూర్పుగోదావరి జిల్లా బీజేపీ ఆధ్వర్యంలో క్రీడాకారులకు సత్కారం

**తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త**
ప్రధానమంత్రి నరేంద్రమోదీ జన్మదిన సేవా కార్యక్రమాల్లో భాగంగా క్వారీ సెంటర్ బీజేపీ కార్యాలయం లో భారతీయ జనతా పార్టీ తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు బొమ్ముల దత్తు ఆధ్వర్యంలో క్రీడాకారులకు చిరు సర్కార కార్యక్రమం నిర్వహించారు. రాజమండ్రి నుండి ప్రాతినిధ్యం వహిస్తూ జిల్లా మరియు రాష్ట్ర స్థాయి లో ప్రతిభ కనబరుస్తున్న క్రికెట్ క్రీడాకారిణి ఎస్. హారిక , క్రికెట్ క్రీడాకారుడు జి .మోజెస్ మరియు ఫుట్ బాల్ క్రీడాకారిణి ఎమ్. శ్రీలత లను కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సోము వీర్రాజు చిరు సత్కారంతో గౌరవించగా స్థానికులు బిల్డర్ కొత్త బాలసుబ్రహ్మణ్యం సౌజన్యం తో నగదు ప్రోత్సాహకాన్ని క్రీడాకారులకు అందజేశారు. ఈ సందర్భంగా సోము వీర్రాజు మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ జన్మదిన సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ రోజు రాజమండ్రి కి చెందిన ప్రతిభ కనబరుస్తున్న క్రీడాకారుల సత్కరించటం జరిగిందని , నరేంద్రమోదీ సారధ్యంలో దేశంలో క్రికెట్ , బ్యాట్మింటన్ ,హాకీ , అథ్లెటిక్స్ మరియు ఇతర క్రీడల్లో భారత్ బాగా రాణిస్తున్నదని , స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆటగాళ్ల కు అన్ని విధాలా సహాయం అందిస్తుంది అని , ఆటగాళ్ల శిక్షణ మరేదైనా పరంగా పుష్కలమైన సౌకర్యాలు పొందుతున్నారని , అదే విధంగా ఖేలో ఇండియా యూత్ గేమ్స్ ద్వారా పాఠశాల స్థాయి కళాశాల స్థాయి నుండి కబడ్డీ మరియు ఇతర క్రీడల్లో రాణిస్తున్న వర్ధమాన క్రీడాకారులకు అద్భుతమైన వేదికని , స్వయంగా ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నుండి ప్రోత్సాహం క్రీడాకారుల నైతికత ను పెంచుతుందని ,ముఖ్యంగా 2023 క్రికెట్ ఫైనల్ లో ఓడిన భారత పురుషుల జట్టు క్రీడాకారులను కలిసి ప్రధాని ప్రోత్సహించగా 2024 క్రికెట్ లో విజేత గా నిలిచిన అదే భారత జట్టు ను అభినందించడం మనము చూడటం ద్వారా నరేంద్రమోదీ క్రీడల కి ఇస్తున్న ప్రాధాన్యత ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని, ఈ రోజు సత్కరించబడిన క్రీడాకారులు మరింత శిక్షణ పొంది జాతీయ ,అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి క్రికెట్ కోచ్ జె. హరినాథరెడ్డి , ఫుట్ బాల్ అసోసియేషన్ సెక్రెటరీ కిషోర్ బాబు , ఫుట్ బాల్ కోచ్ మణికంఠ మరియు బీజేపీ నాయకులు రొంగల గోపి శ్రీనివాస్ , కురగంటి సతీష్ , కాలెపు సత్యసాయిరామ్ , బేతిరెడ్డి ఆదిత్య , కందికొండ రమేష్ , డా. అనురాధ , వీరా వీరంజనేయులు ,యనాపు ఏసు , ,బాబ్జి మాస్టర్ , పి రవిశంకర్ , పైబోయిన సురేంద్ర , అడపా వరప్రసాద్,నందివాడ సత్యనారాయణ, రామారావు , అట్లూరి సత్యనారాయణ , తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపాలిటీ మాయాజాలం పై కలెక్టర్ కి పిర్యాదు.



**అమలాపురం,సెప్టెంబరు29,ప్రభాతవార్త**
ఏవిధమైన అడ్డూఅదుపూ లేకుండా సాగుతున్న నిదుల దోపిడీ పైతక్షణం విచారణ జరిపించాలని ప్రజాధనాన్ని కాపాడాలని కోరుతూ అమలాపురం మున్సిపల్ ప్రతిపక్ష జనసేన,టీడీపీ కౌన్సిలర్లు స్పందనలో జిల్లా కలెక్టర్ కి పిర్యాదు చేసారు.నిదుల దుర్వినియోగం పై మున్సిపాలిటీ మాయాజాలం పై ఇటీవల జరిగిన సమావేశంలో రచ్చ జరిగిన విషయం తెల్సిందే.పనులు చేసిన ఫైల్స్ మాయం అవుతున్నాయని కౌన్సిల్ హాలులో తిరస్కరించిన అక్రమ పనులు చైర్మన్ ఛాంబర్ లో ఆమోదం జరుగుతున్నాయని ఇలా పరాకాష్టకు చేరిన అవినీతి పై సమగ్ర స్థాయిలో దర్యాప్తు చేయాలని వారందులో కోరారు. ఆమోదించిన వర్కులు సరిగా చేయకుండా బిల్లులు చేసుకోవడం, మున్సిపల్ తీర్మానాలు మార్చి వ్రాయడం జరుగుతున్నాయని అందులో పేర్కొన్నారు.కొందరు వై.యస్.ఆర్. కౌన్సిలర్స్,కొందరు అధికారులు కుమ్మకై మున్సిపాలిటీ నిధులు దుర్వినియోగం చేస్తున్నారన్నారు. చేస్తున్న వర్కు నాణ్యత పర్యవేక్షణ లేదని ఉదాహరణ సి.సి.రోడ్ వేసిన నెలరోజులకే పైన మరలా తారు వేయడం, ముఖ్యంగా ది.27-08-2024వ తేదిన జరిగిన సాధారణ సమావేశంలో అజెండాలోని అంశములు నెం. 2,3,4,5లను తీర్మానాలు ఆమోదించకుండా కౌన్సిల్ ఏకగ్రీవంగా వాయిదా వేయగా ఆ వాయిదా తీర్మానాన్ని మినిట్స్ బుక్ మార్చి వ్రాసారని ఆరోపించారు.ఇది మరలా తదుపరి కౌన్సిల్ సమావేశంలోకి తీసుకురావాలి, కానీ అధికారులు చైర్మన్,కౌన్సిలర్స్ వై.సి.పీ వారు కలిసి స్వంత లబ్ధికి మినిట్స్ బుక్ లో ఆమోదించినట్లు వ్రాసి కాంట్రాక్టురుకు వర్కు ఆర్డరు ఇచ్చారన్నారు.ఇది చట్ట విరుద్ధమని తెలిపారు.సుమారు 30 మంది కౌన్సిలర్స్,40 మంది మున్సిపల్ అధికారులు,20 మంది వరకు వివిధ పత్రికా విలేకరులు మధ్యలో జరిగిన తీర్మాణాన్ని మార్చి వ్రాయడం చట్ట వ్యతిరేకం. కౌన్సిల్ ఏర్పడిన నాటి నుండి ఇప్పటి వరకు విచారణ జరిపించాలని,ఉదాహరణకు100 కెవి జనరేటర్ నెల వారి అద్దె మార్కెట్లో రూ24వేలు వుంది కానీ మున్సిపాలిటీ 68వేల రూపాయలు చెల్లిస్తున్నారు.ఇలా ప్రతీ దాంట్లో అవినీతి జరుగు చున్నదన్నారు.దీనిపై విచారణ చేయించి ప్రజల సొమ్ము దుర్వినియోగం కాకుండా చేయగలరని ప్రతిపక్ష నేత యేడిద శ్రీను,కౌన్సిలర్లు బొర్రా చిట్టిబాబు, అబ్బిరెడ్డి చంటి,పిండి అమరావతి, ఆశెట్టి నాగదుర్గ ఆదిబాబు,గండి హారిక స్వామి తదితరులు కోరారు.

## బాలా త్రిపుర సుందరి ఆలయంలో పంతం సందీప్ ప్రత్యేక పూజలు...



**కాకినాడ రూరల్, సెప్టెంబర్ 30(ప్రభాతవార్త):**
కాకినాడ గ్రామీణ శాసనసభ్యులు పంతం నానాజీ తనయుడు సందీప్ సోమవారం సాయంత్రం బాలా త్రిపుర సుందరి అమ్మవారిని దర్శించుకుని 108 ప్రదక్షిణలు చేసి అమ్మవారికి మొక్కుబడి తీర్చుకున్నారు. ఈవో ఉండవల్లి వీర్రాజు చౌదరి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి కండువాతో సత్కరించారు. శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత రామలింగేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**
SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8(6) ప్రకారం జారీ చేయడమైనది.

తేది. 23.09.2024

టు, ఋణగ్రహీతలు మరియు హామీదారులు: (1). శ్రీ ముగ్గుళ్ళ జై బాలాజీ, తండ్రి: ఎమ్. ఈశ్వర వర ప్రసాద్, డి.నెం.304, 3వ అంతస్తు, ఎవిఆర్ ప్యారడైజ్, సావిత్రినగర్, హుకుంపేట, రాజమండ్రి రూరల్, తూర్పుగోదావరి జిల్లా-533105. (2). శ్రీ ముగ్గుళ్ళ జై బాలాజీ, తండ్రి: ఎమ్. ఈశ్వర వర ప్రసాద్, కేరాఫ్ సత్యబాలాజీ ఎంటర్‌ప్రైజెస్, డి.నెం.6-5-75/2, టి. నగర్, శ్యామలా నగర్ సెంటర్, అపోలో పై అంతస్తు, 3వ అంతస్తు, రాజమండ్రి, తూర్పుగోదారి జిల్లా-533101. (3). శ్రీ ముగ్గుళ్ళ జై బాలాజీ, తండ్రి: ఎమ్. ఈశ్వర వర ప్రసాద్, డి.నెం.1-44, మెయిన్ రోడ్డు, దుళ్ళ గ్రామం, కడియం మండలం, తూర్పుగోదావరి జిల్లా-533234.

సార్ / మేడమ్
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (2002 యొక్క 54) లోని సెక్షన్ 13(2) దీనితో చదువుకోవలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి తేది. 22-09-2023న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా తేది. 22-09-2023 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం రూ. 35,57,200/- (అక్షరాల ముప్పై ఐదు లక్షల యాభై ఏడు వేల రెండు వందల రూపాయలు మాత్రమే) + కాంట్రాక్చ్యువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.
మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని తేది. 18-12-2023న స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును తేది.24-12-2023న (ఈనాడు: తూర్పుగోదావరి జిల్లా ఎడిషన్ (తెలుగు) మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్: తాడేపల్లిగూడెం ఎడిషన్ (ఇంగ్లీష్) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.
తేది. 22-09-2023 నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేది నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులు విక్రయించుటకు బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం వద్ద నుండి ఆహ్వానించబడును.

**బ్యాంక్‌కు తనఖాపెట్టిన స్థిరాస్తి వివరములు:**
రిజిష్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం 2157/2020, తేది: 09.03.2020 ప్రకారం శ్రీ ముగ్గుళ్ళ జై బాలాజీ, తండ్రి: ఎమ్. ఈశ్వర వర ప్రసాద్ పేరున గల షెడ్యూలు ఆస్తి:
షెడ్యూల్-ఎ: తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి సబ్-రిజిస్ట్రార్, రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్, రాజమండ్రి, ఆర్.ఎస్. నెం. 365 లోని మొత్తం భూమి విస్తీర్ణం 19-60 సెంట్లు, ఆర్.ఎస్. నెం. 366 లోని మొత్తం భూమి విస్తీర్ణం ఎ. 2-23 సెంట్లు మరియు ఆర్.ఎస్. నెం. 367 లోని ఎ. 17-20 సెంట్లు కలిపి మొత్తం విస్తీర్ణం ఎ. 39-03 సెంట్లులో వాయువ్య మూలలో ఎ. 4-75 సెంట్లులో వాయువ్య మూలలోని ఎ. 0.74 సెంట్లు భూమి మరియు ఇతరుల భూమిని లేఅవుటు ప్లాట్లుగా వేసిన దానిలో ప్లాట్ నెం. 19 లోని 400 చ॥గ॥ మరియు ప్లాట్ నెం.20 లోని 400 చ॥గ॥ మరియు ప్లాట్ నెం.21 లోని 400 చ॥గ॥ మరియు ప్లాట్ నెం.22 లోని 400 చ॥గ॥, మొత్తం నాలుగు ప్లాట్లు కలిపి విస్తీర్ణం 1600 చ॥గ॥ స్థలానికి హద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 1, 2, 3 & 4 లోని స్థలం, దక్షిణం: రోడ్డు, పడమర: 40 అ॥ వెడల్పు లేఅవుటు రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం. 18 లోని స్థలం.
పై హద్దుల మధ్యలో గల 1600 చ॥గ॥ స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశపు ఉమ్మడి వాటా హక్కులతో 40 చ॥గ॥ స్థలం అన్ని ఈజిమెంటరీ హక్కులు మొ॥ వాటితో సహా యావత్తు.
షెడ్యూల్-బి: పైన తెలిపిన "ఎ" షెడ్యూలు స్థలంలో "సాయి రాహుల్ హైట్స్" అనే పేరుతో నిర్మించిన రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్ రెండవ అంతస్తులో 1040 చ॥అ॥ (ఉమ్మడి ఏరియా, కార్ పార్కింగ్, బాల్కనీలు కలుపుకొని) కలిగిన ఫ్లాట్ నెం.305. హద్దులు: తూర్పు: శూన్యాకాశం, దక్షిణం: శూన్యాకాశం, పడమర: వరండా, ఉత్తరం: ఫ్లాట్ నెం. 306 మరియు ఈ ఫ్లాట్‌కు మధ్యనున్న ఉమ్మడి గోడ.
కావున పైన తెలిపిన "ఎ" షెడ్యూలు స్థలం మరియు "బి" షెడ్యూలు ఫ్లాట్‌తో దారి, ఎలక్ట్రికల్ సర్వీసెస్ కనెక్షన్ మరియు నీటి హక్కు మరియు పార్కింగ్ వగైరా మరియు అపార్ట్‌మెంట్ వర్తించు నిబంధనల ప్రకారం ఇతర ఉమ్మడి మరియు సాధారణ హక్కులు మరియు అన్ని ఈజిమెంటరీ హక్కులు మొ॥ వాటితో సహా యావత్తు.

తేది: 30.09.2024
ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# ఆరోగ్యం విషయంలో అశ్రద్ధ తగదు

**-పవర్ గ్రిడ్ డి.జి.యం పవన్ కుమార్**



**జగండేపల్లి సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త):** స్వచ్ఛతాహిసేవా కార్యక్రమంలో భాగంగా సూరంపాలెం పవర్ గ్రిడ్ సంస్థలో రాజమండ్రి కిమ్స్ హాస్పిటల్ సౌజన్యంతో మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు వారి కుటుంబ సభ్యులు, కార్మికులు, సెక్యూరిటీ సిబ్బంది డ్రైవర్లకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవంలో పవర్ గ్రిడ్ డి.జి.యం పవన్ కుమార్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యము అని అందరూ ఆరోగ్యం విషయంలో అశ్రద్ధ చేయకుండా తగిన సమయంలో డాక్టర్ ని సంప్రదించి చికిత్స పొందవలెనని సూచించారు. హృద్రోగ నిపుణులు డా.సి.హెచ్.కిరణ్మయి మాట్లాడుతూ జీవనశైలిలో తగు జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా హృదయ సబంధిత వ్యాధులు దరిచేరకుండా చూసుకోవచ్చునని ప్రతి ఒక్కరూ నడక,తగిన వ్యాయామం,యోగ, ధ్యానం వంటివి అలవాటు చేసుకోవాలని తెలిపారు.షుగర్, బి.పి, ఇ.సి.జి, కంటి పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ మేనేజర్ కోటేశ్వరరావు,కిమ్స్ హాస్పిటల్,రాజమండ్రి వైద్యులు డా.జి తేజస్విని, డా.సి.హెచ్.కిరణ్మయి , డా.సతీష్ రెడ్డి, పెద్దాపురం డా.హరికృష్ణ,కంటి పరీక్షల నిపుణులు పవర్ గ్రిడ్ సంస్థ అధికారులు వీరేంద్ర, ఎ.ఎస్.ఎన్.మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## ఫోరెన్సిక్స్ మ్యాగజైన్ ను ఆవిష్కరించిన ఎస్పీ విక్రాంత్ పాటిల్



**గండేపల్లి సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త):** సూరంపాలెం ఆదిత్య ఫోరెన్సిక్ సైన్స్ కాలేజ్ రూపొందించిన భారతదేశపు మొట్టమొదటి ఫోరెన్సిక్ సైన్స్-ఆధారిత ద్వైమాసిక పత్రిక ఫోరెన్సిక్ రెండవ సంచికను కాకినాడ జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్ ఆవిష్కరించారు. ఫోరెన్సిక్ అవగాహనను ప్రోత్సహించడంలో మ్యాగజైన్ పాత్ర ఎంతో అమూల్యమైనదని విక్రాంత్ పాటిల్ అభినందించారు.చట్ట అమలు పత్రిక మధ్య సంభావ్య సహకారంతో పాటు భవిష్యత్ ఎడిషన్‌లకు మద్దతు ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ పత్రిక ఫోరెన్సిక్ టెక్నిక్‌లు కేస్ స్టడీస్‌లో అంతర్దృష్టులను అందిస్తూ జాతీయ గుర్తింపును పొందుతూనే ఉంది. కొత్త సంచిక దాని తొలి ఎడిషన్‌కు అధిక స్పందనను లభించిందని ప్రిన్సిపాల్ విలాస్ చవాన్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫోరెన్సిక్ సైన్స్ ప్రిన్సిపాల్ విలాస్ అనిల్ చవాన్, వైస్ ప్రిన్సిపాల్ నాగేశ్వర్ రావు,ఉదయనాథ్, ధర్మన్ మురళి పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు ఎస్సైగా ఎస్.లక్ష్మికాంతం



**ప్రత్తిపాడు సెప్టెంబర్ 30 ప్రభాతవార్త:** ప్రత్తిపాడు ఎస్సైగా ఎస్.లక్ష్మికాంతం సోమవారం ఉదయం బాధ్యతలు చేపట్టారు.ఈమె కాకినాడ దిశా పోలీస్ స్టేషన్ నుండి సాధారణ బదిలీల్లో భాగంగా ప్రత్తిపాడు,ఇప్పటి వరకు ప్రత్తిపాడు ఎస్సైగా పని చేసిన ఎం.పవన్ కుమార్ ఎస్.బి కి బదిలీపై వెళ్లారు.ఈ సందర్భంగా ఎస్సై లక్ష్మికాంతం మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకై తన వంతు కృషి చేస్తానని,మండలంలో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరిగినా ఉపేక్షించేది లేదన్నారు.ఈ సందర్భంగా నూతన ఎస్సైకి పలువురు నాయకులు,ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలియచేసారు. విధుల్లోకి చేరగానే స్థానిక ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభను మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

## తిరుమల లడ్డు ప్రసాద పవిత్రతను కాపాడాలి..

**విశ్వహిందూ ధర్మరక్షక్ వెంకటేశ్వరరావు..**



**అంబాజీపేట,సెప్టెంబర్ 30, ప్రభాతవార్త..** కలియుగ ప్రత్యక్ష దైవమైన తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వరస్వామి వారి లడ్డు ప్రసాద పవిత్రతను కాపాడాలని మండల విశ్వహిందూ పరిషత్ ధర్మ రక్షక్ కడలి వెంకటేశ్వరరావు కోరారు. మండలంలోని కె. పెదపూడి గ్రామ దేవత శ్రీ రావులమ్మ అమ్మవారి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి, సనాతన ధర్మం విశిష్టతను వివరించారు. తిరుమల శ్రీవారి లడ్డు ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగించిన వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలన్నారు.హిందూ దేవాలయాలలో విధులు నిర్వహిస్తున్న అన్య మతస్తులను తొలగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం గోడ పత్రికలను ఆవిష్కరించారు. విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిక్కం యేసు,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## చైతన్య రాజ్ ఫౌండేషన్ అవార్డ్స్ ప్రధానోత్సవం



**అమలాపురం,సెప్టెంబరు29,ప్రభాతవార్త.** కిమ్స్ లో స్పార్క్ ఉత్సవాలు మూడు రోజుల పాటు ఘనంగా జరిగాయి.ఈ నెల27, 28,29 తేదీల లో ఉత్సవాలు కిమ్స్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీలో నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథులుగా స్విమ్స్ కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ ప్రిన్సిపల్ డా. కె.మాధవి,మాజీ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ అలైట్ హెల్త్ సైన్సెస్ చైర్మన్,డైరెక్టర్ రాజ శ్యామల పాల్గొని జ్యోతి ప్రజ్వలం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఫిజియోథెరపీ యొక్క ప్రాముఖ్యతని,స్పార్క్ యొక్క ముఖ్య ఉద్దేశాన్ని గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో ఆంధ్ర,తెలంగాణ,ఒడిస్సా, తమిళనాడు రాష్ట్రాల నుండి వివిధ కాలేజీ విద్యార్థిని, విద్యార్థులు,అధ్యాపక బృందం పాల్గొన్నారు.స్పార్క్ ఉత్సవాలలో భాగంగా సైంటిఫిక్ సీజన్స్, క??ల్చరల్స్, స్పోర్ట్స్ పోటీలు నిర్వహించారు.సైంటిఫిక్ సీజన్స్ లోని ఫిజియోథెరపీలో నిష్ణాతుల చే విద్యార్థులకు వర్క్‌షాపులు నిర్వహించారు.విద్యార్థులలో క్రీడా స్ఫూర్తిగా నింపబడడానికి వాలీబాల్ క్రికెట్,బ్యాట్మెంటన్, ఇండోర్ క్రీడలు నిర్వహించారు. డాన్స్ పోటీలు,పాటలు పోటీలు నిర్వహించారు.చైతన్య రాజ్ ఫౌండేషన్ ద్వారా పలు విభాగాల లో అవార్డ్స్ ప్రధానోత్సవం జరిగింది.ఉత్తమ,ప్రతిభ, విజేతలకు డా.కె.మాధవి ద్వారా రాజశ్యామల చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరిగింది. ఈకార్యక్రమ నిర్వాహకులు కాలేజ్ ఆఫ్ ఫిజియోథెరపీ ప్రిన్సిపల్ డా. సిహెచ్.అశోక్ చక్రవర్తి మాట్లాడు తూ స్పార్క్ స్టూడెంట్స్ కి చాలా ఉపయోగపడుతుందని దీని ద్వారా ఫిజియోథెరపీలో కొత్త, అత్యాధునిక చికిత్స విధానాలను విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహించామన్నారు.

# పురాతన దేవాలయం కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రాయశ్చిత్త దీక్ష

## సనాతన ధర్మం కాపాడుకోవడమే కాదు పరమతాలను గౌరవించడం పవన్ కళ్యాణ్ గారి సిద్ధాంతం: ఎమ్మెల్యే బత్తుల







**తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** హిందూ ధర్మాన్ని అపవిత్రం చేసినందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు సంఘీభావంగా రాజనగరం నియోజకవర్గంలో ప్రాయశ్చిత్త దీక్షలు నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పేర్కొన్నారు. కులాలు, మతాల మధ్య చిచ్చు పెట్టను తమ రాజకీయం కాదని.. జనసేన పార్టీ మతం, అభిమతం మానవత్వమని స్పష్టం చేశారు. సోమవారం కోరుకొండలోని జనసేన పార్టీ కార్యాలయం నుంచి కోరుకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం వరకు 108 మంది మహిళలతో కలశాలతో భారీ ఎత్తున ప్రాయశ్చిత్త దీక్ష ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ ఈ ర్యాలీలో పాల్గొని, కోరుకొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం యొక్క 610 మెట్లను మహిళలతో కలిసి శుభ్రం చేశారు. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేక పూజలు, అర్చనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని రక్షించడంలో భాగంగా ఉడత భక్తి సాయంగా నియోజకవర్గంలోని ఆలయాల్లో ప్రాయశ్చిత్త దీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి చెందిన 610 పల్లకి మెట్లను పసుపు కుంకులతో శుభ్రం చేసి.. శ్రీ లక్ష్మీనరసింహస్వామికి ప్రత్యేక పూజలు, అర్చనలు చేశామన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం వేదపండితులతో సుదర్శన యాగం నిర్వహిస్తున్నామన్నారు. ధూపదీప నైవేద్యాలతో, అర్చనలతో ఆ దైవాన్ని పూజించామన్నారు. కోరుకొండలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంతో పాటు ఇంకా అనే కాలయాల్లో ఈ ప్రాయశ్చిత్త దీక్ష కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. దేశం, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని... ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ దీక్ష చేపట్టారు అన్నారు. దేశ ప్రజలు దేశ సౌభాగ్యం కోసం, రాష్ట్ర ప్రజలు రాష్ట్ర సౌభాగ్యం కోసం, ముఖ్యంగా రాజనగరం నియోజకవర్గం ప్రజల సౌభాగ్యం కోసం కూడా ఈ దీక్ష చేపట్టమన్నారు. హిందువుగా పుట్టినందుకు హిందూ మతాన్ని పూజించి ఇస్తామని అలాగే పరమతాలను అంతే స్థాయిలో గౌరవిస్తామన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భార్య విషయంలో సోషల్ మీడియాలో జరుగుతున్న ట్రోల్స్ ను బలరామకృష్ణ ఖండించారు. పవన్ కళ్యాణ్ భార్య క్రిస్టియన్ అయినప్పటికీ పిఠాపురంలోని ఆలయానికి వచ్చారన్నారు. తాము అన్ని మతాలను గౌరవిస్తామని స్పష్టం చేశారు.. జనసేన పార్టీకి అన్ని మతాలు సమానమేనని.. అలాగే క్రిస్టియన్లు, ముస్లింలను గౌరవిస్తామన్నారు. హిందూమతంలో జన్మించాము కాబట్టి సనాతన ధర్మాన్ని కాపాడుకోవడానికి ఈ ప్రాయశ్చిత్త దీక్షలు చేస్తున్నాము అని ఎమ్మెల్యే బలరామకృష్ణ వెల్లడించారు.. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నాయకులు, జనసైనికులు, వీరామహిళలు,తదితరులు పాల్గొన్నారు.

## లడ్డు కల్తీ నేపథ్యంలో అఖండ దీపారాధన,భజన కార్యక్రమం



**అమలాపురంరూరల్ ప్రభాతవార్త సెప్టెంబర్ 30** తిరుమల లడ్డులో కల్తీ నెయ్యి వినియోగించిన నేపథ్యంలో జనసేనపార్టీ అధినేత పవన్కళ్యాణ్ పిలుపుమేరకు యువజన సంఘం ఆధ్వర్యంలో అమలాపురం మహిపాలవీధి వినాయకుడి ఆలయంవద్ద అఖండ దీపారాదన మరియు మట్టపర్తిచంద్రశేఖర్ చే భజన కార్యక్రమం నిర్వహించారు.అనంతరం గాయకుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ తిరుమల ప్రసాదం కల్తీ విషయంలో మహాపాపం జరిగిందని, ఆ పాపం పోవాలంటే రాష్ట్రవ్యాప్తంగా ప్రతిఒక్కరూ అఖండ దీపం వెలిగించాలని విజ్ఞప్తి చేశారు. పవన్‌కల్యాణ్ దీక్షకు మద్దతుగా విశేష కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల్లో జనసేననాయకులు దీపాలంకరణ, తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలతో పాటు రిలే దీక్షలు నిర్వహించడం మంచి పరిణామం అని అన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు.

## కొత్తపేట ఎక్సైజ్ సిఐగా కాత్యాయని



**కొత్తపేట టౌన్ సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** సాధారణ బదిలీల్లో భాగంగా కొత్తపేట ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ ఇనస్పెక్టర్ గా కె. కాత్యాయని సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సిఐగా పనిచేసిన డి.సురేఖ పి.గన్నవరం బదిలీ కాగా ఆమె స్థానంలో ఆకివీడు ఎక్సైజ్ సిఐగా పనిచేస్తున్న కాత్యాయని నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆమెను పలువురు ప్రముఖులు, కార్యాలయ సిబ్బంది అభినందించారు. ఆమె మాట్లాడుతూ సర్కిల్ పరిధిలో నాటు సారా తయారీ, అక్రమ మద్యం రవాణా తదితర అక్రమాలను నిరోధించేందుకు కృషి చేస్తానని చెప్పారు.

## మందేశ్వర దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా ముదునూరి



**కొత్తపేట రూరల్ సెప్టెంబర్ 30 ప్రభాతవార్త** కొత్తపేట మండలం మందపల్లి శ్రీ మందేశ్వర (శనీశ్వర) స్వామి వారి దేవస్థానం నూతన సహాయ కమీషనర్, కార్యనిర్వహణాధికారిగా ముదునూరి సత్యనారాయణ రాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ కార్యనిర్వహణాధికారిగా పనిచేసిన సహాయ కమిషనర్ కె. విజయలక్ష్మి పెద్దాపురం శ్రీ మరిడమ్మ తల్లి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో అయినవిల్లి శ్రీ విఘ్నేశ్వర స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా పనిచేస్తున్న సత్యనారాయణరాజు ఇన్చార్జి కార్యనిర్వహణాధికారిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయనను ఈవో విజయలక్ష్మి, దేవస్థానం సిబ్బంది, అర్చకులు అభినందించారు.

## విజయవాడకు పాదయాత్రగా బయలుదేరిన భవానీలు



**శంఖవరం సెప్టెంబర్ 30 ప్రభాత వార్త** శరన్నవరాత్రులు వచ్చాయంటే గ్రామాల్లో భవాని మాలదారుల సందడి కనిపిస్తుంది. గ్రామాల్లో గల ఆలయాల్లో భవాని పీఠాలు ఏర్పాటు చేసుకొని 21 రోజులు 11 రోజులు తొమ్మిది రోజులు భవాని మాలదారులు పూజలు చేయడం జరుగుతుంది. అయితే మరి కొంతమంది మాలదారులు తమ భక్తి కొలది పాదయాత్రగా విజయవాడకు బయలుదేరడం జరుగుతుంది దీనిలో భాగంగానే కత్తిపూడి క్రిష్ణాలయం వద్ద పీఠం ఏర్పాటు చేసుకున్న భవానిలు కంచి బోయిన శ్రీను గురు స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు అనంతరం , 15 మంది భవానీలు ఉదయం పాదయాత్రగా విజయవాడకు బయలుదేరారు, వీరితోపాటు వజ్ర కోటం గ్రామం నుండి పదిమంది భవానీలు బయలుదేరారు శరన్నవరాత్రుల్లో విజయవాడ చేరుకుని అమ్మవారిని దర్శించుకోనున్నామని భవానీలు తెలిపారు

## ఎమ్మెల్యే నెహ్రూను కలిసిన పశుసంవర్ధక శాఖ ఏడి తాతయ్య



**జగ్గంపేట/గండేపల్లి సెప్టెంబర్ 30 (ప్రభాతవార్త):** జగ్గంపేట మండలం ఇర్రిపాకలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూను పశుసంవర్ధక శాఖ ఏడి ప్రాంతీయ పశు వైద్యశాల జగ్గంపేట సహాయ సంచాలకులు డాక్టర్ కే తాతయ్య మర్యాదపూర్వంగా కలిశారు.అనంతరం కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ను మర్యాదపూర్వంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్గంపేట ప్రాంతీయ ప్రాంతీయ పశు వైద్యశాలకు బదిలీపై రావడం జరిగిందని ఈరోజు ఎమ్మెల్యే ను టిడిపి జిల్లా అధ్యక్షులును మర్యాదగాపూర్వకంగా కలిశానని తెలిపారు. ఆయన వెంట టిడిపి యువనేత జేవియర్ గ్రూప్స్ అధినేత జీనుమణి బాబు ఉన్నారు.

## సాంకేతిక,భావ వ్యక్తీకరణ నిపుణతే ఉద్యోగం తెచ్చిపెడుతుంది...సీఈవో జీవన్ వర్మ.



**మామిడికుదురు.సెప్టెంబర్30 ప్రభాతవార్త.** డిగ్రీలో ఉండగానే సాంకేతిక, భావ వ్యక్తీకరణ నైపుణ్యాలను ఒడిసిపడితేనే సాఫ్ట్ వేర్ ఉద్యోగం సాధ్యమవుతుందని ఏఎమ్ఎస్ సాఫ్ట్ వేర్ సంస్థ సీఈవో టి. జీవన్ వర్మ అన్నారు. మామిడికుదురు దీప్తి డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డి.వి.వి.సత్యనారాయణ అధ్యక్షతన సోమవారం జరిగిన సాఫ్ట్ వేర్ ఉద్యోగ సాధన సదస్సులో ఆయన ముఖ్య అతిథి పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాఫ్ట్‌వేర్ డెవలపర్‌లు కోడింగ్, ప్రోగ్రామింగ్ ద్వారా సాఫ్ట్‌వేర్ పరిష్కారాలకు జీవం పోస్తారని, అందుకే విద్యార్థులంతా ఆ దిశగా సంసిద్ధం కావాలన్నారు. సాఫ్ట్‌వేర్ డెవలపర్‌లకు అవసరమైన నైపుణ్యాలలో కోడింగ్, ఎన్‌క్రిప్షన్, డీబగ్గింగ్ వంటి సాంకేతిక నైపుణ్యాలు, కమ్యూనికేషన్, సమస్యను పరిష్కరించడం వంటి సాఫ్ట్ స్కిల్స్ ఉంటాయన్నారు. కోడింగ్, కంప్యూటర్ ప్రోగ్రామింగ్ లో జావా స్క్రిప్ట్, హెటీఎమ్ఎల్, ఎస్క్యూఎల్, పైథాన్ లాంటి భాషలపై పట్టు సాధించాలని సూచించారు. డేటా నిర్మాణం, డేటా బేస్, ఓఎస్, ఇంటిగ్రేటెడ్ డెవలపర్ ఇన్విరాన్మెంట్ లో కూడా ప్రావీణ్యం పొందితే సునాయాసంగా ఉద్యోగం పొందవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంప్యూటర్స్ సైన్స్ విభాగాధిపతి కోడూరి వెంకటేష్, ఫిజిక్స్, ఎలక్ట్రానిక్స్ హెచ్ఓడీ డాక్టర్ విజయ్ సత్య ప్రసాద్, ఏఎమ్ఎస్ సంస్థ సాంకేతిక నిపుణులు బి.శిరీష, పి.జగదీష్ వర్మ, ఆర్.సత్యసాయిరామ్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్‌కు మద్దతుగా దివ్యాంగుల దీక్ష



**మామిడికుదురు.సెప్టెంబర్30 ప్రభాతవార్త.** ఉప ముఖ్యమంత్రి,జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చేపట్టిన దీక్షకు మద్దతుగా మామిడికుదురు మండలం అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి వారి ఆలయ ప్రాంగణంలో రాజోలు, మామిడికుదురు మండలాలకు చెందిన దివ్యా%శీ%గులు సోమవారం రిలే దీక్ష చేపట్టారు.పవన్ కళ్యాణ్ చేపట్టిన11రోజుల దీక్షకు మద్దతుగా ఒకరోజు దీక్ష చేస్తున్నామన్నారు.కొమ్ముల కోటేశ్వరరావు, బొమ్మిడి నరసింహారావు,సలాది మూర్తి,కట్టా త్రినాద్,చిట్టూరి రాంబాబు, కోడేటి పాండురాజు తదితరులు దీక్ష చేపట్టిన వారిలో ఉన్నారు.

## పచ్చదనం,పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి...ఎమ్మెల్యే గిడ్డి.



**మామిడికుదురు.సెప్టెంబర్ 30 ప్రభాతవార్త.** పచ్చదనం,పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని పి.గన్నవరం ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ సూచించారు.మామిడికుదురు మండలం లోని నగరం ఒఎన్జీసీ బేస్ కాంప్లెక్స్ లో స్వచ్ఛ భారత్ మిషన్ హి సేవలో భాగంగా సోమవారం జరిగిన మొక్కలు నాటే కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జాలెం రమణకుమారి,పి.గన్నవరం టీడీపీ ఇంచార్జ్ నామన రాంబాబు, ఏరియా మేనేజర్ కె.జె.ఎం.రావు, ఇన్స్టాలేషన్ మేనేజర్ ఎస్.వి.ఆర్. శివకుమార్, రెసిడెన్షియల్ ఇంజనీర్ వి.హెచ్.హృషీకేష్ స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

**విద్యార్థులకు మొక్కలు పంపిణీ....**

మండలం లోని లూటుకుర్రు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 300 మంది విద్యార్థులకు ఎస్.ఎం.సి.చైర్మన్ బోనం సత్యరాజు అందించిన మొక్కలను ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ సోమవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో మాట్లాడుతూ పాఠశాల ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు.జడ్పీ మాజీ ఛైర్మన్ నామన రాంబాబు,జడ్పిటీసీ కశిరెడ్డి అంజిబాబు,సర్పంచ్ అడబాల తాతకాపు,బోనం బాబు,సూదా బాబ్జీ,మండల పార్టీ అధ్యక్షుడు మొల్లేటి శ్రీనివాస్ అధిక సంఖ్యలో గ్రామస్తులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వార్త VAARTHA CLASSIFIEDS CLASSIFIEDS వార్త VAARTHA CLASSIFIEDS

SITUATION VACANT

★ రాయ్‌పూర్ (ఛత్తీస్‌ఘడ్) ఊరులో క్లౌడ్ కిచెన్‌లో తెలుగు వెజ్ వంటలు చేయడానికి ఒక అనుభవశాలియైన కుక్ కావాలి. జీతము వంట నైపుణ్యాలు పట్టి. "సంప్రదించండి : 9425203443"

(Ro.No.25770)

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96, Editor : Damerla Sai Baba, Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# క్షేత్రస్థాయి అవసరాలు తీర్చాలనే..



బుడమేరు ఆకస్మిక వరదలు బెజవాడ వాసుల ఇక్కట్ల ముంచేశాయి. దాంతో కనీవినీ ఎరుగని కష్టాలు వారి కళ్లకు కట్టాయి. కన్నీళ్లు పెట్టేలా చేశాయి. ఈ పరిస్థితి సాటి తెలుగువారందరినీ కదిలించింది. ఆదుకునేందుకు ఎందరో ముందుకు వచ్చారు. వారిలో తెలుగు ప్రొఫెషనల్స్ వింగ్‌కు చెందిన తేజస్విని పొడపాటి ఒకరు. అమర్ దర్భత్, రాజు.. తదితరులతో కలిసి వరద బాధితుల ఇక్కట్లు తీర్చాలనుకున్నారు. దాతలు ఇవ్వాలనుకున్న నిత్యావసరాలు, దుస్తులు, ఆహారం..వంటివి బాధితులకు చేరేలా చేస్తున్నారు. ఏ ప్రాంతవాసులకు ఏమేమి అందాయి? ఇంకా వారికి అవసరమైనవి ఏమిటి? వంటి వివరాలతో ఓ అప్లికేషన్ తయారు చేశారు. దాన్ని చూసిన సిఎం దీనికి మరిన్ని వివరాలు చేర్చి ప్రభుత్వానికి సాయపడమని కోరడంతో ఆ దిశగానూ అడుగులు వేశారు. ముఖ్యంగా ప్రభుత్వం అందిస్తోన్న సదుపాయాలు. సౌకర్యాలు క్షేత్రస్థాయిలో ఏ మేరకు అందాయి? బాధితులు ఏం కష్టాలు పడుతున్నారు? ఇప్పటికీ వారిని వేధిస్తోన్న సమస్యలేంటి? వంటి వివరాలు తెలుసుకుని ప్రభుత్వానికి చేరవేస్తున్నారు. వీరి ఆలోచనలకు పిబి అంతా కలిసి వరద ప్రభావం ఎక్కువగా ఉన్న 32 వార్డుల్లో తిరుగుతూ రియల్‌టైమ్ డేటాను సేకరించి యాప్‌లో నమోదు చేస్తున్నారు. స్వచ్ఛంద సంస్థల సాయాన్నీ రియల్‌టైమ్ డేటాను సేకరించి యాప్‌లోనమోదు చేస్తున్నారు. స్వచ్ఛంద సంస్థల సాయాన్నీ అర్హులకు డేటాను సేకరించి యాప్‌లో నమోదు చేస్తున్నారు. స్వచ్ఛంద సంస్థల సాయాన్నీ అర్హులకు అందించేలా చేయగలుగుతున్నారు. కష్టమొచ్చినప్పుడు స్పందించడంలోనే మానవత్వం పరిమళిస్తుంది. ఇదే ప్రజల మధ్య సత్సంబంధాలకూ, మంచిని పౌర సమాజ నిర్మాణానికి పునాది వేస్తుంది. ఆ నమ్మకమే మమ్మల్ని ముందుకు నడిపిస్తోంది అంటారు తేజస్విని.

# ప్రజల కోసం లక్ష్యాన్ని ఛేదించారు..

వారి ఆలోచనలు ఎప్పుడూ ప్రజల సంక్షేమం చుట్టూ తిరుగుతాయి. ఆలోచనలతో సరిపెట్టుకోకుండా వాటిని ఆచరణలో పెట్టడానికి ఏళ్లపాటు అలుపెరగకుండా శ్రమించారు. ఫలితమే ఐపిఎస్‌లయ్యారు. హైదరాబాద్‌లోని నేషనల్ పోలీస్ అకాడమీలో ఈ మహిళా ఐపిఎస్‌ల స్ఫూర్తిదాయక ప్రయాణం వారి మాటల్లోనే..

## సామాన్యుల కష్టాల్ని పరిష్కరించాలని!...

**వి.మనీషారెడ్డి..** మా సొంతూరు నంద్యాల జిల్లా మహానంది.



టెన్త్ వరకు నంద్యాలలో చదువుకున్నా. నాన్న వంగల నర్సేశ్వరరెడ్డి రైతు.అమ్మ మల్లేశ్వరి గృహిణి. వ్యవసాయ, గ్రామీణ నేపథ్యం కావడంతో పల్లెల్లోని నిరక్షరాస్యత, బాల్య వివాహాలు.. మొదలైన సమస్యల్ని నేరుగా చూసేదాన్ని. 'అరె, నేనేమీ చేయలేకపోతున్నానే' అనిపించేది. ఆ టైమ్‌లోనే 'ఆఫీసర్ అయితే సమాజానికి ఏదైనా చేయొచ్చని నాన్న చెబుతుండేవారు. అలా నాకు సివిల్స్ లక్ష్యం ఏర్పడింది. మొదట్నుంచీ హ్యుమానిటీస్ ఇష్టం. అందుకే ఆర్ట్స్ గ్రూప్ ఎంచుకున్నా. ఇంటర్, డిగ్రీ హైదరాబాద్‌లోని నారాయణ ఐఎస్ అకాడమీలో చదివాను 2020లో డిగ్రీ పూర్తయింది. ఆ సంవత్సరమే సివిల్స్ రాసినా..రాలేదు. రెండో ప్రయత్నంలో 2021లో ఐపిఎస్‌కి ఎంపికయ్యా. నిజానికి శిక్షణ చాలా కఠినంగా ఉంటుంది. కాకపోతే ఓ పద్ధతిలో, క్రమంగా స్థాయిని పెంచుకుంటూ వెళ్లడంవల్ల ఇబ్బంది అనిపించలేదు. చిన్న వయసులోనే రావడం వల్ల శిక్షణ రాణించాను.. ఇది పూర్తిచేయగలనా, తోటివారితో పోటీ పడగలనా' లాంటి సందేహాలెన్నో. కానీ కొద్ది రోజులకే వాటిని మర్చిపోయా. విద్యార్థిగా సరైన వ్యాయామం ఉండదు. అకాడమీలో 16 కి.మీ. పరుగు, 450 కి.మీ. రూట్ మార్చింగ్ చాలా కష్టమైనవి. మొదటిసారి అవి పూర్తిచేశాక చెప్పలేనంత ఆనందం వేసింది. భారతీయ చట్టాలపైన అవగాహన కలిగింది. సైంటిఫిక్ విధానంలో దర్యాప్తు చేయడం తెలుసుకున్నా. సొంత రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కి వెళ్లే అదృష్టం వచ్చింది. కచ్చితంగా కష్టపడి పనిచేస్తా. ఆర్ట్స్ గ్రూప్ తీసుకుంటే భవిష్యత్తు గురించి అనుమానాలు వ్యక్తంచేశారు. నన్ను నేను నమ్మాను. అమ్మానాన్న నాపై నమ్మకం పెట్టారు. నా శాయశక్తులా కృషిచేశా. సివిల్స్ సన్నద్ధతలో ఎన్నో సందేహాలు. మెంటార్ సాయంతో వాటిని అధిగమించి లక్ష్యాన్ని చేరుకున్నా.

## స్కూల్ రోజుల్లోనే లక్ష్యం పెట్టుకున్నా!

**- సోనాలీ మిశ్రా..** మాది ఉత్తర్‌ప్రదేశ్. నేను ఎంపికైంది కూడా సొంత రాష్ట్ర క్యాడర్‌కే. బిటెక్ చేశాక సివిల్స్‌కు సిద్ధమయ్యాను. 2019లో ఇండియన్ రైల్వే ట్రాఫిక్ సర్వీస్‌కు ఎంపికయ్యా. కానీ నా లక్ష్యం ఐపిఎస్. ఆరో ప్రయత్నంలో ఐపిఎస్‌కు ఎంపికయ్యా. మా కుటుంబంలో ప్రభుత్వ ఉద్యోగులు ఎక్కువ. ప్రజలకి సాయం చేసినప్పుడు కలిగే సంతృప్తి ఎలా ఉంటుందో వాళ్లని చూస్తే తెలిసేది. స్కూల్లో ఉన్నప్పుడు ఐపిఎస్ ఆఫీసర్ ఒకరు వచ్చారు. ప్రజలకు సేవ చేయడంలో ఐఎఎస్, ఐపిఎస్‌గా మంచి అవకాశం ఉంటుందని చెప్పారు. సివిల్స్ రాయడానికి ఆవిడ మాటలే పేరణ ప్రజలకు సత్వర న్యాయం అందించాలంటే చట్టాలు బాగా తెలిసుండాలి. అందుకే ఈ సబ్జెక్టుని మరింత లోతుగా చదివాను. దాంతో ప్రతిష్ఠాత్మక 'ద మణిపూర్ కప్ ఫర్ లా' దక్కింది. నాది మొదట్నుంచీ సవాళ్లను స్వీకరించే మనస్తత్వం.కానీ నేనీ శిక్షణను పూర్తిచేయగలనా లేదా అని ఇంట్లోవాళ్లు కొద్దిగా భయపడ్డారు. సానుకూల దృక్పథంతో కష్టించి పనిచేస్తే ఏదైనా సాధించగలమని ఈ శిక్షణతో అనుభవమైంది. అకాడమీలో మమ్మల్ని ప్లటూన్లుగా విభజిస్తారు. ప్రతి ప్లటూన్‌లో 25 మంది వరకూ ఉంటారు. వాళ్లలో మహిళలూ, ఉత్తర-దక్షిణ రాష్ట్రాల వారూ.. ఇలా భిన్నత్వం ఉండేలా చేస్తారు. మేమంతా ప్రతి టాస్క్‌ని కలిసి పూర్తిచేయాలి. ఆ అనుభవం ఎన్నో విషయాలు నేర్పింది. శిక్షణలో భాగంగా త్వరలో జిల్లాలకు వెళ్తున్నా. ఇక్కడ నేర్చుకున్న అంశాల్ని ప్రాక్టికల్‌గా ఉపయోగించేందుకు ప్రయత్నిస్తా. సెన్సిటైజ్ పోలీసింగ్ విధానాన్ని తెస్తా. బాధితులకు సత్వర న్యాయం అందించేందుకు ప్రయత్నిస్తా.



## అమ్మ కోసం...

**- సుస్మిత రామనాథన్...**



మాది తమిళనాడులోని కడలూరు జిల్లా. నాన్న రైతు. అమ్మ విద్యా శాఖలో ఉద్యోగి. మేం సివిల్స్ రాయాలనేది అమ్మ కోరిక. నిజానికి ఇది ఆమె లక్ష్యం కానీ నెరవేరలేదు. దాంతో మమ్మల్ని ఐఎఎస్, ఐపిఎస్‌లుగా చూడాలనుకుంది. బిఇ పూర్తి చేసి సివిల్స్ ప్రిపరేషన్ మొదలుపెట్టా. చెల్లి 2020లో రెండో ప్రయత్నంలో ఐఎఎస్‌గా ఎంపికైంది. తనకంటే ఒక ఏడాది ముందు ప్రిపరేషన్ మొదలు పెట్టా. చెల్లి విజయాన్ని ఒత్తిడిగా కాకుండా స్ఫూర్తిగా తీసుకుని చదివా. నా ఆరో ప్రయత్నంలో ఐపిఎస్‌కు ఎంపికయ్యా. 'ఆఫీసర్‌గా ఇంతకంటే పెద్ద సవాళ్లు ఎదుర్కోవాల్సి ఉంటుంది. మరోసారి చదవడం పెద్ద ఇబ్బంది కాదు అనుకుంటూ ప్రయత్నించేదాన్ని. స్కూల్ రోజులనుంచే పత్రికలు చదవడం, టివిలో వార్తలు చూడటం అలవాటైంది. మా లక్ష్యాన్ని ఎప్పటికప్పుడు గుర్తుచేసుకుంటూ ముందుకు వెళ్లేవాళ్లం. ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కి ఎంపికయ్యా. అకాడమీకి 2023 నవంబరులో వచ్చాం. ఈ శిక్షణని పూర్తిచేయగలరా అని ఆరోజు అడిగితే కచ్చితంగా అవునని చెప్పలేకపోయేదాన్ని. కానీ ఇక్కడ శిక్షణ మమ్మల్ని పూర్తిగా మార్చేసింది. 15 కిలోల బరువుతో 40కి.మీ. నడవడమంటే మాటలా? ఎన్‌ఎస్‌జి, ఇంటెలిజెన్స్ బ్యూరో, వెపన్ ట్రైనింగ్, డిఫెన్స్, (గ్రేహౌండ్స్).. ఇలా అనేక విభాగాల గురించి లోతుగా తెలియజేసి సాధారణ వ్యక్తి నుంచి సమర్థనీయ అధికారిగా మమ్మల్ని తీర్చిదిద్దింది అకాడమీ. ఒక మహిళగా పెద్ద లక్ష్యాల్ని పెట్టుకోవడం, వాటి కోసం ప్రయత్నించడం అంత సులభం కాదు. ఈ విషయంలో తల్లిదండ్రులు, కుటుంబం, టీచర్లు.. వీరందరి మద్దతు కావాలి. నా విషయంలో అది దొరికింది.

# మొదటి మూడు నెలల్లోనే..

హైపర్‌టెన్షన్ డిజార్డర్లు వచ్చే



ప్రస్తుత కాలంలో చాలామందికి 'అమ్మ' అనే పిలుపు అంత తేలిగ్గా ఏమీ దక్కడం లేదు. గర్భధారణ సమయంలో హైపర్‌టెన్షన్, ప్రీఎక్లాంప్సియా(గర్భవాతం) లాంటి సమస్యలు తల్లీబిడ్డల ప్రాణాలకే ముప్పు తెస్తున్నాయి. చికిత్స కంటే నివారణే మేలు అన్నట్టుగా, వీటి బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడమే గర్భిణులకు శ్రీరామరక్ష అంటున్నారు పరిశోధకులు. అందుకే, మొదటి మూడు నెలల్లో గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడం కీలకమనీ, అప్పుడే ముప్పు తగ్గుతుందనీ అమెరికన్ హార్ట్ అసోసియేషన్ చేసిన అధ్యయనాలు చెబుతున్నాయి. ఇందు కోసం, వాళ్లు మొదటిసారి గర్భం దాల్చిన 5వేల మంది మహిళలపై పరిశోధన చేశారు. ఆహారం, శారీరక శ్రమ, నిద్ర, డయాబెటిస్, బిపి, ఎత్తుకు తగ్గ బరువు.. లాంటి కీలకమైన అంశాలను పరిగణనలోకి తీసుకున్నారు. అందుకే, ప్రెగ్నెన్సీ ప్లాన్ చేసుకోవడానికంటే ముందు, గర్భం ధరించాలనే మహిళలు ఆరోగ్యంపై దృష్టి సారించాలంటున్నారు. పోషకాహారం తీసుకుంటూ, బరువును అదుపులో ఉంచుకోవాలని సూచిస్తున్నారు. ఈ దశల్లోనే జాగ్రత్తలు తీసుకుంటే భవిష్యత్తులో తల్లీకీ, బిడ్డకీ ఆరోగ్య సమస్యలు రాకుండా చూసుకోవచ్చని అభిప్రాయపడుతున్నారు.

# శ్రమించే పని తేలిగ్గా



శ్రమించే పని.. తేలిగ్గా చేసుకోగలిగే పని..రెండింట్లో ఏది ఎంచుకుంటారు? కచ్చితంగా ఈజీగా చేసుకోగలిగిందే కదా! అయితే, మన వంటింటి పని కూడా అలా అవ్వాలంటే ఈ వస్తువు మీ ఇంట్లో ఉండాల్సిందే. రెండు వైపులా.. సాధారణంగా మనం రోటీ, బ్రెడ్, పాన్‌కేక్స్.. లాంటివి కాల్చేందుకు గరిటె ఉపయోగిస్తాం. కానీ, దాంతో రోటీ తిరగేసేటప్పుడు అంత సౌకర్యంగా అనిపించదు. అందుకే ఈ 'డబుల్‌సైడెడ్ స్పాచులా'ను తీసుకురండి. ఇది ఒక కాడకు రెండు గరిటెలు అమర్చినట్లుగా ఉంటుంది. దీంతో చికెన్, చేప.. లాంటివి కూడా చక్కగా ఫ్రై చేయొచ్చు. దీని అంచులు కూడా మృదువుగా ఉండడంతో పట్టుకోవడానికి తేలికగా ఉండడంతోపాటు పాత్రలకు ఎలాంటి నష్టాన్నీ కలిగించవు. కుకింగ్, ఫ్లిప్పర్, స్క్రేపర్.. ఇలా త్రీ ఇన్ వన్ పరికరంలాగా



# పిండి కలిపే సంచి



పూరీలు, చపాతీల కోసం పిండి కలుపుతుంటే చుట్టూ పిండి పడుతుంది. చేతులకు అంటుకుని.. ఒకపట్టాన వదలదు. ఇలాంటి ఇబ్బందులను తొలగించే సాధనం అట్టా మేకర్ బ్యాగ్. ఈ సంచిలో పిండి, తగినన్ని నీళ్లు ఉంచి జిప్ పెట్టేసి రోల్ చేస్తే చపాతీ పిండి తయారైపోతుంది. గట్టు మీద పిండి పడదు, చేతులకు అంటదు. పని కూడా సులువవుతుంది. బ్యాగ్ నాణ్యమైన మెటీరియల్‌తో తయారైనందున చిరుగుతుందనే భయం ఉండదు.

# క్యాబేజీ.. నొప్పి తగ్గించేనా ?



'కాళ్ల వాపులా? మోకాళ్ల నొప్పా.. అయితే క్యాబేజీ చుట్టేయండి..' సోషల్ మీడియాలో ఈ వీడియో తెగ వైరలవుతోంది. ఈ జపనీస్ చిట్కాతో మేం నొప్పి తగ్గించుకున్నామని కొందరంటే.. క్యాబేజీకి కాస్త మయనైజ్, ఉప్పు కారం కూడా చల్లండని జోక్ చేస్తున్నవారు మరికొందరు. మరి నిపుణులేమంటున్నారు? గంటలకొద్దీ నిల్చున్నప్పుడు పాదాలు వాయడం,కాల్షియం తగ్గాక కీళ్ల వద్ద నొప్పులు సహజమే కదా! దీన్ని చిట్కాతో వాటి నుంచి ఉపశమనం పొందొచ్చు అంటే ఎవరైనా ప్రయత్నించకుండా ఉంటారా? అందుకే ఈ 'క్యాబేజీ' చిట్కా వైరల్ అవుతోంది. దీనిలో క్యాబేజీ పొరను సమస్య ఉన్నచోట ఉంచి, వస్త్రం లేదా బ్యాండేజీతో పడిపోకుండా కడతారు. ఈ ఆకుల్లో విటమిన్లు ఫైటో న్యూట్రియంట్లు, యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలెక్కువ. ఆకుల్ని మృదువుగా చపాతీ కర్రతో రుద్ది, కడితే ఇవన్నీ చర్మం ద్వారా శరీరంలోకి ఇంకి వాపు, నొప్పి తగ్గుతాయట. నిపుణులూ దీన్ని అంగీకరిస్తున్నారు. అయితే కట్టే ముందు వాటిని శుభ్రపరచడం మాత్రం తప్పనిసరట. దీన్ని రోజులో నాలుగైదు సార్లు ప్రయత్నం చొచ్చు అనీ చెబుతున్నారు. ఎప్సమ్ సాల్ట్‌ను వేడినీటిలో వేసి వాటిలో పాదాలను ఉంచినా, సమస్య ఉన్నచోట యూకలిప్టస్, పెప్పర్‌మింట్, లావెండర్ వంటి నూనెలతో మర్దన చేసినా నొప్పి, ఇన్‌ఫ్లమేషన్ తగ్గుతాయి. చల్లని లేదా వేడి నీటితో కాపడం పెట్టినా ఉపశమనం కలుగుతుంది అంటున్నారు నిపుణులు. అయితే చిట్కాలపైనే ఆధారపడక నిపుణులని కలవమంటున్నారు. పెద్ద సమస్య అయితే వెంటనే చికిత్స ప్రారంభించడంతోపాటు పాటించాల్సిన ఆహార నియమాలూ వ్యాయామాలనూ సూచిస్తారు అని సలహానిస్తున్నారు. అదండీ సంగతీ.. మరి మీరేం చేయాలనుకుంటున్నారు?

# సద్గురువును ఆశ్రయిస్తేనే..



సన్యాసి అయినా, గృహస్థు అయినా సద్గురువు మార్గదర్శకత్వంలోనే ఆధ్యాత్మిక పురోగతిని సాధించగలరు. అర్హత లేని గురువును ఆశ్రయిస్తే.. ఆశ్రయం పొందిన వారు, ఇచ్చినవారు కూడా భ్రష్టులవుతారు. దీనికి గురుదేవులు రామకృష్ణ పరమహంస చక్కని దృష్టాంతం చెప్పారు. వారు ఓ రోజు తాము పూజారిగా ఉన్న కోల్‌కతా దక్షిణేశ్వరంలో పంచవటి దిశగా వెళ్తుండగా.. సమీపంలోని సరుగుడు తోపు నుంచి ఓ కప్ప దీనారావం వినిపించింది. ఆయన కుటీరంలో చాలా సేపు ధ్యానం చేసుకుని తిరిగి వస్తున్నప్పుడు కూడా కప్ప అలాగే అరుస్తోంది. అది ఎందుకలా దీనంగా శబ్దం చేస్తోందని పరమహంస అటుగా వెళ్లారు. చిన్న పాము కప్పను నోట చిక్కించుకుంది. పాము సన్నగా ఉండటంతో కప్పను మింగలేకపోతోంది. అలాగని వదలడంలేదు. అందుకే కప్ప అరుస్తోంది. సద్గురువు కాని వ్యక్తి చేతిలో పడిన శిష్యుల పరిస్థితి ఇతకేకే, మోక్షం పొందలేక అన్నట్లు ఇలాగే ఉంటుందంటూ చెప్పారు పరమహంస, సద్గురువు లభిస్తే.. శిష్యుడి సంశయాలన్నీ తీరి, బంధాలన్నీ తొలగి ప్రశాంతత పొందుతాడు. అదే శిష్యుడు అర్హత లేని గురువును ఆశ్రయిస్తే.. శిష్యుడికి కష్టాలకు తోడు మరిన్ని కష్టాలు వచ్చిపడతాయి. సంశయాలు తీరకపోగా, కొత్త సందేహాలు జత చేరతాయి. అన్న తప్పదు. సద్గురువులు బోధ గురువులు, అర్హత లేని గురువులు బాధ గురువులు అంటూ వివరించారు పరమహంస.

ఆధ్యాత్మికం

# పండగ ప్రత్యేకం గేవర్ !



కలమ్, గేవర్



వినడానికి మనుషుల పేర్లలా ఉన్నా.. నిజానికి ఇవి స్వీట్ల పేర్లు. నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో వీటిని ప్రత్యేకంగా తయారుచేస్తారు. కొన్ని దశాబ్దాల కిందట రాజస్థాన్ నుంచి వలస ఒక ఆతను చిక్కని పాలను మరిగించి కలమ్ తయారుచేసేవాడు. దీనికి ఎంత గిరాకీ ఉన్నా నాణ్యత విషయంలో ఆతను ఎప్పుడూ రాజీపడలేదు. తొంభై ఏళ్ల వచ్చినా స్వయంగా తయారుచేసేవాడు. ఆయన కొడుకు ఇప్పుడు ఇదే వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాడు. ఇక గేవర్ విషయానికి వస్తే.. పండగ వచ్చిందంటే చాలు ఈ ప్రాంతంలో అందరికీ ఇదే గుర్తుకొస్తుంది. మైదా, పాలు, నెయ్యి, వనస్పతి, విరాయి రంగును ఉపయోగించి చిక్కని పాకంలా తయారుచేస్తారు. కాగేనూనెలో దీన్ని కొద్దికొద్దిగా పోయడంతో రంధ్రాలతో తెట్టులా తయారవుతుంది. దీని మీద చక్కెర పాకం పోసి తినడానికి సిద్ధం చేస్తారు. దూర ప్రాంతాలకు వెళ్లే వాళ్లు కొన్న తర్వాత దీని మీద పాకం వేసుకుని తింటారు. భైంసా వాసులు ఇతర ప్రాంతాల్లోని తమ బంధువులు, స్నేహితుల ఇళ్లకు వెళ్లినప్పుడు ఈ స్వీటును తప్పకుండా తీసుకెళతారు.

# పార్టీకి రంగుల హంగామా ..



పుట్టినరోజులు, ఫ్రెండ్స్ తో గెట్‌టుగెదర్..సందర్భం ఏదైనా ఆ పార్టీలో మనం అందరిలోనూ మెరిసిపోవాలని అనుకోవడం సహజమే.కానీ, అయితే, ఫ్యాషన్ నిపుణులు చెప్పే ఈ సూత్రాలు మీ కోసమే..


**నలుపు-తెలుపుల సొగసు:** సందర్భం ఏదైనా, ఎన్ని సార్లు ధరించినా కొత్తదనం కనిపించేలా చేయడంలో బ్లాక్ అండ్ వైట్ రంగులకు మించినవేం ఉంటాయి. అందుకే పార్టీవేర్‌గా.. మీ వార్డ్‌రోబ్‌లో వీటిని తప్పక ఉంచుకోవాలి. కాలేజీ అమ్మాయిలకు లిటిల్ బ్లాక్ డ్రెస్, వైట్ జంప్‌సూట్లు బాగుంటాయి. వీటిమీదకు స్టేట్‌మెంట్ జ్యూయెలరీ అదిరిపోతుంది. మరీ ఆధునికంగా వేసుకోలేం అనుకుంటే బ్లాక్ అనార్కలీనో, లాంగ్ గౌన్‌నో ఎంచుకుంటే సరి. ఈ సందర్భాలకు నలుపు రంగు దీటుగా నప్పుతుంది.



**సీక్విన్-గ్లిట్టర్ హంగులు:** ఏ తరహా రంగు దుస్తులు ఎంచుకున్నా, వాటిమీదకు చమక్కుమనే ఎంబ్రాయిడరీ, సీక్విన్ల డిజైన్ ఉంటే చాలు. ఎంతమందిలో ఉన్నా ప్రత్యేకంగా కనిపించొచ్చు.

**యాక్సెసరీలు:** మీ అవుట్‌ఫిట్‌ను గోల్డ్, సిల్వర్ మెటాలిక్ వెయిస్ట్ బెల్ట్, స్లింగ్ బ్యాగ్, క్లచ్‌లు మరింత అందంగా కనిపించేలా చేస్తాయి. ఇక, చెప్పుల విషయానికి వస్తే.. నలుపు, తెలుపు మాత్రమే కాదు, గ్లిట్టర్, మెటాలిక్ ఫినిషింగ్ ఉన్న ఎరుపు, గోల్డ్, న్యూడ్ కలర్ స్నీకర్స్, స్టిలెటోస్, వెడ్ రకాలు బాగుంటాయి. హైప్లాట్‌ఫామ్ ఫ్లిప్‌ఫ్లాప్స్, బాలేరియన్స్ కూడా మంచి ఎంపికే.





# ప్రేక్షకుల్ని ఆకట్టుకునే మూవీ 'కలి'

యంగ్ హీరోలు ప్రిన్స్, నరేష్ అగస్త్య నటిస్తున్న సినిమా కలి. ఈచిత్రాన్ని ప్రముఖ కథా రచయిత కె.రాఘవేంద్ర రెడ్డి సమర్పణలో రుద్ర క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తోంది. శివ శేషు దర్శకత్వం వహిస్తున్నారు. లీలా గౌతమ్ వర్మనిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సైకలాజికల్ థ్రిల్లర్ కథతో తెరకెక్కిన ఈ సినిమా అక్టోబర్ 4న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీ అవుతోంది. ఈనేపథ్యంలో చిత్ర విశేషాలను తన ఇంటర్వ్యూలో తెలిపారు దర్శకుడు శివ శేషు. చిన్నప్పటి నుంచి సాహిత్య చదవడం, రచనలు చేయడం అలవాటు. స్క్రిప్ట్ బాగా రాస్తాను. దర్శకుడు కావాలన్నది నా కోరిక. కొంతకాలం బిజినెస్ చేశాను. కానీ తిరిగి నేను ఇష్టపడే చిత్ర పరిశ్రమకే వచ్చాను అన్నారు. లాక్ డౌన్ టైమ్‌లో కలి పేరుతో స్క్రిప్ట్ రెడీ చేశాను. ప్రిన్స్‌కు చెబితే చాలా బాగుంది చేద్దామని అన్నారు. రుద్ర క్రియేషన్స్ బ్యానర్‌పై గౌతమ్ వర్మ ప్రొడ్యూస్ చేసేందుకు ముందుకొచ్చారు. అలా మా కలి మూవీ మొదలైంది. అయితే ప్రారంభంలో కొన్ని ఇబ్బందులు ఎదుర్కొన్నాం. జగపతి బాబుని ఓ క్యారెక్టర్‌కు అనుకున్నాం. అయితే మూవీ ప్రొడక్షన్‌కు జగపతి బాబు కాస్టింగ్ సెట్ కాలేదు. దాంతో నరేష్ అగస్త్యకు ఈ కాన్సెప్ట్ చెప్పాను ఆయనకు బాగా నచ్చి మూవీలో నటించారు. కలి కథ సిద్ధమయ్యాక యేడాదిన్నర ప్రీ ప్రొడక్షన్, కాస్టింగ్‌కు టైమ్ పట్టింది. ఈ



సినిమా ఒక లొకేషన్‌లో జరుగుతుంది. ఫిలింసిటీలో సెట్ వేశాం. మా సినిమా పనిచేసిన కాస్ట్ అండ్ క్రూ టీమ్ అంతా యంగ్ బ్యాచ్. జీవితంలో ఎదురయ్యే సమస్యలకు ఆత్మహత్యలు పరిష్కారం కాదు అనే అంశాన్ని మా మూవీలో చెబుతున్నాం. ఓ సర్వే ప్రకారం ప్రపంచం లో 70శాతం మంది ఏదో ఒక సందర్భంలో ఆత్మహత్య ఆలోచన చేస్తున్నారు. కలి చిత్రంలో ప్రిన్స్ చేసిన శివరామ్ క్యారెక్టర్ చాలా మంచి వ్యక్తం. అతని మంచితనం వల్ల ఎన్నో ఇబ్బం దులు ఎదుర్కొంటాడు. మెత్తగా ఉండే వాడిని సొసైటీ ఆడుకుంటుంది. అలా అతి మంచితనంతో ఉన్న శివరామ్ సమస్యల వల్ల ఆత్మహత్య చేసుకోవాలని అనుకుంటాడు. ఆ సమయంలో అతని ఇంటికి ఓ అపరిచిత వ్యక్తి వస్తాడు. ఈ క్యారెక్టర్ నరేష్ అగస్త్య చేశాడు. అతను వచ్చాక శివరామ్ లైఫ్‌లో జరిగిన ఘటనలు ఏంటి అనేది ఈ చిత్ర కథాంశం.

# 80% రికవరీ సాధించిన 'దేవర'

మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ టైటిల్ పాత్రలో నటించిన చిత్రం దేవర. కొరటాల శివ దర్శకత్వం వహించారు. నందమూరి కళ్యాణ్ రామ్ సమర్పణలో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువ సుధ ఆర్ట్స్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్, హరికృష్ణ.కె నిర్మించిన ఈ మూవీ సెప్టెంబర్ 27న వరల్డ్ వైడ్ గ్రాండ్ రిలీజ్



అయింది. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథానాయికగా నటించిన ఈ చిత్రంలో బాలీవుడ్ వెర్సటైల్ స్టార్ సైఫ్ అలీఖాన్ ప్రతినాయకుడి పాత్రలో నటించారు. భారీ అంచనాలతో విడుదలైన దేవర చిత్రం బాక్సాఫీస్ దగ్గర సెన్సేషన్ క్రియేట్‌చేస్తోంది. ప్రపంచవ్యాప్తంగా భారీఎత్తున విడుదలైన ఈచిత్రం తొలి రోజున రూ.172 కోట్ల వసూళ్లను సాధించింది. అదే స్పీడుని కొనసాగిస్తోంది. ఈ వారాంతం ముగిసే వరకు అంటే ముదు రోజుల్లోనే రూ.304 కోట్లు గ్రాస్‌కలెక్షన్స్‌ను సాధించడం విశేషం. ఇప్పటి వరకు వచ్చిన కలెక్షన్స్ చూస్తుంటే 80శాతం రికవరీఅయ్యింది. తెలుగు రాష్ట్రాల్లో దేవర మూవీ బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. ఇప్పటి వరకు తెలుగు రాష్ట్రాల్లో రూ.87.69 షేర్ కలెక్షన్స్ సాధించింది. అలాగే హిందీలోనూ చక్కటి వసూళ్లు వస్తున్నాయి. నార్త్ బెల్ట్‌లో దేవర సినిమా కలెక్షన్స్ నెమ్మదిగా పెరుగుతూ వస్తున్నాయి. హ్యూజ్ ఎక్స్‌పెక్టేషన్స్‌తో ప్రారంభమైన ఈ సినిమా అదే జోరుని కొనసాగిస్తోంది. నాలుగో రోజు కూడా థియేటర్స్ అన్నీ హౌస్ ఫుల్ కలెక్షన్స్‌తో కొనసాగుతుండడం విశేషం. దేవర సినిమాకు ప్రేక్షకుల నుంచి ఎక్స్‌ట్రార్డినరీ రెస్పాన్స్ వస్తోంది. సోషల్ మీడియాలో సినిమాను అద్భుతమని ప్రశంసిస్తూ రివ్యూస్ పోస్ట్ చేస్తున్నారు ఆడియన్స్. సముద్ర తీర నేపథ్యంలో తెరకెక్కిన ఈ సినిమాలో మేజర్ అంశాలతో పాటు భయం లేని వారియర్స్ చుట్టూ చెప్పిన కథ ప్రేక్షకులను ఆకట్టుకుంటోంది. ఎన్టీఆర్ హీరోగా నటించిన ఈ చిత్రంలో జాన్వీ కపూర్, సైఫ్ అలీఖాన్‌లతో పాటు ప్రకాష్ రాజ్, శ్రీకాంత్, షైన్ టామ్ చాకో, అజయ్, గెటప్ శీను తదితరులు ఇతర కీలక పాత్రల్లో నటించారు. శ్రీకర్ ప్రసాద్ ఎడిటర్‌గా, ఆర్. రత్నవేలు సినిమాటోగ్రాఫర్‌గా, సాబు సిరిల్ ప్రొడక్షన్ డిజైనర్‌గా, అనిరుద్ సంగీత దర్శకుడిగా వర్క్ చేశారు. దేవర సినిమా తెలుగుతో పాటు తమిళ, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లోనూ రిలీజ్ అయ్యింది.

# సాయి దుర్గ తేజ్ రూ.5లక్షల విరాళం

మరోసారి తన మంచి మనసు చాటుకున్నారు సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్. చిన్నారి గుండెలకు తన వంతు భరోసా కల్పించారు. వరల్డ్ హార్ట్ డే సందర్భంగా ఫ్యూర్ లిటిల్ హార్ట్స్ ఫౌండేషన్ హైదరాబాద్ బంజారాహిల్స్ రెయిన్ బో చిల్డ్రన్స్ హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు సాయి దుర్గ తేజ్. చిన్నారుల్లో హృదయ సంబంధ సమస్యలకు చికిత్స అందించేందుకు ఫ్యూర్ లిటిల్ హార్ట్స్ ఫౌండేషన్ చేస్తున్న ప్రయత్నాన్ని సాయి దుర్గ తేజ్ అభినందించారు. ఈ సంస్థకు తన వంతుగా 5 లక్షల రూపాయల విరాళాన్ని అందించారు. మనమంతా కలిసి పిల్లల ఆరోగ్యకరమైన భవిష్యత్తును సృష్టిద్దామంటూ పిలుపునిచ్చారు సుప్రీమ్ హీరో సాయి దుర్గ తేజ్. ఆయన మంచి మనసును రెయిన్‌బో చిల్డ్రన్ హాస్పిటల్ వైద్యులు, ఫ్యూర్ లిటిల్ హార్ట్స్ ఫౌండేషన్ నిర్వాహకులు ప్రశంసించారు. సామాజిక సేవా కార్యక్రమాల్లో ఎప్పుడూ ముందుండే సాయి దుర్గతేజ్, ఇటీవల రెండు తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు, వరదలతో ఇబ్బందిపడిన తెలుగు ప్రజలను ఆదుకునేందుకు తన వంతుగా 20 లక్షల రూపాయల విరాళాన్ని అందించారు. అలాగే విజయవాడలో పర్యటించి అమ్మ అనాథాశ్రమానికి 2 లక్ష రూపాయలు, ఇతర సేవా సంస్థలకు 3 లక్షల రూపాయలు విరాళం అందచేశారు. తనకు వీలైనంత సేవా కార్యక్రమాలు చేస్తూ అవసరంలో ఉన్న వారికి అండగా నిలబడుతూ రియల్ హీరో అనిపించుకున్నారు సాయి దుర్గ తేజ్.



# 'తండేల్' వెయ్యి మంది ఆర్టిస్టులతో సాంగ్ షూట్

యువ సామ్రాట్ నాగ చైతన్య మోస్ట్ ఎవైటెడ్ పాన్ ఇండియా మూవీ తండేల్. చందూ మొండేటి దర్శకత్వంలో అల్లు అరవింద్ సమర్పణలో ప్రతిష్టాత్మక గీతా ఆర్ట్స్ బ్యానర్‌పై బన్నీ వాస్ గ్రాండ్‌గా నిర్మిస్తున్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా డి.మత్స్యలేశం గ్రామంలో జరిగిన నిజ జీవిత సంఘటనల ఆధారంగా రూపొందిస్తున్నారు. నిజమైన సంఘటనలే అయినప్పటికీ, ఇద్దరు ప్రేమికుల మధ్య వారి జీవితాల్లో జరిగిన ఎమోషన్స్, ఇన్సిడెన్స్ చాలా గ్రిప్పింగ్‌గా ఫిక్షనల్ స్టోరీ కంటే థ్రిల్లింగ్‌గా ఉండబోతున్నాయి. శైవ క్షేత్రం దక్షిణ కాశీగా పేరు గాంచిన పురాతన శివాలయం శ్రీకాకుళంలోని శ్రీ ముఖలింగం. ఇక్కడ మహాశివరాత్రి ఉత్సవాల్లో అత్యంత వైభవంగా నిర్వహిస్తారు. దీని స్ఫూర్తితో, టీమ్ సినిమా కోసం అద్భుతమైన, మునుపెన్నడూ చూడని శివరాత్రి పాటను చిత్రీకరించింది. మ్యాసీవ్ సెట్స్, హై ప్రొడక్షన్ వాల్యూస్‌లో అద్భుతమైన శివరాత్రిని గ్రాండ్‌గా స్కేల్‌లో షూట్ చేశారు. దేవి శ్రీ ప్రసాద్ ఒక టైమ్‌లెస్ క్లాసిక్ సాంగ్‌ని కంపోజ్ చేశారు. శేఖర్ మాస్టర్ కొరియోగ్రఫీ చేసిన ఈ సాంగ్‌లో నాగ చైతన్య,సాయి పల్లవి, వేలాది మంది డ్యాన్సర్‌లతో కలిసి అద్భుతంగా అలరించారు. ఈ



శివరాత్రి పాట ఎనర్జిటిక్ పెర్ఫార్మెన్స్‌లతో నాగ చైతన్య కెరీర్‌లో స్పెషల్ సాంగ్స్‌లో ఒకటిగా ఉండబోతోంది. ఈ అద్భుతమైన శివరాత్రి పాటను ప్రేక్షకుల ముందుకు తీసుకురావడానికి అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. సాంగ్ షూట్ నుంచి రెండు పోస్టర్లను మేకర్స్ విడుదల చేశారు. నాగ చైతన్య, సాయి పల్లవి ఇద్దరూ డ్యాన్సర్లతో పాటు డ్యాన్స్ చేస్తూ సంప్రదాయ దుస్తులలో కనిపించారు. పోస్టర్లు హై ప్రొడక్షన్ వాల్యూస్, గ్రాండ్ స్కేల్‌ని ప్రజెంట్ చేశాయి. ఈ చిత్రానికి నేషనల్ అవార్డ్ విన్నింగ్ కంపోజర్ దేవి శ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. పామ్‌దత్ సినిమాటోగ్రాఫర్, నేషనల్ అవార్డ్ విన్నర్ నవీన్ నూలి ఎడిటర్. శ్రీ నాగేంద్ర తంగాల ఆర్ట్ డిపార్ట్‌మెంట్‌ని నిర్వహిస్తున్నారు. తండేల్ మూవీ పాన్ ఇండియాలో తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో విడుదల కానుంది.

## సమంత నయా లుక్



# 'మా' సభ్యులందరికీ ఫ్రీ హెల్త్ చెకప్ క్యాంప్..

మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ సభ్యులందరికీ కూడా ఫ్రీ మాస్టర్ హెల్త్ చెకప్ క్యాంప్‌ను నిర్వహించారు. మా ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ విష్ణు మంచు, వైస్ ప్రెసిడెంట్ మాదాల రవి ఈ హెల్త్ క్యాంప్‌ను జివికె హెల్త్ హబ్ ద్వారా ఏర్పాటు చేశారు. ఈ ఫ్రీ హెల్త్ చెకప్‌లో 'మా' సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అనంతరం మీడియాతో విష్ణు మంచు మాట్లాడుతూ, డా.శాస్త్రికి, జివికె హెల్త్ హబ్‌కు థాంక్స్. మా సభ్యులందరికీ ఫ్రీ హెల్త్ చెకప్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. ఉదయం 7 గంటల నుంచి హెల్త్ క్యాంప్ ప్రారంభమైంది. వేల ఖర్చుతో కూడుకున్న ఈ హెల్త్ చెకప్‌ను ఫ్రీగా అందిస్తున్నందుకు థాంక్స్. ఇది ఇకపై ఇలా కొనసాగాలని కోరుకుంటున్నాను అని అన్నారు. మాదాల రవి మాట్లాడుతూ జివికె హెల్త్ హబ్‌తో కలిసి మాస్టర్ చెకప్‌ను గ్రాండ్‌గా నిర్వహిస్తున్నాం. మా అధ్యక్షుడు విష్ణు మంచు మాసభ్యుల ఆరోగ్యానికి ఎప్పుడూ ప్రాధాన్యత ఇస్తుంటారు. ఇది మాఆధ్వర్యంలో నాలుగో హెల్త్ క్యాంప్. మా సభ్యుల ఆరోగ్యం, సంక్షేమం కోసం హెల్త్ కార్డులను జారీ చేశాం. వాటిని అందరూ వినియోగించుకోవాలి.



దేశంలో అత్యవసర సేవల విషయంలో జివికె సంస్థ చేస్తున్న కృషి అందరికీ తెలిసిందే. మా సభ్యుల కోసం ఇలా హెల్త్ క్యాంప్‌ను ఏర్పాటు చేసేందుకు సాయం చేసిన జివికెకి థాంక్స్ అని అన్నారు. శివ బాలాజీ మాట్లాడుతూ, మా ఆధ్వర్యంలో ఇది నాలుగో ఫ్రీ హెల్త్ క్యాంప్. జివికె హెల్త్ హబ్ ద్వారా ఇది చాలా సక్సెస్ ఫుల్‌గా జరిగింది. అందరికీ థాంక్స్ అని అన్నారు. డా.శాస్త్రి మాట్లాడుతూ, వరల్డ్ హార్ట్ డే. హార్ట్ ఎటాక్‌లు రాకుండా నిరోధించాలి. డైట్, హెల్త్ పట్ల అందరూ అవగాహనతో ఉండాలి. ఒత్తిడిని తగ్గించుకోవాలి. ఆర్టిస్టులకి ఎక్కువగా స్ట్రెస్ ఉంటుంది. అందుకే వీరి కోసం స్పెషల్‌గా మాస్టర్ చెకప్ చేస్తున్నాం. తగినంత నిద్ర, స్పిరిట్యువల్ హెల్త్ కూడా చూసుకోవాలని అన్నారు.

# 'శ్వాగ్' ట్రైలర్ రిలీజ్

కంటెంట్ కింగ్ శ్రీవిష్ణు, ట్యాలెంటెడ్ డైరెక్టర్ హసిత్ గోలి రాజ రాజ చోర' బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత యూనిక్ ఎంటర్‌టైనర్ శ్వాగ్‌తో అలరించడానికి రెడీ అయ్యారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వ ప్రసాద్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మరో 4 రోజుల్లో సినిమా విడుదలకు సిద్ధమవుతుండగా, మేకర్స్ థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. 1551 నుంచి మగవాడి ప్రయాణం అంటూ ట్రైలర్ ప్రారంభమవుతుంది. స్వాగనిక రాజవంశంలో ప్రతి రాజు మగ వారసుడిని కలిగి ఉండాలని కోరుకుంటాడు. అయితే 1970ల నుంచి ఈ వంశానికి చెందిన యయాతి సాదాసీదా జీవితాన్ని గడుపుతాడు. అతనికి కుమార్తెలు మాత్రమే ఉంటారు. మరొక యుగానికి చెందిన భవభూతి, సింగ తన వారసుడిని తెలుసుకుంటాడు. రాజవంశం నిధిని అప్పగించడం అతని బాధ్యత. అయితే వింజమర రాణి దీన్ని అడ్డుకోవడానికి ప్రయత్నిస్తుంది. విభిన్న టైమ్‌లైన్‌లలో సెట్ చేయబడిన కథ, జెండర్ గేమ్స్‌ని ట్రైలర్ చాలా ఆసక్తికరంగా ప్రజెంట్ చేసింది. దర్శకుడు హసిత్ గోలి ఈ ట్రైలర్ ద్వారా ప్లాట్‌ను క్లారిటీ, ఇన్‌సైట్‌తో అందించారు. శ్రీ విష్ణు 4 డిఫరెంట్ గెటప్‌లలో అద్భుతమైన నటన కనబరిచారు. భిన్నమైన బాడీ లాంగ్వేజ్, డిక్షన్, గెటప్‌లతో అరించారు. భవభూతి పాత్ర ఎక్స్ ట్రార్డినరీగా ఉంది. రీతూ వర్మకు ఇంపార్టెంట్ క్యారెక్టర్లో న అద్భుతమైన నటనతో ఆకట్టుకుంది. మీరా జాస్మిన్ తన రీఎంట్రీలో చేస్తున్న చిత్రంలో చాలా కీలక పాత్రను పోషించింది. దక్ష నగర్కర్, శరణ్య ప్రదీప్, సునీల్ తమ పాత్రలతో ఆకట్టుకున్నారు. ఎంటర్‌టైన్‌మెంట్, యాక్షన్, ఫన్ అన్నీ ఎలిమెంట్స్ అద్భుతంగా ఉన్నాయి. వేదరామన్, శంకరన్ బ్రిలియంట్ సినిమాటోగ్రఫీ, వివేక్ సాగర్ ఎక్స్‌లెంట్ స్కోర్‌తో ట్రైలర్‌ని మరింతగా ఎలివేట్ చేశారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ప్రొడక్షన్ వాల్యూస్ ఉన్నంతగా ఉన్నాయి. జిఎం శేఖర్ ఆర్ట్ డైరెక్టర్ కాగా, నందు మాస్టర్ స్టంట్ డైరెక్టర్. అక్టోబర్ 4న విడుదల కాన్ను ఈ సినిమా, ఎంటర్‌టైన్‌మెంట్ అల్టిమేట్ డోస్ ట్రైలర్‌తో అంచనాలని మరింతగా పెంచింది. నటీనటులు: శ్రీవిష్ణు, రీతూవర్మ, మీరా జాస్మిన్, రక్ష నాగర్కర్, శరణ్య ప్రదీప్,సునీల్, రవిబాబు, గెటప్ శ్రీను, గోప రాజు రమణ.



# 'రహస్యం ఇదం జగత్' టీజర్!

కొత్తదనంతో కూడిన చిత్రాలను, వైవిధ్యమైన కథలను మన తెలుగు ప్రేక్షకులు ఆదరించడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటారు. ఇక వాళ్లతో ఆసక్తిని కలిగించే సైన్స్ ఫిక్షన్ అండ్ మైతాలాజికల్ థ్రిల్లర్స్ అంటే, అందునా మన పురాణాలు, ఇతిహాసాల గురించి ఏదైనా అంశంతో రూపొందిన చిత్రమంటే ఎంతో ఆసక్తితో చూస్తారు. సరిగ్గా అలాంటి జానర్‌లోనే రాబోతున్న చిత్రం రహస్యం ఇదం జగత్. రాకేష్ గలేబి, స్రవంతి పత్తిపాటి, మానస వీణ, భార్గవ్ గోపీనాథం ముఖ్యతారలుగా రూపొందుతున్న చిత్రం రహస్యం ఇదం జగత్. సింగిల్ సెల్ యూనివర్స్ ప్రొడక్షన్ పతాకంపై కోమల్ ఆర్ భరద్వాజ్ దర్శకత్వంలో పద్మ రావినూతల, హిరణ్య రావినూతుల ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సైన్స్ ఫిక్షన్ అండ్ మైథలాజికల్ థ్రిల్లర్‌గా ఈ చిత్రం రూపొందుతుంది. నవంబరు 8న చిత్రం విడుదల కానుంది. ఇటీవల ఈ చిత్రం నుంచి విడుదల చేసిన ప్రమోషనల్ కంటెంట్ డేట్ అనౌన్స్‌మెంట్ గ్లింప్స్‌కు అనూహ్యమైన స్పందన వచ్చింది. కాగా ఈ చిత్రం టీజర్‌ను అమెరికాలోని డల్లాస్‌లో విడుదల చేశారు మేకర్స్ తొలిసారిగా ఓ తెలుగు చిత్రం అమెరికాలో టీజర్ విడుదల చేయడం ఇదే తొలిసారి. డల్లాస్‌లోని యూనివర్శిటీ ఆఫ్ టెక్సాస్ డల్లాస్‌లో జరిగింది. అక్కడ ఉన్న క్యాంపస్ మూవీ థియేటర్‌లో టీజర్ ఆవిష్కరణ జరిగింది. ఈ వేడుకలో యూనివర్శిటీ స్టూడెంట్స్‌తో పాటు అమెరికాలోని సినీ ప్రేమికులు, తానా నాటా అసోసియేషన్ ప్రతినిధులతో పాటు ఇతర తెలుగు అసోసియేషన్ సభ్యులు కూడా హాజరయ్యారు. ఇప్పటి వరకు యుఎస్‌లో ఇలాంటి ఫంక్షన్ జరగడం ఇదే తొలిసారి కావడంతో భారీ ఎత్తున ఆడియన్స్ హాజరయ్యారు.త



# 'మిస్టర్ ఇడియట్' ట్రైలర్ లాంచ్

మాస్ మహరాజ్ రవితేజతమ్ముడు రఘు కొడుకు మాధవ్ హీరోగా నటిస్తోన్న సినిమా 'మిస్టర్ ఇడియట్'. ఈచిత్రంలో సిమ్రాన్ శర్మ హీరోయిన్‌గా నటిస్తోంది. జెజెఆర్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఎల్ఎల్‌పి పతాకంపై శ్రీమతి యలమంచి రాణి సమర్పణలో నిర్మాత జెజె ఆర్ రవిచంద్ మిస్టర్ ఇడియట్ సినిమాను నిర్మిస్తున్నారు. పెళ్లి సందడి చిత్రంతో కమర్షియల్ హిట్ అందుకున్న దర్శకురాలు గౌరీ రోణంకి డైరెక్ట్ చేస్తున్నారు. త్వరలోనే ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రెడీఅవుతోంది. హైదరాబాద్‌లో మిస్టర్‌ఇడియట్ సినిమా ట్రైలర్ రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎడిటర్ విప్లవ్ నైషధం మాట్లాడుతూ, మిస్టర్ ఇడియట్ కంటెంట్ ఉన్న మంచి కమర్షియల్ మూవీ. ఈ చిత్రంతో మాధవ్, సిమ్రాన్ పరిచయం అవుతున్నా, వాళ్ల నటన ఎక్కడా కొత్తవాళ్లు చేసినట్లు అనిపించదు. ఈ చిత్రానికి వర్క్ చేసే అవకాశం ఇచ్చిన డైరెక్టర్‌కి, ప్రొడ్యూసర్ రవిచంద్‌కి థాంక్స్ అన్నారు. సినిమాటోగ్రాఫర్ రామ్ రెడ్డి మాట్లాడుతూ, మిస్టర్ ఇడియట్ సినిమా ట్రైలర్ చాలా బాగుంది. నిర్మాత రవిచంద్ నా మిత్రుడు. గతంలో హ్యాష్ ట్యాగ్ బ్రో అనే సినిమా చేశాడు. అది ఒటిటిలో రిలీజైంది. మరో సినిమా చేయాలనుకున్నప్పుడు ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ కథతోనే సినిమా నిర్మించాలని ప్లాన్ చేశాడు. పెళ్లి సందడి సినిమా వంటి చక్కటి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చేసిన గౌరి దగ్గర ఉన్న స్క్రిప్ట్ నచ్చి మిస్టర్‌ఇడియట్ ప్రారంభించాడు. ఈ సినిమాలో మాధవ్, సిమ్రాన్ పోటా పోటీగా మూవీచివరి దాకా నటించారు. వాళ్లు ఎక్కడా కొత్త యాక్టర్స్ అనిపించదు. మంచి టెక్నీషియన్స్ ఈ సినిమాకు వర్క్ చేశారు. సినిమా డెఫనెట్‌గా మీ అందరికీ నచ్చుతుంది అన్నారు. మ్యూజిక్ డైరెక్టర్ అనూప్ రూబెన్స్ మాట్లాడుతూ, మిస్టర్ ఇడియట్ సినిమాకు వర్క్ చేయడం మంచి ఎక్స్‌పీరియన్స్ ఇచ్చింది. గౌరీ వండర్ ఫుల్ డైరెక్టర్. మాధవ్, సిమ్రాన్ ఈ చిత్రంతో తెరకు పరిచయం అవుతున్నారు. ఈ సినిమా వారితో పాటు మా టీమ్ అందరికీ బిగ్ హిట్ ఇవ్వాలని కోరుకుంటున్నా అన్నారు. డైరెక్టర్ గౌరి రోణంకి మాట్లాడుతూ మిస్టర్ ఇడియట్ సినిమాకు మా టీమ్ ఎంతో సపోర్ట్ చేసింది. మ్యూజిక్ డైరెక్టర్ అనూప్‌కి సినిమా ప్రారంభంలోనే చెప్పాను. మీ మ్యూజిక్‌తో సినిమా హిట్టైపోవాలని, ఆయన మా కథను అర్థం చేసుకుని మంచి మ్యూజిక్ ఇచ్చారు అన్నారు. హీరో మాధవ్ మాట్లాడుతూ, ఫస్ట్ టైమ్ మీడియా ముందు మాట్లాడుతున్నా. మిస్టర్ ఇడియట్ ట్రైలర్ లాంచ్‌కు వచ్చిన డైరెక్టర్ ప్రశాంత్ శర్మకి థాంక్స్. అలాగే నిర్మాత బెక్కెం. వేణుగోపాల్‌కి థాంక్స్. మా సినిమాను మీ ముందుకు తీసుకురావడంలో కొద్దిగా లేట్ అయ్యింది. మేము శాటిస్ఫై అయ్యే వరకు సినిమాను రిలీజ్ చేయొద్దని భావించాం అన్నారు. హీరోయిన్ సిమ్రాన్ మాట్లాడుతూ, మిస్టర్ ఇడియట్ ట్రైలర్ రిలీజ్‌లో బాగా మాట్లాడేందుకు ప్రిపేర్ అయ్యా. కానీ మీ అందరి ఎనర్జీ చూశాక మాటలన్నీ మర్చిపోయా. ట్రైలర్ రిలీజ్‌కు వచ్చినదాని కంటే వెయ్యింతల ప్రేక్షకులు థియేటర్స్‌కు వచ్చి ఎంజాయ్ చేస్తారని ఆశిస్తున్నా అన్నారు. అతిథిగా వచ్చిన డైరెక్టర్ ప్రశాంత్ వర్మ మాట్లాడుతూ, రవితేజ ఇండస్ట్రీలో ఎంతో మందిని ఎంకరేజ్ చేశారు. నన్ను కూడా ఆయన ఎంకరేజ్ చేశారు. ఈ ఫంక్షన్‌కు పిలిచినప్పుడు మాధవ్‌ను సపోర్ట్ చేయడం నా బాధ్యతగా భావించి వచ్చాను. నేను కాదు ఇండస్ట్రీలో చాలా మంది మాధవ్‌ను సపోర్ట్ చేస్తారు. సిసిఎల్‌కు వెళ్లినప్పుడు రఘు ఒక సాంగ్ చూపించారు. అది మిస్టర్ ఇడియట్‌లో మాధవ్ చేసిన సాంగ్. చాలా బాగుంది ఎవరు హీరో అని అడిగితే మా అబ్బాయి అని చెప్పారు అన్నారు.



# నామినేటెడ్ పోస్టుల భర్తీలో లోకేష్ ముద్ర

**ఒంగోలు, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 20 కీలక కార్పొరేషన్‌లకు చైర్మన్‌లతో పాటు ఆర్టీసీకి వైస్ చైర్మన్‌ను కూడా నియమించింది. వీటిలో ఏడు కార్పొరేషన్‌లలో 64మంది సభ్యులకు చోటు కల్పించింది. మిగతా 13 కార్పొరేషన్‌లకు ప్రభుత్వానికి చైర్మన్‌లను మాత్రమే ప్రకటించింది. ఇటీవల ఎన్నికల్లో టీడీపీ, జనసేన, బీజేపీల మధ్య స్లీట్ల పెంపకానికి అనుసరించిన సూత్రాన్ని ఈ పోస్టుల భర్తీలో వర్తింప చేసింది. టీడీపీ నుంచి 16 మంది చైర్మన్‌లుగా, 53 మంది సభ్యులుగా, జనసేన నుంచి ముగ్గురును చైర్మన్‌లుగా, 9 మంది సభ్యులను, బీజేపీ నుంచి ఒకరిని చైర్మన్‌గా, ఐదుగురిని సభ్యులుగా నియమించారు. ఆర్టీసీ వైస్ చైర్మన్ పోస్టు టీడీపీకి దక్కింది. ఇది తొలి విడత మాత్రమే. రాష్ట్ర స్థాయి నుంచి జిల్లా, నియోజకవర్గ స్థాయి వరకు ఇంకా భారీగా నామినేటెడ్ పోస్టులు వివిధ దేవాలయాలకు పాలక మండళ్లను ప్రకటించాల్సి ఉంది. ఏపీలో నామినేటెడ్ పోస్టుల భర్తీ కూటమి పార్టీల శ్రేణులకు కొంత మంది సంతృప్తికి కలిగించింది. కొందరు సీనియర్లు నిరాశతో ఉన్నారు. టీడీపీ కార్యకర్తల నుంచి సర్వత్రా ప్రశంసలు అందుకుంటుంది. ఈ పదవుల భర్తీలో పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ముద్ర ఉంది. నామినేటెడ్ పోస్టుల భర్తీలో అది స్పష్టంగా కనిపించింది. పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో జగన్ ప్రభుత్వం తప్పుడు కేసులు, వేదింపులను ఎదుర్కొని నిలబడి పార్టీ కోసం కష్టపడి పని చేసిన నేతలకు నామినేటెడ్ పోస్టుల్లో న్యాయం జరిగిందన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఈ భర్తీకి సంబంధించి లోకేష్ బృందం విస్తృతంగా కసరత్తు చేసింది. ప్రతిపక్షంలో ఉండగా కష్టనష్టాలకు ఓర్చి ఎన్నికల్లో పార్టీని విజయపథంలో నడిపిన నేతలు, శ్రేణులకు పదవులు నజరానాగా అందించారు. అధికారంలోకి వచ్చాక కొందరి నాయకుల సిఫార్సులతో అనేక మంది నామినేటెడ్ పదవుల కోసం ప్రయత్నించారు. అయితే ప్రతిపక్షంలో ఉన్నప్పుడు భాగా పని చేసిన వారికే ప్రాధాన్యం ఇవ్వాలని భావించిన లోకేష్‌బృందం కొన్ని మార్గాలను అవలంభించింది. గత ఐదేళ్లలో ఏ నియోజకవర్గంలో ఎవరు ఎలా పని చేశారు, ప్రభుత్వ ఒత్తిళ్లను తట్టుకుని పని చేసిన వారెవ్వరూ, దాడులకు గురైనవార్వెరూ, కేసులు ఎదుర్కొంటున్న వారు వారెవ్వరూ అనేది పరిగణలోకి తీసుకుని సమాచారం స్వీకరించారు. పార్టీ నుంచి, ప్రభుత్వం నుంచి మీడియా , సొంత నెటవర్క్ నుంచి కూడా సమాచారం తెప్పించుకుని అన్ని క్రోడీకరించి కష్టకాలంలో నమ్మినభంట్లుగా ఉన్న వారిని అందళం ఎక్కించారు. దీనికి తోడు లోకేష్ తన పాదయాత్ర సందర్భంగా వివిధ నాయకుల పైన చేసిన పరిశీలన, వివరాల ద్వారా జత చేశారు. టీడీపీ గతిని మలుపుతిప్పిన ఈ పాదయాత్రలో జగన్ కుయుక్తులను తట్టుకుని తనవెన్నంటి నిలబడిన వారందరిని లోకేష్ గుర్తుంచుకున్నారు. అలాగే పొత్తులో భాగంగా టిక్కెట్‌లు త్యాగం చేసి పార్టీ పట్ల వీరవిదేయత కనపరిచిన వారందరిని అంధళం ఎక్కించారు. నమ్మిన వారి కోసం నిలబడ్డారు. కష్టసమయంలోనూ క్లిష్టపరిస్థితుల్లోనూ పార్టీ గీత దాటని వారికి సముచిత గౌరవం కల్పించారు. టీడీపీని అడ్డుపెట్టుకుని అత్యంత విధేయత అంకితభావం చిత్తశుద్ధితో పని చేసిన వారికి ప్రాధాన్యం ఇచ్చారు. కొందరు అతి సామాన్యులకు కూడా పదవులు వరించాయంటే పార్టీ పట్ల వారి విధేయతే కారణం. ప్రకాశం జిల్లావరకు చూసుకుంటే ఒకరు చీరాలలో టిక్కెట్ ఆశించిన వారు కాగా , మరొకరు ఉత్తరాంధ్రలోని ఏడు పార్లమెంట్ నియోజకవర్గాలకు ఇన్‌ఛార్జీగా వ్యవహారించి జిల్లాలో కొండపి నియోజకవర్గాన్ని తన భుజస్కంధాలపై వేసుకుని గెలిపించిన వ్యక్తులకు మొదటి విడతలో చైర్మన్ పోస్టులు దక్కాయి. ఇంకొకరికి బీజేపీ తరుపున పార్టీ అభివృద్ధికి పాటుపడ్డారని,

అతనికి కూడా తొలి విడతలో చైర్మన్ పోస్టు దక్కింది. ఏదీ ఏమైనా ఇంకా చాలా మంది తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కృషి చేసిన వారికి నామినేటెడ్ పదవులు దక్కే అవకాశాలు ఉన్నాయి.



అడుసుమల్లిచిత్రపటం వద్ద అంజలి ఘటిస్తున్న ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు,

# ప్రజల మనస్సులో శాశ్వత స్థానం సంపాదించుకున్న జయప్రకాష్ : మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు

**- మాజీ శాసనసభ్యుడు,రాజకీయ విశ్లేషకుడు అడుసుమలిల్లికి ఘనంగా నివాళులర్పించిన రాజకీయ ప్రముఖులు**

**విజయవాడ.సెప్టెంబరు30,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజా ప్రతినిధిగా రాజకీయ విశ్లేషకునిగా అడుసుమిల్లి జయప్రకాష్ ప్రజల మనస్సులో శాశ్వతంగా నిల్చిపోతారని మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు అన్నారు. సోమవారం విజయవాడ శేషసాయి కళ్యాణమండపంలో దివంగత జయప్రకాష్ సంతాప కార్యక్రమం,పెద్ద కర్మ నిర్వహించగా,పలువురు ప్రముఖులు హాజరై ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ విజయవాడ ప్రత్యక్ష రాజకీయాలలో క్రియాశీలక పాత్ర పోషించారని, తుది శ్వాస విడిచే వరకు బెజవాడ రాజకీయాలలో తన పాత్రను పోషించారన్నారు. నమ్మిన సిద్దాంతం కసం వెనకుడుగు వేయకుండా పోరటం చేసారన్నారు. టిడిపి తొలి శాసనసభ్యులలో ఒకరిగా ప్రజల సమస్యల పరిశష్కారంలో తనదైన పాత్రను పోషించారన్నారు. విలువలు కల్గిన నేత చివరి వరకు విజయవాడ వికాసం పట్ల శ్రద్ద చూపారన్నారు. విజయవాడ పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ మాట్లాడుతూ ప్రత్యక్ష రాజకీయాల నుండి వెనుదిరిగినా పరోక్ష రాజకీయాలలో క్రియాశీలక పాత్రను పోషించారన్నారు. మచిలీపట్నం పార్లమెంటు సభ్యులు వల్లభనేని బాలశౌరి మాట్లాడుతూ వ్యక్తిగతంగా మంచి స్నేహ పూర్వకంగా ఉండేవారన్నారు.కార్యక్రమంలో శాసనసభ్యులు మండలి బుద్దప్రసాద్,గద్దె రామ్మోహన్,కామినేని శ్రీనివాస్,వెనిగళ్ల రాము,వివిధ పార్టీలకు చెందిన మాజీ ఎంపీలు,ఆచార్య యార్లగడ్డ లక్ష్మీప్రసాద్,కెవిపి రామచంద్రరావు,వడ్డే శోభనాద్రీశ్వరరావు,లగడపాటి రాజగోపాల్,మాజీ మంత్రి వెల్లంపల్లి శ్రీనివాసరావు,మాజీ ఎంఎల్ఏ మల్లాది విష్ణు,జయప్రకాష్ అభిమానులు,ఆయన కుమారుడు అడుసుమిల్లి శ్రీతిరుమలేష్,కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్,వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ తదితర ప్రముఖులు,జెపి మృతి అనంతరం ఇంటికి వచ్చి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. తెలుగుదేశం పార్టీకి సంబంధించి తొలితరం శాసనసభ్యునిగా 1983-1985 మధ్యకాలంలో అడుసుమిల్లి నగరానికి సేవలు అందించారు. టిడిపి వ్యవస్థాపక సభ్యుడైన అడుసుమిల్లి జయప్రకాష్ 1983లో ఆ పార్టీ తరపున విజయవాడ తూర్పు నియోజక వర్గం నుండి పోటీ చేసి గెలుపొందారు. తర్వాత విజయవాడ నగర టిడిపి అధ్యక్షునిగా కూడ పనిచేశారు. కొద్ది రోజులుగా అనారోగ్యంతో ఉన్న జయప్రకాష్ హైదరాబాద్ ఏషియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రో ఎంటరాలజీలో లంగ్ ఇన్ఫెక్షన్‌కు చికిత్స పొందుతూ 20 సెప్టెంబరున మృతి చెందారు. విద్యార్థి దశలోనే రాజకీయాల పట్ల ఆకర్షితులైన జయప్రకాష్ కాంగ్రెస్‌లో విద్యార్థి నాయకునిగా పనిచేశారు. తర్వాత ఎన్టీఆర్ పిలుపుతో టిడిపి పార్టీలో చేరి శాసనసభ్యునిగా గెలుపొందారు. కాకాని వెంకటరత్నం అనుచరునిగా ఆంధ్రోద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. సమైక్యవాద ఉద్యమంలో ఆయన కీలక పాత్ర పోషించారు.

రాష్ట విభజన తర్వాత ఏ రాజకీయ పార్టీతోనూ సంబంధాలు కొనసాగించకుండా క్రియాశీలక రాజకీయాలకు దూరంగా ఉంటున్న అడుసుమిల్లి జయప్రకాష్ ఎన్నో రాజకీయ వ్యాసాలు రాడమే కాక టివి ఇంటర్వ్యూలలో వర్తమాన రాజకాయాలను విశ్లేషించి మంచి రాజకీయ వ్యాఖ్యాతగా గుర్తింపు పొందారు.

# వివాదంగా మారిన అనంతపురం ఎమ్మెల్యే ఉపసంహారణ వ్యవహారం

**- హైదరాబాద్ నుంచి గన్‌మెన్లను వెనక్కి పంపిన ఎమ్మెల్యే? - మా వద్దకు రాలేదంటున్న జిల్లా పోలీసు అధికారులు - వైసిపి నేత మహానంది రెడ్డికి గన్‌మెన్లు కేటాయింపుపై ఎమ్మెల్యే అలక**

**అనంతపురం, సెప్టెంబర్ 30 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తన గన్‌మెన్ల ఉప సంహరణ వివాదం టీ కప్పులో తుఫాన్ అవుతుందా..? లేక వివాదం ముదురుతుందా అన్నది చర్చనీయాంశంగా మారింది. ఆదివారం రాత్రి ఎమ్మెల్యే తన గన్‌మెన్లను ఉపసంహారించుకుంటూ వెనక్కి పంపినట్లు తెలిసింది. ఈ సంఘటన ఇటు పోలీసు వర్గాలలోనూ.. అటు అధికార తెలుగుదేశం పార్టీలోనూ తీవ్ర సంచలనంగా మారింది. ఒక అధికార తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే ఇలాంటి నిర్ణయం తీసుకోవడం జిల్లాలో హాట్ టాపిక్‌గా మారింది. ఎమ్మెల్యే తన గన్‌మెన్లను వెక్కి పంపడానికి కారణం రాప్తాడు నియోజకవర్గానికి చెందిన వైఎస్‌ఆర్‌సిపి నేత మహానందరెడ్డికి గన్‌మెన్‌లను కేటాయించడమే అని తెలుస్తోంది. కోర్టు ఆదేశాలను, ఇతర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని జిల్లా పోలీసు అధికారులు తాజాగా వైసిపి నేత మహానందరెడ్డికి గన్‌మెన్లు కేటాయించినట్లు తెలుస్తోంది. క్రైం నెంబర్ 1823/ఎస్‌బి/2024 కింద ఈ నెల 27వ తేదిన గన్‌ఎన్‌లు కేటాయించాలని జిల్లా పోలీసు అధికారులు నిర్ణయం ఈ మేరకు ఇద్దరు గన్‌మెన్లను ఈ నెల 28వ తేదిన సంబంధిత పోలీసు అధికారులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. అందులో భాగంగా సెప్టెంబర్ 30వ తేదిన సోమవారం సంబంధిత గన్‌మెన్లను విధుల్లో చేరినట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ గన్‌మెన్‌ల ఉపసంహరణ వ్యవహారంలో జిల్లా పోలీసు ఉన్నతాధికారులు నేరుగా ర ంగంలో దిగి ఫోన్ ద్వారా ఎమ్మెల్యేతో మాట్లాడినట్లు తెలుస్తోంది. ఇందుకు ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారా.. లేదా అన్నది తెలియటం లేదు. హైదరాబాద్ నుంచి తన గన్‌మెన్లను వెక్కి పంపాను ఇప్పుడు అవసరం లేదు రెండు రోజుల్లో అనంతపురం వస్తాను అప్పుడు మాట్లాడుతాను అంటూ ఎమ్మెల్యే దగ్గుపాటి జిల్లా పోలీసు అధికారులతో న్నట్లు తెలియవచ్చింది. ఈ పరిస్థితుల్లో ఎమ్మెల్యే గన్‌మెన్ల ఉపసంహరణ వ్యవహారం పూర్తిగా సమసిపోలేదని అర్థమవుతోంది. ఎమ్మెల్యే దగ్గుపాటికి, వైసిపి నేత మహానందిరెడ్డికి గతంలో ఉన్న వర్గ విబేధ్యాలు పరిశీలిద్దాం.. గతంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు 2015లో రాప్తాడు మండల కాంగ్రెస్ నేత ప్రసాద్‌రెడ్డి దారుణ హత్యకు గురయ్యారు. ఆ కేసులో ప్రధాన సాక్షిగా ఉన్న ప్రసాద్‌రెడ్డి సోదరుడు మహానందరెడ్డికి అప్పట్లోనే ముఠా కక్షలను దృష్టిలో ఉంచుకుని పోలీసు అధికారులు కేటాయించినట్లు తెలిసింది. ఆ తర్వాత వైసీపీ ప్రభుత్వంలో కూడా మహానందరెడ్డికి గన్‌మెన్లు కొనసాగుతూ వచ్చారు. ప్రసాద్‌రెడ్డి హత్య కేసులో దగ్గుపాటి ప్రసాద్(ప్రస్తుత ఎమ్మెల్యే) ముద్దాయిగా ఉన్నారు. ఈ సంఘటన జరిగినప్పుడు ఎఫ్‌ఐఆర్‌లో కూడా దగ్గుపాటి ప్రసాద్ పేరును పోలీస్ అధికారులు చేర్చారు. ఆ తర్వాత టిడిపి హయాంలోనే కేసు విచారణలో భాగంగా దగ్గుపాటి ప్రసాద్‌తోపాటు సాంబశివారెడ్డి, హోటల్ ఆదెప్ప, అప్పటి ఆర్ఐ దివాకర్, అప్పటి రాప ఆతడు తహాశీల్దారు హరి



పేర్లను ఆ కేసు చార్జి షీట్ నుంచి తొలగించారు. ఆ తర్వాత కాల క్రమంలో మొబైల్ కోర్టులో మహానందరెడ్డి పిటీషన్ వేసినట్లు, ఆ పిటీషన్‌లో చార్జి సీట్‌లో తొలగించిన వారిని మళ్లీ ఆ కేసులో చేర్చి తగు చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిసింది. ఆ తర్వాత కోర్టులో విచారణ జరిగి చార్జ్ సీట్‌లో తొలగించిన వారి పేర్లను మ ళ్లీ చేర్చి విచారణ చేయాలని 2023లో మొబైల్ కోర్టు ఆదేశించినట్లు తెలియవచ్చింది. ఈ విషయంలో దగ్గుపాటి ప్రసాద్ తదితరులు హైకోర్టులో పిటీషన్ వేయగా విచారంలో నీ నిర్ధోషిత్వాన్ని నిరూపించుకోవాలని సూచించినట్లు తెలియవచ్చింది.

ఈ కేసు ఇంకా హైకోర్టులో విచారణలో ఉన్నట్లు తెలిసింది. ఇదిలా ఉ ండగా వైసీపీ నేత మ హానందరెడ్డి తనకు గన్‌మెన్లను కేటాయించే విషయంలో కోర్టును ఆశ్రయించగా విట్‌నెస్ ప్రొటెక్షన్ స్కిన్ కింద గన్‌మెన్ ఇచ్చేందుకు సంబంధిత

అధికారులను సంప్రదించాలని ఆదేశించినట్లు తెలిసింది.
అందులో భాగంగా జిల్లా జడ్జి అధ్యక్షులుగా, సభ్యులుగా జిల్లా ఎస్పీతోపాటు మరో సభ్యుడు రామ్‌నాయక్ సభ్యులుగా గల కమిటీ దృష్టికి తీసుకొచ్చారు.

# లడ్డూ విచారణ సీబీఐకి అప్పగించాలి: రోజా

**నగరి, సెప్టెంబరు 30 ప్రభాతవార్త:** సుప్రీం కోర్టు సిట్టింగ్ జడ్జి పర్యవేక్షణలో సీబీఐకి తిరుమల లడ్డూల కేసు అప్పగించాలని అప్పుడే చంద్రబాబు పవిత్రమైన తిరుమల లడ్డూలపై చెప్పిన అబద్ధాలు బయటపడుతుందని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రోజా అన్నారు. సోమవారం తమిళనాడులోని దక్షిణ తిరుమల అళగర్‌కోవిల్ వద్ద మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ చంద్రబాబు తన స్వలాభం కోసం పవిత్రమైన తిరుపతి లడ్డూపై నింద వేసి శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీశారన్నారు. సుప్రీం కోర్టు ఈ కేసును స్వీకరించిన మళ్లీ శ్రీవారి భక్తుల మనోభావాలు పునరుద్ధరించాలని మొదటి నుంచి తాము సుప్రీం కోర్టును కోరుతూనే ఉన్నామన్నారు. ప్రస్తుతం సుప్రీం కోర్టు విచారణను స్వీకరించిందని విచారణ సక్రమంగా జరిగితే చంద్రబాబు అండ్ కో అబద్ధాలు బయటకు వస్తుందన్నారు. ముఖ్యమంత్రి హోదాలో ఉన్న చంద్రబాబు తప్పు జరిగిందా లేదా అని కూడా ఆలోచించకుండా జగన్‌ని టార్గెట్ చేయాలి, మత వివాదంలో ఆయనను హిందువులకు ఆయనను దూరం చేయాలనే దురుద్దేశంతోనే శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినే ప్రకటన చేసేశారన్నారు. ఉన్నత స్థాయి విచారణ జరిగితే తాను చెప్పిన అబద్ధం బయట పడుతుందనే హడావిడిగాసిట్ చేశారన్నారు. తన గుప్పిట్లోని సిట్ ఆయన ఇచ్చిన జడ్జిమెంట్ ఇచ్చిన మేరకే వ్యవహరిస్తుంది కానీ అబద్ధాలు బయటపెట్టి, నిజాలు ఎలా బయట పెడుతుందన్నారు. వారికన్నా పెద్ద అధికారి



టీటీడీ ఈవో చంద్రబాబు స్టేట్ మెంట్‌కు ముందు ఒకలా, స్టేట్‌మెంట్ తరువాత ఒకలా మాట్లాడడమే ఇందుకు నిదర్శనమన్నారు. చంద్రబాబు వేసిన సిట్ ఆయన చెప్పే సిట్ అండ్ స్టాండ్‌కు తప్ప దేవినిక పనికిరాదన్నారు. ఈకేసును సీబీఐకి అప్పగించి సిట్టింగ్ జడ్జి పర్యవేక్షణలో విచారణ జరిపితే మతకల్లోలాలు సృష్టించాలనుకున్న చంద్రబాబు అండ్‌కోకు బుద్ధి చెప్పడం జరుగుతుంది. విచారణ జరిగి నిజాలు తేలితేనే శ్రీవారి భక్తులకు లడ్డూలపై ఉన్న అనుమానం తీరుతుందన్నారు.

నేడు పలువురు లడ్డూ తినకుండా పలువురు వెళ్లిపోతుంటే తిరుపతి అమ్మాయిగా తనకు చాలా బాధ వేస్తుందన్నారు. తప్పు చేసిన ప్రతి ఒక్కరికి శిక్ష పడాలని దక్షిణ తిరుమలగా పిలిచే ఆళగర్ కోయిల్‌లో భగవంతుని ప్రార్థించడం జరిగిందన్నారు.

# కాలుష్య కారక కంపెనీలను ప్రోత్సహించం..!

**- గుమ్మళ్ళదొడ్డి అస్సాగో కంపెనీని పరిశీలించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, సెప్టెంబర్ 30, ప్రభాతవార్త:** కాలుష్య కారక కంపెనీలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించబోమని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం గుమ్మళ్ళదొడ్డిలో నిర్మించిన అస్సాగో కంపెనీని స్థానిక గ్రామస్థులతో కలిసి సోమవారం సాయంత్రం ఆయన సందర్శించారు. ధ్వని, వాయు, నీటి కాలుష్యాలతో సమీప గ్రామ ప్రజలు కంపెనీ ముందు ధర్నా నిర్వహించిన నేపథ్యంలో ప్రజలు, యాజమాన్యం పిలుపు మేరకు ఇథనాయిల్ కంపెనీని సందర్శించడం జరిగిందన్నారు. ఫ్యాక్టరీని ప్రారంభించినప్పుడే సాంకేతిక సమస్యల వల్ల గ్రామస్థులు ఇబ్బందులు పడకుండా జాగ్రత్తలు తీసుకుంటే బావుండునని ఆయన తెలిపారు. రాష్ట్రంలో నూతన ఫ్యాక్టరీల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడంతో పాటుగా, ఫ్యాక్టరీల వల్ల సమీప గ్రామ ప్రజలు ఇబ్బందులు పడకుండా చూడాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. రోజుల వ్యవధిలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా యాజమాన్యం జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

# డిజిటల్ పంటల సర్వేకు వ్యవసాయ విస్తరణ అధికారుల సహాయనిరాకరణ

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే డిజిటల్ క్రాప్ సర్వేకు సంబంధించి వ్యవసాయ విస్తరణ అధికారులు సహాయ నిరాకరణకు సిద్ధమయ్యారు. సర్వే కోసం వ్యవసాయ శాఖ ఒత్తిడి చేస్తున్న నేపథ్యంలో ఆందోళనలు నిర్వహించాలని నిర్ణయించారు. డిజిటల్ క్రాప్ సర్వే చేసేందుకు విస్తరణ అధికారులకు శిక్షణ ఇచ్చింది. సెప్టెంబరు 24 నుండి డిజిటల్ సర్వే నిర్వహించాలని వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులు ఆదేశించారు. అయితే ఇప్పటికే తమతో 49 రకాల పనులు చేయిస్తున్నారని వ్యవసాయ విస్తరణాధికారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అపలే పని వత్తిడితో సతమతమవుతుండగా, ఇప్పుడు క్రాప్ సర్వే బాధ్యతలను కూడా తమకు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తున్నారు. అదనంగా స్టాఫ్‌ను నియమిస్తేనే సర్వే చేయగలమని, లేదంటే సాధ్యం కాదని తేల్చిచెబుతున్నారు. ఈ విషయమై ఇటీవల కలెక్టర్లు, డీఏవోలకు విస్తరణాధికారులు వినతిపత్రాలు కూడా సమర్పించారు. మరో పక్క సర్వే చేయాల్సిందేనని ఇందుకు డీసీఎస్ యాప్‌ను ఇన్‌స్టార్ చేసుకోవాలని విస్తరణ అధికారులకు ఉన్నతాధికారులు ఆదేశించారు. అయితే సర్వే చేయడం సాధ్యం కాదని చెబుతూ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకోకపోవడంతో వారు విధులకు హాజరైనా సెప్టెంబరు 27, 28 తేదీల్లో వ్యవసాయ విస్తరణ అధికారులందరికీ ఆబ్సెంట్ వేశారని మండిపడుతున్నారు.

# వాతావరణ మార్పులతో తెగుళ్ల బారిన పత్తి

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** వాతావరణంలో ఏర్పడిన మార్పులు రాష్ట్రంలోని వానాకాలం పంటలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతున్నాయి. ఇటీవల కురిసిన వర్షాలు, తాజాగా పెరిగిన ఉష్ణోగ్రతల నేపద్యంలో పత్తి చేలకు రసం పీల్చే పురుగులు, పచ్చ, తెల్ల దోమ, నల్లితో ఆకుముడత, పండాకు, ఎండాకు వంటి లపు తెగుళ్ల విజృంభిస్తున్నాయి. పత్తి పూత, పిందె రాలిపోతుం డడటంతో పాటు, కాయలు నల్లబారుతున్నాయి. చేతికొచ్చిన పత్తి వర్షాలు, ఎండలకు నాణ్యత పడిపోవడంతో పాటు, వేరుకుళ్లుతో దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతోంది. ప్రధానంగా నల్లమట్టి భూముల్లో వీటి ప్రభావం అధికంగా ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎన్ని మందులు పిచికారీ చేసినా ఫలితం లేకుండా పోతోందనని వాపోతున్నారు. ఇప్పటికే ఎకరానికి 30 నుండి 40 వేల రూపాయలు పెట్టుబడి పెట్టామని, వాతావరణంలో మార్పులతో దిగుబడి తగ్గిపోయి, నష్టపోతున్నట్లు పలువురు రైతులు కన్నీటి పర్యాంతమవుతున్నారు. కాగా రాష్ట్రంలో పత్తి సాగు పడిపోయింది. వ్యవసాయ శాఖ నిర్దేశించిన లక్ష్యం కాదు కదా, కనీసం సాధారణ విస్తీర్ణం కంటే కూడా భారీగా పడిపోయింది. ఈ వానాకాలం సీజనులో రాష్ట్ర వ్యాప్తంగా 60 లక్షల ఎకరాలకు పైగా పత్తి సాగు చేయాలని వ్యవసాయ శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. రాష్ట్రంలో పత్తి సాధారణ విస్తీర్ణం 50.48 లక్షల ఎకరాలు కాగా, దీని కంటే మించి 60 లక్షల ఎకరాలకు పైగా సాగు చేయాలని నిర్దేశించారు.

# ముందు హైడ్రా ఆఫీస్‌ను కూల్చండి

**మాజీమంత్రి కెటిఆర్ సంచలన డిమాండ్**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 30:** కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను గాలికి వదిలేసిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు విమర్శలు చేశారు. నెలలు గడుస్తున్నా ఇచ్చిన ఆరు గ్యారంటీల ఊసేలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ గతంలో 60 ఏళ్ల రాష్ట్రాన్ని పాలించిన కాంగ్రెస్ నేతలకు చెరువులకు హద్దులు గుర్తించాలన్న సోయి ఎందుకు రాలేదని మండిపడ్డారు. ఎఫ్‌టిఎల్ నిర్మాణాలకు అనుమతి ఇచ్చిన అధికారులపై ఎందుకు చర్యలు తీసుకోలేదని అడిగారు. అసలు ఈ ప్రభుత్వానికి ఏమైనా ప్రాధాన్యతలు ఉన్నాయా? అని




ప్రశ్నించారు. కేవలం మూసీపైనే రూ.1.50 లక్షల కోట్లు కేటాయిస్తారా? అని సీరియస్ అయ్యారు. హైడ్రా కార్యాలయం కూడా ఎఫ్‌టిఎల్‌లోనే ఉందని, కూల్చాల్సి వస్తే ముందుగా హైడ్రా కార్యాలయాన్నే కూల్చాలని కీలక డిమాండ్ లేవనెత్తారు. అంతేకాదు, ఎఫ్‌టిఎల్‌లో నిర్మించిన బుద్ధ భవన్‌ను కూడా కూల్చాలని అన్నారు. ఇవే కాదు... జిహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం, రాష్ట్ర సచివాలయం కూడా ఎఫ్‌టిఎల్‌లో పరిధిలోనే ఉన్నాయని అన్నారు. అసలు మూసీ సుందరీకరణతో రాష్ట్రానికి ఎంత ఆదాయం తిరిగి వస్తుందని అడిగారు. ఎవరి కమీషన్ల కోసం మూసీ సుందరీకరణ అంటు న్నారని మండిపడ్డారు. రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేస్తే... ఎన్ని ఎకరాలకు నీరు వస్తుందని అన్నారు. అసలు ఇచ్చిన హామీల సంగతి ఏంటని ప్రశ్నించారు. రూ. 4వేల పింఛను ఎందుకు ఇవ్వడం లేదు,ఇందిరమ్మ ఇళ్లు ఎందుకు ఇవ్వడం లేదని అడిగారు. ప్రజలు తిరగబడితే మంత్రులు గ్రామాల్లో తిరగడం సాధ్యం అవుతుందా? అని అన్నారు.

# తెలంగాణను కాపాడండి.. నిరంకుశ పాలనకు బుల్డోజర్ ప్రతీక

**హైకోర్టు చేసిన వ్యాఖ్యలే నిదర్శనం: రాహుల్‌గాంధీకి హరీశ్‌రావు లేఖ**


**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, సెప్టెంబరు 30:** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి మాజీ మంత్రి హరీశ్‌రావు బహిరంగ లేఖ రాశారు. తెలంగాణలో అధికార దుర్వినియోగంతో దుర్మార్గ, దుష్ట పాలన నడుస్తుందని లేఖలో పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం మానవత్వాన్ని, న్యాయాన్ని బుల్డోజర్ కింద తొక్కి అణచివేస్తూ, రాజ్యాంగ విరుద్ధ చర్యలకు పాల్పడుతున్నదని సూచించారు. మూసీ రివర్ ఫ్రంట్,హైడ్రా ప్రాజెక్టుల విషయంలో హైకోర్టు చేసిన వ్యాఖ్యలే దీనికి నిదర్శనమని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న నిరంకుశ పాలనకు బుల్డోజర్ ప్రతీకగా మారిందని అన్నారు. హైడ్రా,మూసీ రివర్ ఫ్రంటన ప్రాజెక్టుల పేరుతో పేద,మధ్య తరగతి కుటుంబాలను రోడ్డున పడేస్తున్నారని అన్నారు. ఏళ్లుగా అన్ని చట్టపరమైన పత్రాలతో నివసిస్తున్న వారి ఇళ్లను టార్గెట్ చేస్తూ భయభ్రాంతులకు గురి చేస్తూ బుల్‌డోజర్ పాలన నడుపుతున్నారని పేర్కొన్నారు. బుల్డోజర్ విధానం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ క్రూరత్వానికి ప్రతిరూపంగా మారిందని, అడుగడుగునా చట్టాలను తుంగలో తొక్కుతూ సహజ న్యాయ సూత్రాలను కాంగ్రెస్ కాలరాస్తోందన్నారు. వంద ఏళ్ల నుంచి బుల్డోజర్లు ఇళ్లను,కార్యాలయాలను, రహదారులను,ఇతర నిర్మాణాలను నిర్మించడానికి ఉపయోగించారని, కానీ ఇప్పుడు జాతీయ పార్టీలైన బిజెపి,కాంగ్రెస్‌లు నిర్మాణాలను కూల్చేందుకు ఉపయోగించడం దుర్మార్గమన్నారు. యుపీ,ఢిల్లీ, మధ్యప్రదేశ్, గుజరాత్, అసోం, మహారాష్ట్ర రాష్ట్రాల్లో పేదలు,మధ్య తరగతిపై బిజెపి బుల్డోజర్లను ఎలా ఉపయోగించిందో, కాంగ్రెస్ కూడా తెలంగాణలో అదే విధంగా ఉపయోగిస్తుందని పేర్కొన్నారు. ఈ విషయంలో బిజెపి దారిలోనే కాంగ్రెస్ నడుస్తున్నదని, తెలంగాణ రాష్ట్రంలో ఖూనీ అవుతున్న ప్రజాస్వామ్యాన్ని కాపాడదాలని మిమ్మల్ని ఈ లేఖ ద్వారా కోరుతున్నానని రాహుల్‌గాంధీకి రాసిన లేఖలో హరీశ్‌రావు పేర్కొన్నారు.

# ఆరోగ్య భద్రత కార్డుపై అడ్మిట్‌కు నిరాకరించిన ఆస్పత్రి సిబ్బంది

**పోలీసు అధికారి మృతి..**

**హైదరాబాద్‌లో చాలా ఆసుపత్రుల్లో ఆరోగ్య భద్రతకార్డుపై సేవలు నిలిపివేత**

**హైదరాబాద్ (పంజగుట్ట), సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** యూసుఫ్‌గూడ ఒకటవ బెటాలియన్‌లో పోలీసు అధికారి జనార్ధన్ శ్వాససమస్యతో సోమాజీగూడ లోని ఓ ప్రముఖ కార్పొరేట్ ఆసుపత్రికి తీసుకు వెళ్ళారు. ఎమర్జెన్సీ డాక్టర్లు వెంటనే స్పందించి చికిత్స ప్రారంభించారు.30 నిమిషాల తర్వాత డాక్టర్లు మమ్మల్ని కౌన్సిలింగ్ రూమ్‌లోకి పిలిపించి పేషెంట్‌ను అడ్మిట్‌చేసి ట్రీట్‌మెంట్ చేయవలసి ఉంది మీకేమైనా ఇన్సూరెన్స్ ఉందా అని అడిగారు. వెంటనే అతను ఎఆర్‌ఎస్‌ఐగా పనిచేస్తున్నారు, ఆరోగ్య భద్రత వర్తిస్తుందని కుటుంబసభ్యులు తెలియజేశారు.అయితే డాక్టర్లు వెంటనే ఒక్కక్షణం కూడా ఆలోచించకుండా ఇక్కడ రూమ్స్ అందుబాటులో లేవు అని చెప్పారు.అయినా పేషెంట్ ఇపుడు స్టేబుల్‌గానే ఉన్నారు అని మాటమార్చిమీరు వెంటనే ఎమర్జెన్సీ నుండి తీసుకెళ్ళమని చెప్పారు.అక్కడ నుండి మరో ఆసుపత్రికి తరలిసునతండగా మార్గమధ్యంలో మరణించారు. హెల్త్ కార్డు ఉన్నా తమకు గుర్తింపు లేకుండా పోయిందని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పోలీసు ఆరోగ్య భద్రత కార్డుపై చాలా ఆసుపత్రులలలో సేవలు నిలిపివేయడం జరిగింది.నెలనెలా ఆరోగ్య భద్రత అమౌంట్ కట్ అవుతున్నా మెజారిటీ ఆసుపత్రులు సేవలు నిలిపివేశాయని పలువురు పోలీసు సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



ధర్నా సందర్భంగా నినాదాలు చేస్తున్న బిసి సంక్షేమ సంఘం

# ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలి

**పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్‌షిప్ పెంచాలి**

**బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య**

**హైదరాబాద్ (ధర్నాచౌక్), సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** కాలేజీ కోర్సులు చదువుతున్న విద్యార్థుల ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలు 4 వేల ఐదు వందల కోట్లు తక్షణమే చెల్లించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఇందిరాపార్కు వద్ద తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు వేముల రామకృష్ణ అధ్యక్షతన విద్యార్థులకు న్యాయం చేయాలని కోరుతూ పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాకు ముఖ్య అతిధిగా హాజరై కృష్ణయ్య మాట్లాడుతూ ఫీజురియింబర్స్‌మెంట్ చెల్లించకపోవటంతో కాలేజీ యాజమాన్యాలు సర్టిఫికెట్లు ఇవ్వటంలేదని, దీనివల్ల విద్యార్థులు ఉన్నత చదువులకు ఇబ్బందులు పడుతూ విద్యకు దూరం అవుతున్నారన్నారు.

# హైడ్రాపై రాజకీయ కుట్ర కాంగ్రెస్ నేత బండి సుధాకర్ యాదవ్

**హైదరాబాద్, సెప్టెంబరు 30, ప్రభాతవార్త:** రాజకీయ కుట్రలో భాగంగానే హైడ్రాపై బిఆర్ఎస్,బిజెపి నాయకులు తప్పుడు ప్రచారం చేస్తూ పేదల ప్రజల పట్ల వారికే సానుభూతి ఉన్నట్లు హరీశ్‌రావు,ఈటెల రాజేందర్ నటిస్తున్నారని కాంగ్రెస్ సీనియర్ నేత బండి సుధాకర్ యాదవ్ ఒక పత్రికా ప్రకటనలో విమర్శించారు. చెరువులు, ఎఫ్ టి ఎల్ ,బఫర్ జోన్‌లో అక్రమ నిర్మాణాలు నాలాలు మూసీ ప్రక్షాళనపై బిఆర్ఎస్ బిజెపి వైఖరేంటో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు. ఎఫ్‌టిఎల్ బఫర్‌జోన్లలో ఎటువంటి నిర్మాణాలు చేపట్టవద్దని గతంలోనే సర్వోన్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు తీర్పులు చెప్పాయని తెలిపారు. దీనిపై ఎవరు మాట్లాడినా కోర్టు ధిక్కారం కిందకు వస్తుందని సుమోటోగా కేసు నమోదు చేయాలని కోరారు. ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్‌లో జివో ఎంఎస్ నెంబర్ 168 ఎలాంటి నిర్మాణాలు చేయవద్దని ఉందని ఆయన వివరించారు.హైదరాబాద్‌ను కాలుష్య కోరల నుంచి విడిపించేందుకు అందరం ముఖ్యమంత్రికి బాసటగా నిలవాలని కోరారు. మూసి రివర్‌లో ఇళ్ళు కోల్పోయిన వారికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ళఇస్తారని తెలిపారు.



## మహిళల టి20 ప్రపంచకప్ వార్మప్‌లో
# భారత్ ఘన విజయం

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) మహిళల టీ20 ప్రపంచకప్ తొలి వార్మప్ మ్యాచ్‌లో భారత్ విజయం సాధించింది. ఈమ్యాచ్‌లో భారత్ అమ్మాయిల జట్టు 20పరుగుల తేడాతో వెస్టిండీస్ మహిళల జట్టుపై గెలిచింది. మొదట బ్యాటింగ్ చేసిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్లు నష్టానికి 141 పరుగులు చేసింది. జెమీమా రోడ్రిగ్స్ 40 బంతుల్లో 52 పరుగులు, 5 ఫోర్లుతో అర్థశతకంతో ఆకట్టుకోగా,యస్తిక భాటియా 24 పరుగులు, ఒకఫోర్, ఒకసిక్సర్‌తో ఫర్యాలేదనిపించింది. ఇక వెస్టిండీస్ బౌలర్లలో హేలీ మాథ్యూస్ 4 వికెట్లు పడగొట్టింది. అనంతరం లక్ష్య ఛేదనలో వెస్టిండీస్ 20 ఓవర్లలో 8 వికెట్లు కోల్పోయి 121 పరుగులు చేసింది. ఇక ఈ నెల 3 నుండి మహిళల ప్రపంచ కప్ ప్రధాన టోర్నీ ప్రారంభం కానుంది.

# దక్షిణాఫ్రికాపై ఐర్లాండ్ సంచలన విజయం

**ఢిల్లీ:** క్రికెట్ పసికూన ఐర్లాండ్ చేతుల్లోనూ దక్షిణాఫ్రికా ఓటమి పాలైంది. రెండు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో భాగంగా అబుదాబీ వేదికగా జరిగిన రెండో టీ20లో దక్షిణాఫ్రికా ఐర్లాండ్ సంచలన విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో గెలుపుతో ఐర్లాండ్ రెండు మ్యాచ్ సిరీస్‌ను 1-1తో సమం చేసుకుంది. టీ20ల్లో ఐర్లాండ్‌కు దక్షిణాఫ్రికాపై ఇదే తొలి విజయం. ఈ మ్యాచ్‌లో ఐర్లాండ్ 10 పరుగుల తేడాతో గెలుపొందింది. అదైర్ బ్రదర్స్ బ్యాట్‌తో, బంతితో చెలరేగి ఐర్లాండ్‌కు చిరస్మరణీయ విజయాన్ని అందించారు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ఐర్లాండ్ రాస్ అదైర్ మెరుపు శతకంతో 58 బంతుల్లో 100 పరుగులు, 5 ఫోర్లు, 9 సిక్సర్లు కొట్టి విరుచుకుపడటంతో నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 195 పురుగులు చేసింది. ఐర్లాండ్ ఇన్నింగ్స్‌లో పాల్ స్టిర్లింగ్ 31 బంతుల్లో 52 పరుగులు చేసి హాఫ్ సెంచరీతో రాణించాడు. దక్షిణాఫ్రికా బౌలర్లలో వియాన్ ముల్డర్ 2 వికెట్లు, ఎంగిడి, విలియమ్సన, క్రుగెర్ తలో వికెట్ పడగొట్టారు. ఇక 196 పరుగుల లక్ష్యాన్ని ఛేదించేందుకు బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా బ్యాటర్ మార్క్ అదైర్ (4-0-31-4), గ్రహం హ్యూమ్ (4-0-23-3) ధాటికి నిర్ణీత ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 185 పరుగులు మాత్రమే చేయగలిగింది. కాగా పరిమిత ఓవర్ల క్రికెట్‌లో దక్షిణాఫ్రికా ఇటీవల కాలంలో ఘోర ప్రదర్శనలు చేస్తుంది.

## జూనియర్ వరల్డ్ ఛాంపియన్‌షిప్.. స్వర్ణాలతో మెరిసిన భారత్ షూటర్లు



**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్స్ ఫెడరేషన్ (ఐఎస్ఎస్ఎఫ్) ఆధ్వర్యంలో జూనియర్‌వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో భారత్ షూటర్లు, ముఖ్యంగా అమ్మాయిలు అదరగొట్టారు. ఈవరల్డ్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో స్వర్ణాలతో మెరిశారు. లిమా వేదికగా జరుగుతున్న జూ.వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో పురుషుల, మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ టీమ్ ఈవెంట్స్‌లో స్వర్ణపతకాలను గెలుచుకున్నారు. మహిళలవిభాగంలో కనిష్క, లక్షిత, అంజలి 1,708 పాయింట్లతో బంగారు పతకాన్ని కైవసరం చేసుకున్నారు. అజర్‌బైజాన్, ఉక్రెయిన్ వరుసగా రెండు, మూడు స్థానాల్లో నిలిచి రజతం, కాంస్య పతకాలను దక్కించుకున్నారు. అలాగే మహిళల వ్యక్తిగత ఈవెంట్‌లో కనిష్క కాంస్యం సాధించింది. ఇక పురుషుల వ్యక్తిగత 10 మీటర్ల ఎయిర్ పిస్టర్ ఫైనల్ చేరిన ఉమేశ్, ప్రధ్యుమ్న 6,8 స్థానాల్లో నిలిచారు. కాగా ఈ వరల్డ్ ఛాంపియన్‌షిప్ పురుషుల విభాగంలో ఉమేశ్, ప్రధ్యుమ్న సింగ్, ముఖేశ్‌తో కూడిన భారత్ త్రయం 1,726 పాయింట్లు సాధించి స్వర్ణాన్ని ముద్దాడింది. ఇటలీకి రజతం దక్కగా, రొమానియా షూటర్లుకు కాంస్యం లభించింది.

## ఛాంపియన్స్ ట్రోఫీ హిస్టరీలో..
# అత్యధిక సిక్సర్లు బాదిన హీరోలు

### టాప్ 3లో భారత్ నుండి ఒక్కరికే ఛాన్స్



**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) ఛాంపియన్స్ ట్రోఫీ అంటేనే క్రికెట్ అభిమానులకు అదో పెద్ద పండగా. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ మొదటి ఎడిఇషన్ 1998లో బంగ్లాదేశ్‌లో జరిగింది. అప్పటినుండి ఛాంపియన్స్ ట్రోఫీ 8 ఎడిషన్లు జరిగాయి. ఛాంపియన్స్ ట్రోఫీ-2025 రాబోయే 9వ ఎడిషన్‌కు ఈ సారి పాకిస్థాన్ ఆతిధ్యం ఇస్తోంది. ఈ ఛాంపియన్స్ టోర్నీలో వరకూ చాలా మంది బ్యాట్స్‌మెన్స్ విధ్వంసం సృష్టించి బౌలర్లను బెంబేలెత్తించారు.

పలువురు బ్యాటర్లు సిక్సుల మీద సిక్కులు కొట్టి రాణించి ప్రత్యర్థులను ముప్పుతిప్పలు పెట్టి చిత్తు చేశారు. ఈ నేపధ్యంలో ఇప్పటి వరకూ జరిగిన ఛాంపియన్స్ ట్రోఫీ చరిత్రలో అత్యధిక సిక్సర్లు కొట్టిన బ్యాట్స్‌మెన్లు టాప్-3లో టీమిండియాకు చెందిన ఒక స్టార్ ప్లేయర్‌కు కూడా చోటు దక్కింది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక స్సిక్సర్లు కొట్టిన బ్యాట్స్‌మన్స్ టాప్-3లో అగ్ర స్థానంలో టీమిండియాకు చెందిన స్టార్ ప్లేయర్, భారత్ మాజీ కెప్టెన్ సౌరవ్ గంగూలీ నిలిచాడు. ఈ టోర్నమెంట్‌లో ఈ మాజీ కెప్టెన్ 17 సిక్సర్లు కొట్టాడు. గంగూలీ తొలిసారిగా 1998లో ఛాంపియన్స్ ట్రోఫీ అడగా, మళ్లీ చివరి సారిగా 2004లో పాల్గొన్నాడు. అతడు ఛాంపియన్స్ ట్రోఫీలో మొత్తం 13 మ్యాచ్‌లు ఆడాడు. 73.88 సగటుతో 655 పరుగులు చేశాడు. ఈ సమయంలో సౌరవ్ మూడు సెంచరీలు, హాఫ్ సెంచరీలు చేశాడు. టోర్నమెంట్‌లో అతడి అత్యధిక స్కోరు 141 పరుగులు. ఛాంపయన్స ట్రోఫీలో శిఖర్ ధావన్ తర్వాత అత్యధిక పరుగులు చేసిన రెండో బ్యాట్స్‌మెన్ గంగూలీ కావడం విశేషం. ఇక యూనివర్స్ బాస్ అంటే క్రిస్ గేల్ నిలబడి సిక్సర్లు కొట్టడంలో నిపుణుడు. ఛాంపియన్స్ ట్రోఫీలోనూ అతని మ్యాజిక్ కనిపించింది. 2002 నుండి 2013 మధ్య గేల్ ఈ టోర్నమెంట్‌లో 17 మ్యాచ్‌లు ఆడాడు. ఈ సమయంలో అతను 52.73 సగటుతో 791 పరుగులు చేశాడు. ఇందులో 15 సిక్సర్లు ఉన్నాయి. ఈ సీనియర్ ఎడమ చేతి వాటం బ్యాట్స్‌మెన్ ఛాంపియన్స్ ట్రోఫీ టోర్నమెంట్‌లో 3 సెంచరీలు, ఒకక అర్థ సెంచరీని సాధించాడు. అతని అత్యధిక స్కోరు 133 పరుగులు. ఛాంపియన్స్ ట్రోఫీలో అత్యధిక పరుగులు చేసిన వారిలో గేల్ టాప్-3లో 2వ స్థానంలో ఉన్నాడు. అలాగే ఈ జాబితాలో 3వ స్థానంలో ఇయోన్ మోర్గాన్ ఉన్నాడు. ఇంగ్లండ్ మాజీ ప్రపంచ విజేత ఇయాన్ మోర్గాన్ 2009 నుండి 2017 మధ్య కాలంలో జరిగిన ఛాంపియన్స్‌ట్రోఫీలో 13 మ్యాచ్‌లు ఆడాడు. ఈ సమయంలో అతను 43.90 సగటుతో 439 పరుగులు చేశాడు. అందులో అతని బ్యాటన నుండి 14 సిక్సర్లు వచ్చాయి. ఈ ఎడమ చేతి వాటం బ్యాట్స్‌మన్ టోర్నీలో 4 అర్థ సెంచరీలు ఆడాడు.

ఆట



## 147 యేళ్ల ప్రపంచ టెస్ట్‌లో.. టీమిండియా అరుదైన వరల్డ్ రికార్డ్

### ఫాస్టెస్ట్ 50, ఫాస్టెస్ట్ 100 పరుగులు నమోదు

### తొలి ఇన్నింగ్స్‌లో బంగ్లా 233 పరుగులు

**ఢిల్లీ:** కాన్పూర్ వేదికగా బంగ్లాదేశ్‌తో జరుగుతున్న రెండో టెస్టులో భారత్‌టాపార్డర్ బ్యాటర్లు చరిత్ర సృష్టించారు. ఫాస్టెస్ట్ 50, ఫాస్టెస్ట్ 100 పరుగులు నమోదు చేసి పలు రికార్డులు నెలకొల్పారు. ఈ రెండో టెస్టులో బంగ్లాదేశ్ తమ తొలి ఇన్నింగ్స్‌లో 233 పరుగులకు ఆలౌట్ అయింది. రెండు రోజుల విరామం తర్వాత సోమవారం ప్రారంభమైన నాలుగో రోజు ఆటలో భారత్ బౌలర్లు చెలరేగారు. 107/3 ఓవర్ నైట్ స్కోరుతో నాలుగో రోజును ప్రారంభించిన బంగ్లాదేశ్ అదనంగా 126 పరుగులు చేసి తమ తొలి ఇన్నింగ్స్‌ను ముగించింది. భారత్ బౌలర్లలో జస్ప్రీత్ బుమ్రా 3 వికెట్లు పడగొట్టగా, సిరాజ్ 2 వికెట్లు, అశ్విన్ 2 వికెట్లు, ఆకాష్ దీప్ 2 వికెట్లు సాధించారు. అనంతరం మొదటి ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన టీమిండియా దూకుడుగా ఆడుతోంది. ఓపెనర్లు రోహిత్ శర్మ, యశస్వీ జైస్వాల్, గిల్ అద్భుతం చేశారు. 147 ఏళ్ల ప్రపంచ టెస్టు క్రికెట్‌లో అరుదైన రికార్డును క్రియేట్‌చేశారు. ఇన్నింగ్స్ ప్రారంభం నుంచే భారత్ ఓపెనర్లు రోహిత్, జైస్వాల్ ఆకాశమే హద్దుగా చెలరేగిపోయారు. వీరిద్దరి దూకుడు ధాటికి భారత్ స్కోర్ కేవలం 3 ఓవర్లలోనే 50 పరుగుల మార్క్‌ను అందుకుంది. తద్వారా వరల్డ్ రికార్డును టీమిండియా తమ ఖాతాలో వేసుకుంది. టెస్టు క్రికెట్ హిస్టరీలోనే ఫాస్టెస్ట్ ఫిఫ్టీ చేసిన జట్టుగా భారత్ నిలిచింది. ఇంతకు ముందు ఈ రికార్డు ఇంగ్లండ్ పేరిట ఉండేది. ఈ ఏడాది జూలైలో వెస్టిండీస్‌తో జరిగిన టెస్టులో ఇంగ్లండ్ 4.2 ఓవర్లలో 50 పరుగులు చేసి ఈ రికార్డు సాధించింది. తాజా మ్యాచ్‌తో ఇంగ్లండ్ ఆల్‌టైమ్ రికార్డును రోహిత్ సేన బ్రేక్ చేసింది. 16 ఓవర్లు ముగిసే సరికి టీమిండియా 2 వికెట్లు నష్టానికి 138 పరుగులు చేసింది. అయితే జట్టు స్కోరు 50 పరుగులు దాటిన తర్వాత ఓపెనర్ రోహిత్23పరుగులతో ఔటయ్యాడు. అయినప్పటికీ జైస్వాల్ జోరు తగ్గించ లేదు వన్ డౌన్‌లో దిగిన శుభ్‌మన్ గిల్‌తో కలిసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. ఈ క్రమంలోనే జైస్వాల్, గిల్ జోడీ 10.1 ఓవర్లలోనే జట్టు స్కోరు 100 పరుగులు దాటింది. టెస్టుల్లో వేగవంతమైన 100 పరుగులు కూడా ఇదే కావడం విశేషం. క్రీజులో శుభ్‌మన్ గిల్ 37 పరుగులు, రిషబ్ పంత్ 4 పరుగులతో ఉన్నారు. అదేవిధంగా యశస్వీ జైస్వాల్ 51 బంతుల్లో 72 పరుగులు, 12 ఫోర్లు, 2 సిక్స్‌లతో అద్భుతమైన హాఫ్ సెంచరీ చేసి చెలరేగగా, రోహిత్ శర్మ 23 పరుగులు చేశాడు. తొలి ఇన్నింగ్స్‌లో మెరుపు ఓపెనింగ్‌ను మిడిలార్డర్ బ్యాటర్లు సమర్థవంతంగా వినియోగించుకున్నారు. వేగవంతమైన 50, 100, 150 తర్వాత టెస్టుల్లో ఫాస్టెస్ట్ 200 మార్క్ అందుకున్న ఘనత కూడా టీమిండియా తన పేరిట లిఖించుకుంది. ఈ మ్యాచ్‌లో టీమిండియా 24.5 ఓవర్లలో 200 మార్క్‌ను అందుకుంది. దీంతో టెస్టుల్లో అతి తక్కువ ఓవర్లలో ఈ మైలు రాయి అందుకున్న జట్టుగా టీమిండియా రికార్డు సృష్టించింది. ఈ క్రమంలో ఆస్ట్రేలియా, పాకిస్థాన్ రికార్డును బ్రేక్ చేసింది.

# 66% పెరిగిన క్రెడ్ ఆదాయం..

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30:** క్రెడిట్ కార్డు బిల్లు పేమెంట్స్ యాప్ క్రెడ్ ఆదాయం భారీగా పెరిగింది. 2023-24 ఆర్థిక సంవత్సరంలో రూ.2,473 కోట్ల ఆదాయం నమోదు చేసింది. అంతకుముందు యేడాదితో పోలిస్తే 66శాతం వృద్ధి నమోదైంది. మానటైజ్డ్ సభ్యులు పెరగడం, యూజర్‌ను చేర్చుకునే ఖర్చు తగ్గడం ఇందుకు కారణం. అంతేకాదు నిర్వహణ నష్టాలు కూడా రూ.1024 కోట్లతో పోలిస్తే రూ.609 కోట్లకు తగ్గినట్లు కంపెనీ ఓ ప్రకటనలో తెలిపింది. గతేడాదితో పోలిస్తే మానటైజ్డ్ మెంబర్ల సంఖ్య 58 శాతం మేర పెరిగిందని సంస్థ వ్యవస్థాపకుఉ కునాల్ షా పేర్కొన్నారు. యూజర్‌ను చేర్చుకునే ఖర్చు సైతం 40శాతం మేర తగ్గిందని తెలిపారు. తమ ప్లాట్‌ఫామ్ వినియోగించే చేసే పేమెంట్ల విలువ కూడా 55శాతం మేర పెరిగిందని, ఒక్క యేడాది రూ.6.87 లక్షల కోట్ల విలువైన చెల్లింపులు జరిగాయని చెప్పారు. క్రెడిట్ కార్డు బిల్లు చెల్లింపులో పాటు యుపిఐ చెల్లింపులు, క్రెడ్ పే ద్వారా చేసే ఆన్‌లైన్ చెల్లింపుల సదుపాయం వల్ల మొత్తం చెల్లింపుల సంఖ్య 254 శాతం పెరిగిందని కునాల్ చెప్పారు. వెహికల్ మేనేజ్ మెంట్ ఫీచర్‌తో గతేడాది తీసుకొచ్చిన క్రెడ్ గ్యారేజ్‌ను 6.5 మిలియన్ వాహనదారులు వినియోగిస్తున్నారని తెలిపారు. క్రెడ్ నుంచి త్వరలో మరిన్ని కొత్త ఉత్పత్తులు కూడా రాబోతున్నాయని పేర్కొన్నారు.



# మూడు లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

**ముంబై, సెప్టెంబర్ 30:** దేశీయ స్టాక్ మార్కెట్ల సూచీలు భారీ నష్టాల్లో ముగిసాయి. గరిష్టాల వద్ద ఇన్వెస్టర్ల లాభాల స్వీకరణకు దిగడం, విదేశీ ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను వెనక్కి తీసుకోవడం వంటి కారణాలతో సూచీలు భారీగా పతనమయ్యాయి. ముఖ్యంగా రిలయన్స్ ఇండస్ట్రీస్, ఐసిఐసిఐబ్యాంకు, హెచ్‌డిఎఫ్‌సి, యాక్సిస్ బ్యాంకు షేర్లలో అమ్మకాల ఒత్తిడి సూచీలను పడేశాయి. సెన్సెక్స్ 1200 పాయింట్లకు పైగా నష్టపోగా, నిఫ్టీ 26వేల మార్కును కోల్పోయి 25,800 స్థాయికి చేరింది. ఇన్వెస్టర్ల సంపద దాదాపు రూ.3.5 లక్షల కోట్లు ఆవిరైంది. బిఎస్ఇలో నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.474.4 లక్షల కోట్లకు చేరింది. చివరికి సెన్సెక్స్ 1272 పాయింట్ల నష్టంతో 84,299.78 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 368 పాయింట్లు నష్టపోయి 25,810.85 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ 10 పైసలు పడిపోయి రూ.83.80కి చేరింది. జెఎస్‌డబ్ల్యూ స్టీల్, ఎన్‌టిపిసి, టాటా స్టీల్, టైటాన్ కంపెనీ, ఏసియన్ పెయింట్స్ వంటి షేర్లు మాత్రమే లాభపడ్డాయి. రిలయన్స్ ఇండస్ట్రీస్, యాక్సిస్ బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, నెస్లే ఇండియా, టెక్ మహీంద్రా వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ ధర 71.64 డాలర్ల వద్ద ట్రేడవగా, బంగారం ఔన్సు 2669 డాలర్ల వద్ద కొనసాగింది. వృద్ధికి ఊతం ఇచ్చేలా చైనా ప్రభుత్వం ఇటీవల చేపట్టిన కొన్నిచర్యలు విదేశీ ఇన్వెస్టర్లు అటుగా దృష్టిసారించినట్లు మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలోనే షాంఘై, హాంకాంగ్ మార్కెట్లు సోమవారం రాణించాయి. ఇది మన మార్కెట్లకు నెగిటివ్‌గా మారింది. పశ్చిమాసియాలో నెలకొన్న భౌగోళిక ఉద్రికత్త పరిస్థితులు కూడా ఇన్వెస్టర్లను కలవరపాటుకు గురి చేస్తున్నాయి. లెబనాన్‌పై ఇజ్రాయెల్ విరుచుకుపడుతుండడం ఇందుకు కారణం. ఫెడ్ వడ్డీ రేట్ల కోత ప్రకటన తర్వాత దూసుకెళ్లిన మార్కెట్లకు గరిష్టాల వద్ద ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు దిగడం కూడా మరో కారణంగా మార్కెట్ అనలిస్టులు చెబుతున్నారు.







# 'చిన్న మొత్తాలపై' వడ్డీరేట్లు యధాతథం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30:** చిన్న మొత్తాల పొదుపు పథకాలపై వడ్డీరేట్లను కేంద్రం మరోసారి యధాతథంగా ఉంచింది. అక్టోబర్-డిసెంబర్ త్రైమాసికానికి పాత వడ్డీరేట్లే కొనసాగనున్నాయి. పిపిఎఫ్, సుకన్య సమృద్ధి యోజన, నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్ వంటి పథకాలపై వడ్డీరేట్లను సవరించక పోవడం వరుసగా ఇది మూడోసారి. జులై-సెప్టెంబర్ త్రైమాసికంలో కొనసాగిన వడ్డీరేట్లే మూడో త్రైమాసికంలోనూ కొనసాగుతాయని ఆర్థిక మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్ జారీ చేసింది. నోటిఫికేషన్ ప్రకారం, సుకన్య సమృద్ధియోజన పథకంపై ఎప్పటిలానే 8.2 శాతం వడ్డీ లభించనుంది. మూడేళ్ల టర్మ్ డిపాజిట్‌పై 7.1శాతం వడ్డీ లభిస్తుంది. పబ్లిక్ ప్రావిడెండ్ ఫండ్ పథకానికి 7.1శాతం, పోస్టాఫీస్ సేవింగ్స్ స్కీమ్‌పై 4శాతం వడ్డీ లభిస్తుంది. కిసాన్ వికాస్ పత్ర పథకంపై 7.5 శాతం లభిస్తుంది. 115 నెలల్లో గడువు తీరుతుంది. నేషనల్ సేవింగ్స్ సర్టిఫికెట్‌పై 7.7శాతం, మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ 7.4శాతం చొప్పున వడ్డీ లభిస్తుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ తెలిపింది.


# ఎల్ అండ్ టి చేతికి కీలక ఆర్డర్

**ముంబై, సెప్టెంబర్ 30:** లార్సెన్ అండ్ టూబ్రో (ఎల్‌అండ్‌టి) సోమవారం దేశంలోని దక్షిణ ప్రాంతంలో ఎనర్జీ మేనేజ్‌మెంట్ సిస్టమ్స్‌ను అభివృద్ధి, అమలు చేయడానికి ఆర్డర్ పొందినట్లు స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో తెలిపింది. ఈ ఆర్డర్ ఎల్‌అండ్‌టికి పవర్ ట్రాన్స్‌మిషన్ అండ్ డిస్ట్రిబ్యూషన్ వర్టికల్‌కు సంబంధించిన అనుబంధ సంస్థ డిజిటల్ ఎనర్జీ సొల్యూషన్స్ ద్వారా వచ్చింది. ఈ ప్రాజెక్ట్‌లో ఆంధ్రప్రదేశ్, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, తెలంగాణాలలో ప్రాంతీయ/రాష్ట్ర లోడ్ డిస్పాచ్ కేంద్రాల కోసం వ్యవస్థలను ఏర్పాటు చేస్తారు. దీనివల్ల ఎలక్ట్రిక్ గ్రిడ్‌కు సంబంధించిన డిజిటలైజేషన్ మెరుగుపడుతుంది. డిజిటల్ ఎనర్జీ సొల్యూషన్స్ అనేది పవర్ సిస్టం నిపుణుల ప్రత్యేక సెటప్. ఇది భారత్, మధ్యప్రాచ్యం, యుఎస్‌లో ఎలక్ట్రిక్ గ్రిడ్‌కు సంబంధించిన డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయడానికి అధునాతన గ్రిడ్ సేవలు, పవర్ కన్సల్టింగ్ సర్వీసెస్, సిస్టం ఇంటిగ్రేషన్ పరిష్కారాలను అందిస్తోంది.

LARSEN & TOUBRO

# యుఎస్‌కు పెరిగిన స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30:** భారత్ నుంచి అమెరికాకు స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు భారీగా పెరిగాయి. గత మూడు త్రైమాసికాలలో విలువపరంగా నాన్ ఇండస్ట్రియల్ డైమండ్ల ఎగుమతులను ఇవి అధిగమించాయి. జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 2 బిలియన్ డాలర్లకు చేరుకున్నట్లు డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్ గణాంకాలు సూచిస్తున్నాయి. అదే సమయంలో డైమండ్ల ఎగుమతులు 1.44 బిలియన్ డాలర్ల వద్ద ఉన్నాయి. స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో ఆపిల్ ఐఫోన్లే కీలక పాత్ర పోషిస్తున్నాయి. డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 1.42 బిలియన్ డాలర్లకు చేరుకోగా, అప్పుడు డైమండ్ల ఎగుమతులు 1.3 బిలియన్ డాలర్ల వద్ద ఉన్నాయి. ఆ తర్వాత త్రైమాసికంలో ఎగుమతులు పెరిగి 2.02 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. 2024 ఆర్థిక సంవత్సరంలో సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో భారత్ నుంచి అమెరికాకు ఎగుమతుల్లో స్మార్ట్‌ఫోన్లు నాలుగో స్థానాన్ని ఆక్రమించాయి. మొబైల్ డివైజ్‌ల కోసం భారత్ తీసుకొచ్చిన ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్ పథకం విజయాన్ని స్మార్ట్ ఫోన్ ఎగుమతులు సూచిస్తున్నాయని నిపుణులు అంటున్నారు. పిఎల్ఐ ప్రవేశపెట్టడానికి ముందు వీటి ఎగుమతుల విలువ 1.6 బిలియన్ డాలర్ల వద్ద ఉండేది. ఇక భారత్ నుంచి స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో ఆపిల్ ఐఫోన్లదే అధిక వాటా. 2023 ఆర్థిక సంవత్సరంలో భారత్ నుంచి 5 బిలియన్ డాలర్ల విలువైన ఆపిల్ ఐఫోన్లు ఎగుమతయ్యాయి. మన దేశం నుంచి మొత్తం స్మార్ట్‌ఫోన్ ఎగుమతులు 11.1 బిలియన్ డాలర్లకు చేరడంలో ఇవి గణనీయ పాత్ర పోషించాయి. ఇక 2024 ఆర్థిక సంవత్సరంలో ఐఫోన్ ఎగుమతుల విలువ 10 బిలియన్ డాలర్లకు చేరుకోగా, భారత్ నుంచి మొత్తం స్మార్ట్‌ఫోన్ ఎగుమతుల్లో 66శాతానికి చేరాయి.



# వాణిజ్యం

## 2.17 కోట్ల సిమ్‌కార్డుల రద్దు దిశగా కేంద్రం!

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 30:** సైబర్ నేరాల సంఖ్య రోజురోజుకూ పెరుగుతోన్న నేపథ్యంలో కేంద్రం మరిన్ని చర్యలకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. నకిలీ పత్రాలు సమర్పించి పొందిన, సైబర్ క్రైమ్‌లలో ప్రమేయం ఉన్న సిమ్ కార్డుల రద్దు దిశగా కేంద్రం అడుగులు వేస్తున్నట్లు తెలిసింది. ఈచర్యలో అమల్లోకి వస్తే 2.17కోట్ల సిమ్‌కార్డులు రద్దు కానున్నాయి. అలాగే 2.26 లక్షల మొబైల్ ఫోన్లను బ్లాక్ చేయనున్నట్లు కథనాలు పేర్కొన్నాయి. ఇటీవల కేంద్ర హోంమంత్రిత్వ శాఖ నిర్వహించిన సమావేశంలో ఈ కనెక్షన్ల రద్దుకు సంబంధించిన సమాచారాన్ని టెలికం శాఖ సమర్పించినట్లు తెలిసింది. ఆ సమావేశంలో బ్యూరో ఆఫ్ ఇమిగ్రేషన్, ఆర్‌బిఐ, జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఎ), ఐటి శాఖ, సిబిఐకు చెందిన అధికారులు, ఇతర భద్రతా ఏజెన్సీలకు చెందిన నిపుణులు, రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు చెందిన సీనియర్ అధికారులు పాల్గొన్నారు. సిమ్ కార్డులు జారీ చేసేప్పుడు నో యువర్ కస్టమర్‌ని సమర్థవంతంగా అమలు చేసేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది. కంబోడియా కేంద్రంగా జరుగుతున్న సైబర్ నేరాల గురించి కొన్ని నెలల క్రితం మీడియాలో కథనాలు వెలువడిన విషయం విదితమే. దాదాపు 5వేల మంది భారతీయులు ఆ దేశంలో చిక్కుకుపోయారని, వారి ఇష్టానికి వ్యతిరేకంగా, వారితో సైబర్ నేరాలు చేయిస్తున్నారని వాటి సారాంశం. డేటా ఎంట్రీ పోస్టులకు భారీ వేతనాల ఆశజూపి, సైబర్ మోసాలు చేయించేవారు. టెలీకాలర్లుగా ఫోన్లుచేసి క్రిప్టోకరెన్సీలో పెట్టుబడులు పెడితే భారీగా లాభాలొస్తాయంటూ మోసగించడమే వీరి పని. ఈ విషయం వెలుగులోకి రావడంతో కేంద్రం మంత్రిత్వశాఖలతో కలిపి ఒక కమిటీని వేసింది. బ్యాంకింగ్, ఇమిగ్రేషన్, టెలికం సెక్టార్లలో ఉన్న లోపాలను ఆ కమిటీ గుర్తించింది. ఈ నేపథ్యంలో భారతీయ నంబర్ల మాదిరిగా కనిపించే ఇంటర్నేషనల్ కాల్స్‌ను బ్లాక్ చేయాలని కొన్నినెలల క్రితం టెలికం ఆపరేటర్లకు టెలికం శాఖ ఆదేశాలు జారీ చేసింది.



Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.